హైదరాబాద్, శుక్రవారం 1 ఆగస్టు 2025

నమస్తే తెలంగాణ

# టీయూకు ఇంజినీరింగ్ కాలేజీ

- నాలుగు కోర్సులు.. 240 సీట్లు
- మూడో విడత కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థులకు ప్రవేశాలు
- వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు

డిచ్‌పల్లి, జూలై 31: ఇందూరు ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీకి ఇంజినీరింగ్ కళాశాల మంజూరైంది. నాలుగు కోర్సులతో ఈ విద్యాసంవత్సరం నుంచి కళాశాల ప్రారంభంకానున్నదని టీయూ వీసీ యాదగిరిరావు తెలిపారు. మూడో విడత కౌన్సెలింగ్ ద్వారా సీట్ల భర్తీ చేపట్టనున్నట్టు వెల్లడించారు. రిజిస్ట్రార్ యాదగిరితో కలిసి ఆయన గురువారం వర్సిటీలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి బీటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ, డేటా సైన్స్ కోర్సులు మంజూరైనట్టు పేర్కొన్నారు. ఒక్కో కోర్సులో 60సీట్లతో మొత్తం 240 మం దికి ప్రవేశాలు లభిస్తాయని తెలిపారు.

### బీఆర్ఎస్ కృషి ఫలితం..

టీయూలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలోనే బీజం పడిందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. డిచ్‌పల్లికి డిగ్రీ కాలేజీ మంజూరు చేసిన సమయంలోనే ఇంజినీరింగ్ కాలేజీ కూడా ఇవ్వాలని కేసీఆర్‌కు ఆనాడే వినతిపత్రం ఇచ్చినట్టు గుర్తుచేశారు.

మన తెలంగాణ
శుక్రవారం 1, ఆగస్టు 2025

# దోస్త్ రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల గడువును ఉన్నత విద్యామండలి పొడిగించింది. ఈ నెల 2 వరకు దోస్త్ రిజిస్ట్రేషన్లు, ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు గడువు పొడిగిస్తున్నట్లు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు.ఈనెల 6న సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 6 నుంచి 8 వరకు వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడంతోపాటు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలని తెలిపారు. రాష్ట్రంలో దోస్త్ ద్వారా డిగ్రీ ప్రవేశాలు చేపడుతుండగా, ఇప్పటికే రెండు విడతల సీట్ల కేటాయింపు పూర్తయిన విషయం తెలిసిందే. కాగా, రాష్ట్రంలో కొత్తగూడెంలోని మైనింగ్ కాలేజీ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో ఈసారి రెండు కొత్త డిగ్రీ కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చారు.ప్రత్యేక విడత దోస్త్ కౌన్సెలింగ్‌లో కొత్త డిగ్రీ కోర్సులలో కూడా ప్రవేశాలు కల్పించనున్నారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 1, ఆగస్టు 2025

# రేపటి వరకు దోస్త్ స్పెషల్ ఫేజ్ దరఖాస్తు గడువు

## 3 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

## 6న సీట్ల కేటాయింపు, 8 వరకు కాలేజీల్లో చేరాలి

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా స్పెషల్ ఫేజ్‌లో దరఖాస్తు గడువును పొడిగించారు. స్పెషల్ ఫేజ్ దరఖాస్తు గడువును జూలై 25 నుంచి 31 వరకు అవకాశం కల్పించగా.. దానిని కాస్త ఆగస్టు 2 వరకు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, కళశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకొని సీటు రాని వారు.. కొత్తవారితోపాటు ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఇప్పటికే కాలేజీల్లో చేరిన వారు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అనుమతించ లేదు. స్పెషల్ ఫేజ్‌లో భాగంగా 25 నుంచి 31 వరకు ఉన్న రిజిస్ట్రేషన్‌ని 2 వరకు పొడిగించారు.

ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. ఈ నెల 6న స్పెషల్ ఫేజ్ వారికి సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు 6 నుంచి 8 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించగా.. 6 నుంచి 8 వరకు కాలేజీల్లో చేరాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలతోపాటు ఎయిడెడ్ కాలేజీల్లో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరడానికి ఆగస్టు 11, 12 తేదిల్లో స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. స్పాట్ అడ్మిషన్లు పొందడానికి లోకల్, నాన్ లోకల్ విద్యార్థులు అర్హులని.. అయితే స్పాట్ అడ్మిషన్లలో సీటు పొందిన వారు స్కాలర్‌షిప్ పొందడానికి అర్హులు కాదని వెల్లడించారు.

ఈనాడు శుక్రవారం ఆగస్టు 1, 2025

## దోస్త్ ప్రత్యేక విడత రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ప్రత్యేక విడత ద్వారా డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు రిజిస్ట్రేషన్ గడువు గురువారంతో ముగియగా...దాన్ని ఆగస్టు 2వ తేదీ వరకు పొడిగించినట్లు కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. వెబ్ ఆప్షన్లను ఈ నెల 3వ తేదీ వరకు ఇచ్చుకోవచ్చని, 6న సీట్లను కేటాయిస్తామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈసెట్ స్పాట్ ప్రవేశాలకు గడువు పెంపు

ఈసెట్‌లో అర్హత సాధించిన వారు స్పాట్ ప్రవేశాలు పొందేందుకు గడువును ఆగస్టు 2వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ వర్సిటీకి ఇంజినీరింగ్ కళాశాల మంజూరు

ఈనాడు, హైదరాబాద్: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జీవో జారీ చేసింది. ప్రస్తుత విద్యాసంవత్సరం (2025-26) నుంచి 4 బీటెక్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు అనుమతిచ్చింది. సీఎస్‌ఈ, ఏఐ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ, డేటా సైన్స్ కోర్సులను ప్రవేశపెడతారు. ఒక్కో దాంట్లో 60 సీట్లుంటాయి. ఈడబ్ల్యూఎస్ కోటా కింద మరో 10 శాతం.. అంటే 24 సీట్లు కలుస్తాయి. ప్రభుత్వ అనుమతి నేపథ్యంలో ఆగస్టు 5 నుంచి నిర్వహించే తుదివిడత ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ద్వారా సీట్లు భర్తీ చేస్తారు.

ప్రభాత వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
01.08.2025
www.v6velugu.com

# తెలంగాణ వర్సిటీకి ఇంజినీరింగ్ కాలేజీ

- నాలుగు కంప్యూటర్ సైన్స్ కోర్సులతో ప్రారంభం
- ఉత్తర్వులు జారీచేసిన సర్కార్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో కొత్తగా మరో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ మంజూరైంది. నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీకి అనుబంధంగా దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. కొత్త కాలేజీ ఈ విద్యాసంవత్సరం 2025-26 నుంచే ప్రారంభించనున్నట్లు సర్కారు ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా గురువారం జీవో నంబర్ 32 జారీ చేశారు. తెలంగాణ వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో కొత్తగా నాలుగు కంప్యూటర్ సైన్స్ కోర్సులకు అనుమతించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (సీఎస్ అండ్ ఐటీ), డేటా సైన్స్ తదితర కోర్సులు ప్రారంభం కానున్నాయి. ఒక్కో కోర్సులో 60 సీట్లు మంజూరు చేశారు. నిజామాబాద్ లో ఇంజినీరింగ్ కాలేజీ మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డి చాలా రోజుల క్రితమే పర్మిషన్ ఇచ్చినా.. కొన్ని కారణాల వల్ల పర్మిషన్ ఆలస్యమైంది. ఇప్పటికే ఎప్ సెట్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ముగియగా, ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ద్వారా ఈ కాలేజీలో అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టనున్నారు.



**5 నుంచి ఎప్‌సెట్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్**

ఈ నెల 5 నుంచి ఎప్ సెట్ ఫైనల్ ఫేజ్ అడ్మిషన్ కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నది. అగస్టు 5న రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు స్లాట్ బుకింగ్ ఉంటుంది. 6న సర్టిఫికెట్ వెరిఫికేషన్ తో పాటు 6,7 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇస్తారు. అగస్టు 10లోగా సీట్ల అలాట్‌మెంట్ ఉంటుంది.

**DOST-2025-26: Special Phase extended Schedule**

| Sl. No | Details | From | To |
|---|---|---|---|
| 1 | Special Phase registration | 31.07.2025 | 02.08.2025 |
| 2 | Special Phase web options | 31.07.2025 | 03.08.2025 |
| 3 | Publishing **Special Phase** Seat allotment | 06.08.2025 | |
| 4 | Online self-reporting by the **Special Phase** seats allotted students | 06.08.2025 | 08.08.2025 |
| 5 | Reporting to Colleges by the students who have already self-reported their seats online in **Special Phase** | 06.08.2025 | 08.08.2025 |

# Last date extended for DOST 2025-26 special phase

## Revised schedule to help support late applicants

HANS NEWS SERVICE
HYDERABAD

TO support students awaiting final decisions for undergraduate admissions, the Telangana Council of Higher Education (TGCHE) and the Commissioner of Collegiate Education (CCE) have extended the timeline for the Degree Online Services Telangana (DOST)-2025–26 Special Phase.

Prof. V. Balakista Reddy, Chairman of TGCHE and DOST Convener, along with Commissioner of Collegiate Education A. Sri Devasena, announced this extension to provide additional time for registrations, web option submissions, and college reporting.

This extension is important for students who have received results from supplementary exams or for those who were unable to participate in earlier DOST phases. Officials emphasised that students should take advantage of this extended period to complete their registration and web option processes. They also advised students to carefully verify college details before finalising their preferences and to promptly self-report online once seats are allotted.

TGCHE reaffirms that the admissions process will remain transparent, student-friendly, and streamlined to ensure fair opportunities for all eligible candidates. The DOST portal remains a single point of access for admission activities related to Government, Private Aided, and Unaided Degree Colleges throughout Telangana.

For more details and real-time updates, students are asked to visit the official DOST website: https://dost.cgg.gov.in.

హైదరాబాద్ • శుక్రవారం 1 ఆగస్టు 2025 ఆంధ్రజ్యోతి

# జేఎన్‌టీయూకు కొత్త మార్గదర్శకాలు

**సిద్ధమైన ముసాయిదా**

**కొలిక్కివచ్చిన నిపుణుల కసరత్తు**

**వీసీ ఆమోదంతో అఫిలియేటెడ్ కాలేజీలకు ప్రతులు**

**నిర్మాణాత్మక సూచనలకు రెండ్రోజుల గడువు**

**5 నుంచి అమల్లోకి : డైరెక్టర్ కామాక్షి ప్రసాద్**



హైదరాబాద్ సిటీ, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యలో ఒరవడులకు శ్రీకారం చుడుతూ జేఎన్‌టీయూ సరికొత్త సిలబస్‌ను, నూతన మార్గదర్శకాలను రూపొందించింది. ఆర్ 25 రెగ్యులేషన్స్ కోసమని ఏడాదిగా కసరత్తు చేస్తున్న వర్సిటీ అకడమిక్ అఫైర్స్ అధికారుల, నిపుణుల కమిటీ కసరత్తు కొలిక్కి వచ్చింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు కానున్న నూతన రెగ్యులేషన్స్ ముసాయిదాకు వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి గురువారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముసాయిదా ప్రతులను వర్సిటీ అఫిలియేటెడ్ కళాశాలలకు పంపిన అకడమిక్ అఫైర్స్ విభాగం అధికారులు, నిర్మాణాత్మకమైన సూచనలు ఉంటే రెండ్రోజుల్లోగా తెలపాలని ప్రిన్సిపాళ్లకు సూచించారు. మరోవైపు ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ముగింపు దశకు చేరడం, తరగతులు ప్రారంభించే తేదీ (ఆగస్టు 14) దగ్గర పడుతుండడంతో ముసాయిదా మార్గదర్శకాలకు తుది మెరుగులు దిద్ది ఈనెల 5 నుంచి ఆర్25 రెగ్యులేషన్స్‌ను అమల్లోకి తేవాలని అధికారులు నిర్ణయించారు. వర్సిటీ పరిధిలోని నాన్ అటానమస్ అఫిలియేటెడ్ ఇంజనీరింగ్ కళాశాలలకు ఆర్25 నిబంధనలు యథాతథంగా వర్తిస్తాయని, అటానమస్ హోదా కలిగిన కళాశాలలకు ఆర్25 నిబంధనలను మార్గదర్శకంగా తీసుకొని తమ సంస్థలోని కోర్సు నిర్మాణాలను, సిలబస్‌ను అనుమతించదగిన పరిమితుల్లో మార్పులు చేసుకునే సౌలభ్యం ఉంటుందని యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ విభాగం సంచాలకుడు వి.కామాక్షి ప్రసాద్ స్పష్టం చేశారు.

# TGCHE Chairman inaugurates national workshop to elevate standards in B-Schools

## TO LAY FOCUS ON HUMAN RESOURCE DEVELOPMENT, TECHNOLOGY INTEGRATION AND ACADEMIC STRATEGY

HANS NEWS SERVICE
HYDERABAD



IN a significant move toward enhancing academic excellence in business education, Professor V. Balakista Reddy, Chairman of the Telangana Council of Higher Education (TGCHE), inaugurated a two-day National Workshop titled "Building Excellence in B-Schools: Academic Leaders' Strategies for Institutional Development." The workshop was organised by the Association of Indian Management Schools (AIMS) at their newly established Secretariat in Hyderabad.

Speaking to an audience of over 50 Deans and Directors from top B-Schools across India, Professor Reddy emphasised the vital importance of human resource development in preparing the youth of India for emerging technologies and the demands of the global industry. .He pointed out that in addition to academic leadership, clarity in policies related to tariffs and regulations is essential for sustained growth in both business and educational institutions.

The workshop included interactive sessions led by distinguished resource persons from academia and industry, focusing on modern strategies for institutional development, innovation, and technology integration. Participants shared best practices aimed at enhancing the quality of teaching, research, administration, and leadership within Indian business schools.

The event will continue on August 2 with panel discussions and collaborative planning sessions designed to foster long-term academic and industry connections across the country.

వార్త, శనివారం 2 ఆగస్టు 2025

# నేటితో ఎప్‌సెట్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ పూర్తి

## రెండో విడతలో 83,521 మందికి సీట్ల కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడత కౌన్సెలింగ్ నేటి(శనివారం)తో ముగియ నుంది. రెండో విడతలో భాగంగా 83,521 మందికి సీట్లు కేటాయించగా.. కన్వీనర్ కోటా సీట్లలో మరో 7974 సీట్లు ఖాళీగా ఉన్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు శుక్రవారం వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి .. నేటి(ఆగస్టు 2)తో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి కాలేజీల్లో చేరాల్సి ఉంది. ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా 96,974 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించగా.. సెకండ్ ఫేజ్‌లో 68,630 మందికి వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 91,495 కన్వీనర్ కోటా సీట్లు ఉండగా వారిలో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 83,521 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 7974 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 20 యూనివర్సిటీ కాలేజీల్లో 6198 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 4942 సీట్లను (84.30శాతం) కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు ఉంటే వాటిలో 1380 సీట్లను(99.5 శాతం) కేటాయించారు. 155 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 83,713 సీట్లు అందుబాటులో ఉండగా అందులో 77,158 సీట్లను (92.1 శాతం) కేటాయించారు. మొత్తం 178 కాలేజీల్లో 91,495 సీట్లు అందు బాటులో ఉంటే వాటిలో 83,521 సీట్లను (91.2 శాతం) కేటాయించారు.

ఈనాడు శనివారం ఆగస్టు 2, 2025

# బీటెక్ సీట్ల రద్దుకు నేటి వరకు గడువు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్‌లో బీటెక్ సీట్లు పొంది ఇప్పటికే ఫీజు చెల్లించిన వారు...సీట్లను రద్దు చేసుకోవడానికి శనివారం అర్ధరాత్రి వరకు గడువు ఉంది. సీట్లు కావాలనుకున్న వారు ఫీజు చెల్లించే గడువు శుక్రవారం అర్ధరాత్రితో ముగిసింది. వారు ఆయా కళాశాలలకు వెళ్లి ఒరిజినల్ టీసీ, ఇతర జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ సీటు రద్దు చేసుకోవాలంటే శనివారం అర్ధరాత్రి వరకు అవకాశం ఉంటుంది. చెల్లించిన మొత్తం ఫీజును వారికి తిరిగి ఇస్తారు. రెండో విడతలో సీటు వచ్చిన వారికి చివరి విడతలో పాల్గొనే అవకాశం ఉండదు. ఇప్పటివరకు ఒకటి, రెండు విడతల్లో వెబ్ ఆప్షన్లు ఇచ్చినా సీట్లు దక్కని వారు, ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరై వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోని వారు, ఇప్పటివరకు కౌన్సెలింగ్‌లో పాల్గొనని కొత్త అభ్యర్థులు మూడో విడతలో పోటీపడొచ్చని అధికారులు తెలిపారు. చివరి విడత సీట్ల కేటాయింపు తర్వాత సీట్లను రద్దు చేసుకుంటే ఫీజు తిరిగి ఇవ్వరు.

సాక్షి
శనివారం, 2, ఆగస్టు, 2025

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే చెల్లించాలి

కవాడిగూడ: విద్యార్థులు, నిరుద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థులకు సంబంధించిన రూ.6 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని, విద్యార్థులతో పెట్టుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి గద్దె దిగడం ఖాయమని పలువురు వక్తలు హెచ్చరించారు. వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ఫీజుల పోరు పేరుతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె.నారాయణ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలో పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శనివారం 2 ఆగస్టు 2025

# బీటెక్‌లో ఇంటర్నల్ పరీక్షలకూ ఇంప్రూవ్‌మెంట్

» జేఎన్‌టీయూ ఆర్25 నిబంధనల్లో మార్పు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ వర్సిటీ అనుబంధ, అఫిలియేటెడ్ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈసారి బీటెక్ ఫస్టియర్‌లో చేరుతున్న విద్యార్థులకు జేఎన్‌టీయూ తీపికబురు చెప్పింది. ఇంటర్నల్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు తమ మార్కులను మెరుగుపరచుకునే వెసులుబాటు కల్పిస్తోంది. వర్సిటీ అకాడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం కొత్తగా రూపొందించిన (ఆర్25) నిబంధనల్లో ఈ అంశాన్ని చేర్చారు. గతంలో ఇంటర్నల్ పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే ఇంప్రూవ్‌మెంట్ అవకాశం లేకపోవడంతో ఏళ్ల తరబడి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులను పూర్తి చేయలేకపోయేవారు. ఈ నేపథ్యంలో పూర్వవిద్యార్థుల నుంచి భారీగా అందిన విజ్ఞప్తుల మేరకు ఈ ఏడాది నుంచి అమల్లోకి తెచ్చే నిబంధనల్లో ఇంటర్నల్స్ ఇంప్రూవ్‌మెంట్ వెసులుబాటు కల్పించారు.

మన తెలంగాణ
సోమవారం 4, ఆగస్టు 2025

## టాప్ ఇంజినీరింగ్ కాలేజీల్లో

# ఫీజుల పెంపు!



- న్యాక్ అక్రిడియేషన్, ఎన్‌బిఎ గుర్తింపు ఉన్న కళాశాలలకు పెంచుకునే అవకాశం
- కొత్త ఫీజులు అమల్లోకి వస్తే విద్యార్థులపై అదనపు భారం
- నేడు మరోసారి ఉన్నతస్థాయి కమిటీ సమావేశం

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో టాప్ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజులు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ న్యాక్ అక్రిడియేషన్, ఎన్‌బిఎ గుర్తింపు ఉన్న కాలేజీలకు తప్పనిసరి గా ఫీజులు పెంచాల్సిన పరిస్థితి రావచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పాత ఫీజులతోనే ఇంజినీరింగ్ ప్రవేశాలు కొనసాగుతున్నాయి. ఒకవేళ కొత్త ఫీజులు అమల్లోకి వస్తే ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఆ మేరకు అదనపు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఇంజినీరింగ్ సహా ఇతర వృత్తి విద్యా కళాశాలలకు ఫీ జుల ఖరారు కోసం కొత్త విధివిధానాల రూపకల్పనకు ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి అధ్యక్షతన ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ నియమించిన విషయం తెలిసిందే. కాగా, కమిటీ గత నెల 29వ తేదీన తొలి సమావేశం నిర్వహించగా, సోమవారం మరోసారి కమిటీ సభ్యులు సమావేశం కానున్నారు. ఫీజులు పెంచకుండా ప్రపంచస్థాయి ప్రమాణాలు పాటించడం ఎలా సాధ్యమని ప్రైవేట్ యాజమాన్యాలు కమిటీ ముందు తమ ఆవేదనను చెప్పుకుంటున్నట్లు తెలిసింది. అలాగే సకాలంలో ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి ఇబ్బందులు పడుతున్నట్లు యాజమాన్యాలు కమిటీ ముందు వాపోతున్నట్లు తెలిసింది. ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలు వేల సంఖ్యలో సీట్లు పెంచుకుంటున్నాయని, ఫీజులు తరువాయి 12లో

# ఫీజుల పెంపు!

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఆ వర్సిటీలే నిర్ణయించుకుంటున్నాయని, దాంతో వేతనాలు ఎక్కువ ఇస్తామని చెబుతుండటంతో తమ కళాశాలల్లో అధ్యాపకులను నిలుపుకోవడమే కష్టమవుతుందని చెబుతున్నట్లు తెలిసింది. ఇంటర్నేషనల్ స్కూళ్లలో నర్సరీ ఫీజులతో పోల్చితే ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజులు తక్కువగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఫీజులు పెంచకపోతే ప్రమాణాలు పాటించలేని పరిస్థితి నెలకొంటుందని కమిటీ దృష్టికి తెచ్చినట్లు తెలిసింది.

### ఫీజుల పెంపుపై కమిటీ సిఫార్సుల మేరకు నిర్ణయం

రాష్ట్రంలో మూడేళ్లకోసారి ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సుల ఫీజులను సవరించాలి. మూడేళ్లకు ఒకసారి ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కాలేజీల ఆదాయ, వ్యయాలను పరిశీలించి తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టిఎఎఫ్ఆర్‌సి) కొత్త ఫీజులను ఖరారు చేస్తుంది. ఈ ప్రక్రియలో భాగంగా ఈసారి కొన్ని కళాశాలలు అధ్యాపకులకు ఎక్కువ మొత్తంలో వేతనాలు ఇచ్చినట్లు, నిర్వహణ పనులకు అధికంగా ఖర్చు చేసినట్లు తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టిఎఎఫ్ఆర్‌సి)కి తప్పుడు లెక్కలు సమర్పించాయన్న ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి తప్పుడు లెక్కలు సమర్పించిన కాలేజీలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారికి పాత ఫీజులతోనే ఇంజనీరింగ్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే కొన్ని కళాశాలలు కొత్త ఫీజులను నిర్ధారించి అమలు చేయాలని హైకోర్టును ఆశ్రయించాయి. కాలేజీలు ఫీజుల నిర్ధారణ కోసం సమర్పించిన ప్రతిపాదనలపై ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలంటూ టిఎఎఫ్ఆర్‌సికి ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ ఇతర రాష్ట్రాల్లోని అమలవుతున్న ఫీజుల విధానం, వివిధ న్యాయస్థానాల తీర్పులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి హైకోర్టు విధించిన గడువులోగా అంటే దాదాపు నెల రోజుల్లోగా ఫీజులు కమిటీ ప్రభుత్వానికి సిఫార్సులు అందజేయనున్నది. కమిటీ సిఫార్సుల మేరకు ఫీజుల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, సోమవారం 4 ఆగస్టు 2025

# బీటెక్‌లో గందరగోళంగా డిటెన్షన్

- ఒక్కో వర్సిటీలో ఒక్కో విధానం
- నిర్దిష్ట క్రెడిట్లు సాధించలేక డ్రాపౌట్
- వేలాది మంది విద్యార్థులకు నష్టం
- కామన్ పాలసీ తేవాలని డిమాండ్లు
- అసెంబ్లీలో ఏదీ తేల్చని సర్కారు
- డిగ్రీలోనూ క్రెడిట్లు తగ్గించే డిమాండ్లు
- కలగానే కామన్ డిటెన్షన్ విధానం



### రాష్ట్రంలో డిటెన్షన్‌కు క్రెడిట్లు ఇలా..

| సంవత్సరం (క్రెడిట్స్) | ఓయూ | జేఎన్టీయూహెచ్ | కేయూ | ఎంజీయూ |
|---|---|---|---|---|
| ఫస్టియర్ నుంచి సెకండియర్ (40) | 20(50%) | 10(25%) | 25% | 19(50%) |
| సెకండియర్ నుంచి థర్డ్ ఇయర్ (80) | 60(75%) | 25(25%) | 25% | 42(50%) |
| థర్డ్ నుంచి ఫోర్త్ ఇయర్ (120) | 100(83.3%) | ఆటోమెటిక్ ప్రమోషన్ | 25% | 64(50%) |

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో డిటెన్షన్ విధానం గందరగోళాన్ని తలపిస్తున్నది. ఒక్కో వర్సిటీలో ఒక్కో విధానం అమలవుతున్నది. ఫస్టియర్ నుంచి సెకండియర్‌కు ప్రమోట్ అయ్యేందుకు ఓయూ.. మహాత్మాగాంధీ వర్సిటీలో 50% చొప్పున, జేఎన్టీయూ, కేయూలో 25% క్రెడిట్ల చొప్పున అమలుచేస్తున్నారు. ఒకే రాష్ట్రంలో రెండు విధానాలుండటం గమనార్హం. ఇక ప్రాక్టికల్ ప్రాజెక్ట్స్, అసైన్‌మెంట్లు, ల్యాబ్, థియరీకి కామన్ క్రెడిట్స్ విధానం లేదు. వేలాది మంది విద్యార్థులు నిర్దిష్ట క్రెడిట్లు సాధించలేక డీటెయిన్డ్ అవుతున్నారు. క్రెడిట్ల విధానం అస్తవ్యస్తంగా ఉండటంతో విద్యార్థులు నష్టపోతున్నారు. అత్యంత దారుణమైన విషయం ఏంటంటే డీటెయిన్డ్ అయిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేస్తున్నారు. ఆ తర్వాత మళ్లీ రీ ఎగ్జామ్, రీ అడ్మిషన్, ఫీజులు చెల్లించేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఓయూలో నాలుగేండ్ల బీటెక్ కోర్సును ఆరేండ్లలో మాత్రమే పూర్తిచేసే అవకాశమున్నది. కానీ ఫార్మసీ, లా, ఎంబీబీఎస్, ఆర్కిటెక్చర్ కోర్సులను ఆయా కోర్సు వ్యవధి పూర్తయిన తర్వాత రెట్టింపు సమయాన్నిస్తున్నారు. ఇది కూడా సమస్యగా మారింది. తాజాగా మూడేండ్ల డిగ్రీ కోర్సులోనూ డిటెన్షన్‌కు అనుసరిస్తున్న క్రెడిట్లను తగ్గించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది.

### అసెంబ్లీలో చర్చ

రాష్ట్రంలో అమలవుతున్న డిటెన్షన్ విధానంపై ఏకంగా అసెంబ్లీలో చర్చ జరిగింది. 2024 డిసెంబర్‌లో అక్బరుద్దీన్ ఓవైసీ అడిగిన ప్రశ్నకు మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీ వేదికగా సమాధానమిచ్చారు. 2024-25 విద్యాసంవత్సరంలో మినహాయింపు ఇస్తున్నామని, వచ్చే విద్యాసంవత్సరం కల్లా అన్ని వర్సిటీలకు కామన్ డిటెన్షన్ విధానం అమలుచేస్తామని తెలిపారు. కాలేజీల యాజమాన్యాలు, యూనివర్సిటీ అధికారులు, విద్యార్థులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఒకటిరెండు సమావేశాలు జరిగినా.. ఇంతవరకు ఈ అంశం కొలిక్కిరాలేదు. కామన్ డిటెన్షన్ పాలసీ సిద్ధంకాలేదు. ఇప్పటికే ఓ విద్యాసంవత్సరం గడిచిపోయింది. 2025-26 విద్యాసంవత్సరం రానే వచ్చింది. నిర్దిష్ట క్రెడిట్లు సాధించని విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. సాక్షాత్తు అసెంబ్లీలో చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి.

### పరిస్థితులు ఇలా..

- డీటెన్డ్ అయిన వారికి రీయింబర్స్‌మెంట్ రద్దు చేస్తున్నారు. మళ్లీ అడ్మిషన్ కోసం విద్యార్థులు పూర్తి ట్యూషన్ ఫీజు చెల్లించాల్సి వస్తున్నది. ఫీజు చెల్లించలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.
- ఓయూలో కోర్సు పూర్తి చేస్తున్నవారు 20%లోపే ఉంటున్నారు. అంటే డిటెన్షన్ అయ్యేవారి శాతాన్ని ఊహించుకోవచ్చు.
- డిటెన్షన్‌తో విద్యార్థులు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. విద్యార్థులు మధ్యలోనే డ్రాపౌట్ అవుతున్నారు.
- జేఎన్టీయూలో మొత్తం సబ్జెక్టులు పాసవుతున్న వారు 40శాతమే. 60% మంది ఫెయిలవుతున్నారు. నిర్దిష్ట క్రెడిట్లు సాధించలేకపోతున్నారు.
- ఓయూలో డిటెయిన్డ్ అయిన వారిని క్లాసులకు అనుమతించడంలేదు. కనీసం కాలేజీకి కూడా రానివ్వడంలేదు.

### డిగ్రీలో 50 నుంచి 25కు తగ్గించండి

మూడేండ్ల డిగ్రీ కోర్సుల్లోనూ డిటెన్షన్‌కు అనుసరిస్తున్న క్రెడిట్లను తగ్గించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఫస్టియర్ నుంచి సెకండియర్, సెకండియర్ నుంచి థర్డ్ ఇయర్‌కు ప్రమోట్ కావాలంటే కనీసం 50% క్రెడిట్లు తెచ్చుకుని ఉండాలి. ఈ నిబంధనతో వేలాది మంది పైతరగతులకు ప్రమోట్ కాక, మధ్యలోనే డిటెన్షన్ అవుతున్నారు. ఇది విద్యార్థులకు భారంగా మారుతున్నదన్న వాదనలున్నాయి. 50% క్రెడిట్లను 25కు తగ్గించాలన్న డిమాండ్లున్నాయి. ఇదే విషయంపై తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ టీ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులకు ఇది నష్టం కలిగిస్తున్నదని వాపోయారు. క్రెడిట్లను 25శాతానికి తగ్గించాలని కోరారు. వర్సిటీ వీసీలు కూడా దీనిపై ఉన్నత విద్యామండలికి వినతిపత్రాలు సమర్పించారు. అయినా ఎలాంటి స్పందన లేదని వాపోయారు.

Telangana Today
Monday
August 4, 2025
HYDERABAD

# Siva Sivani Degree College convocation organised

CITY BUREAU
Hyderabad

Siva Sivani Degree College here on Sunday hosted "Samavartana 2025", a convocation ceremony, for its graduating class of 2022–2025. The event marked a significant milestone in the academic journey of more than 700 students as they stepped into a new chapter of their professional lives.

Delivering the keynote address, TGCHE Chairman Prof. V Balakista Reddy emphasised the importance of continuous learning, integrity, and innovation in the modern world. He also highlighted the role of youth in shaping a progressive and inclusive India.

Siva Sivani Group of Institutions president & chief executive, S Aarathy, said, "Convocation is a celebration of your hard work, your resilience, your passion, and the journey that brought you here. It is also a beginning – a launchpad to a world full of possibilities and responsibilities," Aarathy said.



*More than 700 students have been awarded degrees at the event.*

# Is merit losing ground in TG higher education landscape?

VRC PHANIHARAN
HYDERABAD

DESPITE improvements in access to higher education across Telangana, there are concerns over whether merit-driven students are receiving adequate financial support under current education policies.

A closer look at the eligibility data for the PM Vidyalaxmi Scheme, which provides collateral-free and guarantor-free educational loans, reveals that only a handful of state-run Higher Education Institutions (HEIs) meet the criteria set by the National Institutional Ranking Framework (NIRF) that is used as a yardstick for the scheme.

According to NIRF 2024–25 rankings, only 12 HEIs from Telangana are listed nationally, of which just four state-run institutions are included in the list of Quality Higher Education Institutions (QHEIs) - the key prerequisite for PM Vidyalaxmi loan eligibility. This raises equity concerns, as students from technology, law, medical, and conventional streams in Telangana continue to bear the burden of self-funded education or seek loans that require collateral and guarantors.



Only four state-run HEIs out of 11 in Telangana qualify for the PM Vidyalaxmi scheme based on NIRF 2024–25 rankings

- Meritorious students face limited access to collateral-free educational loans
- Despite growing Gross Enrollment Ratio (GER), state institutions lag in national merit benchmarks

The PM Vidyalaxmi Scheme, launched by the central government, targets students admitted on merit-based criteria to institutions ranked within the top 100 (overall and category-specific), top 200 state-governed HEIs, and central government institutions. With a corpus designed to benefit over 22 lakh students annually, the scheme aligns with broader efforts to democratize access to professional education, especially in technical fields.

However, the limited representation of state-run institutions in Telangana's NIRF rankings hints at structural gaps in competitiveness and academic quality. While institutions like AIIMS Bibinagar, NALSAR University of Law, and NIPER Hyderabad provide accessible avenues for top-performing students, the state's own educational bodies fall short of qualifying benchmarks. The situation also raises broader policy questions: Has the state prioritised quantity over quality in its higher education expansion? Are talented students missing out due to institutions' inability to rise in national merit-based rankings?

While Telangana reports a higher Gross Enrollment Ratio (GER) than the national average, the state-run HEIs are struggling to figure out the national merit-based rankings, resulting in their students being on the receiving end. **Continued on Page 7**

# Is merit losing ground in TG higher education landscape?

*Continued from P1*

Speaking to The Hans India, a former Vice Chancellor of a Telangana State University, pointed out, "A strategic overhaul - focusing on infrastructure, faculty development, and innovation - is essential if Telangana intends to elevate the performance and perception of its public institutions."

With schemes like PM Vidyalaxmi offering financial flexibility, state intervention is vital to ensure deserving students in Telangana aren't left behind, merely due to where they study, he pointed out.

However, when contacted, Telangana Council of Higher Education (TGCHE) Chairman Prof V Balakista Reddy said: "the council has taken up the issue of improving the NIRF rankings of Higher Educational Institutions (HEIs) on a priority basis. The council held two to three meetings with the Vice-Chancellors of the universities. The TGCHE had also organised a meeting with the degree and post-graduate colleges to create awareness about improving the quality of education for NIRF rankings."

Besides, the State government has been keen to ensure that state-run HEIs in particular and all educational institutions in the state in general step up quality assurance practices to get the NIRF rankings. "The State government asked to focus on the improvement of NIRF rankings, as most of the schemes and funding are increasingly getting linked to the NIRF rankings. It has also assured to release funding for the same to ensure more state-run HEIs qualify for the NIRF rankings," he added.

TIMES GLOBAL

THE TIMES OF INDIA, HYDERABAD | MONDAY, AUGUST 4, 2025

# UGC warns colleges against unapproved foreign tie-ups

TIMES NEWS NETWORK

## 'FOLLOW DUE PROCEDURES'

- UGC says degrees will not be recognised unless they have approval from commission
- Warns of action against all defaulting higher educational institutions and EdTech firms
- Many colleges signing deals with institutions abroad, but hardly anyone seeking nod, says faculty



**Hyderabad:** Even as many colleges are signing collaborative agreements with foreign institutions to offer degree programmes, University Grants Commission (UGC) has made it clear that these degrees will not be recognised unless they have approval from the commission.

The commission also said that action will be taken against all defaulting higher educational institutions (HEIs) and EdTech companies for offering such courses — twinning programmes, dual degree programmes, and joint degrees — without required approvals.

"It has been observed that many HEIs or colleges have entered into collaborative agreements or arrangements with foreign-based educational institutions or providers not recognised by the commission and have been facilitating the issuance of degrees to the students enrolled in those institutions from such foreign-based educational institutions," UGC said in a circular. "Students are advised to exercise due caution and are made aware that such courses, programmes, and degrees do not have UGC recognition and that they will be doing so at their own risk and consequences," it added.

Faculty working in technical colleges in the state said that even in Telangana, many colleges were signing agreements with institutions abroad, but hardly anyone was seeking approval before announcing such programmes. "The recent notices to ed-tech companies clearly show that many are offering programmes without required approval. Here, students are suffering as they are joining in programmes assuming that they are recognised," Telangana Schools Technical Colleges Employees Association president A Santosh Kumar said.

"Many colleges are signing MoUs and offering various programmes. However, before making official announcements, they should follow due procedure and get required permissions or approvals," TGCHE chairman V Balakista Reddy said. He said that more than colleges from Telangana, those in the NCR region, Maharashtra and Karnataka, were the ones violating norms and offering courses.

వార్త, మంగళవారం 5, ఆగస్టు 2025

# నేటి నుంచి ఎప్‌సెట్ ఫైనల్‌ఫేజ్ కౌన్సెలింగ్

### రేపు, ఎల్లుండి వెబ్‌ఆప్షన్లకు అవకాశం

### 10న సీట్ల కేటాయింపు

### రెండో విడతలో 83,521 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా నేటి(మంగళవారం) నుంచి ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ జరగనుంది. బుధవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్లు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం తెలిపారు. ఈ నెల 6, 7 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 10న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా 83,521 మందికి సీట్లు కేటాయించగా.. కన్వీనర్ కోటా సీట్లలో మరో 7974 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా 96,974 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించగా.. సెకండ్‌ఫేజ్‌లో 68,630 మందికి వెబ్‌ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 91,495 కన్వీనర్ కోటా సీట్లు ఉండగా వారిలో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 83,521 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 7974 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఫైనల్ ఫేజ్‌లో తెలంగాణ వర్సిటీలో కొత్తగా మంజూరు చేసిన ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లను ఫైనల్‌ఫేజ్‌లో భర్తీ చేయనున్నారు.

# మొదటిరోజు కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలకు 84 శాతం హాజరు

### మూడు సెషన్‌లలో నిర్వహణ

### 11 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 4.ప్రభాతవార్త:**రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్ (టిజిసిపిజిఈటి)-2025 పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మూడు సెషన్‌లలో పరీక్షలు కొనసాగాయి. ఉదయం సెషన్ పరీక్షలకి సంబంధించిన పాస్‌వర్డ్‌ను ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఓయూ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సిపిజిఈటి)-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఆవిష్కరించారు. ఈ నెల 11 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. సోమ వారం 7 సబ్జెక్టులకి సంబంధించిన పరీక్షలు జరిగాయి. పరీక్షలకి 7643 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 6491 మంది హాజరయ్యారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో 84.93 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరయ్యారని కన్వీనర్ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని సబ్జెక్టులకి కలిపి దరఖాస్తు గడువు ముగిసేనాటికి సుమారు 58 వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. మొత్తం 44 సబ్జెక్టులకి సంబంధించి పరీక్షలను నిర్వహించనున్నారు. పిజి కోర్సులైన ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఇడి, ఎంపిఈడి వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) ప్రోగ్రామ్‌లతోపాటు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సిపిజిఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయం, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టియుహెచ్)లో ప్రవేశాల కోసం సిపిజెట్‌ను నిర్వహించనున్నారు.

# 1st phase seat allotment for B.P.Ed, D.P.Ed courses released

HYDERABAD

THE first phase of seat allotment for Bachelor of Physical Education (B.P.Ed.) and Diploma in Physical Education (D.P.Ed.) courses under the Convener quota was released on August 4, 2025, by the Telangana Council of Higher Education through the TG CETs admissions process.

According to the Convener, Prof. J. Panduranga Reddy, a total of 1,659 seats were available across both courses. Out of the 1,080 candidates who exercised web options, 956 were successfully allotted seats—718 in B.P.Ed. and 238 in D.P.Ed., marking a robust start to the admission cycle.

Candidates allotted seats are instructed to pay the tuition fee online via Credit Card, Debit Card, or NEFT. Once the fee is paid, students must download their tuition fee receipt and joining report, and report to the allotted colleges for physical verification of original certificates between August 5 and August 8. Post-verification, the final allotment order will be issued by the respective institutions.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 5 ఆగస్టు 2025

# ఇంజినీరింగ్‌కు తగ్గని ఆదరణ

**ఏఐ, లేఆఫ్‌లతోనూ మారని ట్రెండ్.. ఏటేటా పెరుగుతున్న అడ్మిషన్లు**

**77 కాలేజీల్లో వందశాతం సీట్ల భర్తీ .. నిరుడితో పోల్చితే 8 వేలు అధికం**

హైదరాబాద్, ఆగస్టు 4(నమస్తే తెలంగాణ) : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) హవా, లేఆఫ్‌ల భయం, ట్రంప్ టెంపరితనం తదితర అనేక భయాందోళనలు పట్టి పీడిస్తున్నా విద్యార్థులు వీటిని లెక్కచేయడం లేదు. తమ దారి బీటెక్ దారే అంటున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్యకు ఆదరణ పెరగడం అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నది. ఇన్ని భయాల నడుమ ఈ సంవత్సరం ఇంజినీరింగ్‌లో 8 వేల అడ్మిషన్లు పెరిగాయి.



**ఆరేండ్లుగా పెరుగుతున్న ప్రవేశాలు..**

రాష్ట్రంలో గత ఆరేండ్లుగా బీటెక్‌లో ప్రవేశాలు ఊపందుకున్నాయి. అడ్మిషన్లు గణనీయంగా పెరిగాయి. ఈ ఆరేండ్లలో ఆల్‌టైమ్ రికార్డుతో 37, 389 అడ్మిషన్లు పెరిగాయంటే డిమాండ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2019లో 46,134 మంది మాత్రమే చేరగా, ఈ విద్యాసంవత్సరం 83,521 మంది ప్రవేశాలు పొందారు. గతంలో మొత్తం సీట్లలో 60 శాతం కూడా నిండని పరిస్థితి. ఈసారి ఏకంగా 91.28% సీట్లు నిండాయి. కేవలం 7,974 సీట్లు మాత్రమే మిగిలాయి.



కన్వీనర్ కోటా సీట్ల భర్తీ వివరాలు..

| సంవత్సరం | కాలేజీలు | మొత్తం సీట్లు | భర్తీ అయిన సీట్లు | అడ్మిషన్ల పెరుగుదల |
|---|---|---|---|---|
| 2019 | 183 | 65,565 | 46,134 | --- |
| 2020 | 181 | 70,135 | 47,739 | 1,605 |
| 2021 | 175 | 79,822 | 57,545 | 9,806 |
| 2022 | 177 | 79,448 | 62,170 | 4,625 |
| 2023 | 174 | 82,702 | 70,689 | 8,519 |
| 2024 | 175 | 86,943 | 75,107 | 4,418 |
| 2025 | 172 | 91,495 | 83,521 | 8,414 |

**సీట్లతోపాటు పెరిగిన అడ్మిషన్లు..**

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం బీటెక్ సీట్ల సంఖ్యతోపాటు అడ్మిషన్లు కూడా పెరుగుతున్నాయి. ఈ ఆరేండ్లలో 25,930 సీట్లు పెరిగాయి. ఇవన్నీ కన్వీనర్ కోటా సీట్లే. బీటెక్ కోర్సుల్లో గతంలో లక్షకు పైగా సీట్లుండేవి. విద్యార్థులు చేరకపోవడం, కాలేజీల మూసివేతతో సీట్ల సంఖ్య తగ్గుతూ వచ్చింది. 2019లో కన్వీనర్ కోటా సీట్లు 65వేలు మాత్రమే ఉండేవి. ఈ విద్యాసంవత్సరంలో 83 వేల సీట్లకు పెరిగాయి. పలు ప్రైవేట్ కాలేజీలు డీమ్డ్, ప్రైవేట్ వర్సిటీలుగా అవతరించినా సీట్లు పెరుగుతుండం విశేషం. ఏటా ఫలితాల్లో అమ్మాయిల హవా కనిపిస్తున్నది. అయితే అడ్మిషన్ల విషయానికి వస్తే అబ్బాయిలదే అధిపత్యంగా ఉన్నది. అమ్మాయిలతో పోల్చితే అబ్బాయిలు 9 శాతం అధికంగా సీట్లు దక్కించుకున్నారు. ఈసారి మొత్తంగా 83,521 సీట్లు భర్తీ అయ్యాయి. 77 కాలేజీల్లో వందశాతం సీట్లు భర్తీ అయ్యాయి.

# ఫీజుల విధివిధానాలకు 4 సబ్ కమిటీలు

హైదరాబాద్, ఆగస్టు 4 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఫీజుల విధివిధానాల ఖరారుకు నాలుగు సబ్ కమిటీలు వేయాలని అధికారుల కమిటీ నిర్ణయించింది. లీగల్, అకడమిక్, మౌలిక వసతుల(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)కు వేర్వేరుగా సబ్ కమిటీలు వేయాలని నిర్ణయించారు. ఫీజుల విధివిధానాల ఖరారుకు ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సోమవారం భేటీ అయ్యింది. ఫీజుల ఖరారుకు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో లీగల్ కమిటీ, ఓయూ ప్రొఫెసర్ కృష్ణయ్య నేతృత్వంలో అకడమిక్ సబ్ కమిటీ, డీటీసీపీ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ, ఆడిట్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు నేతృత్వంలో ఆడిట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సబ్ కమిటీలు మూడు,నాలుగు రోజుల్లో విధివిధానాలు చేయాలని నిర్ణయించారు.

# నేటి నుంచి ఎప్‌సెట్ తుది విడత కౌన్సెలింగ్

హైదరాబాద్, ఆగస్టు 4 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించే ఎప్‌సెట్ తుది విడత కౌన్సెలింగ్ మంగళవారం నుంచి ప్రారంభంకానున్నది. మంగళవారం ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, స్లాట్ బుక్ చేసుకోవచ్చు. బుధవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. ఈ నెల 6, 7 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు 10లోపు సీట్లు కేటాయిస్తారు.

ఈనాడు మంగళవారం ఆగస్టు 5, 2025

## నేటి నుంచి ఎప్‌సెట్ చివరి విడత కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రవేశానికి ఎప్‌సెట్ చివరి విడత కౌన్సెలింగ్ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. కొత్తవారు మంగళవారం ఫీజు చెల్లించి.. ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవచ్చు. 6న ధ్రువపత్రాల పరిశీలన, 7వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, 10 లేదా ఆ లోపు సీట్ల కేటాయింపు ఉంటుందని ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. కొత్తగా డిచ్‌పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కళాశాల మంజూరైనందున అందులో 240 సీట్లను చివరి విడతలో చేర్చారు. ఈడబ్ల్యూఎస్ కోటా కింద మరో 24 సీట్లు కూడా అందుబాటులో ఉంటాయి. రెండో విడతలో మొత్తం 83 వేలకుపైగా అభ్యర్థులు సీట్లు పొందగా.. సుమారు 75 వేల మంది కళాశాలల్లో చేరేందుకు రిపోర్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. రెండో విడతలో సీట్లు రద్దు చేసుకున్న వారు మూడో విడతలో పోటీ పడేందుకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. మొదటి, రెండో విడతలో సీట్లు పొందిన వారు మూడో విడతలో మరింత మెరుగైన కళాశాల, కోర్సుకు ప్రయ[illegible] తెలిపారు.

## పీఈసెట్ తొలి విడత సీట్ల కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: పీఈసెట్ తొలి విడత కౌన్సెలింగ్ సీట్లను సోమవారం కేటాయించారు. కన్వీనర్ కోటా కింద మొత్తం 1659 బీపీఎడ్, డీపీఎడ్ సీట్లుండగా 956 మంది సీట్లు పొందారు. వీరిలో 718 మందికి బీపీఎడ్, 238 మంది డీపీఎడ్ సీట్లు దక్కాయి. సీట్లు పొందిన వారు ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు ఆయా కళాశాలల్లో ధ్రువపత్రాలను అందజేయాల్సి ఉంటుందని, 11 నుంచి తరగతులు మొదలవుతాయని ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి తెలిపారు.

## 'ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ అక్రమాలపై కమిటీ వేయాలి'



కౌన్సెలింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ జాబితా ప్రతులను చూపుతున్న వేముల రామకృష్ణ, నేతలు

కాచిగూడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ సందర్భంగా అక్రమాలు చోటుచేసుకున్నాయని.. ఈ నేపథ్యంలో హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిటీని వేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యార్థులకు సీట్ల కేటాయింపులో 'రూల్ ఆఫ్ రిజర్వేషన్' పాటించలేదని, అమ్మాయిల కోటా సీట్లను నిబంధనలకు విరుద్ధంగా అబ్బాయిలకు కేటాయించారని ఆరోపించారు. సోమవారం కాచిగూడలో విద్యార్థి నేతలు నరేష్, కిరణ్, వరుణ్, అర్జున్, గోపి, వినయ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో అవకతవకలకు ఎంసెట్ కన్వీనర్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాధ్యత వహించాలని తెలిపారు. విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రి లేకపోవడంతో పర్యవేక్షణ లేక ఈ తరహా అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆయన ఆరోపించారు. సీఎస్‌ఏబీ మూడో రౌండ్ సీట్ల కేటాయింపు ఈ నెల 19న జరగనున్న దృష్ట్యా. రాష్ట్ర ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు విత్ డ్రా గడువును ఈ నెల 23 వరకు పొడించాలని ఆయన కోరారు.

వేద న్యూస్
తెలుగు దినపత్రిక

# ప్రపంచ స్థాయి పోటీకి యువతను సిద్ధం చేయాలి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



జ్ఞానం, సాంకేతికత, నైపుణ్యాలు కలిపి ఉన్నవారే ప్రపంచ పోటీలో గెలవగలరని, అందువల్ల విద్యావ్యవస్థ కూడా భవిష్యత్‌కు అనుగుణంగా మారి ప్రపంచ స్థాయిలో పోటీకి యువతను సిద్ధం చేయాలని అన్నారు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ జి. బాలకిష్టా రెడ్డి. హైదరాబాద్‌లోని గవర్నమెంట్ సిటీ కాలేజ్ (ఆటానమస్), కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాములపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఒకే ఒక్క అధ్యాపకుడు వేలాది మందికి ప్రేరణనిచ్చే శక్తి కలిగి వుంటాడని, ఉన్నత విద్యారంగంలో వేగంగా చోటుచేసుకున్న మార్పులను అధ్యాపకులు అవగాహన చేసుకుని తదనుగుణంగా విద్యార్థులను భవిష్యత్తు దిశగా నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ విద్యా విధానం 2020 భారత విద్యారంగంలో గేమ్‌చేంజర్‌గా నిలిచిందని, విద్యార్థి మూర్తిమత్వ వికాసానికి బహుశాఖీయ అభ్యాస విధానాలను ప్రవేశపెట్టి విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీకి సిద్ధం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. భారత జనాభాలో 65 శాతం యువతే అని గుర్తుచేస్తూ, దేశాభివృద్ధికి ఈ యువశక్తిని విద్యా వ్యవస్థ ఉపయోగించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎఇడిపి ప్రోగ్రాముల ద్వారా విద్యార్థులకు 'చదువుతూ సంపాదించే' అవకాశం దొరుకుతుందని, ఇది విద్యార్థుల ఉద్యోగావకాశాలను పెంచడమే కాకుండా, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేడు సమాజంలో అవకాశాలకు కొదవలేదని మెరిటైమ్ సెక్టార్ ఇచ్చిన నివేదిక ప్రకారం నైపుణ్య, నైపుణ్యేతర ఉద్యోగాలు లక్షలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవడానికి తమను తాము సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.బాల భాస్కర్ మాట్లాడుతూ సిటీ కాలేజీలో 2021లో ఒక్క ఎఇడిపిని ప్రారంభించి, ఈ సంవత్సరం ఐదు ఎఇడిపిలను అందిస్తున్నామని అన్నారు. రిటైల్ ఆపరేషన్స్ విద్యార్థులు మూడు సంవత్సరాల కాలంలో పరిశ్రమలలో పనిచేస్తూ కోటి రూపాయల వరకు సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఐపిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి, కాలేజీ ఐక్యూయేసి కోఆర్డినేటర్ డా.జె.నీరజ, కార్యక్రమ సమన్వయకర్తలు డా.మల్లికార్జున్, డా.ఝాన్సీ, డా.రవీంద్ర, ఇఫత్ ఉన్నీసా, డా.శిరీషా, డా.రామారావు, లలిత చైతన్య, రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కాలేజీలలో పని చేస్తున్న నలభైమంది అధ్యాపకులు పాల్గొన్నారు.

2025-08-06
https://epaper.vedhanews.in/

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# పోటీకి యువతను సిద్ధం చేయాలి

- ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ జి. బాలకిష్టా రెడ్డి



**నవతెలంగాణ-ధూల్ పేట్**

ప్రపంచ స్థాయిలో పోటీకి యువతను సిద్ధం చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ జి.బాలకిష్టా రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ప్రభుత్వ సిటీ కళాశాల (అటానమస్), కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాములపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానం, సాంకేతికత, నైపుణ్యాలు కలిసి ఉన్నవారే ప్రపంచ పోటీలో గెలవగలరన్నారు. అందుకను గుణంగా విద్యావ్యవస్థలో భవిష్యత్ ప్రణాళిక మార్చి ప్రపంచ స్థాయిలో పోటీకి యువతను సిద్ధం చేయాలన్నారు. ఒకే ఒక్క అధ్యాపకుడు వేలాది మందికి ప్రేరణనిచ్చే శక్తి కలిగి వుంటాడని, ఉన్నత విద్యారంగంలో వేగంగా చోటు చేసుకున్న మార్పులను అధ్యాపకులు అవగాహన చేసుకుని తదనుగుణంగా విద్యార్థులను భవిష్యత్తు దిశగా నడిపించాల్సిన అవసరం ఉందన్నారు.

## వికసిత భారత్ దిశగా దృష్టి..

అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాములతో ఉన్నత విద్యా రంగంలో మార్పు.. వికసిత భార త్ దిశగా దృష్టి పెట్టాలని రిటైర్డ్ ఐఏఎస్ రెడ్డి సుబ్రహ్మణ్యం అ న్నారు. ఏఈడీపీల ప్రోగ్రాముల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. సిటీ కాలేజీలో 2021లో ఒక్క ఏఈడీపీని ప్రారంభించి, ఈ ఏడాది ఐదు ఏఈడీపీలను అందిస్తున్నామన్నారు. రిటైల్ ఆపరేషన్స్ విద్యార్థులు మూడేండ్ల కాలంలో పరిశ్రమలలో పనిచేస్తూ కోటి రూపాయల వరకు సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి, కాలేజీ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్.జె.నీరజ, డాక్టర్.ఝాన్సీ, డాక్టర్.రవీంద్ర పాల్గొన్నారు.

వార్త
06 Aug 2025 - Page 1

వార్త, హైదరాబాద్, బుధవారం, 6 ఆగస్టు 2025

# ప్రపంచ స్థాయిలో పోటీకి యువతను సిద్ధం చేయాలి

**చార్మినార్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జ్ఞానం,సాంకేతికత,నైపుణ్యాలు ఉన్నవారే ప్రస్తుతం ఉన్న పోటీలలో విజయం సాధించగలరని,అందుకు అనుగుణంగా యువతను ప్రపంచ స్థాయిలో పోటీకి సిద్ధం చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ జి.బాల క్రిష్టారెడ్డి అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాలలో మంగళవారం అప్రెంటీస్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాములపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకుడు వేలాది మందికి ప్రేరణ నిచ్చే శక్తి కలిగి ఉంటాడని తెలిపారు.రోజు,రోజుకు ఉన్నత విద్యా రంగంలో వస్తున్న మార్పులను అధ్యాపకులు అవగాహన చేసుకుని విద్యార్ధులను భవిష్యత్తు దిశగా నడిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలియజేశారు.జాతీయ విద్యా విదానం 2020 భారత విద్యా రంగంలో గేమ్ చేంజర్‌గా నిలిచిందని,విద్యార్ధి మూర్తిమత్వ వికాసానికి బహుశాఖీయ అభ్యాస విధానాలను ప్రవేశపెట్టి విద్యార్ధులను ప్రపంచ స్థాయిలో పోటీలో సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఐఎఎస్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఎఈడిపి ప్రోగ్రాముల ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.బాల భాస్కర్, ఐపిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి,కాలేజి ఐక్యూయేసీ కో ఆర్డినేటర్

మిగతా 3లో



మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ జి.బాల క్రిష్టారెడ్డి

తెలుగుప్రభ

# ప్రపంచ స్థాయి పోటీకి యువతను సిద్ధం చేయాలి

**ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ జి. బాలకిష్టా రెడ్డి**

చార్మినార్, ఆగస్టు 5 (తెలుగుప్రభ): జ్ఞానం, సాంకేతికత, నైపుణ్యాలు కలిపి ఉన్నవారే ప్రపంచ పోటీలో గెలవగలరని, అందువల్ల విద్యావ్యవస్థ కూడా భవిష్యత్‌కు అనుగుణంగా మారి ప్రపంచ స్థాయిలో పోటీకి యువతను సిద్ధం చేయాలని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ జి. బాలకిష్టా రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గవర్నమెంట్ సిటీ కాలేజ్ (అటానమస్), కామర్స్ & మేనేజ్‌మెంట్ విభాగం అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాములపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే ఒక్క అధ్యాపకుడు వేలాది మందికి ప్రేరణనిచ్చే శక్తి కలిగి వుంటాడని, ఉన్నత విద్యారంగంలో వేగంగా చోటుచేసుకున్న మార్పులను అధ్యాపకులు అవగాహన చేసుకుని తదనుగుణంగా విద్యార్థులను భవిష్యత్తు దిశగా నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ విద్యా విధానం 2020 భారత విద్యారంగంలో గేమ్‌చేంజర్‌గా నిలిచిందని, విద్యార్థి మూర్తిమత్వ వికాసానికి బహుశాఖీయ అభ్యాస విధానాలను ప్రవేశపెట్టి విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీకి సిద్ధం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. భారత జనాభాలో 65 శాతం యువతే అని గుర్తు చేస్తూ, దేశాభివృద్ధికి ఈ యువశక్తిని విద్యా వ్యవస్థ ఉపయోగించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎఇడిపి ప్రోగ్రాముల ద్వారా విద్యార్థులకు 'చదువుతూ సంపాదించే' అవకాశం దొరుకుతుందని, ఇది విద్యార్థుల ఉద్యోగావకాశాలను పెంచడమే కాకుండా, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేడు సమాజంలో అవకాశాలకు కొదవలేదని మెరిటైమ్ సెక్టార్ ఇచ్చిన నివేదిక ప్రకారం నైపుణ్య, నైపుణ్యేతర ఉద్యోగాలు లక్షలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవడానికి తమను తాము సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## వికసిత భారత్ దిశగా దృష్టి: రెడ్డి సుబ్రమణ్యం రిటైర్డ్ ఐఎఎస

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎఇడిపి ప్రోగ్రాముల ప్రాముఖ్యతను వివరించారు. ఉన్నత విద్యను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మలచి విద్యార్థి దశలోనే ఉద్యోగానికి అవసరమయ్యే నైపుణ్యాలను అందించడం సంస్కరణాత్మక ముందడుగని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆశయాలు వికసిత భారత్ వైపు ఉన్నప్పటికీ, ఉన్నత విద్యావంతులలో అధికంగా నిరుద్యోగులుగా ఉండడం బాధాకరమైనని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 3 కోట్ల మందికి పైగా విద్యార్థులు సాధారణ డిగ్రీ కోర్సుల్లో చేరి, మూడు విలువైన సంవత్సరాలు నైపుణ్యాలు లేకుండా గడుపుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యారంగంలో ఎఇడిపి ప్రోగ్రాములు సరైన పరిష్కామని అభిప్రాయపడ్డారు. ఇవి అదనపు ఖర్చు లేకుండానే నైపుణ్యాభివృద్ధిని, పరిశ్రమ అనుభవాన్ని విద్యార్థులకు అందిస్తాయని, విద్యార్థులు విద్యాసంస్థల నుండి ఉత్తీర్ణులైన వెంటనే ఉద్యోగార్హులవుతారని పేర్కొన్నారు. ఈ మార్పులో అధ్యాపకులది ప్రధాన బాధ్యతని, వారు విద్యార్థుల జీవితాలను, సంస్థల భవిష్యత్తును మారుస్తారు అన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. దేశంలోనే ఎఇడిపి ప్రోగ్రాములను అందించిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, కళాశాలల్లో సిటీ కళాశాల అని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రోగ్రాములకు భారత ప్రభుత్వానికి చెందిన బోర్డ్ ఆఫ్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ మద్దతు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఎఇడిపిలను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన అవగాహన, నైపుణ్యాలు, నిర్వహణ పద్ధతులు అధ్యాపకులకు అందించబడ్డాయి.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.బాల భాస్కర్ మాట్లాడుతూ సిటీ కాలేజీలో 2021లో ఒక్క ఎఇడిపిని ప్రారంభించి, ఈ సంవత్సరం ఐదు ఎఇడిపిలను అందిస్తున్నామని అన్నారు. రిటైల్ ఆపరేషన్స్ విద్యార్థులు మూడు సంవత్సరాల కాలంలో పరిశ్రమలలో పనిచేస్తూ కోటి రూపాయల వరకు సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి, కాలేజీ ఐక్యూయేసి కోఆర్డినేటర్ డా.జె.నీరజ, డా.మల్లికార్జున్, డా.ఝాన్సీ, డా.రవీంద్ర, ఇఫత్ ఉన్నీసా, డా.శిరీషా, డా.రామారావు, లలిత చైతన్య, రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కాలేజీలలో పని చేస్తున్న నలభైమంది అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# అధ్యాపకులు నైపుణ్యాలపై దృష్టి సారించండి



ప్రసంగిస్తున్న ఆచార్య బాలకిష్టా రెడ్డి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: జ్ఞానం, సాంకేతికత, నైపుణ్యాలు కలిగిన వారే పోటీ ప్రపంచంలో గెలవగలరని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య జి.బాలకిష్టా రెడ్డి అన్నారు. మంగవారం హైదరాబాద్ సిటీ కళాశాలలో కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అధ్యాపకులు ఒక్కరే వేలాది మందికి ప్రేరణనిచ్చే శక్తి కలిగి ఉంటారని తెలిపారు. విద్యారంగంలో చోటుచేసుకుంటున్న మార్పులను అధ్యాపకులు అవగాహన చేసుకొని దానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని చెప్పారు. ఉద్యోగం కోసమే కాదు నైపుణ్యంపై కూడా దృష్టి పెట్టాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ సుబ్రమణ్యం రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రస్తుతం 3 కోట్ల మంది డిగ్రీ కోర్సుల్లో చేరి నైపుణ్యాలు పెంచుకోకుండా సమయం వృథా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఈడీపీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని ప్రశంసించారు. సిటీ కళాశాల ప్రిన్సిపల్ పి.బాలభాస్కర్, ఐపీఈ డైరెక్టర్ ఆచార్య మూర్తి, కాలేజీ కోఆర్డినేటర్లు డా.నీరజ, డా.మల్లికార్జున్, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 06/08/2025 EditionName : TELANGANA( HYDERABAD ) PageNo : 03

వార్త, హైదరాబాద్, బుధవారం 6, ఆగస్టు 2025

# నేడు దోస్త్ స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు

## సీట్లు పొందిన వారు 8 వరకు కాలేజీల్లో చేరాలి

## 11, 12 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నేడు(బుధవారం) సీట్ల కేటాయింపు చేయనున్నారు. స్పెషల్ ఫేజ్ దరఖాస్తు గడువును మొదట జులై 25 నుంచి 31 వరకు అవకాశం కల్పించగా.. దానిని కాస్త ఈ నెల 2 వరకు పొడిగించారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకొని సీటు రాని వారు.. కొత్త వారితోపాటు ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఇప్పటికే కాలేజీల్లో చేరిన వారు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అనుమతించలేదు. ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్లను ఇచ్చిన వారికి నేడు సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 8 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించగా.. 6 నుంచి 8 వరకు కాలేజీల్లో చేరాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలతోపాటు ఎయిడెడ్ కాలేజీల్లో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరడానికి ఆగస్టు 11, 12 తేదిల్లో స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. స్పాట్ అడ్మిషన్లు పొందడానికి లోకల్, నాన్‌లోకల్ విద్యార్థులు అర్హులని.. అయితే స్పాట్ అడ్మిషన్లలో సీటు పొందిన వారు స్కాలర్‌షిప్ పొందడానికి అర్హులు కాదని వెల్లడించారు.

బుధవారం | 6 | ఆగస్టు | 2025
హైదరాబాద్ | www.sakshi.com

# ప్రపంచ స్థాయి పోటీకి యువతను సిద్ధం చేయాలి

చార్మినార్: ప్రపంచ స్థాయి పోటీకి యువతను సిద్ధం చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ జి. బాలకిష్టారెడ్డి అన్నారు. సిటీ కాలేజ్, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాంలపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ విద్యావిధానం-2020 భారత విద్యారంగంలో గేమ్‌ఛేంజర్‌గా నిలిచిందన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..ఏఈడీపీ ప్రోగ్రాముల ప్రాముఖ్యతను వివరించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.బాల భాస్కర్, ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి, కాలేజీ ఐక్యూయేసి కో ఆర్డినేటర్ డా.జె.నీరజ, కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ యూనిస్, డాక్టర్ రవీంద్ర, ఇఫత్ ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలకిష్టా రెడ్డి

# లోతుగా పరిశీలించాల్సిందే!

- ఇంజనీరింగ్ కాలేజీల్లో తనిఖీలపై ప్రత్యేక కమిటీ నిర్ణయం
- లెక్కల ఆడిట్, భూమి అనుమతులపై ప్రత్యేక దృష్టి
- ఉప కమిటీలకు బాధ్యతలు అప్పగింత




సాక్షి, హైదరాబాద్: ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఫీజులపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ నిర్ణయించింది. కొన్ని కాలేజీలను నేరుగా తనిఖీ చేయాలని భావిస్తోంది. ఫీజుల పరిశీలన కమిటీలో ఆడిట్, టౌన్‌ప్లానింగ్, సాంకేతిక విద్య, ఉన్నత విద్య ఉన్నతాధికారులు ఉన్నారు. వీళ్లంతా ఉప కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కమిటీల్లోని నిపుణులు ఆయా విభాగాలకు సంబంధించిన అంశాలకు ప్రాధాన్యమిస్తారు. అఫిలియేషన్ జాబితాలో ఉన్న ప్రతి ప్రైవేటు కాలేజీని అన్ని కమిటీలు పరిశీలిస్తాయి. వారంరోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని తాజా భేటీలో ప్రత్యేక కమిటీ నిర్ణయించింది.

**నిబంధనల ఉల్లంఘనపై దృష్టి**

అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) బృందాలు పూర్తిస్థాయిలో తనిఖీలు చేయకుండానే కాలేజీలకు అనుమతులు ఇస్తున్నాయనే విమర్శలున్నాయి. ముఖ్యంగా కాలేజీలకు ఒక చోట అనుమతులు తీసుకుని, మరో చోట నిర్వహిస్తున్నారు. ఏఐసీటీఈకి సమర్పించిన డాక్యుమెంట్లలో అనేక లొసుగులు ఉంటున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. హైదరాబాద్ పరిధిలో కొన్ని కాలేజీల భూములు నిషేధిత ప్రాంతాల్లో ఉన్నాయి. అయినా అనుమతులు ఎలా వచ్చాయనే అంశాలను నగర ప్లానింగ్ విభాగం అధికారులు పరిశీలిస్తారు.

**ఆడిట్ కథేంటి?**

ప్రతి కాలేజీ గత మూడేళ్ల (2022–2025) ఆడిట్ నివేదికలను తెలంగాణ అడ్మిషన్లు, ఫీజుల నియంత్రణ కమిటీ (ఎఫ్ఆర్‌సీ)కి సమర్పించాయి. ఎఫ్ఆర్‌సీ కొంతమంది ఆడిటర్లను నియమించుకుని కాలేజీల ప్రతిపాదనలను పరిశీలిస్తుంది. ఆడిట్ విభాగం ఉన్నతాధికారులు ప్రతి కాలేజీ డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. ఈ లెక్కల్లో ఎక్కడ తేడా వచ్చినా ఆ కాలేజీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. 20 కాలేజీలపై సీరియస్‌గా ఫిర్యాదులు వచ్చాయి. ఫ్యాకల్టీ లేకుండానే ఎమర్జింగ్ కోర్సులు నిర్వహిస్తున్నాయి. అధ్యాపకులు, సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదని తేలింది. ఈ నేపథ్యంలో వాటి బ్యాంకు లావాదేవీలపైనా దృష్టి పెడతామని అధికారులు అంటున్నారు. ఈ కాలేజీలపై చర్యలకు ప్రభుత్వానికి సిఫార్సు చేసే అవకాశం ఉందని ఓ అధికారి తెలిపారు.

సాక్షి
బుధవారం, 6 ఆగస్టు, 2025

# లోకలెవరు? కానిదెవరు?

జీఓ 33తో మొదలైన వివాదం

పాత జీఓ 114తో అక్రమాలు జరిగాయంటున్న ప్రభుత్వం

జీవో 33తో స్థానికతను కోల్పోయిన కొందరు తెలంగాణ విద్యార్థులు

సుప్రీంకోర్టు తీర్పు కోసం ఉత్కంఠగా ఎదురుచూపు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో రాష్ట్ర కోటా కింద సీట్ల భర్తీలో నెలకొన్న 'స్థానికత' వివాదంపై ఉత్కంఠ వీడటం లేదు. ఈ అంశంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో మంగళవారం వాదనలు ముగిసినప్పటికీ, తీర్పును రిజర్వు చేసింది. దీంతో ఉత్కంఠ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలో ఎక్కడా లేని స్థానికత వివాదం తెలంగాణలోనే ఎందుకు వచ్చిందనే చర్చ మొదలైంది. ఉమ్మడి ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 తీసుకొచ్చిన జీఓ 114లో మార్పులు చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 33తో వివాదం మొదలైంది. ఈ జీవో వల్ల తెలంగాణకు ఉన్న సానుకూలత ప్రతికూలతలు ఇప్పుడు చర్చనీయంగా మారాయి.

### జీవో 33తో మొదలు..

ఏపీ పునర్విభజన చట్టంలో భాగంగా ఏపీ విద్యార్థులకు పదేళ్లపాటు తెలంగాణలోని విద్యా సంస్థల్లో కల్పించిన 15 శాతం రిజర్వేషన్ 2023 విద్యా సంవత్సరంతో ముగిసింది. దీంతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 85%, ప్రైవేటు కళాశాలల్లో 50% సీట్లను తెలంగాణ విద్యార్థులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, మెడికల్ కాలేజీల్లో లోకల్, నాన్ లోకల్ కోటాను నిర్ణయించే నిబంధనలతో 2017లోనే బీఆర్ఎస్ ప్రభుత్వం జీఓ 114ను

మిగతా 5వ పేజీలో ▶

**రెండేళ్లు బయట చదివితే స్థానికులు కాదా?**

నీట్ స్థానికత కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం ప్రశ్న

జీఓ 33ని 2028లో ఎందుకు అమలు చేయకూడదని ప్రశ్నించిన కోర్టు

తీర్పును రిజర్వ్ చేసిన సీజేఐ ధర్మాసనం

5 లో

# లోకలెవరు? కానిదెవరు?

▶ మొదటి పేజీ తరువాయి

జారీచేసింది. ఆ జీఓను సవరిస్తూ గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ 33ను తీసుకొచ్చింది.

### జీఓ 114 ఏముంది?

ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో స్థానికతను నిర్ధారిస్తూ 2017 జూలై 5న బీఆర్ఎస్ప్రభుత్వం ఈ జీఓను తీసుకొచ్చింది. దీనిలో స్థానికత నిర్ధారణకు రెండు క్లాజ్‌లను పొందుపరిచారు. మొదటి క్లాజ్ ప్రకారం 6వ తరగతి నుంచి 12 వరకు కనీసం 4 ఏళ్లపాటు ఎక్కడ చదివితే అక్కడే స్థానికులుగా పరిగణిస్తారు. రెండో క్లాజ్ ప్రకారం 9వ తరగతి నుంచి 12వ తరగతి (ఇంటర్) వరకు ఒకే దగ్గర చదివిన విద్యార్థులను స్థానికులుగా గుర్తిస్తారు. ఈ రెంటిలో ఏది ఉన్నా స్థానికులే.

### జీఓ 33లో ఏముంది?

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జీఓ 114ను సవరిస్తూ 2024 జూలై 19న ఈ జీఓను తీసుకొచ్చింది. 114 జీఓలోని మొదటి క్లాజ్ (6 నుంచి 12 తరగతి వరకు ఎక్కడ నాలుగేళ్లు చదివితే అక్కడే స్థానికులు అనే నిబంధన) జీఓ 33 ద్వారా తొలగించారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదివిన వారే స్థానికులు అని స్పష్టం చేశారు.

### జీఓ 114 దుర్వినియోగం

జీఓ 33 ఆధారంగానే గత సంవత్సరం కాళోజీ ఆరోగ్య విశ్వ విద్యాలయం మెడికల్ సీట్ల కౌన్సెలింగ్ కోసం దరఖాస్తులు ఆహ్వానించగా పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో వారందరికీ తహసీల్దార్ ఇచ్చే నివాస ధ్రువీకరణ పత్రం ఆధారంగా సీట్లు కేటాయించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. అక్కడ వాదనలు జరుగుతుంగానే ఈ ఏడాది కూడా కాళోజీ వర్సిటీ జీఓ 33 ప్రకారమే ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించడంతో గత నెల 24న సుప్రీంకోర్టు కేసును విచారించి, స్థానికత అంశం తేలే వరకు పాత నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని వర్సిటీని ఆదేశించింది. కాగా, 6 నుంచి 12వ తరగతి వరకు నాలుగేళ్లు ఎక్కడ చదివితే అక్కడే స్థానికత అనే నిబంధనతో మెడికల్ సీట్లలో భారీగా అక్రమాలు జరిగినట్లు కాళోజీ యూనివర్సిటీ 2023లో గుర్తించింది. ఏపీకి చెందిన పలువురు విద్యార్థులు 6 నుంచి 9 వరకు (నాలుగేళ్లు) తెలంగాణలో చదివినట్లు ప్రైవేటు స్కూళ్ల నుంచి నకిలీ స్టడీ, బోనఫైడ్ సర్టిఫికేట్లు తెచ్చి ఎంబీబీఎస్ సీట్లు పొందినట్లు తేల్చి ఏడుగురి సీట్లను రద్దు చేసింది. ఈ అక్రమాలను నివారించేందుకు బోర్డు పరీక్షలు ఉన్న 10వ తరగతిని తప్పనిసరి చూస్తూ 9 నుంచి 12 (ఇంటర్మీడియట్) తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికులుగా పేర్కొంటూ ప్రభుత్వం జీఓ 33ను తెచ్చింది.

### జీఓ 33తో తెలంగాణవారూ నాన్ లోకల్

జీవో 33 వల్ల కొందరు తెలంగాణ విద్యార్థులు కూడా లోకల్ స్టేటస్ కోల్పోవటంతో వివాదం ముదిరింది. నల్లగొండ, ఖమ్మం, గద్వాల జిల్లాలకు చెందిన తెలంగాణ విద్యార్థులు 10వ తరగతి వరకు స్థానికంగా చదివి, ఇంటర్మీడియట్ ఏపీలో చదివారు. వారు జీఓ 33 ప్రకారం స్థానికులు కాదు.

నవతెలంగాణ

బుధవారం 6 ఆగస్టు 2025
www.navatelangana.com

# పోటీకి యువతను సిద్ధం చేయాలి

- ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ జి. బాలకిష్టా రెడ్డి



నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రపంచ స్థాయిలో పోటీకి యువతను సిద్ధం చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ జి.బాలకిష్టా రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ప్రభుత్వ సిటీ కళాశాల (ఆటానమస్), కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాములపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానం, సాంకేతికత, నైపుణ్యాలు కలిసి ఉన్నవారే ప్రపంచ పోటీలో గెలవగలరన్నారు. అందుకను గుణంగా విద్యావ్యవస్థలో భవిష్యత్ ప్రణాళిక మార్చి ప్రపంచ స్థాయిలో పోటీకి యువతను సిద్ధం చేయాలన్నారు. ఒకే ఒక్క అధ్యాపకుడు వేలాది మందికి ప్రేరణనిచ్చే శక్తి కలిగి వుంటాడని, ఉన్నత విద్యారంగంలో వేగంగా చోటు చేసుకున్న మార్పులను అధ్యాపకులు అవగాహన చేసుకుని తదనుగుణంగా విద్యార్థులను భవిష్యత్తు దిశగా నడిపించాల్సిన అవసరం ఉందన్నారు.

## వికసిత భారత్ దిశగా దృష్టి..

అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాములతో ఉన్నత విద్యా రంగంలో మార్పు.. వికసిత భార త్ దిశగా దృష్టి పెట్టాలని రిటైర్డ్ ఐఏఎస్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆ న్నారు. ఏఈడీపీల ప్రోగ్రాముల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. సిటీ కాలేజీలో 2021లో ఒక్క ఏఈడీపీని ప్రారంభించి, ఈ ఏడాది ఐదు ఏఈడీపీలను అందిస్తున్నామన్నారు. రిటైల్ ఆపరేషన్స్ విద్యార్థులు మూడేండ్ల కాలంలో పరిశ్రమలలో పనిచేస్తూ కోటి రూపాయల వరకు సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి, కాలేజీ ఐక్యూయేసి కోఆర్డినేటర్ డాక్టర్.జె.నీరజ, డాక్టర్.ఝాన్సీ, డాక్టర్.రవీంద్ర పాల్గొన్నారు.

బుధవారం | హైదరాబాద్
06.08.2025
www.v6velugu.com
వెలుగు

# హయ్యర్ ఎడ్యుకేషన్‌పై ఫోకస్

హైదరాబాద్, వెలుగు: రాష్ట్రంలో హయ్యర్ ఎడ్యుకేషన్‌పై సర్కారు దృష్టి పెట్టింది. అందరికీ క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు విరివిగా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నది. మారుమూల ప్రాంతాల్లోని పేద విద్యార్థులకూ ఇంజినీరింగ్ విద్యను అందించేందుకుగానూ అన్ని ఉమ్మడి జిల్లాల్లో సర్కారు కాలేజీలను అందుబాటులోకి తెస్తున్నది. ఈ ఒక్క విద్యాసంవత్సరంలోనే ఏకంగా తొమ్మిది విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రారంభించింది. పలు ఇంజినీరింగ్ కాలేజీలతో పాటు లా కాలేజీలనూ ఏర్పాటు చేసింది. అయితే, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మినహా అన్నింటిలోనూ ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం అక్కడకూడా ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నది.

- ఈ విద్యాసంవత్సరంలో 9 కొత్త కాలేజీలు ఏర్పాటు
- మూడు ఇంజినీరింగ్, రెండు లా కళాశాలలు
- ఎర్త్‌సైన్స్ వర్సిటీగా మైనింగ్ కాలేజీ అప్‌గ్రేడ్
- మహబూబ్‌నగర్‌లో ఆర్‌జీయూకేటీ ఆఫ్ క్యాంపస్




### ఇంజినీరింగ్ కాలేజీల ఏర్పాటు

మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు వర్సిటీ, కరీంనగర్ జిల్లాలోని శాతవాహన వర్సిటీ, నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ వర్సిటీకి అనుబంధంగా 3 ఇంజినీరింగ్ కాలేజీలను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే, పాలమూరు వర్సిటీ కాలేజీలో 3 బ్రాంచ్‌లు, నిజామాబాద్ ఇంజినీరింగ్ కాలేజీ, హుస్నాబాద్ ఇంజినీరింగ్ కాలేజీలో 4 కొత్త బ్రాంచ్‌లను ప్రారంభించారు. ఒక్కో బ్రాంచ్‌లో 60 సీట్లు భర్తీ చేయనున్నారు. మరోపక్క కాకతీయ యూనివర్సిటీకి అనుబంధంగా కొత్తగూడెంలో ఉన్న మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఈ ఏడాది ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. ఈ వర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరు పెట్టారు. ఈ కాలేజీలో డిగ్రీ, పీజీ కోర్సులను ప్రారంభించారు. మరోపక్క మహబూబ్‌నగర్‌లో ఆర్‌జీయూకేటీ ఆఫ్ క్యాంపస్ ఏర్పాటు చేశారు. దీంట్లో 180 సీట్లను భర్తీ చేశారు.

### రెండు పాలిటెక్నిక్, లా కాలేజీలు

రాష్ట్రంలో ఈ ఏడాది మరో రెండు కొత్త పాలిటెక్నిక్ కాలేజీలను సర్కారు మంజూరు చేసింది. సంగారెడ్డి జిల్లాలో పటాన్ చెరు, మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రంలో కాలేజీలను ఏర్పాటు చేసింది. వీటిలో ఆరు కోర్సులతోపాటు పోస్టులను కూడా మంజూరు చేసింది. దీంతోపాటు పాలమూరు, శాతవాహన వర్సిటీలకు కొత్తగా లా కాలేజీలనూ సర్కారు ఏర్పాటు చేసింది. అయితే, గత విద్యాసంవత్సరం షాద్‌నగర్‌లో పాలిటెక్నిక్ కాలేజీ మంజూరైంది. మరోపక్క నారాయణ పేట జిల్లాలోని కోస్గిలో తొలిసారిగా ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకూ ఉన్న కాలేజీలన్నీ ఏదో ఒక యూనివర్సిటీకి అనుబంధంగా ఉండగా, సర్కారు ఆధ్వర్యంలో ఏర్పాటైన స్టేట్‌లోని ఒకే ఒక కాలేజీ ఇదే కావడం విశేషం. వచ్చే ఏడాది మరిన్ని పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు రెడీ చేస్తున్నది.

# ఎస్కీని యూనివర్సిటీగా ప్రకటించాలి

- గవర్నింగ్ కౌన్సిల్ తీర్మానం
- సీఎంను కలిసి కోరతామని వెల్లడి

హైదరాబాద్, వెలుగు: హైదరాబాద్ లోని గచ్చిబౌలి లో ఉన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఎస్కీ)ను స్వయం ప్రతిపత్తిగల యూనివర్సిటీగా ప్రకటించాలని గవర్నింగ్ కౌన్సిల్ తీర్మానించింది. ఇందుకు అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. మంగళవారం గచ్చిబౌలిలోని ఎస్కీలో గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. సీనియర్ ఇంజనీర్ ఎం.శ్యామ్ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ కోల్‌కత్తా హెడ్ క్వార్టర్ గా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఆధ్వర్యంలో నాలుగు దశాబ్దాలుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ఆసియాలోనే ఒక ప్రఖ్యాత శిక్షణ సంస్థగా ఉందన్నారు. ఇప్పటికే దేశ విదేశాల్లోని వేల మంది ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ అభ్యర్థులకు ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్, క్లైమేట్ చేంజ్, పవర్ అండ్ ఎనర్జీ, వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్, మైనింగ్, మేనేజ్



మెంట్ టెక్నాలజీ, క్వాలిటీ అండ్ ప్రొడక్షన్, ఐటీలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో యూనివర్సిటీగా ఉంటే, స్థాయి పెరగటంతో పాటుగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు సంబంధించిన కొత్త కోర్సులు ప్రవేశపెట్టే అవకాశం ఉంటుందన్నారు. భారీగా ఉద్యోగ అవకాశాలు పెరగటంతో పాటు హైదరాబాద్ కు రాష్ట్రానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన ఫైల్ ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఉందని, ఈ విషయంలో మరింత ఆలస్యం చేయకుండా అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీ త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి అనుమతులు సాధించేందుకు కృషి చేయాలని తీర్మానించారు.

THE NEW INDIAN EXPRESS

TELANGANA

HYDERABAD

FRIDAY 08.08.2025

## University of San Diego and TGCHE sign MoU

Hyderabad: The Telangana Council of Higher Education (TGCHE) and University of San Diego signed a Memorandum of Understanding (MoU) to foster academic excellence on Thursday. According to TGCHE officials, the MoU aims to address areas such as online certification programmes in emerging technologies in AI, cyber security and data science, a partnership for faculty training and academic leadership development and also includes addressing global needs to provide quality education.

# ఇతర రాష్ట్రాల్లో ఇంటర్ చదివిన తెలంగాణ విద్యార్థులూ స్థానికులే

- మెడికల్ ప్రవేశాల్లో వాళ్లను పరిగణించాల్సిందే
- ఆ మేరకు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వదలచుకున్నాం
- రాబోయే రూల్ తెలియకపోవడం వాళ్ల తప్పు కాదు
- వాళ్లపై వివక్ష చూపడాన్ని మేం అనుమతించం
- నాలుగేళ్ల స్థానికత రూల్ 2028 నుంచి పెట్టుకోండి
- రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ జస్టిస్ గవాయ్ సలహా
- తెలంగాణలో స్థానికత అంశంపై తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మెడికల్ సీట్ల వ్యవహారంలో స్థానికత అంశానికి సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు వాదనలు ముగించింది. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు సీజేఐ ధర్మాసనం వెల్లడించింది. మంగళవారం వాదనల సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఒక సందర్భంలో మాట్లాడుతూ, తెలంగాణ స్థానికులై ఉండి, ఏదో ఒక కారణంగా ఇంటర్మీడియట్ చదవడానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లిన విద్యార్థులకు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వదలచుకున్నానని స్పష్టం చేశారు. 2024 తర్వాత తెలంగాణలో నిబంధనలు మారబోతున్నాయని తెలియని కారణంగా వారు వివక్షకు గురి కావడాన్ని తాము అనుమతించబోమని తేల్చిచెప్పారు. అంతేకాకుండా, చివరి నాలుగేళ్లు రాష్ట్రంలోనే చదివి ఉండాలన్న నిబంధనల అమలుకు 2028 వరకు విరామం ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన కూడా ఇచ్చారు. వైద్య విద్యలో ప్రవేశానికి స్థానికతకు సంబంధించి నీట్‌కు ముందు నాలుగేళ్లు స్థానికంగా చదవాలని నిబంధనల చేర్పుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 33ని తీసుకొచ్చింది. జీవోలోని నిబంధన 3(ఏ)లో ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొంది. ఆ జీవోను సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన కల్లూరి అబిరామ్‌తో పాటు మరో 160 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం ఒక విద్యార్థి తెలంగాణలో నివాసం లేదా శాశ్వత నివాసి అని నిర్ధారించడానికి ప్రభుత్వం వద్ద ఎటువంటి సరైన గైడ్‌లెన్స్ లేవని, ముందు గైడ్‌లైన్స్ రూపొందించాలని ఆదేశించింది. ఈ తీర్పును సవాల్ చేస్తు సెప్టెంబరు 11న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై బుధవారం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని జస్టిస్ కె వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.



## పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసమిది

తెలంగాణకు చెందిన పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత నివాస నిబంధనను తీసుకువచ్చిందని తెలంగాణ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఆర్థికంగా స్థిరపడిన సంపన్న విద్యార్థులు లండన్, దుబాయ్ సహా ఇతర విదేశాలకు వెళ్లి 11, 12వ తరగతి చదువుకుంటే ఎక్కడైనా సులభంగా మెడికల్ సీట్లు పొందవచ్చని చెప్పారు. అలాంటి అవకాశాలు లేకుండా తెలంగాణ స్థానికతలో చదువుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఈ నిబంధనను తీసుకొచ్చామని వివరించారు. ప్రస్తుత విధానం రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(డి) ప్రకారం ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలకు ప్రభుత్వ విద్య, ఉపాధి అవకాశాల్లో సమాన అవకాశాలు, సౌకర్యాలు అందాలని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వేర్వేరు నిబంధనలు చేయవచ్చని అందులో ఉందని చెప్పారు. 1974 నాటి రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఏపీలో నివసిస్తున్న వారికి కూడా నివాస ప్రయోజనం ఇచ్చామని, ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఈ ప్రయోజనాన్ని కటాఫ్ చేశామని వివరించారు. సివిల్ సర్వీసెస్, తదితర ఉద్యోగాల్లో భాగంగా తల్లిదండ్రులు ఇతర రాష్ట్రాలకు వెళ్లడం వల్ల అక్కడ చదువుకున్న పిల్లలకు మినహాయింపు కల్పిస్తున్నట్లు వివరించారు. లక్షల మంది తెలంగాణ స్థానిక విద్యార్థుల దృష్టి కోణంతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. అసోం, హరియాణా రాష్ట్రాలలో స్థానికత కేసుల్లో తీర్పులను ప్రస్తావించారు. స్థానిక పాఠశాలలో 10, 11, 12 చదవాలని హరియాణా నిబంధనలు చెబుతున్నాయన్నారు. అసోంలో 7-12 స్థానికంగా చదివితేనే మెడికల్ అర్హత పరీక్షకు అనుమతిస్తున్నారని తెలిపారు. ఏపీలోనూ స్థానికత అమలవుతోందని, ఒక్క తెలంగాణ విద్యార్థికి కూడా అక్కడ అవకాశం కల్పించడం లేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఏపీ విద్యార్థులకు తెలంగాణలో అవకాశం కల్పించాలని కోరడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ మెడికల్ సీట్లు ఎంతో ఖరీదైనవని, పేద, మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువ డబ్బులు వెచ్చించి చదివే పరిస్థితి ఉండదని చెప్పారు. స్థానికత పూర్తి స్థాయిలో వర్తిస్తేనే రాష్ట్రంలోని విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. హైదరాబాద్ సంపన్నవంతమైన నగరమని, ఈ కేసులో ఆర్థిక పరమైన అంశాలకు తావు లేదని, రెండేళ్లు వేరే రాష్ట్రంలో చదివితే తప్పేంటో చెప్పాలని సీజేఐ ప్రశ్నించారు. విదేశాల్లో చదివే విద్యార్థులకు కూడా ఎన్ఆర్ఐ కోటా ఉంటుంది కదా? దానిని ఎందుకు స్థానికతతో ముడిపెడుతున్నారు? అని అడిగారు. కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ వాదనలు వినిపిస్తూ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడులోనూ ఇటువంటి స్థానికత నిబంధనలు ఉన్నాయని చెప్పారు. ఇరు రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, సాంకేతిక, వైద్య విద్యా సంస్థల్లో ప్రవేశాలు పదేళ్ల పాటు 371(డి) ప్రకారం జరుగుతాయని రాష్ట్ర విభజన చట్టంలోనే ఉందని, ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఇప్పుడు ఆ నిబంధన కాలం ముగిసినందున తెలంగాణ కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆర్టికల్ 371(డి) గురించి తెలుసుకోవాలి అన్నట్లు వాదనలు వినిపించడం సరికాదని సీజేఐ వ్యాఖ్యానించారు. ఎనిమిదో తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్నట్లుగా మీ వాదనలు ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. చదువుకోని తల్లిదండ్రుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల తరఫున సీనియర్ న్యాయవాది రాజేంత్ బసంత్, ఏఓఆర్ బీ దాస్ వాదనలు వినిపిస్తూ.. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని తెలిపారు. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. మరే ఇతర అభ్యంతరాలు ఉన్నా రాతపూర్వకంగా సమర్పించాలని ఇరు పక్షాల వారికి సూచించింది.

# చేజారిన ఎంటెక్ చాన్స్..!

## నేటి నుంచి పీజీఈసెట్ ప్రవేశాలకు ధ్రువపత్రాల పరిశీలన

- ర్యాంకులు పొందిన అభ్యర్థులకు బీటెక్ సర్టిఫికెట్లు ఇవ్వని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు

హైదరాబాద్ సిటీ, అగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఉన్నత చదువులు చదవాలనుకుంటున్న విద్యార్థుల ఆశలపై ప్రైవేట్ కాలేజీలు నీళ్లు చల్లుతున్నాయా అంటే.. అవుననే అంటున్నారు తల్లిదండ్రులు. ఒకవైపు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడం, మరోవైపు బీటెక్ పూర్తయి రెండేళ్లయినా విద్యార్థులకు ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు చేజారిపోతున్నాయి. పోస్ట్‌గ్రాడ్యుయేటెడ్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్ ర్యాంకులు పొందిన అభ్యర్థులకు బుధవారం నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కానుండగా, ప్రైవేట్ కాలేజీల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు యాజమాన్యాలు ససేమిరా అంటున్నాయి. ప్రైవేట్ కాలేజీల మొండివైఖరితో ఉన్నత చదువులు చదవాలనుకుంటున్న తమ బిడ్డల ఆశలు అడియాశలే అవుతున్నాయని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. తాజాగా కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు జేఎన్‌టీయూ అధికారులకు, సాంకేతిక విద్యా కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా, కొన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఉన్నతాధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. కమిషనర్ ఆదేశాలను సైతం కళాశాలల యాజమాన్యాలు ఖాతరు చేయడం లేదని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా మొండిగా వ్యవహరిస్తున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా కళాశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణం సర్టిఫికెట్లు ఇప్పించేలా ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



### రెండేళ్లుగా తీరని ఆకాంక్ష..

ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థిని కీర్తి నగర శివారులోని సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో గతేడాది బీటెక్ పూర్తి చేసింది. షెడ్యూల్ కులాలకు చెందిన తనకు నాలుగేళ్ల పాటు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరైనప్పటికీ, రెండేళ్లుగా కాలేజీ యాజమాన్యం తన ఒరిజినల్ సర్టిఫికెట్లను జారీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తోంది. రెండేళ్లుగా పీజీఈసెట్ రాసి మంచి ర్యాంక్ తెచ్చుకున్నా, కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వని కారణంగా తమ బిడ్డ ఎంటెక్ అవకాశాలను కోల్పోతున్నదని తండ్రి వెంకటేశ్వర్లు ఆరోపించారు.

ఈ ఏడాదైనా తన బిడ్డ ఎంటెక్ చదివేందుకు అవసరమైన సర్టిఫికెట్లను సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి ఇప్పించాలని సాంకేతిక విద్యా కమిషనర్‌కు వినతిపత్రం పంపారు. స్పందించిన ఉన్నతాధికారి బాధిత విద్యార్థి సర్టిఫికెట్లను వెంటనే జారీ చేయాలని సదరు కాలేజీ ప్రిన్సిపాల్‌కు సోమవారం నోటీసులు పంపారు. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను కలవగా సర్టిఫికెట్లు ఇచ్చేందుకు నిరాకరించారు. సాంకేతిక విద్యా కమిషనర్ నుంచి వచ్చిన ఆదేశాల విషయమై సీవీఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డిని ఫోన్ ద్వారా 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • గురువారం 7 ఆగస్టు 2025

# 11 నుంచి బీటెక్ ఫస్టియర్ తరగతులు

- అకడమిక్ క్యాలెండర్‌లో మార్పులు చేసిన జేఎన్‌టీయూ
- ఆర్25 రెగ్యులేషన్స్‌కు ఆమోదం



జేఎన్‌టీయూ పరిపాలనా భవనం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బీటెక్ ఫస్టియర్ తరగతులను ఈ నెల 11నుంచే ప్రారంభించాలని జేఎన్‌టీయూ నిర్ణయించింది. వాస్తవానికి ఈ నెల 14నుంచి తరగతులను ప్రారంభించాలని వర్సిటీ ఉన్నతాధికారులు ముందుగా భావించినప్పటికీ, బుధవారం జరిగిన అకడమిక్ సెనేట్ సమావేశంలో 2025-26 విద్యా క్యాలండర్‌లో స్వల్ప మార్పులను సభ్యులు సూచించారు. అలాగే, ఈ ఏడాది నుంచి అమల్లోకి రానున్న కొత్త(ఆర్25) రెగ్యులేషన్స్‌కు సెనేట్ నుంచి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. కొత్తగా బీటెక్‌లో చేరిన విద్యార్థులకు విద్యా వాతావరణాన్ని, విశ్వవిద్యాలయ సంస్కృతిని పరిచయం చేయడమే లక్ష్యంగా అన్ని అఫిలియేటెడ్ కళాశాలల్లోనూ 11నుంచే ఇండక్షన్ ప్రోగ్రామ్‌ను కూడా ప్రారంభించాలని సెనేట్ నిర్ణయించింది. విద్యార్థులు అన్ని సెషన్లకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, వర్సిటీ నిబంధనలను అఫిలియేటెడ్ కళాశాలలు తప్పనిసరిగా అమలు చేసేలా ఆదేశాలు జారీచేయాలని సెనేట్ సభ్యులు సూచించారు. సమగ్ర అభ్యాస అనుభవం కోసం విద్యార్థులు విద్యా, పాఠ్యాంశాలేతర కార్యక్రమాల్లోనూ పాల్గొనేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## సెప్టెంబర్ 12నుంచి 14వరకు పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలు

జేఎన్‌టీయూ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సెప్టెంబర్ 12, 13, 14 తేదీల్లో ప్రవేశ పరీక్షలను నిర్వహించాలని వర్సిటీ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ప్రస్తుత సెమిస్టర్‌లోనే పరిశోధకులకు పీహెచ్‌డీ అడ్మిషన్లు కల్పించాలని పేర్కొన్నారు. అకడమిక్ సెనేట్ సమావేశంలో వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు కామాక్షిప్రసాద్, బాలునాయక్, కృష్ణమోహనరావు, వసుమతి, తారాకళ్యాణి, చెన్నకేశవరెడ్డి, గిరిధర్, ప్రిన్సిపాళ్లు సునీతారెడ్డి, సింధు, నర్సింహారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గురువారం 7 ఆగస్టు 2025

# డిగ్రీలో పెరిగిన అడ్మిషన్లు

## గతేడాది కన్నా అధికంగా 919 మంది విద్యార్థులు చేరిక

- దోస్త్ ప్రత్యేక విడతలో 54,048 మందికి సీట్ల కేటాయింపు
- సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 8

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. గత విద్యాసంవత్సరం కంటే ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రవేశాలు పొందడమే ఇందుకు నిదర్శనం. గత విద్యాసంవత్సరంలో డిగ్రీ కోర్సుల్లో 1,96,820 మంది విద్యార్థులు చేరారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 1,97,739 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. దీంతో గత విద్యాసంవత్సరం కంటే ప్రస్తుత విద్యాసంవత్సరంలో 919 మంది విద్యార్థులు అధికంగా చేరారు. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఉన్నది. అందులో సుమారు ఐదు వేల నుంచి పది వేల మంది విద్యార్థులు చేరే అవకాశమున్నది.

దీంతో డిగ్రీ కోర్సుల్లో చేరే వారి సంఖ్య ప్రస్తుత విద్యాసంవత్సరంలో రెండు లక్షలు దాటనున్నది. అయితే 2025-26 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో 960 డిగ్రీ కాలేజీలున్నాయి. వాటిలో 4,38,926 సీట్లున్నాయి. ఇప్పటి వరకు కేవలం 1,97,739 (45.05 శాతం) సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. డిగ్రీ కాలేజీల్లో ఇంకా 2,41,187 (54.95 శాతం) సీట్లు మిగిలాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) పరిధిలో 823 కాలేజీలున్నాయి. వాటిలో 3,78,386 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాలు పూర్తయ్యే నాటికి 1,71,284 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 2,07,102 సీట్లు మిగిలే ఉన్నాయి. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీలు 28, గిరిజన గురుకుల డిగ్రీ కాలేజీలు 22, బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలు 29 కలిపి మొత్తం 79 కాలేజీల్లో 23,614 సీట్లున్నాయి. ఇప్పటి వరకు 11,329 మంది విద్యార్థులు మాత్రమే ప్రవేశం పొందారు. గురుకుల డిగ్రీ కాలేజీల్లో ఇంకా 12,285 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో దోస్త్ పరిధిలో లేకుండా కోర్టు ఆదేశాలతో 58 కాలేజీలు నడుస్తున్నాయి. ఆ కాలేజీల్లో 36,926 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు 15,126 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. ఆ కాలేజీల్లో ఇంకా 21,800 సీట్లు మిగిలాయి.



### కామర్స్‌లో 22,328 మందికి సీట్లు

దోస్త్ ప్రత్యేక విడతలో కామర్స్‌లో 22,328 మందికి సీట్లు కేటాయించామని బాలకిష్టారెడ్డి, శ్రీదేవసేన పేర్కొన్నారు. ఫిజికల్ సైన్సెస్‌లో 12,211 మంది, లైఫ్ సైన్సెస్ (జీవ శాస్త్రాలు)లో 10,435 మంది, ఆర్ట్స్‌లో 8,979 మంది, ఇతర కోర్సుల్లో 95 మంది కలిపి మొత్తం 54,048 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని వివరించారు. ఎస్ఎంఎస్ ద్వారా విద్యార్థులకు సమాచారం అందించామని తెలిపారు. దోస్త్ లాగిన్‌లో విద్యార్థులు రూ.500 లేదా రూ.వెయ్యి చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు ఈనెల ఎనిమిదో తేదీ వరకు ఉందని తెలిపారు. ప్రత్యేక విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల ఎనిమిదో తేదీ వరకు రిపోర్టు చేయాలని సూచించారు. ఒకవేళ రిపోర్టు చేయకుంటే ఆ సీటును కోల్పోతారని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

### ప్రత్యేక విడతలో 54,048 మందికి సీట్ల కేటాయింపు

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత సీట్లను ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖ కేటాయించాయి. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దోస్త్ ప్రత్యేక విడతలో 54,048 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని వివరించారు. మొదటి ప్రాధాన్యత ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు 44,889 మంది ఉన్నారని తెలిపారు. రెండో ప్రాధాన్యత, ఇతర ప్రాధాన్యత ద్వారా 9,159 మంది సీట్లు పొందారని పేర్కొన్నారు. సరిపోయినన్ని వెబ్ఆప్షన్లను నమోదు చేయకపోవడం వల్ల 3,290 మందికి సీట్లు కేటాయించలేదని తెలిపారు.

వార్త, హైదరాబాద్, గురువారం 7, ఆగస్టు 2025

# దోస్త్‌లో స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి

**హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి దోస్త్ 2025-26 స్పెషల్ కేటాయింపు పూర్తయ్యిందని, మొత్తం 54,048 మంది విద్యార్థులు సీట్లు పొందినట్లు తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైరనమన్, కాలేజ్ విద్యాశాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో మొత్తం సీట్లు పొందిన అభ్యర్థుల సంఖ్య 54,048కాగా మొదటి ప్రాధాన్యతలతో సీట్లు పొందిన వారు44,889 మంది సీట్లు పొందినట్లు చెప్పారు.రెండో ప్రాధాన్యత లేదా ఇతర ప్రాధాన్యలతో సీట్లు పొందిన వారు 9159 మంది. తక్కువ వెబ్ ఆప్షన్ ఇవ్వడంతో సీట్లు లభించని అభ్యర్థులు 3290 మంది ఉన్నట్లు తెలిపారు. స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థుల సంఖ్య మొత్తం 57,338 మంది ఉన్నట్లు తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 8న ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలన్నారు. ప్రభుత్వం లేదా విశ్వవిద్యాలయ కళాశాలల్లో సీట్లుపొందిన వారు ఈ పాస్ ఫీజు రీయంబర్స్ మెంట్ అర్హత ఉన్నవారు రూ.500 లేదా 1000చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారికి ఓటీపీ ఆధారంగా పూర్తి స్థాయి ధృవీకరణ జరుగుతుందని ఈ నెల 8లోగా తప్పనిసరిగా రిపోర్టు చేయక పోతే వారికి కేటాయించిన సీట్లు రద్దు అవుతాయన్నారు. కామర్స్‌లో 22,328, ఫిజికల్ సైన్సెస్‌లో 12,211,లైఫ్ సైన్సెస్‌లో 10,435, ఆర్ట్స్‌లో 8979, ఇతర కోర్సుల్లో 95 మంది సీట్లు పొందినట్లు చెప్పారు.

ఈనాడు గురువారం ఆగస్టు 7, 2025

# నిబంధనలను కోర్టులు తిరిగి రాయలేవు

- యూనివర్సిటీ నిబంధనల ప్రకారం

## హాజరు శాతం ఉండాల్సిందే: హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: పరీక్షలు రాసేందుకు ఉండాల్సిన హాజరు శాతానికి సంబంధించి యూనివర్సిటీ చేసిన నిబంధనలను కోర్టులు తిరిగి రాయలేవంటూ హైకోర్టు బుధవారం తేల్చిచెప్పింది. ఇంజినీరింగ్ కోర్సు సాంకేతిక అంశాలకు సంబంధించిందని, అందులోని ప్రాక్టికల్, థియరీ తరగతుల ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని యూనివర్సిటీ నిబంధనలను రూపొందించిందని పేర్కొంది. సాధారణంగా 75% హాజరు ఉండాలని, ప్రత్యేక పరిస్థితులను (అనారోగ్యం, క్రీడలు, ఎన్‌సీసీ తదితరాలు) పరిగణనలోకి తీసుకుని 10% మినహాయింపు వరకు అవకాశం ఉంటుందని, దీనికి మించి నిబంధనలు అనుమతించవంది. హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థిని పరీక్షలకు అనుమతిస్తూ ఆదేశాలివ్వలేమని, హాజరు శాతం తక్కువగా ఉన్న సెమిస్టర్‌ను జనవరి 2026లో ప్రారంభమయ్యే విద్యాసంవత్సరంలో పూర్తి చేయాల్సి ఉందని తేల్చిచెప్పింది. హైదరాబాద్‌కు చెందిన కె.మాన్వితను అనారోగ్యంతో హాజరు శాతం తక్కువున్న కారణంగా బీటెక్ మూడో సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలకు అనుమతి నిరాకరించరాదంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరిలోని గీతాంజలి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కాలేజీ అప్పీలు దాఖలు చేసింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. యూనివర్సిటీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఇలాంటివి అనుమతిస్తే విద్యార్థులంతా ఇదే అభ్యర్థనలతో వస్తారని, ప్రస్తుతం పిటిషనర్‌తో పాటు హాజరు తక్కువన్న కారణంగా మరో ఐదుగురిని పరీక్షలకు అనుమతించలేదన్నారు.

# దోస్త్ ప్రత్యేక విడతలో 54 వేల మందికి సీట్లు

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ సీట్లను బుధవారం కేటాయించారు. మొత్తం 57,338 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోగా, 54,048 మంది సీట్లు పొందారు. సీట్లు పొందిన వారు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడంతోపాటు ఈ నెల 8వ తేదీ నాటికి స్వయంగా కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని దోస్త్ కన్వీనర్ ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు. ఇప్పటివరకు మూడు విడతల్లో 1.17 లక్షల మంది ప్రవేశాలు పొందినట్లు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, గురువారం 7 ఆగస్టు 2025

# అటెండెన్స్ లేకుంటే అనర్హత సబబే

**అనారోగ్యాన్ని కారణంగా చూపడం కుదరదు**

- పరీక్షకు అనుమతించాలనడం సరికాదు
- అడ్డంకులను ఎదుర్కొని ముందుకు వెళ్లాలి
- గీతాంజలి కాలేజీ కేసులో హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): అనార్యోగం వంటి తీవ్రమైన కారణాల వల్ల కాలేజీకి హాజరుకాలేకపోయామని, తమను పరీక్షలకు అనుమతించాలని విద్యార్థులు కోరడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదురౌతాయని, మరెన్నో అడ్డంకులు వస్తుంటాయని వీటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళ్లాలని హితవు చెప్పింది. సమస్యలను దీటుగా ఎదుర్కొని పరీక్షలకు హాజరుకాలేకపోతే ఎలాగని ప్రశ్నించింది. యూపీఎస్సీ తదితర ఉన్నత స్థాయి పదవుల కోసం జరిగే పోటీ పరీక్షలకు తొలి ప్రయత్నంలో ఉత్తీర్ణులు కాలేనివారు చాలామందే ఉంటారని, ఆ తర్వాత కృషి ఫలితంగా విజయం సాధించిన వారున్నారని గుర్తుచేసింది. అనారోగ్యం కారణంగా విద్యార్థిని పరీక్షలకు అనుమతిస్తే, రేపు మరొకరు ఇలాంటి కారణాలతో ముందుకు వస్తారని చెప్పింది. హాజరు శాతం నిబంధనల విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. యూనివర్సిటీ నిబంధనలను కోర్టులు తిరగ రాయబోవని తెలిపింది. హాజరు నిబంధనలను యూనివర్సిటీలు రూపొందిస్తాయని పేర్కొంది. సాధారణంగా 75 శాతం హాజరు అవసరమని, అనారోగ్యం, క్రీడలు, ఎన్సీసీ వంటి ప్రత్యేక పరిస్థితుల్లో 10 శాతం వరకే మినహాయింపు ఉంటుందని, దీనికి మించి అనుమతించేందుకు వీల్లేదనే నిబంధన



ఉందని గుర్తుచేసింది.

హైదరాబాద్‌కు చెందిన కే మాన్విత అనారోగ్యంతో కాలేజీకి వెళ్లకపోవడంతో హాజరు శాతం తగ్గినప్పటికీ ఆమెను బీటెక్ మూడో సంవత్సరం 2వ సెమిస్టర్ పరీక్షలకు అనుమతించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పు చెప్పారు. ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) అప్పీల్ చేసింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఆదేశాలను అమలు చేస్తే ఎంతోమంది విద్యార్థులు కోర్టు ద్వారా పరీక్షలకు అనుమతించాలని కోరే అవకాశాలు ఉంటాయని యూనివర్సిటీ తరఫు న్యాయవాది చెప్పారు. విద్యార్థి తరఫు న్యాయవాది స్పందిస్తూ.. ప్రత్యేక పరిస్థితుల్లో పరీక్షలకు అనుమతించాలని కోరారు. వాదనల అనంతరం ద్విసభ్య ధర్మాసనం.. సింగిల్ జడ్జి వెలువరించిన ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. కాలేజీ చేసిన అప్పీల్‌ను అనుమతిస్తున్నట్టు వెల్లడించింది. 2026 జనవరి నుంచి ప్రారంభమయ్యే మూడో సంవత్సరం 2వ సెమిస్టర్‌లో జూనియర్ విద్యార్థులతోపాటు పిటిషనర్ చదువు పూర్తి చేయాలని తెలిపింది.

## డిగ్రీకి డిమాండ్

- నిరుటికంటే పెరిగిన అడ్మిషన్లు
- ఈసారి 1.97లక్షల మంది చేరిక
- స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ కోర్సుకు డిమాండ్ పెరిగింది. ఈ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు పోటీపడుతున్నారు. ఈ సారి 1.97లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఫస్టియర్‌లో చేరారు. నిరుడు 1.96లక్షల మంది చేరగా, ఈ సారి వెయ్యి మంది అధికంగా అడ్మిషన్లు పొందారు. దోస్త్ మూడు విడతల్లో 1,43,691 మంది చేరగా, స్పెషల్ ఫేజ్‌లో మరో 54,048 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. దీంతో ఈ సారి అడ్మిషన్లు 1.97లక్షల మార్కు దాటాయి. రాష్ట్రంలో మొత్తం 960 కాలేజీలుండగా, 4,38,926 సీట్లున్నాయి. ఈ సారి 1,97,739 సీట్లు నిండాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) స్పెషల్ ఫేజ్ వెబ్ కౌన్సెలింగ్ సీట్లను బుధవారం కేటాయించారు. ఈ సారి 57,338 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకోగా, 54,048 మంది విద్యార్థులు సీట్లు దక్కించుకున్నారు. కామర్స్‌లో అత్యధికంగా 22,328 మంది, ఫిజికల్ సైన్స్‌లో 12,211 మంది, లైఫ్ సైన్స్‌లో 10,435 మంది, ఆర్ట్స్ కోర్సుల్లో 8,979 మంది చొప్పున సీట్లు దక్కించుకున్నారు. సీట్లు దక్కించుకున్న వారు 8లోపు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు.

ఆంధ్రప్రభ శుక్రవారం 8-8-2025

# కౌన్సెలింగ్‌లో.. కామర్స్‌కే క్రేజ్

- 54,048 సీట్లకు 22,328 మంది కామర్స్ కోర్సులవైపే మొగ్గు
- భవిష్యత్ ఉద్యోగ అవకాశాలున్న కోర్సులకే అధిక ప్రాధాన్యం

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ఏటేటా ఆర్ట్స్ కోర్సు లకు ఆదరణ తగ్గుతోంది. కామర్స్ కోర్సులకు క్రేజ్ పెరుగుతోంది. కామర్స్ కోర్సులకే విద్యార్థులు జై కొడుతున్నారు. ఈ ఏడాదీ ఇదే ఒరవడి కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)-2025 స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. ప్రత్యేక విడత కౌన్సెలిం గ్‌లోనూ విద్యార్థులు కామర్స్ కోర్సులకే క్యూ కట్టారు. మొదటి విడతనుండి కామర్స్ కోర్సులకు ఆసక్తి చూపుతున్న విధంగానే స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లోకూడా కామర్స్‌కే ఆదరణ పెరిగింది. ప్రతి పదిమంది విద్యార్థుల్లో ఆరుగురు కామర్స్ కోర్సు ఎంచుకుంటున్నారు. కంప్యూటర్, ట్యాక్సేషన్, హానర్స్, బిజినెస్ అనలిటిక్స్ లాంటి అధునాతన సరికొత్త సబ్జెక్టులు అందుబాటులోకి రావడంతో డిగ్రీ పూర్తి చేయగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలమని భావిస్తున్న విద్యార్థులు కామర్స్ వైపు ఆసక్తి కనబరుస్తు న్నారు.

ఇక డిగ్రీ కోర్సుల్లో వింత పరిస్థితి నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పదో వంతు ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 805 కళాశా లలు ఉండగా, వాటిలో 62 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు నమోదయ్యాయి. ఇది డిగ్రీ కోర్సులపై ఆందోళనకరమైన పరిస్థితిగా నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇక తాజాగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, టెక్నికల్ ఎడ్యూకేషనల్ డైరెక్టర్ శ్రీదేవసేన తదితరులు బుధవారం దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ల జాబితాను విడుదల చేశారు. 2025-26 విద్యా సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన దోస్త్ స్పెషల్ పేజ్‌లో మొత్తం 57, 338 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు చేసుకోగా.. 54,048 మంది విద్యార్థులు సీట్లు పొందారు. ఇందులో కామర్స్‌లో 22,328, ఫిజికల్ సైన్స్‌లో 12,211 లైఫ్ సైన్సెస్‌లో 10,435 ఆర్ట్స్‌లో 8,879 సీట్లు భర్తీ అయ్యాయి. మిగిలిన 95 సీట్లలో సైన్స్, ఇతర వృత్తి విద్యా కోర్సులు ఉన్నాయి. ఆధునిక ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యా ర్థులు కామర్స్, సైన్స్ వంటి గ్రూపులను ఎంచుకుంటున్నారనినిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఒకప్పుడు ఆర్ట్స్ గ్రూపులకు ఎంతో డిమాండ్ ఉండేది. క్రమక్రమంగా ఆర్ట్స్‌కు ఆదరణ తగ్గుతూ కామర్స్, సైన్స్ గ్రూపులకు ఆదరణ పెరుగుతూ వస్తోంది. యూపీఎస్సీ నిర్వహించే పోటీ పరీక్షల్లో మంచి స్కోరు సాధించేందుకు ఇంటర్మీడియట్ స్థాయిలో ఆర్ట్స్ గ్రూపుల్లో చేరుతుంటారు. మారు తున్న విద్యార్థుల ఆలోచనా ధోరణి, పెరుగుతున్న మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకుని కోర్సులను ఎంచుకుంటున్నారు.

సాక్షి

# 'కోర్' వదిలి.. కల చెదిరి..



సాక్షి, హైదరాబాద్

అతి సర్వత్ర వర్జయేత్ అన్నారు పెద్దలు. ఇప్పుడు కంప్యూటర్ ఇంజనీర్ల పరిస్థితి కూడా అలాగే ఉంది. ఆకర్షణీయమైన జీతం, జీవితం దక్కుతుందన్న ఆశతో కోర్ గ్రూపులు వదిలేసి, కంప్యూటర్ ఇంజనీరింగ్ వైపు పరుగులు పెట్టిన వారు.. ఇప్పుడు చిన్నపాటి ప్యాకేజీలకు కూడా ఉద్యోగాలు లభించక, ఇప్పటికే ఫీల్డులో ఉన్న వారు అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దెబ్బకు నిలబడలేక తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఐటీ పరిశ్రమ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. కొన్ని నెలలుగా ఉద్యోగుల తొలగింపు (లే ఆఫ్స్)లు పెరుగుతున్నాయి. సరైన నైపుణ్యాలు లేవని చెబుతూ సీనియర్లను కూడా తొలగిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో భారత సర్వీస్ సెక్టార్ వణికిపోతోంది. కరోనా తర్వాత ఏఐ వేగం పెరిగి అతిపెద్ద డేటా కేంద్రాలు వస్తున్నాయి. ఐటీ దిగ్గజాలన్నీ వీటికే కనెక్ట్ అవుతున్నాయి. ఫలితంగా మానవ వనరుల అవసరం తగ్గింది. టెక్నాలజీతో సమానంగా ఉద్యోగులు పరుగులు పెట్టలేకపోతున్నారు. అందుకు కారణం ఇంజనీరింగ్‌లో కోర్ గ్రూపులను నిర్లక్ష్యం చేయడమేనని నిపుణులు చెబుతున్నారు.

## 2024 చివరి నుంచి మారిన పరిస్థితి

ప్రముఖ ఐటీ కంపెనీలన్నీ ఉద్యోగులను పెద్ద ఎత్తున తొలగిస్తున్నాయి. టీసీఎస్ 12 వేల మందికి లే ఆఫ్ అనేసింది. ఇన్ఫోసిస్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది. విప్రో, కాగ్నిజెంట్, యాక్సెంచర్ సంస్థలదీ ఇదే బాట. 2010 నుంచి 2025 వరకు ఐటీ కంపెనీలు ఉద్యోగ నియామకాలు భారీగా పెంచాయి. ఇన్ఫోసిస్ 153%, టీసీఎస్ 278%, విప్రో 116 శాతం, కాగ్నిజెంట్ 223%, యాక్సెంచర్ 291% ఉద్యోగ నియామకాలు పెంచుకున్నాయి. కరోనా (2020–21) కాలంలోనూ ఉద్యోగ నియామకాలు ఎక్కువే. ఇదే సమయంలో యాంత్రీకరణ వైపు కంపెనీలు మళ్లాయి. దీంతో 2024 వరకు ఉద్యోగుల

మిగతా 3వ పేజీలో ▶

సాక్షి

# 'కోర్' వదిలి.. కల చెదిరి..

▶ మొదటి పేజీ తరువాయి

అవసరం ఉండేది. 2024 చివరి నుంచి ఏఐ వేగం పెరగడంతో ఉద్యోగుల అవసరం తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కో కంపెనీ 20 నుంచి 40 శాతం వరకు ఉద్యోగులను తగ్గించుకునే ఆలోచనలో ఉన్నాయి. 2025లో ఇప్పటివరకు ప్రధాన కంపెనీల్లో కనీసం 15 శాతం ఉద్యోగులను తొలగించారు.

**వేతనాలు అంతంతే..**

పదేళ్ల క్రితం ఐటీ ఉద్యోగం హాట్‌కేక్. భారీ ప్యాకేజీలు.. కంపెనీ మారితే రూ.లక్షల్లో పెరుగుదల. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. కాలేజీల్లో క్యాంపస్ నియామకాలు అరకొరగా ఉన్నాయి. ఆఫ్ క్యాంపస్‌లో అనేక దశల్లో పరీక్షలు పెడుతున్నారు. ఆఫర్ లెటర్ ఇచ్చినా అపాయింట్‌మెంట్ ఎప్పుడు వస్తుందో తెలియదు. వేతనాల్లోనూ నిరాశే. 2010లో ఇన్ఫోసిస్ ఫ్రెషర్స్‌కు రూ.3.25 లక్షల వార్షిక వేతనం ఆఫర్ చేసింది. ఈ 15 ఏళ్లలో 49 శాతం




ద్రవ్యోల్బణం పెరిగింది. ఈ లెక్క ప్రకారం ఈ సంవత్సరం రూ.6.40 లక్షల వేతనం ఇవ్వాలి. కానీ రూ.3.60 లక్షలు మాత్రమే ఇస్తోంది. ద్రవ్యోల్బణంతో పోలిస్తే ఇప్పుడిచ్చే వేతనం రూ.3.15 లక్షలు మాత్రమే. టీసీఎస్‌లో 2007లో రూ.3.15 లక్షల వార్షిక వేతనం ఉంది. అప్పటి నుంచి 60 శాతం ద్రవ్యోల్బణం పెరిగింది. దీని ప్రకారం ఇవ్వాల్సింది రూ.4.73 లక్షలు. కానీ, ఆఫర్ చేస్తున్నది రూ.3.36 లక్షలే. దీన్నిబట్టి ఫ్రెషర్స్ వార్షిక ప్యాకేజీ దారుణంగా తగ్గిపోయిందని అర్థమవుతోంది.

ఈనాడు శనివారం ఆగస్టు 9, 2025

# ఉన్నత విద్యకు దూరంగా ఆదిమ జాతులు

- గోండుల్లో 36.6శాతం, చెంచుల్లో 36.3శాతం నిరక్షరాస్యత
- సెస్ అధ్యయనంలో వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని గిరిజన వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఆదిమ గిరిజన జాతులు నివసించే ప్రాంతాల్లో రోడ్లు, రవాణా ఏర్పాట్లు చేసి, అవసరమైన చోట పాఠశాలలు నిర్మించాలని తాజాగా ఓ అధ్యయనం సూచించింది. గిరిజన వర్గాల్లో విద్య, ప్రభుత్వ పథకాల గురించి నిరంతరం అవగాహన కల్పించి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలతో స్థానికంగా ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. తద్వారా ఆర్థికంగా అభివృద్ధితో పాటు గిరిజన విద్యార్థుల్లో డ్రాపవుట్ల రేటు తగ్గించవచ్చని తెలిపింది. ప్రభుత్వ విధానాల తయారీలో గిరిజన నాయకుల్ని భాగస్వామ్యం చేయాలని సూచించింది. తెలంగాణలోని గిరిజన విద్య, ఉపాధి తదితర అంశాలపై సెస్ బృందం అధ్యయనం చేసింది.

| గిరిజన వర్గాల్లో డ్రాపవుట్లు ఇలా... | |
|---|---|
| గోండు | 44.2శాతం |
| కోయ | 31.2శాతం |
| చెంచు | 60.9శాతం |
| కొలాం | 43.8శాతం |
| లంబాడి | 34.8శాతం |

## ముఖ్యాంశాలు ఇలా...

తెలంగాణలో 32 గిరిజన సమూహాలు ఉన్నాయి. ఆదిమజాతి గిరిజనుల్లో అక్షరాస్యత తక్కువ. పేదరికం అధికం. విద్య, ఉపాధిపై అవగాహన కొరవడింది. గోండుల్లో 36.6శాతం, చెంచుల్లో 36.3శాతం నిరక్షరాస్యత నెలకొన్నట్లు అధ్యయనంలో భాగంగా చేపట్టిన సర్వేలో తేలింది. ప్రాథమిక విద్యలో చెంచు, కొలాం వర్గాలు ముందున్నా ఆ తరువాత ఉన్నత విద్యలో ప్రాతినిధ్యం తక్కువ.

- ✦ ఆదివాసీలలో చాలామంది తల్లిదండ్రులు పిల్లల్ని పట్టణ ఉపాధికి సిద్ధం చేయడం లేదు. విద్య, ఉపాధి ప్రాధాన్యాన్ని గుర్తించడం లేదు.
- ✦ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు ఆ కోర్సు పూర్తికాకముందే మధ్యలో వదిలేస్తున్నారు. పలువురు యువత గిరిజన ప్రాంతానికి అవతల ఉపాధికి వెళ్లడానికి ఇష్టపడటం లేదు. కొందరు పట్టణాల్లోని ఉద్యోగాల్లో ఇమడలేక తిరిగి వెనక్కు వచ్చేస్తున్నారు.
- ✦ పదో తరగతి తరువాత డ్రాపవుట్లు గిరిజనుల్లో అధికంగా ఉన్నాయి.
- ✦ ఉన్నత చదువులకు పట్టణాలకు పంపిస్తే అక్కడి అలవాట్లతో సంప్రదాయ సంస్కృతి దెబ్బతింటుందన్న భయం నెలకొంది. దాంతో యుక్తవయసు రాగానే చదువు మాన్పించి కుటుంబ సభ్యులు పిల్లల్ని తమ వెంట కూలిపనులకు తీసుకెళ్తున్నారు.
- ✦ చెంచు, కొలాం, గోండులకు వ్యవసాయ భూమి లేకపోవడంతో ఆర్థిక పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి. సరైన నివాస గృహాలు, ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో వివక్ష ఎదుర్కొంటున్నారు.

# దోస్త్ సీట్ల నిర్ధారణ గడువు పెంపు

ఈనాడు, హైదరాబాద్: దోస్త్ ప్రత్యేక విడత ద్వారా డిగ్రీ సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసే గడువుతోపాటు ఆయా కళాశాలల్లో ధ్రువపత్రాలు ఇచ్చి రిపోర్టింగ్ చేసే గడువును ఈ నెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు దోస్త్ కన్వీనర్ వి.బాలకిష్టారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ప్రకటించిన గడువు ఈ నెల 6వ తేదీతో ముగియగా..వర్షాలు, సెలవుల కారణంగా అభ్యర్థుల వినతి మేరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని ప్రైవేట్ కళాశాలల్లో స్పాట్ ప్రవేశాలను సైతం ఈ నెల 14వ తేదీలోపు చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
09.08.2025
www.v6velugu.com



## దోస్త్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు పెంపు

**13, 14 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు**

హైదరాబాద్, వెలుగు: దోస్త్ స్పెషల్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థుల కోసం ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ గడువును ఈ నెల 12 వరకు పొడగించినట్లు అధికారులు ప్రకటించారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం శుక్రవారం తోనే రిపోర్టింగ్ గడువు ముగిసింది. అయినప్పటికీ, పండగలు, సెలవులు, వర్షా ల నేపథ్యంలో గడువు పెంచాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. కాలేజీల్లో నేరుగా రిపోర్ట్ చేయడానికి కూడా గడువు ఈ నెల 12 వరకు పొడగించినట్లు ఆయన స్పష్టం చేశారు. అలాగే, ఈ నెల 13, 14 తేదీల్లో స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

శనివారం । 9 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ముందు కౌన్సెలింగ్... తర్వాతే క్లాసులు

- ఇంజనీరింగ్ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం ముఖ్యం
- విద్యా సంస్థల్లో పెరిగిన ఆత్మహత్యలను దృష్టిలో ఉంచుకుని ఏఐసీటీఈ ప్రత్యేక ప్రణాళిక
- రాష్ట్రాలకు మార్గదర్శకాలు విడుదల



సాక్షి, హైదరాబాద్: కొత్తగా ఇంజనీరింగ్ విద్యలోకి ప్రవేశించే విద్యార్థులకు మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు ముందుగా కౌన్సెలింగ్ నిర్వహించాలని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) దేశంలోని అన్ని యూనివర్సిటీలు, ఉన్నత విద్యా మండళ్లకు మార్గదర్శకాలు జారీ చేసింది. మానసికంగా బలోపేతం అయ్యేలా కొన్ని రోజుల పాటు కార్యక్రమాలు ండాలని పేర్కొంది. ప్రతీ కాలేజీలోనూ కౌన్సెలింగ్ కేంద్రాన్నిఏర్పాటు చేయాలని సూచించింది. అర్హులైన కౌన్సెలర్లతో కచ్చితంగా కౌన్సెలింగ్‌లు అమలయ్యేలా యూనివర్సిటీలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. రాష్ట్ర ఇంజనీరింగ్ కాలేజీలే కాకుండా, ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు కూడా ఈ మార్గదర్శకాలను పాటించాలని స్పష్టంచేసింది.

## ఒత్తిడిని గుర్తించాలి

ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల్లో గత కొన్నేళ్లుగా తీవ్ర మానసిక ఒత్తిడి కనిపిస్తోంది. ఇంటర్‌లో మంచి మార్కులు సాధించి, జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకు సాధించినా ఒత్తిడికి గురవుతున్నారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో ఇది తీవ్రంగా ఉందని ఐఐటీలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. 2018 నుంచి 2025 వరకు ఐఐటీల్లో 39 మంది, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో 25 మంది, ఎన్ఐటీల్లో 25 మంది, ఇతర సంస్థల్లో ఐదుగురు విద్యార్థులు ఈ ఒత్తిడితోనే ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రాల్లోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ఆత్మహత్యలు మూడేళ్లలో 120 వరకు నమోదయ్యాయి. ఇంటర్‌లో బట్టీ విధానం ద్వారా మంచి ర్యాంకులు పొందుతున్నారు. ఇంజనీరింగ్ తొలి ఏడాది నుంచే సొంతంగా ఆలోచించాల్సిన పరిస్థితి ఉంటోంది. దీంతో ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు.

## కౌన్సెలింగే మార్గం

క్లాసులు మొదలయ్యే ముందు విద్యార్థుల మానసిక పరిస్థితిని అంచనా వేయాలి. న్యూనతా భావంతో ఉన్న విద్యార్థులను వ్యక్తిగతంగా కౌన్సెలర్లు పిలిచి మాట్లాడాలి. వాళ్ల కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలని ఏఐసీటీఈ సూచించింది. విద్యార్థి ఎక్కడ, ఏ విషయంలో భయపడుతున్నాడు? ఎందుకు భయపడుతున్నాడు? అనే విషయాలను పరిశీలించాలి. వారికి అర్థమయ్యే విధానంలో బోధన చేయడం ముఖ్యం. ఇంటర్మీడియెట్‌తో పోలిస్తే ఇంజనీరింగ్‌లో సిలబస్ భిన్నంగా ఉంటుంది. విశ్లేషణాత్మకంగా ఉండటం, దాన్ని మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా బేరీజు వేసుకోవడం తప్పనిసరి. ఈ దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఏఐసీటీఈ పేర్కొంది. ఉన్నత విద్యా మండళ్లు, వర్సిటీలు కౌన్సెలింగ్ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించి, పురోగతిని విశ్లేషించడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెంచాలని సూచించింది.

వార్త, శనివారం 9, ఆగస్టు 2025

# ముగిసిన ఎడ్‌సెట్ వెబ్‌ఆప్షన్లు

## నేడు సీట్ల కేటాయింపు

## 11 నుంచి 14 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా మంగళవారంతో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ముగిసింది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నేడు(శనివారం) సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 11 నుంచి 14 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెల 18 నుంచి క్లాసులను ప్రారంభించాలని ఇప్పటికే ప్రకటించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎడ్ సెట్-2025కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 14న జారీ చేయగా.. జులై 21 నుంచి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు. ఎడ్‌సెట్-2025లో అర్హత సాధించిన అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి జులై 21 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను జులై 23 నుంచి 26 వరకు నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను శనివారం వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. కౌన్సెలింగ్‌కు అర్హత సాధించిన వారు సోమ, మంగళవారాల్లో రెండు రోజులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి బుధవారం ఎడిట్ చేసుకోవడానికి అవకాశమిచ్చారు. ఎడ్ సెట్ కౌన్సెలింగ్ మొదటి విడత సీట్ల కేటాయింపు నేడు చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 11 నుంచి 14 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

# దోస్త్ స్పెషల్ ఫేజ్‌లో కాలేజీల్లో చేరడానికి గడువు పొడిగింపు

## 12 వరకు అవకాశం.. 13 14 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు

## ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చి సీటు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి గడువును పొడిగించారు. ఈ నెల 12 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతోపాటు వివిధ సంఘాల విజ్ఞప్తి మేరకు కాలేజీల్లో చేరడానికి గడువును పొడిగించినట్టు తెలిపారు.

స్పెషల్ ఫేజ్ దరఖాస్తు గడువును జులై 25 నుంచి ఈ నెల 2 వరకు పొడిగించారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకొని సీటు రాని వారు.. కొత్తవారితోపాటు ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఇప్పటికే కాలేజీల్లో చేరిన వారు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అనుమతించ లేదు. ఈ నెల 3 వరకు వెబ్ ఆప్షన్లను ఇచ్చిన వారికి ఈ నెల 6న సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 8 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించగా.. దానిని కాస్త ఈ నెల 12 వరకు పొడిగించారు. అలాగే కాలేజీల్లో చేరడానికి సైతం ఈ నెల 12 వరకు అవకాశమిచ్చారు. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలతోపాటు ఎయిడెడ్ కాలేజీల్లో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరడానికి ఆగస్టు 13, 14 తేదిల్లో స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో తెలిపారు.

# Colleges used us for publicity: Students

▶From P1

A Hyderabad-based firm even gave me a joining date. But when I went there, I realised there was no such company running from that location," said B Balaji, who completed his electrical engineering from a college on the outskirts of Hyderabad.

He alleged that company hired hundreds of students in the placement drive, only to leave them high and dry.

"When the company came for placements, we ran a background check. It had a LinkedIn page with a decent following. So, we assumed it was genuine," said Balaji, adding, "But later, when it was time for us to join, we found that the company had deleted its online footprint. There was no way we could contact anybody either as the phone numbers weren't working."

B Tech graduate, Praneeth Kumar, from another mid-size private institute had a similar experience.

"While the company recruited 10 students, the management gave job letters to over 25. I realised that the offer given to me was fake when the placement officer kept giving vague replies about my joining and eventually said the offer was rolled back," alleged the CSE graduate.

Students claim colleges have turned them into advertisement material to showcase on placements boards even when they know these jobs are bogus.

"My college's publicity material claims I got two job offers. In reality, one company hired me as an intern falsely promising a Rs 3.6 LPA salary after completion. The other, which offered Rs 4.5 LPA for a Salesforce developer role initially gave May 1 as joining date but has since gone silent despite repeated follow-ups. My college says it's not its responsibility," said Nithin B, a ECE graduate.

### 'NO SUPERVISION IN COLLEGES'

- TGCHE said some colleges misleading new students by claiming 100% placements
- He said the main problem is lack of supervision of colleges
- State is contemplating bringing regulatory mechanism to ensure colleges do not indulge in such practice, he



Many colleges adopting different tactics to showcase that all their students are getting jobs. Any affected student can approach us & we will initiate strict action against the erring management
— **V Balakista Reddy** | TGCHE CHAIRMAN

### Only way to save colleges' reputation, admits officers

Ttraining and placement officers (TPO) at some of these colleges admit to this practice. They claim they are forced to manipulate students and create fake records to protect the college's reputation.

"In the last two years, the job market has been very dull. So, to help colleges show placements, in order to attract fresh enrollments, we have been drafting fake offer letters in one of the recruiters' names or paying a firm that's willing to give job offers to students," said a placement officer working with engineering colleges for almost two decades. He added: "It is true that these jobs are only on paper."

Another TPO claimed that the count of such colleges increased by at least 30% this academic year. "Earlier, only a few colleges used this tactic. Now, many are doing this. They call companies even when they do not have job requirements and are issuing fake offers," she added.

Members of the Telangana Schools Technical Colleges Employees Association said the issue has been brought to their notice by faculty from different colleges.

"They have filed complaints about this arrangement between college managements and firms. Both parties are aware that these offers will not be honoured," said A Santosh Kumar, president of the association, demanding action against such colleges.

# 'Hiring scam' by colleges leaves engg grads in lurch

**Nirupa.Vatyam**
@timesofindia.com

**Hyderabad:** Amid a slowdown in recruitments, several engineering graduates from Hyderabad are being taken for a ride by 'fake' job offers. And it isn't dubious consultancies but private B Tech colleges that are at the centre of this scam, students allege.

According to them, at least a dozen colleges across the city – to lure more students with 'impressive' placement records – are tying up with small firms to issue fake offer letters that, soon afterwards, are withdrawn.

In some instances, fresh graduates **TOI** spoke to said they landed up at work with these letters only to find that the firm is a sham and exists only on paper.

Majority of them are being offered 'trainee engineer' or 'trainee developer' posts with modest starting salaries of Rs 25,000 to Rs 30,000 a month.

▶ Continued on P4

మన తెలంగాణ
ఆదివారం 10, ఆగస్టు 2025

# డిగ్రీ సీట్లకు తగ్గుతున్న డిమాండ్

- భారీగా మిగులుతున్న డిగ్రీ సీట్లు • మూడు విడతల్లో 50 శాతం కూడా భర్తీ కాని సీట్లు • ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌పై అవగాహనలేక సీట్లు కోల్పోతున్న గ్రామీణ విద్యార్థులు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ కళాశాలల్లో 50 శాతం కూడా భర్తీ కావడం లేదు. భర్తీ అయిన సీట్ల కంటే మిగిలిన సీట్లే అధికంగా ఉంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 823 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మొత్తం 3,78,386 సీట్లు అందుబాటులో ఉండగా, మూడవ విడత ప్రవేశాలు ముగిసే నాటికి మొత్తం 1,17,236 మంది విద్యార్థులు కళాశాలల్లో ప్రవేశాలు పొందారు. వీరితో పాటు దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో 54,048 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించగా, రిపోర్ట్ చేసేందుకు ఈ నెల 12 వరకు అవకాశం కల్పించారు. దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌తో కలిపి కూడా ఈ ఏడాది డిగ్రీ ప్రవేశాలు 2 లక్షల లోపే జరిగాయి. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న మొత్తం సీట్లలో సగం సీట్లు కూడా భర్తీ కావడం లేదు.

## ఆప్షన్లు ఇచ్చినా 10 వేల మంది లభించని సీట్లు

ఒకపక్క ప్రతి సంవత్సరంలో 2 లక్షలకు పైగా సీట్లు మిగిలిపోతుండగా, మరో పక్క కొంతమంది విద్యార్థులకు సీట్లు లభించడం లేదు. డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ దోస్త్ ద్వారా చేపడుతుండగా, ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానంపై సరైన అవగాహన లేక గ్రామీణ ప్రాంతాలకు చెందిన కొంతమంది విద్యార్థులు గందరగోళానికి సీట్లు పొందలేకపోతున్నారు. సకాలంలో దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడం, ఒకవేళ రిజిస్ట్రేషన్ చేసుకున్నా పరిమితంగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవడం వంటి కారణాలతో కొంతమంది డిగ్రీ సీట్లు పొందడం లేదు. బిఎ, బికాం, బిఎస్‌సి వంటి సంప్రదాయ కోర్సుల్లో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులే చేరుతుంటారు. మారుమూల ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఇప్పటికీ ఇంటర్నెట్, ఆన్‌లైన్ విధానంపై సరైన అవగాహన ఉండటం లేదు. ఎక్కువగా మీసేవా,ఇంటర్నెట్ కేంద్రాలపై ఆధారపడుతుంటారు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకున్నా, సరైన అవగాహన లేక తక్కువ కళాశాలలను ఎంపిక చేసుకోవడంతో కొన్ని కళాశాలల్లో మాత్రమే సీట్లు భర్తీ అవుతున్నాయి. ఈ ఏడాది దోస్త్ మూడో విడతలో 10,335 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నా సీట్లు లభించలేదు.

## మారుతున్న విధానాల వల్లనే తగ్గాయా..?

ఉన్నత విద్యలో ప్రమాణాలు పెంచాలనే ఉద్దేశంతో డిగ్రీ కోర్సుల్లో కూడా వృత్తి విద్యా కోర్సుల తరహాలోనే సిలబస్‌లో మార్పులు చేస్తూ నూతన విధానాలు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. గతంలో ఇంటర్మీడియేట్ విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు వివిధ ప్రవేశ పరీక్షలు రాసి, మెరుగైన ర్యాంకులు రాక ఎక్కడా సీటు లభించకపోతే, డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ తీసుకునేవారు. కళాశాలలకు వెళ్లకపోయినా డిగ్రీ చేయొచ్చు అనే ధీమా ఉండేది. కానీ మారిన విధానాలతో తప్పనిసరిగా కళాశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది. దాంతో సీరియస్‌గా డిగ్రీ చేయాలనుకునే విద్యార్థులే ప్రవేశాలు పొందుతున్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందుతున్నా..వారికి ఇంగ్లీష్ ప్రావీణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంతో అవకాశాలు అందిపుచ్చుకోవడం వెనుకబడిపోతున్నారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కోర్సుల్లో ఇంగ్లీష్ సబ్జెక్టులో మార్పులకు ఉన్నత విద్యామండలి శ్రీకారం చుట్టింది. మూస పద్ధతికి స్వస్తి చెప్పి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సాంకేతికను జోడించి విద్యార్థులు ఇంగ్లీష్‌లో నైపుణ్యం పొందేలా సిలబస్‌లో మార్పులు తీసుకువచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో విద్యార్థులు నైపుణ్యాలు పెందే విధంగా డిగ్రీలో సిలబస్‌ను రూపొందించారు. ఆచరణాత్మక విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పు చేర్పులు చేస్తూ ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా సిలబస్‌ను రూపొందించారు.

వార్త, హైదరాబాద్, ఆదివారం 10, ఆగస్టు 2025

# దోస్త్ స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అవకాశం కల్పించాలి

## టిజిసిజిటిఎ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి వివిధ కారణాల చేత ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్లు పొందని విద్యార్థులకు కల్పిస్తున్న స్పాట్ అడ్మిషన్లలో అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం (టిజిసిజిటిఎ) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో దోస్త్ ప్రక్రియ ద్వారా డిగ్రీ కోర్సుల్లో జరుగుతున్న అడ్మిషన్లలో భాగంగా స్పాట్ అడ్మిషన్లకు ఈ నెల 13, 14 తేదీల్లో అవకాశం కల్పిస్తూ దోస్త్ కన్వీనర్ షెడ్యూల్‌ను ప్రకటించారని.. అందులో కేవలం ప్రైవేట్ కళాశాలలకు మాత్రమే అవకాశం కల్పించారని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోపి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఇది పూర్తిగా అర్థరహితమని, అనాలోచితమని, అసంబద్ధమని స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పది సంవత్సరాలు పూర్తయినందున, ఈ విద్యాసంవత్సరంలో రాష్ట్రంలోని కళాశాలల్లో అడ్మిషన్లకు తెలంగాణ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తూ, ఇప్పటివరకు నాన్‌లోకల్ కింద గుర్తించబడిన విద్యార్థులకు డిగ్రీ అడ్మిషన్లలో అవకాశం ఇవ్వలేదన్నారు. ఇప్పటివరకు అవకాశం ఇవ్వకపోవడంతో సీటు పొందలేని విద్యార్థులు కేవలం ప్రైవేటు కళాశాలల్లో చేరాల్సి రావడం వల్ల చాలామంది విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులు చెల్లించడానికి ఇబ్బందిపడే అవకాశం ఉందని, అలాగే ప్రభుత్వ కళాశాలల్లో మిగిలిపోయిన సీట్లు ఖాళీగానే ఉండి ప్రభుత్వ వ్యయం నిరుపయోగమవుతుందన్నారు. తప్పకుండా స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ బాల కిష్టారెడ్డితో మాట్లాడినప్పుడు వారు అంగీకరించారని, కళాశాల విద్యా కమిషనర్ దేవసేన కూడా సానుకూలంగా ఉన్నప్పటికీ కొంతమంది కళాశాల విద్యశాఖాధికారులు వారిని మిస్‌గైడ్ చేస్తూ.. తప్పుదోవ పట్టిస్తున్నారని దానివల్ల పేద, బలహీన వర్గాల విద్యార్థులు, ప్రభుత్వ కళాశాలలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అధ్యాపకులు వాల్ పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలియజేస్తూ, వాళ్లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. దోస్త్‌లో 820 కళాశాలలు ఉండగా వాటిలో కేవలం ప్రభుత్వ కళాశాలలు 149 మాత్రమేనని.. 149 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 36 శాతం మంది విద్యార్థులు చేరడం తమ అధ్యాపకుల కృషి ఫలితమేనన్నారు. స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# రేపటితో ముగియనున్న కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

## శనివారం పరీక్షలకు 86.83 శాతం హాజరు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(టిజిసిపిజిఈటి)-2025 పరీక్షలు రేపటి(సోమవారం)తో ముగియనున్నాయి. ఈ నెల 4 నుంచి పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. శనివారం నిర్వహించిన 5 సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలకు 86.83 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సిపిజిఈటి)-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 5 సబ్జెక్టులకి సంబంధించిన పరీక్షలు జరిగాయి. పరీక్షలకి 13,969 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 12,129 మంది హాజరయ్యారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో 86.83 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరయ్యారని కన్వీనర్ తెలిపారు. పిజి కోర్సులైన ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఈడి, ఎంపిఈడి వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) ప్రోగ్రామ్‌లతోపాటు 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సిపిజిఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

రాష్ట్రంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వ విద్యాలయం, శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయం, వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యా లయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టియుహెచ్)లో ప్రవేశాల కోసం సిపిజెట్‌ను నిర్వ హించనున్నారు.

ఈ నెల 4న ప్రారంభమైన పరీక్షలు 11 వరకు కొన సాగనున్నాయి. అయితే ఇప్పటికే కొన్ని సబ్జెక్టులకి సంబంధించిన పరీక్షలు ముగియగా.. వాటికి సంబంధించిన ప్రాథమిక కీని అధికారులు విడుదల చేశారు. వాటిపై అభ్యంతరాలను సైతం ఈ నెల 12 వరకు స్వీక రించనున్నట్లు ప్రకటించారు. రేపటి (సోమవారం)తో పరీక్షలు ముగియనుండగా.. అన్ని పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీలను అధికారులు విడుదల చేయనున్నారు.

# నేడు ఎడ్‌సెట్ మొదటి విడత సీట్ల కేటాయింపు

## 11 నుంచి 14 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా నేడు(ఆదివారం) మొదటి విడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. వాస్తవానికి శనివారమే సీట్ల కేటాయింపు చేపట్టాల్సి ఉన్నప్పటికీ దానిని కాస్త నేటికి వాయిదా వేసినట్లు ఎడ్‌సెట్ అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన వారు ఈ నెల 11 నుంచి 14 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ప్రకటనలో తెలిపారు. ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ మొదటి విడత సీట్ల కేటాయింపు నేడు చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 11 నుంచి 14 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

ఈనాడు ఆదివారం ఆగస్టు 10, 2025

# విదేశీ వర్సిటీలు వస్తున్నాయ్!

- భారత్‌లో క్యాంపస్‌ల ఏర్పాటుకు ఇప్పటికే 14 విద్యాసంస్థలకు అనుమతి
- ముంబయి, దిల్లీ, అహ్మదాబాద్, బెంగళూరు, గురుగ్రామ్, చెన్నైలలో ఏర్పాటు




ఈనాడు, హైదరాబాద్: దేశంలో క్యాంపస్‌ల ఏర్పాటుకు విదేశీ విశ్వవిద్యాలయాలు పెద్దసంఖ్యలో తరలివస్తున్నాయి. ఇంతవరకు మొత్తం 14 వర్సిటీలకు యూజీసీ పచ్చజెండా ఊపింది. వాటిలో ఐదింటికి ఇటీవలే కేంద్ర విద్యాశాఖ 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' జారీచేసింది. వీటిలో 2 వర్సిటీలు గత విద్యాసంవత్సరమే తరగతులను ప్రారంభించగా.. ఈ ఏడాది మరో వర్సిటీ ప్రారంభించనుంది. తొలుత అహ్మదాబాద్ గిఫ్ట్ సిటీకి 2 వర్సిటీలు రాగా.. ఇప్పుడు దేశంలోని పలు నగరాల్లో నెలకొల్పేందుకు మరిన్ని ముందుకొస్తున్నాయి.

### విదేశాలకు వెళ్లిపోకుండా..

ఏటా దేశం నుంచి 4.5 లక్షల మంది భారతీయ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా విదేశీవిద్యకు వెళుతున్నారు. ప్రధానంగా అమెరికా, కెనడా, యూకే, ఆస్ట్రేలియా దేశాలకు వెళ్లేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఈ సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ఇక్కడికే ఆ వర్సిటీలొస్తే తక్కువఖర్చుతో చదువుకోవచ్చని, కొంతవరకు విదేశాలకు తరలిపోకుండా నిరోధించవచ్చని జాతీయ నూతన విద్యావిధానం-2020 సిఫారసు చేసింది. నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాసంస్థల మధ్య పోటీకూడా పెరుగుతుందన్నది ఉద్దేశం. ఈ మేరకు ప్రపంచ ఓవరాల్/ సబ్జెక్టు ర్యాంకింగ్‌లో 500లోపు ఉన్న వర్సిటీలకు లేదా ర్యాంకింగ్‌లో పాల్గొనకుండా ఆ దేశంలో మంచి గుర్తింపు పొందిన, ప్రతిష్ఠాత్మక వర్సిటీలకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు.

- 2023 ఫిబ్రవరిలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీచేసింది. మరుసటి ఏడాదే ఆస్ట్రేలియాకు చెందిన డైకిన్, వోల్లోంగాంగ్ వర్సిటీలు అహ్మదాబాద్‌లోని గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీ(గిఫ్ట్)లో తరగతులు ప్రారంభించాయి.
- ఈ ఏడాది యూకేకు చెందిన సౌతాంప్టన్ వర్సిటీ గురుగ్రామ్‌లో తరగతులను ప్రారంభించనుంది. మరికొన్ని 2026-27, 2027-28ల్లో తరగతులకు శ్రీకారం చుట్టనున్నాయి.
- మొత్తం 14 వర్సిటీల క్యాంపస్‌లకు అనుమతి ఇవ్వగా.. వాటిలో ఒక్క ముంబయిలోనే 6 ఏర్పాటు కానున్నాయి. మరో 3 దిల్లీ చుట్టుపక్కల రానున్నాయి. అహ్మదాబాద్ గిఫ్ట్ సిటీలో ఇప్పటికే 2 ఏర్పాటుకాగా.. బెంగళూరులో 2, చెన్నైలో 1 చొప్పున ఏర్పాటుకు ముందుకొచ్చాయి.
- దేశంలోని ప్రధాన నగరాలకు సంబంధించి ఇంతవరకు కోల్‌కతా, హైదరాబాద్‌లలో ఏర్పాటుకు వర్సిటీలు ముందుకు రాలేదు.

'తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఎక్కువ మంది పీజీ చదివేందుకు విదేశాలకు వెళుతున్నా.. అక్కడే ఉద్యోగాలు చేస్తూ స్థిరపడాలని భావిస్తున్నారు. ఒకవేళ ఇక్కడ నెలకొల్పినా ఇంజినీరింగ్, మెడికల్ విద్య అయితేనే డిమాండ్ ఉంటుంది. ఇలాంటి ఎన్నో అంశాలను ఆయా సంస్థలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటాయి' అని ఆచార్యులు కొందరు విశ్లేషిస్తున్నారు. మలేసియాకు చెందిన లింకన్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుకు ఆసక్తిగా ఉందని వార్తలొచ్చినా ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చలేదు.

**అనుమతి పొందిన విదేశీ వర్సిటీలు, క్యాంపస్‌లు ఏర్పాటు చేసే నగరాలివీ..**

| విశ్వవిద్యాలయం | దేశం | నగరం |
|---|---|---|
| యూనివర్సిటీ ఆఫ్ సౌతాంప్టన్ | యూకే | గురుగ్రామ్ |
| యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ | యూకే | బెంగళూరు |
| యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ | యూకే | ముంబయి |
| యూనివర్సిటీ ఆఫ్ యార్క్ | యూకే | ముంబయి |
| యూనివర్సిటీ ఆఫ్ అబెర్డీన్ | యూకే | ముంబయి |
| ఐఈడీ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ | ఇటలీ | ముంబయి |
| ఇల్లినోయీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | అమెరికా | ముంబయి |
| లా ట్రోబ్ యూనివర్సిటీ | ఆస్ట్రేలియా | బెంగళూరు |
| విక్టోరియా యూనివర్సిటీ | ఆస్ట్రేలియా | దిల్లీ (ఎన్‌సీఆర్) |
| యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ సిడ్నీ | ఆస్ట్రేలియా | గ్రేటర్ నోయిడా |
| వెస్టర్న్ ఆస్ట్రేలియా యూనివర్సిటీ | ఆస్ట్రేలియా | చెన్నై, ముంబయి |
| డైకిన్, వోల్లోంగాంగ్ వర్సిటీలు | ఆస్ట్రేలియా | గాంధీనగర్ గిఫ్ట్ సిటీ |

# ఇంజినీరింగ్ బీ కేటగిరీ సీట్ల భర్తీ గడువు పెంపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో యాజమాన్య కోటా(బీ కేటగిరీ) సీట్ల భర్తీ గడువును రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఈ నెల 18వ తేదీ వరకు పొడిగించింది. తొలుత ఈ నెల 10వ తేదీని తుది గడువుగా నిర్ణయించగా.. ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి జోసా ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తుండటం తదితర కారణాల వల్ల గడువును పొడిగించారు. ఆయా కళాశాలలు విద్యార్థుల జాబితాను ఈ నెల 30వ తేదీలోపు ఉన్నత విద్యామండలికి సమర్పించాల్సి ఉంటుంది.

ఆంధ్రప్రభ ఆదివారం 10-8-2025



## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో

# అడవి బిడ్డలకు ఉచిత విద్య

- ఆదివాసీ ఉచిత విద్యా ప్రణాళిక అమలు
- యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి వెల్లడి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని అడవి బిడ్డలకు విశ్వ విద్యాలయంలో ఎటువంటి ఫీజులను వసూలు చేయకుండా ఉచితంగా ఉన్నత విద్య ను అందించాలని నిర్ణయించింది.ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించినట్టు విశ్వ విద్యాలయ ఉపకులపతి ఘంటా చక్రపాణి ప్రకటించారు. తమ విశ్వవిద్యాలయం ద్వారా గడిచిన నాలుగు దశాబ్దాల్లో చదువుకు దూరమైన లక్షలాది మందికి ఉన్నత విద్యను చేరువ చేశామని చెప్పారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు తదితర తెగల అడవిబిడ్డలకు అండగా నిలవడం, వారి నివాస ప్రాంతాలకు దగ్గరలో ఎలాంటి బోధన రుసుము లేకుండా కేవలం 500 రూపాయల నామమాత్రపు ప్రవేశ ఫీజుతో ఉచితంగా చదువు చెప్పడం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని చెప్పారు ప్రవేశంతో పాటు, పుస్తకాలు, ఇతర దృశ్య శ్రవణ వనరులు వారికి సమకూర్చి రాబోయే ఐదేళ్ళలో కనీసం ఒక వెయ్యి మంది ఆదివాసీ పిల్లలను పట్టభద్రులుగా చేయాలన్నది తమ సంకల్పమని పట్టుదల వివరించారు.ఈ విద్యాసంవత్సరం (2025-26) నుంచి ఈ కార్యక్రమం అమలులోకి వస్తోందని ,ఇందులో చేరడానికి ఆగష్టు 13 చివరి తేదీ అని తెలిపారు.పూర్తి వివరాలకు

**హెల్ప్ డెస్క్:** 040-23680333 / 040-23680555

**కాల్‌సెంటర్:** 1800 5990 101 లేదా వెబ్ సైట్ : www.braou.ac.in l www.online.braou.ac.in ను సంప్రదించాలని కోరారు.

# నేడు ఎడ్‌సెట్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** బీఎడ్ కోర్సులకు నిర్వహించిన ఎడ్‌సెట్-2025 మొదటి విడత సీట్ల కేటాయింపు ఆదివారం జరగనుంది. ఈ మేరకు ఆగస్టు 9వ తేదీన సీట్ల కేటాయింపు చేస్తానని ప్రకటించిన ఉన్నత విద్యామండలి.. తాజాగా తేదీని మారుస్తూ కొత్త తేదీలను విడుదల చేసింది. శనివారం కన్వీనర్ ప్రొఫెసర్ జె. పాండురంగారెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. సీట్ల కేటాయింపు పొందిన అభ్యర్థులు ఆగస్టు 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు తమకు కేటాయించిన కళాశాలలకు వెళ్లి రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈ సమయంలో అవసరమైన అన్ని సర్టిఫికెట్లు, ఫీజు చెల్లింపు రసీదు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రవేశాల ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తకుండా అభ్యర్థులు టీఎస్ఎడ్‌సెట్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మరింత సమాచారం తెలుసుకోవాలని కోరారు.

నవతెలంగాణ

# త్వరలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ

## డిగ్రీలో సిలబస్ మార్చాం

**ముఖాముఖి**

- ఇంగ్లీష్ సబ్జెక్టులో విప్లవం రాబోతున్నది
- ఎప్‌సెట్ మాక్ కౌన్సెలింగ్‌తో విద్యార్థులకు ప్రయోజనం
- సీఎస్ఈలో చేరిన అందరికీ ఉద్యోగాలు రావు
- ఇంజినీరింగ్ కోర్ బ్రాంచీల్లో చేరినా ఉపాధి అవకాశాలు

: నవతెలంగాణతో ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి



విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి చెప్పారు. ఆ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వ్యవసాయం, రైతాంగానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఇక నుంచి విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. నిధులను కేటాయిస్తుందని వివరించారు. డిగ్రీలో సిలబస్‌ను మార్చామన్నారు. ఇంగ్లీష్ సబ్జెక్టులో విప్లవం రాబోతున్నదనీ, విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా మార్పులు చేశామని చెప్పారు. ఇంజినీరింగ్ సహా వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు విజయవంతమయ్యాయని అన్నారు. ఎప్‌సెట్ మాక్ కౌన్సెలింగ్‌తో విద్యార్థులకు ప్రయోజనం కలిగిందన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)లో చేరిన విద్యార్థులందరికీ ఉద్యోగాలు రాబోవని స్పష్టం చేశారు. కోర్ బ్రాంచీల్లో చేరినా ఉద్యోగాలు తప్పనిసరిగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. నవతెలంగాణ పదో వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు బాలకిష్టారెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

### ఇంగ్లీష్ సబ్జెక్టుపై పరిజ్ఞానం ఉంటేనే ఉద్యోగావకాశాలు

'పదో వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు. ప్రజలకు ఉపయోగపడే వార్తలు మరిన్ని రావాలి. డిగ్రీ కరికులమ్ ఎప్పటి నుంచో అప్‌డేట్ చేయలేదు. ఆ ప్రాసెస్‌ను ప్రస్తుత విద్యా సంవత్సరంలో పూర్తి చేశాం. కమిటీలు వేసి కసరత్తు చేశాం. కరికులమ్ మార్చడం యూజీసీ తప్పనిసరి చేసింది. సోషల్ సైన్సెస్‌కు పురుషోత్తం, సైన్స్‌కు మహమూద్, బీఏ, బీకాం, లా, ఇతర కోర్సులకు తాను చైర్మెన్‌గా వ్యవహరించాం. డిగ్రీ ఇంగ్లీష్‌లో విప్లవం రాబోతున్నది. ఆ సబ్జెక్టుపై ఆసక్తి కలిగించేలా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఉదాహరణలు, సంభాషణలు జోడించాలని నిర్ణయించాం. అందుకనుగుణంగా పాఠ్యాంశాలను రూపకల్పన చేశాం. భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందుతాయనీ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉప యుక్తంగా ఉంటుందని భావిస్తున్నాం. విద్యార్థుల సాధన కోసం వర్క్‌బుక్స్ రూపొందిస్తున్నాం. ఆడియో పాఠాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఇంగ్లీష్ సబ్జెక్టును బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరిన విద్యార్థులందరూ చదువుతారు. ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ అంటే భయం. పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్‌కు ప్రాధాన్యత ఉన్నది. కమ్యూనికేషన్ స్కిల్స్‌తోపాటు ఇంగ్లీష్ పరిజ్ఞానం అవసరం. అప్పుడే ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి. ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టాలి. అందుకనుగుణంగా సిలబస్‌లో మార్పులు చేస్తున్నాం.'అని బాలకిష్టారెడ్డి అన్నారు.

### విజయవంతంగా సెట్స్ నిర్వహణ

'రాష్ట్రంలో ఇంజినీరింగ్‌తోపాటు వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షలు (సెట్స్) విజయవంతంగా నిర్వహించాం. ప్రశ్నాపత్రం లీకేజీ లేకుండా, కంప్యూటర్లు మొరాయించకుండా పరీక్షలు జరిగాయి. ఈ ఏడాది హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించాం. దాన్ని విద్యార్థులు స్కాన్ చేస్తే వారి నివాసం నుంచి పరీక్షా కేంద్రానికి ఎంత దూరం ఉంది, ఎంత సమయంలో చేరుకుంటారనే సమాచారం తెలుసుకోవచ్చు. దానివల్ల ఆలస్యంగా రాకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎప్‌సెట్ సహా అన్ని ప్రవేశ పరీక్షలకు 5,20,871 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో 4,74,719 మంది పరీక్షలకు హాజరయ్యారు.'అని బాలకిష్టారెడ్డి వివరించారు.



## ఇంజినీరింగ్ కోర్ బ్రాంచీలపై అవగాహన పెంచాం

'ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), డిగ్రీలో బీఎస్సీ, బీకాం కంప్యూటర్ కోర్సుల్లోనే ఎక్కువ మంది విద్యార్థులు చేరుతున్నారు. కోర్ బ్రాంచీలకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు చెప్తున్నాం. అవగాహన కల్పిస్తున్నాం. సీఎస్ఈలో చేరిన విద్యార్థుల్లో వంద మందికి ఉపాధి అవకాశాలు దొరికితే వెయ్యి మంది చేరుతున్నారు. మిగతా 900 మంది పరిస్థితి ఏంటీ?. వాళ్లు ఉద్యోగాల్లేక రోడ్ల మీదికి వస్తున్నారు. ఇంజినీరింగ్‌లో కోర్ బ్రాంచీలను రక్షించాలి. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కూడా చెప్తున్నారు. కోర్ బ్రాంచీల్లో చేరినా ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయి.'అని బాలకిష్టారెడ్డి అన్నారు.

## కన్వీనర్ కోటా సీట్లు వంద శాతం స్థానికులకే

'ఎప్‌సెట్ ఇంజినీరింగ్ ప్రవేశాల్లో మాక్ కౌన్సెలింగ్‌ను ఈ ఏడాది ప్రవేశపెట్టాం. మాక్ కౌన్సెలింగ్ వల్ల సీట్ల కేటాయింపును చూసుకుని ఎప్‌సెట్ మొదటి విడతలో వెబ్‌ఆప్షన్లను మార్చారు. దానివల్ల 36 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు లోకల్, నాన్ లోకల్ అంశంపై ఉన్నత విద్యామండలి నిర్దిష్టమైన నిర్ణయం తీసుకున్నది. కన్వీనర్ కోటా సీట్లను వంద శాతం స్థానికులకే ఇవ్వాలని నిర్ణయించాం. అన్ని ప్రవేశ పరీక్షల కౌన్సెలింగ్‌ను చేపట్టాం.'అని బాలకిష్టారెడ్డి చెప్పారు.

### డిగ్రీలో కామన్ అకడమిక్ క్యాలెండర్ అమలు

'డిగ్రీ విద్యకు సంబంధించి అన్ని విశ్వవిద్యాలయాల్లో కామన్ అకడమిక్ క్యాలెండర్‌ను అమలు చేయాలని నిర్ణయించాం. డిగ్రీ విద్యార్థులకు కొత్త కోర్సులను అందుబాటులోకి తెచ్చాం. అయితే సిలబస్ అప్‌డేట్‌గా లేదు. దాన్ని గుర్తించి సిలబస్‌ను మార్చాం. ప్రస్తుత విద్యాసంవత్సరంలో డిగ్రీ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు కొత్త సిలబస్ అమల్లోకి వస్తుంది. విద్యార్థుల కోసం రీడింగ్ మెటీరియల్‌ను సిద్ధం చేశాం.'అని బాలకిష్టారెడ్డి చెప్పారు.

### ఇక విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత

'విశ్వవిద్యాలయాలకు సరిపోను నిధుల్లేవనేది, అధ్యాపక పోస్టుల భర్తీ లేదనేది వాస్తవం. సీఎం రేవంత్‌రెడ్డి వర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. దానిమీద కసరత్తు చేస్తున్నాం. ఇప్పటికే వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ అధ్యాపకులు, సిబ్బంది పరిస్థితి ఏంటన్న సమస్య మా ముందుకు వచ్చింది. వారిని రక్షించేందుకు అధ్యయనం చేశాం. ఇందుకోసమే జాప్యం జరిగింది. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తాం. వర్సిటీలకు నిధులు కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను. నా ప్రయత్నం చేశాను. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టికి విజ్ఞప్తి చేశాను. అయినా నిధులు పూర్తిస్థాయిలో రాలేదు. రైతుభరోసా, రైతు రుణమాఫీకి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఇప్పటి నుంచి విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తారు. త్వరలోనే నిధులు వస్తాయి.'అని బాలకిష్టారెడ్డి వివరించారు.

# ఇంజినీరింగ్‌లో 11,638 సీట్లు ఖాళీ

- ప్రభుత్వ కాలేజీల్లోనే అత్యధిక వేకెన్సీలు
- ప్రైవేట్ వర్సిటీల్లో 99.4% సీట్ల భర్తీ
- టీజీఎప్‌సెట్-25 తుది విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్ కాలేజీల్లో 11,638 సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. ఇందులో ప్రభుత్వ కాలేజీల్లోనే అత్యధికంగా మిగిలిపోయాయి. టీజీఎప్‌సెట్-25 తుది విడత సీట్ల కేటాయింపు ఫలితాలు ఆదివారం విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్ tgeapcet.nic.inలో వివరాలు అందుబాటులో ఉంచారు. తుది విడతకు సంబంధించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల 6న పూర్తిచేశారు. 6, 7 తేదీల్లో వెబ్ ఆప్షన్ల ప్రక్రియను ముగించారు. ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 12లోగా ఫీజు చెల్లించి, సోమవారం నుంచి ఈ నెల 13 వరకు కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు. లేదంటే సీట్ల కేటాయింపు రద్దయ్యే అవకాశం ఉంటుందని టీజీఎప్‌సెట్ కన్వీనర్ వెల్లడించారు. మొత్తం 97,369 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. ఇందులో 40,837 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోగా, 91,649 సీట్లలో 80,011 సీట్లు కేటాయించారు. 11,638 సీట్లు మిగిలిపోయాయి. రాష్ట్రంలో 100% అడ్మిషన్లు పొందిన కాలేజీలు 51 ఉన్నాయి. ఇందులో 5 యూనివర్సిటీలు కాగా, 46 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి.

# ఎడ్‌సెట్ మొదటి విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): ఎడ్‌సెట్-2025 మొదటి విడత సీట్ల కేటాయింపు ఆదివారం పూర్తయింది. కన్వీనర్ కోటాలో 14,295 సీట్లు ఉండగా 17,151 మంది అభ్యర్థులు వెబ్ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 9,955 సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. మిగిలిన సీట్లను రెండు, మూడవ విడతలో భర్తీ చేస్తారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారిలో 7,801 మంది(78%) మహిళా అభ్యర్థులే ఉన్నారు. 2,154 మంది పురుషులు మాత్రమే సీట్లు పొందారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి ఈ నెల 11 నుంచి 14లోగా సంబంధిత కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

# ట్రాన్స్‌జెండర్లకు ఉచిత విద్య

## ఓపెన్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ) : బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ట్రాన్స్‌జెండర్లకు ఉచితంగా డిగ్రీ కోర్సులు అందించనున్నట్టు వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. ఆదివారం ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత విద్య అవకాశాన్ని కల్పిస్తున్న మొట్టమొదటి వర్సిటీ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అని పేర్కొన్నారు. ఈ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. వారు ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని, రిజిస్ట్రేషన్ పేరుతో రూ.500 చెల్లిస్తే చాలని పేర్కొన్నారు. ఉచితంగా స్టడీ మెటీరియల్ కూడా అందిస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం 040-23680333/ 040-23680555 ఫోన్ నంబర్లలో లేదా www.braou.ac.in / www.online.braou.ac.in వెబ్‌సైట్లను సంప్రదించాలని సూచించారు.

ఆంధ్రప్రభ సోమవారం 11-8-2025

# ఇకపై అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో ట్రాన్స్ జెండర్లకు ఉచిత విద్య

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాల కల్పించాలనే లక్ష్యంతో డా. బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్లందరికీ ఉచితంగా డిగ్రీ కోర్సులను అందించనున్నట్లు వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ. ఘంటా చక్రపాణి తెలిపారు. సమ్మిళిత విద్యలో ఇది ఒక అద్భుతమైన ముందడుగని ఆయన అభివర్ణించారు. ట్రాన్స్‌జెండర్లకు ఇలాంటి అవకాశం కల్పించిన మొదటి విశ్వవిద్యాలయంగా అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ నిలుస్తోందని పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఈ వినూత్న పథకం కింద, పదోతరగతి, ఇంటర్మీడియట్ తత్సమాన విద్యార్హత కలిగిన ఏ ట్రాన్స్‌జెండర్ అయినా ఈ వర్సిటీ అందించే డిగ్రీ కోర్సుల్లో దేనిలోనైనా చేరవచ్చని వెల్లడించారు. నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 500 లు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. కాగా అన్ని ట్యూషన్ ఫీజులను మినహాయించాలని విశ్వవిద్యాలయం నిర్ణయించిందని తెలిపారు.

ట్యూషన్ ఫీజు మినహాయింపుతో పాటు, ట్రాన్స్‌జెండర్ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్ అందించనున్నామని, అలాగే తరగతులకు హాజరు అయినా ఇతర మాధ్యమాల ద్వారా అభ్యసనం కొనసాగించినా ఎలాంటి ఫీజు వసూలు చేయమని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ అధ్యయన కేంద్రంలో అయినా అడ్మిషన్ పొందొచ్చని, తరగతులకు కూడా అక్కడే హాజరు కావొచ్చని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు తదితర వెనకబడిన తెగలకు చెందిన అడవిబిడ్డలకు ఉన్నత విద్యను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రకటించినట్లు వెల్లడించారు.

# బీఎడ్ మొదటి విడత కౌన్సెలింగ్‌లో 9,955 మందికి సీట్ల కేటాయింపు

• త్వరలోనే రెండో విడత షెడ్యూల్

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** బీఎడ్ కోర్సులకి నిర్వహించిన కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీఎస్ఎడ్‌సెట్) మెదటి విడత సీట్ల కేటాయింపు విడుదలైంది. కన్వీనర్ కోటాలో మొత్తం 14,295 సీట్లు ఉండగా, 17,151 మంది విద్యార్థులు వెబ్ఆప్షన్లను పెట్టుకున్నారు. వీరిలో 9,955 మందికి సీట్లు కేటాయించబడ్డాయి. సీట్లు పొందిన అభ్యర్థులు అవసరమైతే ట్యూషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం జాయినింగ్ రిపోర్ట్ డౌన్‌లోడ్ చేసుకొని, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆగస్టు నుంచి 14 వరకు కేటాయించిన కాలేజీకి హాజరై ధృవీకరణ పూర్తి చేయాలి. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేస్తే సీటు కేటాయింపు జరుగుతోంది.

**కేటగిరి వారిగా కేటాయించిన సీట్లు:**

సీట్లు పొందిన అభ్యర్థుల జాబిత కులాల వారిగా పరిశీలిస్తే...ఓసీ 514 ఎస్సీ (గ్రూప్-1) 52, ఎస్సీ (గ్రూప్-2) 1,548, ఎస్సీ (గ్రూప్-3) 886, ఎస్టీ 1,368, బీసీ-ఏ 918, బీసీ-బీ 1,823, బీసీ-సీ 66, బీసీ-డి1,619, బీసీ-ఈ 972, ఈడబ్ల్యూఎస్ 189, మొత్తం 9955 మంది విద్యార్థులు సీట్లు పొందారు. వారిలో పురుషులు 2,154, మహిళలు 7,801 మంది ఉన్నారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందని విద్యార్థులకు రెండవ విడత కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు.

నవతెలంగాణ సోమవారం 11 ఆగస్టు 2025

# ఇంజినీరింగ్‌లో మిగిలిన సీట్లు 11,638

- ఎప్‌సెట్ తుది విడతలో 80,011 మందికి సీట్ల కేటాయింపు
- 51 కాలేజీల్లో వంద శాతం సీట్ల భర్తీ
- సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 12
- 18,19 తేదీల్లో అంతర్గత స్లైడింగ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఆదివారం సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్‌సెట్ ధ్రువపత్రాల పరిశీలనకు 97,369 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. తుదివిడతలో 40,837 మంది అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 180 ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 91,649 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎప్‌సెట్ తుది విడతలో 80,011 (87.3 శాతం) మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. తుది విడతలో కొత్తగా 4,720 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. 20,028 మంది స్లైడింగ్ చేసుకున్నారని వివరించారు. ఎప్‌సెట్‌లో ఇంకా 11,638 (12.7 శాతం) మిగిలాయని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 6,085 మంది సీట్లు పొందారని పేర్కొన్నారు. ఐదు యూనివర్సిటీలు, 46 ప్రయివేటు కాలేజీలు కలిపి మొత్తం 51 ఇంజినీరింగ్ కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసేందుకు ఈనెల 12వ తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు. కేటాయించిన కాలేజీలో జిరాక్స్ ప్రతులతోపాటు ఒరిజినల్ టీసీని ఇవ్వాలని కోరారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయకుండా కాలేజీలో రిపోర్టు చేయకుంటే సీట్లు రద్దవుతాయని స్పష్టం చేశారు. ఈనెల 11 నుంచి 13 వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. ఈనెల 18,19 తేదీల్లో కేంద్రీకృత ఆన్‌లైన్ స్లైడింగ్ విధానం ఉంటుందని వివరించారు. ఆ కాలేజీలో బ్రాంచ్ మార్పు చేసుకునేందుకు అవకాశముందని తెలిపారు. ఆ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వర్తిస్తుందని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

### సీఎస్ఈ, ఐటీ అనుబంధ కోర్సుల్లో మిగిలిన సీట్లు 5,261

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) అనుబంధ కోర్సులకు భారీగా ఆదరణ ఉన్నది. ఆయా కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. సీఎస్ఈ, ఐటీ అనుబంధ కోర్సుల్లో 65,080 సీట్లుంటే, 59,819 (91.92 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 5,261 సీట్లు మిగిలాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ కోర్సుల్లో 17,754 సీట్లకుగాను 14,118 (79.52 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 3,636 సీట్లు మిగిలాయి. సివిల్, మెకానికల్ అనుబంధ కోర్సుల్లో 7,675 సీట్లుంటే, 5,236 (68.22 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 2,439 సీట్లు మిగిలిపోయాయి. ఇతర ఇంజినీరింగ్ కోర్సుల్లో 1,140 సీట్లుంటే, 838 (73.51 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 302 సీట్లు మిగిలాయి.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
11.07.2025
www.v6velugu.com

# ఫీజుల ఖరారుపై ఎందుకు లేట్?

- కాలేజీలు డిసెంబరులో ప్రతిపాదనలు పంపితే.. జూన్ వరకూ ఎందుకు నిర్ణయం తీసుకోలే?
- ప్రపోజల్స్ పంపాలని కాలేజీలు కూడా టీఏఎఫ్ఆర్ సీపై ఎందుకు ఒత్తిడి చేయలేదని ఆగ్రహం
- పలు కాలేజీల పిటిషన్లపై నేడు మధ్యంతర ఉత్తర్వులు

## టీఏఎఫ్ఆర్ సీ తీరుపై హైకోర్టు అసంతృప్తి



**హైదరాబాద్, వెలుగు:** ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపు ప్రతిపాదనలపై ఏటా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్ సీ) ని హైకోర్టు గురువారం నిలదీసింది. మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి నిర్ణయం తీసుకోలేకపోవడం సరికాదని పేర్కొంది. ఫీజుల పెంపుపై డిసెంబరులో కాలేజీలు ప్రతిపాదనలు పంపితే, జూన్ వరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించింది. ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులు 2022-23 నుంచి 2024-25 బ్లాక్ పీరియడ్ లోని ఫీజులే 2025-26కూ వర్తిస్తాయంటూ ప్రభుత్వం గత నెల 30న జారీ చేసిన జీఓ 26ను సవాలు చేస్తూ సుమారు 11 దాకా కాలేజీలు గురువారం ఉదయం లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి టీఏఎఫ్ఆర్ సీ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, ప్రతిపాదనలు పంపాలని టీఏఎఫ్ఆర్ సీపై ఒత్తిడి ఎందుకు తీసుకురాలేదని కాలేజీలపైనా జడ్జి అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపాదనలు పంపాలని మిమల్ని (కాలేజీలను) టీఏఎఫ్ఆర్ సీ అడగకపోతే, అప్పుడే హైకోర్టును ఎందుకు ఆశ్రయించలేదని అడిగారు. కౌన్సెలింగ్ పూర్తయి అడ్మిషన్ల సమయంలో లంచ్ మోషన్ల రూపంలో పిటిషన్లు వేయడం ఏమిటని ప్రశ్నించారు. "ప్రతిపాదనలు చేస్తామన్న నిర్ణయం ప్రభుత్వానిదేనని టీఏఎఫ్ ఆర్ సీ, టీఏఎఫ్ఆర్ సీ ప్రతిపాదనలు పంపితే ఆమోదించడం తప్ప తమ బాధ్యత లేదని ప్రభుత్వం ఒకదానిపై ఒకటి చెబుతూ ఇలాంటి వివాదాలకు ఆస్కారమిస్తున్నాయి" అని జడ్జి సీరియస్ అయ్యారు.

**డిసెంబరులోనే ప్రపోజల్స్ సమర్పించాం**

కాలేజీల తరఫు సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ డిసెంబరులోనే టీఏఎఫ్ఆర్ సీకి ప్రతిపాదనలు సమర్పించామని, మార్చిలో టీఏఎఫ్ఆర్సీ సమావేశమైందని. అందులో తమ ప్రతిపాద నలు ఆమోదించిందని చెప్పారు. దీనికి రిజిస్టర్‌లో నమోదుచేసిన వివరాలే నిదర్శనమని పేర్కొన్నారు. టీఏఎఫ్ఆర్సీ తరఫు సీనియర్ న్యాయవాది పి. శ్రీరఘు రాం వాదనలు వినిపిస్తూ కాలేజీలు 5 వేల పేజీలతో ప్రతిపాదనలు సమర్పించాయని, వీటిని పరిశీలించడానికి సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో గత బ్లాక్ పీరియడ్ లో వసూలు చేసిన ఫీజులనే ప్రభుత్వం ఈ ఏడాదికి కూడా సిఫారసు చేసిందన్నారు. కాలేజీలు లాభాల కోసం పనిచేయకూడదని సుప్రీంకోర్టు పేర్కొన్నదని గుర్తుచేశారు. ప్రభుత్వం తరఫున రాహుల్ రెడ్డి వాదనలు వినిపిస్తూ టీఏఎఫ్ఆర్సీ ప్రతిపాదనలను ఆమోదించడం వరకే తమ బాధ్యత అని పేర్కొన్నారు. కొన్ని కాలేజీలు గత ఏడాది కన్నా రూ.60 వేలకుపైగా పెంచాలని ప్రతిపాదనలు పంపాయన్నారు. ప్రస్తుతం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే 1.06 లక్షల మంది ఇంజినీరింగ్, 38 వేల ఎంసీఏ, ఎంబీయే విద్యార్థులపై భారం పడుతుందన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మధ్యంతర పిటిషన్లపై శుక్రవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేస్తామంటూ విచారణను వాయిదా వేశారు. అయితే కేశవ్ మెమోరియల్ దాఖలు చేసిన పిటిషన్లను మరో న్యాయమూర్తి ముందు ఉంచాలంటూ రిజిస్ట్రీని ఆదేశించారు.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
11.08.2025
www.v6velugu.com

# బీటెక్‌లో 11,638 సీట్లు మిగిలినయ్

- ముగిసిన ఎప్‌సెట్ ఫైనల్ ఫేజ్ సీట్ల అలాట్‌మెంట్
- 80,011 మందికి సీట్లు
- 51 కాలేజీల్లో వంద శాతం ఫుల్

**హైదరాబాద్, వెలుగు:** టీజీ ఎప్ సెట్ ఫైనల్ ఫేజ్ సీట్ల అలాట్ మెంట్ ప్రక్రియ ముగిసింది. మొత్తం 87.3 శాతం మందికి సీట్లు అలాటయ్యాయి. ఈ మేరకు టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటించారు. బీటెక్ ఫస్టియర్‌లో మొత్తం 180 కాలేజీల్లో 91,649 సీట్లు ఉండగా.. 80,011 మందికి ఫైనల్ ఫేజ్ వరకూ సీట్లు అలాటయ్యాయి. కేవలం ఫైనల్ ఫేజ్‌లో 40,837 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా, వారిలో 20,028 మంది కాలేజీలు మారారు. మరో 4,720 మందికి కొత్త సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 12 లోగా సెల్ఫ్ రిపోర్టు చేయాలని, 13 లోగా కాలేజీల్లో రిపోర్టు చేయాలని అధికారులు సూచించారు. కాగా, కోస్గి గవర్నమెంట్ కాలేజీలో 198 సీట్లలో 56 నిండాయి. ఇక 21 యూనివర్సిటీ సీట్లలో 6,462 సీట్లుంటే 4669 సీట్లు భర్తీ అయ్యాయి. రెండు ప్రైవేటు వర్సిటీల్లో 1386 సీట్లకు 1379 సీట్లు నిండగా, 156 ప్రైవేటు కాలేజీల్లో 83,603 సీట్లకు 73,907 సీట్లు ఫిలప్ అయ్యాయి. బీటెక్ ఫస్టియర్‌లో ఇంకా 11638 సీట్లు మిగిలాయి. కాగా, 51 కాలేజీల్లో వంద శాతం సీట్లు నిండాయి.



## ప్రధాన బ్రాంచుల్లో సీట్ల వివరాలు

| కోర్సు | సీట్లు | భర్తీ | ఖాళీ |
|---|---|---|---|
| సీఎస్ఈ | 30,678 | 28,787 | 1,891 |
| సీఎస్ఈ (ఏఐఎంఎల్) | 15,189 | 14,167 | 1,022 |
| ఈసీఈ | 12,193 | 10,225 | 1,968 |
| సీఎస్ఈ (డేటాసైన్స్) | 8,318 | 7,424 | 894 |
| ఈఈఈ | 4,990 | 3,349 | 1,641 |
| ఐటీ | 4,143 | 3,704 | 439 |
| సివిల్ ఇంజినీరింగ్ | 3,718 | 2,613 | 1,105 |
| మెకానికల్ | 3,457 | 2,150 | 1,307 |

# బీఈడీలో 9,955 మందికి సీట్లు

### సెట్స్ కన్వీనర్ వెల్లడి

**హైదరాబాద్, వెలుగు:** టీజీ ఎడ్ సెట్ ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్ మెంట్ పూర్తయింది. మొత్తం 9,955 మందికి సీట్లు అలాట్ అయ్యాయి. రాష్ట్రంలోని బీఈడీ కాలేజీల్లో కన్వీనర్ కోటా కింద 14295 సీట్లు ఉండగా.. 17,151 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 9955 మందికి సీట్లు అలాట్ చేశామని సెట్స్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగా రెడ్డి తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 14లోపు కాలేజీల్లో రిపోర్టు చేయాలని ఓ ప్రకటనలో ఆయన సూచించారు. అత్యధికంగా బీసీ-బీ కేటగిరిలో 1823 మంది, బీసీ-డీలో 1619 మందికి, ఎస్సీ గ్రూప్2లో 1548 మందికి, ఎస్టీలో 1368 మందికి సీట్లు అలాట్ చేశారు.

ఈనాడు సోమవారం ఆగస్టు 11, 2025

# చివరి విడత ఎప్‌సెట్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు

- 18, 19 తేదీల్లో బ్రాంచీలు మారేందుకు ఇంటర్నల్ స్లైడింగ్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలల్లో భర్తీకాని బీటెక్ సీట్ల సంఖ్య చివరి విడత కౌన్సెలింగ్‌లో మరింత పెరిగింది. చివరి విడత సీట్లను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధికారులు ఆదివారం కేటాయించారు. రెండో విడత సీట్ల కేటాయింపు సందర్భంగా కోస్గి ప్రభుత్వ కళాశాలలో 198 సీట్లలో కేవలం 41 సీట్లు భర్తీ కాగా...చివరి విడతలో మొత్తం 56 మందికి సీట్లు కేటాయించారు. వర్సిటీ కళాశాలల్లో రెండో విడత నాటికి 1,256 సీట్లు ఖాళీగా ఉండగా.. తాజాగా ఆ సంఖ్య 1,793కు పెరగడం గమనార్హం. చివరి విడత కౌన్సెలింగ్‌లో మొత్తం 80,011 మందికి సీట్లు కేటాయించారు. వారిలో కొత్తగా 4,720 మందికి సీట్లు దక్కాయి. చివరి విడత సీట్ల కేటాయింపు తర్వాత ఇంకా రాష్ట్రంలో 11,638 సీట్లు మిగిలిపోయాయి. అయితే సీట్లు పొందిన వారిలో కొంత మంది చేరకపోవచ్చని భావిస్తున్నారు.

## విద్యార్థులు ఏం చేయాలి?

మూడో విడతలో కొత్తగా సీట్లు పొందిన వారు ఈనెల 12వ తేదీలోపు ఫీజు చెల్లించి.. 13వ తేదీలోపు ఆయా కళాశాలల్లో రిపోర్ట్ చేస్తేనే సీటు ఉంటుంది. ఒకవేళ రెండో విడతలో ఒక కళాశాలలో సీటు వచ్చి.. చివరి విడతలో మరో కళాశాలలో వచ్చినా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌తో పాటు స్వయంగా కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. చివరి విడతలో అధిక ఫీజు ఉన్న కళాశాలలో సీటు వస్తే అంత మేరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ రెండో విడత కళాశాలలో బ్రాంచీ మారినా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి.. రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని ప్రవేశాల కమిటీ అధికారులు తెలిపారు. కళాశాలలో మరో బ్రాంచీ మారేందుకు ఈ నెల 18, 19 తేదీల్లో ఇంటర్నల్ స్లైడింగ్ నిర్వహిస్తారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లోనే వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి.

## ఇదీ సీట్ల కేటాయింపు...

| విద్యాసంస్థలు | సీట్ల సంఖ్య | భర్తీ | ఖాళీ సీట్లు | భర్తీ శాతం |
|---|---|---|---|---|
| ప్రభుత్వ (1) | 198 | 56 | 142 | 28.20 |
| వర్సిటీ (21) | 6,462 | 4,669 | 1,793 | 72.20 |
| ప్రైవేట్ వర్సిటీ (2) | 1,386 | 1,379 | 7 | 99.40 |
| ప్రైవేట్ (156) | 83,603 | 73,907 | 9,696 | 88.40 |
| మొత్తం (180) | 91,649 | 80,011 | 11,638 | 87.30 |

సోమవారం । 11 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఇంజనీరింగ్‌లో మిగిలిపోయిన సీట్లు 11,638

- మొత్తంగా భర్తీ అయినవి 80,011 సీట్లు
- సివిల్, మెకానికల్‌లో 68 శాతమే భర్తీ
- 91 శాతం నిండిన కంప్యూటర్ కోర్సుల సీట్లు
- తుది విడత సీట్లు కేటాయించిన సాంకేతిక విద్యా విభాగం

సాక్షి, హైదరాబాద్: తుది దశ కౌన్సెలింగ్ పూర్తయినా ఇంజనీరింగ్‌లో ఇంకా 11,638 కన్వీనర్ కోటా సీట్లు మిగిలిపోయాయి. ఎప్పటిలాగే కంప్యూటర్ కోర్సులకు డిమాండ్ పెరిగింది. సివిల్, మెకానికల్, ఈఈఈ కోర్సుల్లోనే సీట్లు ఎక్కువగా మిగిలాయి. అయితే, గ్రామీణ ప్రాంతాలు, నాణ్యత లేని కాలేజీల్లో కంప్యూటర్ బ్రాంచీల్లో సీట్లకు ఆప్షన్లు తగ్గాయి. దీంతో ఈ కాలేజీల్లో 5,261 సీట్లు మిగిలిపోయాయి. తుది దశ కౌన్సెలింగ్‌లో భాగంగా సాంకేతిక విద్యా విభాగం ఆదివారం సీట్లు కేటాయించింది. ఈ దశలో 40,837 మంది 16,86,699 ఆప్షన్లు ఇచ్చారు. కన్వీనర్ కోటా కింద ప్రభుత్వ, ప్రైవేటు రంగానికి చెందిన మొత్తం 180 కాలేజీలు కౌన్సెలింగ్‌లో పాల్గొన్నాయి. మొత్తం 91,649 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తుది దశ ముగిసే నాటికి 80,011 (87.3 శాతం) సీట్లు కేటాయించారు. ఇంకా 11,638 సీట్లు మిగిలిపోయాయి. 46 ప్రైవేటు, 5 యూనివర్సిటీల పరిధిలోని 51 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఈడబ్ల్యూఎస్ కోటా కింద 6,085 సీట్లు వచ్చాయి. ఈ విడతలో కొత్తగా విద్యార్థులు 4,720 మంది సీట్లు పొందారు. 20,028 మంది బ్రాంచీలు మార్చుకున్నారు. సీట్లు పొందినవారు ఈ నెల 13లోగా కాలేజీల్లో రిపోర్టు చేయాలని అధికారులు సూచించారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆన్‌లైన్ స్లైడింగ్ నిర్వహిస్తారు. దీని ద్వారా కాలేజీల్లో అంతర్గతంగా బ్రాంచీలు మార్చుకునే వెసులుబాటు ఉంటుంది. కంప్యూటర్, దాని అనుబంధ ఎమర్జింగ్ కోర్సుల్లో 65,080 సీట్లు ఉంటే, 59,819 (91.92 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. ఎలక్ట్రానిక్స్, దాని అనుబంధ బ్రాంచీల్లో 17,754 సీట్లు ఉంటే, 14,118 (79.52 శాతం) భర్తీ అయ్యాయి. సివిల్, మెకానికల్ వాటి అనుబంధ బ్రాంచీల్లో 7,675 సీట్లు ఉంటే, 5,236 (68.22 శాతం) నిండాయి.

**ప్రధాన బ్రాంచీల్లో సీట్ల కేటాయింపు**

| బ్రాంచీ | మొత్తం సీట్లు | భర్తీ | మిగిలినవి | భర్తీ శాతం |
|---|---|---|---|---|
| సీఎస్ఈ | 30,678 | 28,787 | 1,891 | 93.84 |
| ఐటీ | 4,143 | 3,704 | 439 | 89.40 |
| డేటాసైన్స్ | 8,318 | 7,424 | 894 | 89.25 |
| సైబర్ సెక్యూరిటీ | 1,861 | 1,811 | 50 | 97.31 |
| సీఎస్ఈ (ఏఐఎంఎల్) | 15,189 | 14,167 | 1,022 | 93.27 |
| ఈసీఈ | 12,193 | 10,225 | 1,968 | 83.86 |
| ఈఈఈ | 4,990 | 3,349 | 1,641 | 67.11 |
| మెకానికల్ | 3,457 | 2,150 | 1,307 | 62.19 |
| సివిల్ | 3,718 | 2,613 | 1,105 | 70.28 |

# నేటితో పీజీ ప్రవేశ పరీక్షల ముగింపు

- 15న ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ: పీజీ ప్రవేశ పరీక్షలు 11వ తేదీతో ముగియనున్నాయి. ఫలితాలను ఈ నెల 15న విడుదల చేయనున్నట్లు టీజీ పీజీఈసెట్-2025 కన్వీనర్ పాండు రంగారెడ్డి తెలిపారు. తొలుత ఐదేళ్ల పీజీ ఇంటిగ్రేటెడ్ కోర్సుల ఫలితాలను విడుదల చేసి కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అందుకు సంబంధించి 12 సబ్జెక్టుల ప్రాథమిక కీని విడుదల చేసినట్లు తెలిపారు. కొన్నేళ్లుగా ఆలస్యమవుతున్న పీజీ కోర్సుల విద్యా సంవత్సరాన్ని సరిచేసేందుకు.. త్వరితగతిన ఫలితాలను విడుదల చేసి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# 9955 బీఈడీ సీట్ల కేటాయింపు

సాక్షి, హైదరాబాద్: ఎడ్‌సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా తొలి దశలో ఆదివారం 9955 బీఈడీ సీట్లను కేటాయించారు. మొత్తం 14295 సీట్లు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు ఇచ్చిన ఆప్షన్లను బట్టి సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 14లోగా రిపోర్టు చేయాలని సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి సూచించారు.

THE HINDU
Tuesday, August 12, 2025
HYDERABAD
South

# One-day workshop organised on NIRF

**The Hindu Bureau**
HYDERABAD

The National Institutional Ranking Framework (NIRF) is not merely a ranking exercise, but a roadmap for institutional excellence, said Telangana Council of Higher Education Chairman V. Balakista Reddy on Monday.

Stressing the significance of the National Education Policy 2020 and the role of national rankings in attracting funding from national and international agencies, he advised Vice Chancellors from 12 State universities, officials, and directors for strategic planning, quality data management to enhance performance.

The workshop held at Sri Konda Laxman Telangana Horticultural University, Mulugu, with a focus on how to improve rankings of universities in the State, he said institutions must cultivate Academic Social Responsibility.

Telangana Today

Tuesday
August 12, 2025
HYDERABAD

# V-Cs meeting to improve NIRF rankings held

CITY BUREAU
Hyderabad

A brainstorming workshop on improving Telangana Universities' NIRF rankings was conducted at Sri Konda Laxman Telangana Horticultural University (SKLTGHU), Mulugu, on Monday.

The programme brought together representatives from 12 Universities, including Vice Chancellors, Deans, and IQAC Directors, to enhance awareness, understanding, and preparedness for improving institutional performance in NIRF rankings.

TGCHE Chairman Prof. V Balakista Reddy highlighted the significance of the NEP 2020 and stressed the need for strategic planning, quality data management, and clear benchmarks to enhance performance. He called for improving student discipline, attendance, and institutional self-revenue generation, while advocating the cultivation of Academic Social Responsibility on the lines of CSR and emphasised that NIRF rankings are not just numbers but reflect an institution's academic strength, research productivity, student outcomes, and vision.

SKLTGHU VC, Dr. D Raji Reddy, Mahatma Gandhi University, VC, Prof. Khaja Althaf Hussain, JNTU-Hyderabad VC, Prof. T Kishen Kumar Reddy, Kakatiya University VC, Prof. Pratap Reddy raised various issues related to the topic.

సాక్షి
మంగళవారం, 12, ఆగస్టు, 2025

# నిధులివ్వకపోతే ర్యాంకులెలా?

- బోధన సిబ్బంది లేరు..ప్రాజెక్టుల్లేవు
- ప్రైవేటు యూనివర్సిటీలతో పోటీ కష్టమే
- ఎన్ఐఆర్ఎఫ్ వర్క్‌షాప్‌లో వీసీల స్పష్టీకరణ
- సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్న మండలి చైర్మన్

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే జాతీయ స్థాయిలో ర్యాంకులు ఎలా సాధిస్తామని రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉప కులపతులు ప్రశ్నించారు. 'వర్సిటీల్లో మౌలిక వసతుల్లేవు..బోధన సిబ్బంది (ఫ్యాకల్టీ) సరిపడా లేరు..ప్రభుత్వం నిధులివ్వడం లేదు. మరోవైపు ప్రాజెక్టులూ రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు వర్సిటీలతో పోటీ పడమంటే కుదిరే పనేనా?' అంటూ నిలదీశారు. వీసీలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ర్యాంకుల కోసం మాత్రం కృషి జరగాల్సిందేనని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి చెప్పారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీలో సోమవారం 'నేషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)'పై వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల నుంచి వీసీలు, డీన్‌లు, డైరెక్టర్లు హాజరయ్యారు. తమ వర్సిటీల పరిధిలో ఉన్న పలు సమస్యలను ప్రస్తావించారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల కోసం ప్రైవేటు వర్సిటీలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని, వాటితో తాము పోటీ పడే పరిస్థితి కన్పించడం లేదని వీసీలు నిస్సహాయత వ్యక్తం చేశారు.

**అన్ని వర్సిటీలదీ ఒకటే పరిస్థితి..**

'ఒక్కో యూనివర్సిటీలో 74 శాతం వరకు సిబ్బంది ఖాళీలున్నాయి. 2,825 అధ్యాపక పోస్టులు మంజూరైతే, ఉన్న రెగ్యులర్ సిబ్బంది కేవలం 873 మంది మాత్రమే. మిగతా వాళ్ళంతా తాత్కాలిక ఉద్యోగులే. అలాంటప్పుడు బోధనలో జవాబుదారీతనం ఎందుకు ఉంటుంది? ఫ్యాకల్టీ కొరత కారణంగా విద్యా ప్రమాణాలు అడుగంటిపోతున్నాయి. ముఖ్యంగా నిధులు ఇవ్వకపోవడం అన్నిటికీ మూలకారణంగా ఉంది. వందేళ్ళ చరిత్ర ఉన్న ఓయూలో పరిశోధనలు తగ్గిపోయాయి. మరోవైపు పరిశోధన ప్రాజెక్టులూ తగ్గాయి. ప్రభుత్వం 1,267 అధ్యాపక పోస్టులు మంజూరు చేసినా, ఉన్న సిబ్బంది 340 మందే. కాంట్రాక్టు అధ్యాపకులతో కాలం వెళ్ళదీయాల్సి వస్తోంది. జేఎన్‌టీయూహెచ్‌లో 410 అధ్యాపకులుండాలి కానీ 169 మందే ఉన్నారు. దీంతో కీలకమైన ఇంజనీరింగ్ బోధనలో ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. పాలమూరు వర్సిటీకి కేటాయించేదే రూ.10 కోట్లు. ఇచ్చేది రూ.7 కోట్ల లోపే. ఏడు విభాగాలకు 84 పోస్టులు మంజూరైతే 17 పోస్టుల్లోనే అధ్యాపకులున్నారు. తెలంగాణ వర్సిటీకి 152 ప్రొఫెసర్ పోస్టులు మంజూరైనా, ఉన్నది కేవలం 61 మంది మాత్రమే. ఈ వర్సిటీకి పదేళ్ళుగా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కాకతీయ వర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 97 కోట్లు మాత్రమే వస్తున్నాయి. దీంతో అంతర్గత సమీకరణల ద్వారా రూ. 53 కోట్లు సమకూర్చుకుంటున్నారు. 405 రెగ్యులర్ అధ్యాపకుల పోస్టులకు గాను 83 మందే ఉన్నారు..'అని ఆయా వర్సిటీల వీసీలు తెలిపారు.

### ర్యాంకుల కోసం కృషి జరగాల్సిందే: ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



క్వాలిటీ డేటా మేనేజ్‌మెంట్‌తో ర్యాంకుల కోసం వ్యూహాత్మకంగా ముందుకెళ్ళాలని వీసీలకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి సూచించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా నిధులు సొంతంగా సమకూర్చుకోవాలని చెప్పారు. జాతీయ ర్యాంకులను అంతర్జాతీయ సంస్థలు ప్రామాణికంగా తీసుకుంటున్నందున నైపుణ్యంతో కూడిన బోధన అందించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, వీసీలు డాక్టర్ డి.రాజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కిషన్‌కుమార్ రెడ్డి, జీఎన్ శ్రీనివాస్, జ్ఞాన ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలి

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య**

నాంపల్లి: పెండింగ్‌లో ఉన్న రూ.6 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించాలని, బీసీ, ఈబీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట విద్యార్థులు ఆందోళన చేపట్టారు. విద్యార్థులు ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముట్టడికి యత్నించగా పోలీసులు భగ్నం చేశారు. దీంతో విద్యార్థులు గేటు బయటే రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆర్.కృష్ణయ్య అక్కడికి చేరుకుని విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన రోడ్డుపై కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రజాసంక్షేమం పేరుతో లక్షల కోట్లు అప్పులు తెస్తున్న ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఫీజు బకాయిల కోసం అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్నా కనీసం రూ.20 కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. ఫీజులు కట్టాలని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, సంబంధిత కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అన్నారు. సర్టిఫికెట్లు లేని కారణంగా ఉద్యోగాలకు విద్యార్థులు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ వర్సిటీల్లోనూ బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల వద్దకు ఉన్నత విద్యా మండలి కార్యాలయ సూపరింటెండెంట్ గంగాధర్ విచ్చేసి వినతి పత్రాన్ని స్వీకరించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తున్న ఆర్.కృష్ణయ్య

# పదిలో ముగ్గురే గ్రాడ్యుయేట్లు!

పదిలో ముగ్గురే.. అవును మీరు చదువుతున్నది నిజమే. దేశంలో పది మంది యువతలో ముగ్గురు మాత్రమే డిగ్రీ, ఆపై వరకు చదువుకున్నారు. మిగిలిన వారంతా ఇంటర్/డిప్లొమాకే పరిమితమవుతున్నారు. దేశంలో 15–29 సంవత్సరాల మధ్య వయసు గల యువత సుమారు 42 కోట్ల మంది ఉన్నారు. మొత్తం జనాభాలో వీరి వాటా దాదాపు 29%. వీరిలో సుమారు కోటికి పైగా నిరక్షరాస్యులు ఉన్నారు.

**- సాక్షి, స్పెషల్ డెస్క్**

**యూత్‌లో 31% మందికే డిగ్రీ, ఆపై చదువులు**

**మిగిలిన వారంతా ఇంటర్/డిప్లొమాకే పరిమితం**

**ఉన్నత చదువులకు పల్లె యువత చాలా దూరం**

**నిరక్షరాస్యులుగా 1.3 కోట్ల మంది యువత**



ఒక వ్యక్తి ఆలోచనలను తీర్చిదిద్దడంలో సహాయపడే కీలక అంశాల్లో విద్య ఒకటి. ముఖ్యంగా యువత.. దేశంలో ఉత్పాదక శక్తులుగా, విలువైన మానవ వనరులుగా, వినూత్న పౌరులుగా మారడానికి వీలు కల్పించే ఆయుధం కూడా అదే. అలాంటి విద్య.. ప్రత్యేకించి ఉన్నత విద్య మనదేశంలో ఇప్పటికీ గ్రామీణులకు అందని ద్రాక్షలానే ఉంది. అక్షరాస్యత స్థాయులు స్థిరంగా పెరుగుతున్నప్పటికీ దేశవ్యాప్తంగా సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉన్న విద్య నాణ్యత ఇప్పటికీ ఆశించిన స్థాయిలో లేదని 'పీపుల్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్జ్యూమర్ ఎకానమీ' (పీఆర్ఐసీఈ) విడుదల చేసిన 'నావిగేటింగ్ ది యూత్ ఫ్రాంటియర్' అనే పరిశోధనా పత్రం వెల్లడించింది. ఈ విషయంలో పట్టణాలకు, పల్లెలకు మధ్య అసమానత స్పష్టంగా కనిపిస్తోందని తెలిపింది.

## ఉన్నత చదువులు పట్టణాలకే..

దేశవ్యాప్తంగా 2024–25 నాటికి మొత్తం యువతలో 24% మంది.. అంటే సుమారు 9.9 కోట్ల మంది డిగ్రీ పూర్తి చేశారు. వీరిలో గ్రామీణ ప్రాంతాల వారి వాటా 52 శాతం. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా దాదాపు 3 కోట్ల మంది అందుకున్నారు. వీరిలో 66 శాతం పట్టణవాసులే కావడం గమనార్హం. ఇతర ఉన్నత చదువులు చదివిన 20 లక్షల మంది యువతలో పట్టణ ప్రాంతాలవారు ఏకంగా 85 శాతం ఉన్నారు. అంటే ఉన్నత చదువులు పట్టణాలకే పరిమితం అవుతున్నట్టు స్పష్టం అవుతోంది. మొత్తం యువతలో ప్రాథమిక విద్య అభ్యసించిన వారు 7.3 కోట్లు (17%), మెట్రిక్ 7.6 కోట్లు (18%), ఇంటర్ 9.3 కోట్లు (22%), టెక్నికల్/డిప్లొమా చేసినవారు 3.6 కోట్లు (9%) ఉన్నారు. యూత్‌లో 3% అంటే 1.3 కోట్ల మంది నిరక్షరాస్యులుగా మిగిలిపోయారు. ప్రాంతాలవారీగా చూస్తే డిగ్రీ, ఆపై చదువులు చదివిన వారు దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా ఉన్నారు.

విద్య స్థాయి పట్టణాలు, పల్లెల్లో ఇలా (శాతాల్లో)

| చదువు | పట్టణాలు | పల్లెలు |
|---|---|---|
| నిరక్షరాస్యులు | 2 | 4 |
| ప్రాథమిక విద్య | 11 | 21 |
| మెట్రిక్ | 18 | 18 |
| ఇంటర్ | 23 | 21 |
| టెక్నికల్ | 10 | 7 |
| గ్రాడ్యుయేషన్+ | 36 | 28 |

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా మొత్తం యువతలో గ్రాడ్యుయేషన్, ఆపై ఉన్నత చదువులు చదివిన వారు అధికంగా ఉన్నది ఎక్కడంటే.. (శాతాల్లో)

| | |
|---|---|
| కేరళ | 60 |
| పుదుచ్చేరి | 58 |
| చండీగఢ్ | 55 |
| తమిళనాడు | 52 |
| ఢిల్లీ | 52 |
| తెలంగాణ | 44 |
| హరియాణా | 42 |
| గోవా | 41 |
| ఆంధ్రప్రదేశ్ | 41 |
| హిమాచల్ ప్రదేశ్ | 40 |



| చదువు | సంఖ్య (కోట్లలో) | శాతం | గ్రామీణం |
|---|---|---|---|
| నిరక్షరాస్యులు | 1.3 | 3 | 90 |
| ప్రాథమిక విద్య | 7.3 | 17 | 82 |
| మెట్రిక్ | 7.6 | 18 | 69 |
| ఇంటర్ | 9.3 | 22 | 66 |
| టెక్నికల్/డిప్లొమా | 3.6 | 9 | 60 |
| గ్రాడ్యుయేషన్ | 9.9 | 24 | 52 |
| పీజీ | 3 | 7 | 34 |
| ఇతర | 0.2 | 0.4 | 15 |
| మొత్తం | 42 | 100 | 64 |

చదువులపరంగా స్త్రీలు, పురుషుల శాతం

| చదువు | స్త్రీలు | పురుషులు |
|---|---|---|
| నిరక్షరాస్యులు | 5 | 2 |
| ప్రాథమిక విద్య | 20 | 15 |
| మెట్రిక్ | 19 | 17 |
| ఇంటర్ | 22 | 22 |
| సాంకేతిక విద్య | 5 | 11 |
| గ్రాడ్యుయేషన్+ | 29 | 33 |

దక్షిణాదిలో ఇలా (శాతాల్లో)



| | |
|---|---|
| నిరక్షరాస్యులు | 1 |
| ప్రాథమిక విద్య | 8 |
| మెట్రిక్ | 14 |
| ఇంటర్ | 21 |
| సాంకేతిక విద్య | 16 |
| గ్రాడ్యుయేషన్+ | 39 |

ఈనాడు మంగళవారం ఆగస్టు 12, 2025



ఉద్యానవర్సిటీపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బాలకిష్టారెడ్డి, ఉపకులపతులు

# సీఎస్ఆర్ తరహాలో వర్సిటీలు ఏఎస్ఆర్ అమలు చేయాలి: బాలకిష్టారెడ్డి

ఈనాడు,హైదరాబాద్ - న్యూస్‌టుడే, ములుగు: ఉన్నత విద్యారంగంలో జాతీయస్థాయిలో తెలంగాణ సత్తాచాటాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి సూచించారు. పరిశ్రమలు అమలుచేసే సీఎస్ఆర్ తరహాలోనే విశ్వవిద్యాలయాలు అకడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(ఏఎస్ఆర్)ను అమలుచేయడం ద్వారా సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈసారి అన్ని వర్సిటీలు అత్యుత్తమ ర్యాంకుల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కొండా లక్ష్మణ్ ఉద్యాన వర్సిటీలో.. వర్సిటీ, ఉన్నత విద్యామండలి సంయుక్తంగా సోమవారం జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ విధానాలపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. విద్యా ప్రమాణాలకు జాతీయ స్థాయి ర్యాంకులు అద్దం పడతాయన్నారు. 'ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలు త్వరితగతిన నిర్ణయాలు తీసుకొని, నిధులు ఖర్చు చేస్తూ.. జాతీయ ర్యాంకింగ్‌ను పెంచుకునేందుకు పోటీ పడుతున్నాయి. ప్రభుత్వ వర్సిటీలు మాత్రం నిధుల కోసం వెతుక్కోవాల్సి వస్తోంది. పాలకమండళ్లలో తీసుకున్న నిర్ణయాల మినిట్స్ కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇక వర్సిటీల ర్యాంకింగ్ ఎలా మెరుగుపడుతుంది?' అని కొందరు ఉపకులపతులు సదస్సులో అసంతృప్తి వ్యక్తంచేశారు. విద్యామండలి ఛైర్మన్ ఉపాధ్యక్షుడు ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, ఉపకులపతులు ప్రతాప్‌రెడ్డి, ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కిషన్ కుమార్‌రెడ్డి, ఉద్యాన వర్సిటీ వీసీ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ | హైదరాబాద్, మంగళవారం 12 ఆగస్టు 2025

# ఇంజినీరింగ్ సీటు.. క్యాన్సిల్ ఆప్షనేదీ?

- ఫైనల్ ఫేజ్ తర్వాత సీట్ల రద్దుకు అవకాశం లేదు
- నచ్చిన కాలేజీలో సీటు రాని విద్యార్థుల ఆందోళన
- ఫీజు కోల్పోతున్న విద్యార్థులు
- సర్టిఫికెట్లు ఇవ్వబోమంటూ తెగేసి చెబుతున్న కాలేజీలు

హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే తెలంగాణ): ఎప్‌సెట్ వెబ్‌కౌన్సెలింగ్‌లో పాల్గొని, నచ్చని కాలేజీలో సీటు వచ్చిన విద్యార్థుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా తయారయ్యింది. సీట్లు రద్దుచేసుకునే అవకాశం లేకపోవడం, కట్టిన ఫీజులు వాపసు రాకపోవడంతో అంతా గందరగోళంగా తయారయ్యింది. ఇంజినీరింగ్ సీట్ల భర్తీలో భాగంగా ఇప్పటివరకు మూడు విడతల కౌన్సెలింగ్ ముగిసింది. రెండో విడత కౌన్సెలింగ్ తర్వాతే విద్యార్థుల నుంచి ఫీజు కట్టించుకున్నారు. కాలేజీల్లో టీసీ, ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్‌లు సమర్పించాలన్నారు. అయితే రెండో విడతలో సీటు కన్ఫర్మ్ చేస్తేనే మూడో విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనే అవకాశమిస్తామన్నారు. దీంతో నచ్చిన కాలేజీలో సీటు రానివారు, మూడో విడతలో మంచి కాలేజీలో సీటు వస్తుందన్న ఆశతో ఫీజు కట్టి, కాలేజీల్లో టీసీలు సమర్పించారు. కొన్ని కాలేజీలు విద్యార్థుల నుంచి టీసీతోపాటు అన్ని రకాల సర్టిఫికెట్లు తీసుకున్నాయి. ఆదివారం మూడో విడత సీట్లు కేటాయించారు. మూడో విడతలోనూ విద్యార్థులకు నచ్చిన కాలేజీల్లో, బ్రాంచీలో సీట్లు రాలేదు. దీంతో డిగ్రీ లేదా ప్రైవేట్ వర్సిటీల్లో లేదా మేనేజ్‌మెంట్ కోటాలో అడ్మిషన్లు పొందులానుకుంటున్నారు. రీయింబర్స్‌మెంట్ అర్హత ఉన్నవారు నామమాత్రపు ఫీజులు చెల్లించగా, జనరల్ క్యాటగిరీ విద్యార్థులు మొత్తం ట్యూషన్ ఫీజులు కట్టాల్సి వచ్చింది. మూడో విడత కౌన్సెలింగ్‌లో సీట్ల రద్దు ఆప్షన్ ఇవ్వలేదు. రెండో విడతలో ఫీజు కట్టిన వారికి వాపసు వచ్చే అవకాశంలేదు. దీంతో ఆయా విద్యార్థులు లబోదిబోమంటున్నారు. ఇదే విషయంపై 15 మంది విద్యార్థులు ఎప్‌సెట్ క్యాంప్ ఆఫీసర్‌ను కలిసి, తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఓ విద్యార్థికి ఇబ్రహీంపట్నంలోని శ్రీదత్త కాలేజీలో సీటు రాగా, రెండో విడత తర్వాత ఫీజు చెల్లించి, సర్టిఫికెట్లు సమర్పించాడు. మూడో విడతలో మొయినాబాద్‌లోని జేబీఐటీ కాలేజీలో సీటు కేటాయించారు. ఈ రెండు సీట్ల పట్ల విద్యార్థి అయిష్టత చూపగా, ఇతను చెల్లించిన ఫీజులు వాపసు వచ్చే అవకాశం లేదని తన గోడు వెళ్లబోసుకున్నాడు. ఇదే విషయంపై ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ క్యాంప్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను ఆరా తీయగా, విద్యార్థులెవరైనా సీటు రద్దుచేసుకుంటే వారు చెల్లించిన ఫీజులను వాపసుచేస్తామన్నారు. సర్టిఫికెట్లను కాలేజీలోనే తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# ప్రైవేట్ పోటీని తట్టుకోలేకపోతున్నం

- యూనివర్సిటీ వీసీల ఆవేదన

హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్రంలో ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలు పెరిగిపోతున్నాయి. ఒక్కో వర్సిటీ వేలకు వేల మందిని చేర్చుకుంటున్నాయి. వీటి నుంచి పోటీని తట్టుకోలేకపోతున్నాం. వర్సిటీల్లో రిక్రూట్‌మెంట్ లేదు. నిధులు సరిపోవడంలేదు. ప్రమాణాలనెలా మెరుగుపరిచేది' అంటూ పలువురు వర్సిటీల వైస్ చాన్స్‌లర్లు సోమవారం ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌పై సోమవారం ములుగులోని హార్టికల్చర్ వర్సిటీలో జాతీయస్థాయి సదస్సు నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, పలు వర్సిటీల వీసీలు హాజరయ్యారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌పై కన్సల్టెంట్ నిపుణుడు డాక్టర్ కే వీరాంజనేయులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జాతీయ, అంతర్జాతీయ భాగస్వామ్యం, ప్లేస్‌మెంట్స్ తదితర వాటిని వివరించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, పలు వర్సిటీల వీసీలు కిషన్‌కుమార్‌రెడ్డి, రాజిరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, ప్రతాప్‌రెడ్డి, జీఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# One-day workshop organised on NIRF

**The Hindu Bureau**
HYDERABAD

The National Institutional Ranking Framework (NIRF) is not merely a ranking exercise, but a roadmap for institutional excellence, said Telangana Council of Higher Education Chairman V. Balakista Reddy on Monday.

Stressing the significance of the National Education Policy 2020 and the role of national rankings in attracting funding from national and international agencies, he advised Vice Chancellors from 12 State universities, officials, and directors for strategic planning, quality data management to enhance performance.

The workshop held at Sri Konda Laxman Telangana Horticultural University, Mulugu, with a focus on how to improve rankings of universities in the State, he said institutions must cultivate Academic Social Responsibility.

Nit
Nan
and
date
12-
of
GHI
see
DIP
Tend
(2) H
5-Wa
Divis
Cont
Last
at 1
can
DIP
Adv
e-
SE
No
26
26
26

# ఉన్నత విద్యలో నాణ్యతను పెంచేందుకు కృషి

- అంతర్జాతీయ, జాతీయ సహకారం పొందుదాం
- జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో వైస్‌చాన్స్‌లర్లు



వర్క్‌షాప్‌లో యూనివర్సిటీల వైస్‌చాన్స్‌లర్‌లు

గజ్వేల్/ములుగు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యలో నాణ్యతను పెంచేందుకు కృషి చేద్దామని ఆయా యూనివర్సిటీల వైస్‌చాన్స్‌లర్లు ఉద్ఘాటించారు. సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవర్సిటీలో జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌పై ఒక రోజు వర్క్‌షాప్‌ను ఉద్యానవర్సిటీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన అదనపు లైబ్రరీని ప్రారంభించారు. ఉద్యానవర్సిటీ వీసీ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యలో నాణ్యతను పెంచడంతోపాటు ర్యాంకింగ్‌ల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు డిజిటల్ లైబ్రరీని ఉపయోగించుకునే విధంగా షైలాఫ్ట్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్ పద్ధతులు, ఉత్తమ విధానాలపై సమగ్ర నివేదికను డాక్టర్ వీరాంజనేయులు అందజేశారు. ర్యాంకింగ్‌ను ప్రభావితం చేసే సవాళ్లు, వాటిని అధిగమించడానికి అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలను గూర్చి వివరించారు. ర్యాంకింగ్‌లు తగ్గడానికి ప్రధాన కారణాలను, వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నాణ్యమైన పరిశోధన పత్రాలు, ప్రచురణలు తక్కువగా ఉండడం, పేటేంట్లు, వాణిజ్యీకరణ కార్యకలాపాలు తక్కువగా ఉండడం, అంతర్జాతీయ, జాతీయ సహకారాలు లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు, ప్లేస్‌మెంట్ డేటాలో లోపాలు, అధ్యాపకులు, విద్యార్థుల నిష్పత్తి, అధ్యాపకుల అర్హతల్లో మెరుగుదల అవసరమని స్పష్టం చేశారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని వీసీలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్, పాలమూరు యూనివర్సిటీ వీసీ జీఎన్ శ్రీనివాస్, పీవీ నర్సింహరావు వెటర్నరీ యూనివర్సిటీ వీసీ ఎం. జ్ఞానప్రకాశ్, కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వీసీ నందకుమార్‌రెడ్డి, ప్రొఫెసర్లు పురుషోత్తం, శ్రీరామ్ వెంకటేశ్, కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యానవర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి

# నిధులివ్వకపోతే ర్యాంకులెలా?

- బోధన సిబ్బంది లేరు..ప్రాజెక్టుల్లేవు
- ప్రైవేటు యూనివర్సిటీలతో పోటీ కష్టమే
- ఎన్‌ఐఆర్‌ఎఫ్ వర్క్‌షాప్‌లో వీసీల స్పష్టీకరణ
- సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్న మండలి చైర్మన్

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే జాతీయ స్థాయిలో ర్యాంకులు ఎలా సాధిస్తామని రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉప కులపతులు ప్రశ్నించారు. 'వర్సిటీల్లో మౌలిక వసతుల్లేవు..బోధన సిబ్బంది (ఫ్యాకల్టీ) సరిపడా లేరు..ప్రభుత్వం నిధులివ్వడం లేదు. మరోవైపు ప్రాజెక్టులూ రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు వర్సిటీలతో పోటీ పడమంటే కుదిరే పనేనా?' అంటూ నిలదీశారు. వీసీలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ర్యాంకుల కోసం మాత్రం కృషి జరగాల్సిందేనని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి చెప్పారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీలో సోమవారం 'నేషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్)'పై వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల నుంచి వీసీలు, డీన్‌లు, డైరెక్టర్లు హాజరయ్యారు. తమ వర్సిటీల పరిధిలో ఉన్న పలు సమస్యలను ప్రస్తావించారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకుల కోసం ప్రైవేటు వర్సిటీలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని, వాటితో తాము పోటీ పడే పరిస్థితి కన్పించడం లేదని వీసీలు నిస్సహాయత వ్యక్తం చేశారు.

**అన్ని వర్సిటీలదీ ఒకటే పరిస్థితి..**

'ఒక్కో యూనివర్సిటీలో 74 శాతం వరకు సిబ్బంది ఖాళీలున్నాయి. 2,825 అధ్యాపక పోస్టులు మంజూరైతే, ఉన్న రెగ్యులర్ సిబ్బంది కేవలం 873 మంది మాత్రమే. మిగతా వాళ్ళంతా తాత్కాలిక ఉద్యోగులే. అలాంటప్పుడు బోధనలో జవాబుదారీతనం ఎందుకు ఉంటుంది? ఫ్యాకల్టీ కొరత కారణంగా విద్యా ప్రమాణాలు అడుగంటిపోతున్నాయి. ముఖ్యంగా నిధులు ఇవ్వకపోవడం అన్నిటికీ మూలకారణంగా ఉంది. వందేళ్ళ చరిత్ర ఉన్న ఓయూలో పరిశోధనలు తగ్గిపోయాయి. మరోవైపు పరిశోధన ప్రాజెక్టులూ తగ్గాయి. ప్రభుత్వం 1,267 అధ్యాపక పోస్టులు మంజూరు చేసినా, ఉన్న సిబ్బంది 340 మందే. కాంట్రాక్టు అధ్యాపకులతో కాలం వెళ్ళదీయాల్సి వస్తోంది. జేఎన్‌టీయూహెచ్‌లో 410 అధ్యాపకులుండాలి కానీ 169 మందే ఉన్నారు. దీంతో కీలకమైన ఇంజనీరింగ్ బోధనలో ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. పాలమూరు వర్సిటీకి కేటాయించేదే రూ.10 కోట్లు. ఇచ్చేది రూ.7 కోట్ల లోపే. ఏడు విభాగాలకు 84 పోస్టులు మంజూరైతే 17 పోస్టుల్లోనే అధ్యాపకులున్నారు. తెలంగాణ వర్సిటీకి 152 ప్రొఫెసర్ పోస్టులు మంజూరైనా, ఉన్నది కేవలం 61 మంది మాత్రమే. ఈ వర్సిటీకి పదేళ్ళుగా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కాకతీయ వర్శిటీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 97 కోట్లు మాత్రమే వస్తున్నాయి. దీంతో అంతర్గత సమీకరణల ద్వారా రూ. 53 కోట్లు సమకూర్చుకుంటున్నారు. 405 రెగ్యులర్ అధ్యాపకుల పోస్టులకు గాను 83 మందే ఉన్నారు..' అని ఆయా వర్సిటీల వీసీలు తెలిపారు.

## ర్యాంకుల కోసం కృషి జరగాల్సిందే: ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



క్వాలిటీ డేటా మేనేజ్‌మెంట్‌తో ర్యాంకుల కోసం వ్యూహాత్మకంగా ముందుకెళ్ళాలని వీసీలకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి సూచించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా నిధులు సొంతంగా సమకూర్చుకోవాలని చెప్పారు. జాతీయ ర్యాంకులను అంతర్జాతీయ సంస్థలు ప్రామాణికంగా తీసుకుంటున్నందున నైపుణ్యంతో కూడిన బోధన అందించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, వీసీలు డాక్టర్ డి.రాజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కిషన్‌కుమార్ రెడ్డి, జీఎన్ శ్రీనివాస్, జ్ఞాన ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యానవర్సిటీపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బాలకిష్టారెడ్డి, ఉపకులపతులు

# సీఎస్ఆర్ తరహాలో వర్సిటీలు ఏఎస్ఆర్ అమలు చేయాలి: బాలకిష్టారెడ్డి

ఈనాడు, హైదరాబాద్ - న్యూస్‌టుడే, ములుగు: ఉన్నత విద్యారంగంలో జాతీయస్థాయిలో తెలంగాణ సత్తాచాటాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి సూచించారు. పరిశ్రమలు అమలుచేసే సీఎస్ఆర్ తరహాలోనే విశ్వవిద్యాలయాలు అకడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(ఏఎస్ఆర్)ను అమలుచేయడం ద్వారా సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈసారి అన్ని వర్సిటీలు అత్యుత్తమ ర్యాంకుల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కొండా లక్ష్మణ్ ఉద్యాన వర్సిటీలో.. వర్సిటీ, ఉన్నత విద్యామండలి సంయుక్తంగా సోమవారం జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ విధానాలపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. విద్యా ప్రమాణాలకు జాతీయ స్థాయి ర్యాంకులు అద్దం పడతాయన్నారు. 'ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలు త్వరితగతిన నిర్ణయాలు తీసుకొని, నిధులు ఖర్చు చేస్తూ.. జాతీయ ర్యాంకింగ్‌ను పెంచుకునేందుకు పోటీ పడుతున్నాయి. ప్రభుత్వ వర్సిటీలు మాత్రం నిధుల కోసం వెతుక్కోవాల్సి వస్తోంది. పాలకమండళ్లలో తీసుకున్న నిర్ణయాల మినిట్స్ కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి. ఇక వర్సిటీల ర్యాంకింగ్ ఎలా మెరుగుపడుతుంది?' అని కొందరు ఉపకులపతులు సదస్సులో అసంతృప్తి వ్యక్తంచేశారు. విద్యామండలి ఛైర్మన్ ఉపాధ్యక్షుడు ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, ఉపకులపతులు ప్రతాప్‌రెడ్డి, ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కిషన్ కుమార్‌రెడ్డి, ఉద్యాన వర్సిటీ వీసీ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య కోటా.. సగానికిపైగా ఖాళీ

**ఇంజనీరింగ్‌లో యాజమాన్య సీట్లు**

**25,956**

**ఇప్పటివరకు 8 వేలు కూడా నిండక బేజారు**

**అడ్మిషన్లు పూర్తయ్యేనాటికి 15 వేలు నిండితే గొప్పే**

**కన్వీనర్ కోటాలోనే మిగిలిపోయిన 11,638 సీట్లు**

**విద్యార్థుల కోసం రంగంలోకి కన్సల్టెన్సీలు, పీఆర్‌ఓలు**



సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ యాజమాన్య కోటా సీట్లు భారీగా మిగిలిపోయే అవకాశం కన్పిస్తోంది. టాప్ కాలేజీలకే విద్యార్థులు ప్రాధాన్యమిస్తున్నారు. జిల్లాలు, రాజధాని పరిసర ప్రాంతాల్లోని సాధారణ కాలేజీల్లో చేరేందుకు మొగ్గు చూపడం లేదు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు 180 ఉన్నాయి. వీటి పరిధిలో కన్వీనర్, మేనేజ్‌మెంట్ కోటా సీట్లు 1,16,877 ఉన్నాయి. ఇందులో కన్వీనర్ కోటా కింద 90,921 సీట్లు ఉన్నాయి. 156 ప్రైవేటు కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా కింద 25,956 సీట్లు ఉన్నాయి. టాప్ టెన్ కాలేజీల్లో దాదాపు 7 వేల సీట్లు ఉన్నాయి. కన్వీనర్ కోటా సీట్లే ఇంకా 11,638 మిగిలిపోయాయి. యాజమాన్య కోటా సీట్లు అన్ని కాలేజీల్లో కలిపి 8 వేలకు మించి భర్తీ అవ్వలేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. టాప్ టెన్ కాలేజీల్లో కూడా యాజమాన్య కోటాలో కంప్యూటర్ సైన్స్, అనుబంధ కోర్సులకే ఎక్కువ డిమాండ్ కనిపించింది. ఈసీఈ, సివిల్, మెకానికల్, ఈఈఈ బ్రాంచీల్లో సీట్లు మిగిలిపోయాయి.

**15 వేల సీట్ల భర్తీ కూడా కష్టమే**

యాజమాన్య కోటాలో ఉన్న 25,956 సీట్లలో స్పాట్ అడ్మిషన్లు పూర్తయ్యే వరకు 15 వేల సీట్లు భర్తీ అవ్వడం కూడా కష్టమేనని యాజమాన్యాలు అంటున్నాయి. టాప్ టెన్ కాలేజీల్లో సీఎస్ఈ, ఎమర్జింగ్ కోర్సుల్లో ఒక్కో సీటుకు రూ.12 నుంచి రూ.19 లక్షల వరకు

మిగతా 3వ పేజీలో ▶

# యాజమాన్య కోటా.. సగానికిపైగా ఖాళీ

▶ మొదటి పేజీ తరువాయి

వసూలు చేశారని సమాచారం. ఇతర బ్రాంచీల్లో రూ.5 లక్షలకు సీటు ఇస్తామన్నా కాస్త మంచి ర్యాంకు ఉన్న విద్యార్థులు ముందుకు రావడం లేదు. సివిల్, మెకానికల్ కోర్సుల్లో కన్వీనర్ కోటా కింద ఉండే వార్షిక ఫీజుతోనే కొన్ని కాలేజీలు విద్యార్థులను చేర్చుకున్నాయి. సాధారణ కాలేజీల్లో సీఎస్ఈ సీటుకు రూ.3 లక్షలకు మించి డిమాండ్ రావడం లేదు. జిల్లాలు, గ్రామీణ ప్రాంత కాలేజీల్లో కన్వీనర్ కోటా ఫీజుకే సీఎస్ఈ సీటు ఇస్తామన్నా విద్యార్థులు ముందుకు రావడం లేదు. దీంతో విద్యార్థులను ఆకర్శించేందుకు ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు పీఆర్‌ఓలు, కన్సల్టెన్సీలు, ఏజెన్సీలను రంగంలోకి దించాయి. వీటికి ఫీజులో సాధారణ కాలేజీలు 30 శాతం కమీషన్ ఇస్తుంటే, మరికొన్ని 40 శాతం వరకూ ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి.

బుధవారం । 13 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# మెడికల్ కౌన్సెలింగ్ మరింత ఆలస్యం

- సుప్రీంకోర్టు తీర్పు రాకపోవటం, సాంకేతిక సమస్యలే కారణం
- ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్‌లోనూ గందరగోళం
- కౌన్సెలింగ్‌కు మరో వారం రోజులు పట్టే అవకాశం
- రెండు రకాల ర్యాంకర్ల జాబితాలు సిద్ధం చేస్తున్న కాళోజీ వర్సిటీ
- జీఓ 33 ప్రకారం ఒకటి, ఇంటర్ ఇతర ప్రాంతాల్లో చదివిన వారితో మరొకటి!
- పీడబ్ల్యూడీ, ఎన్‌సీసీ కోటాలో బోనస్ మార్కులపై కసరత్తు



సాక్షి, హైదరాబాద్: మెడికల్, డెంటల్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జూలై చివరి నుంచే ఈ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా, పలు సాంకేతిక కారణాలు, కోర్టు కేసుల నేపథ్యంలో ఇంకా రిజిస్ట్రేషన్ల దగ్గరే ఆగిపోయింది. మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) ఆల్ ఇండియా కోటా (ఏఐక్యూ) కౌన్సెలింగ్ షెడ్యూళ్లను పలుమార్లు మార్చడం, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ స్థానికత అంశంపై సుప్రీంకోర్టు తుది తీర్పు కోసం వేచి చూస్తుండడంతో రాష్ట్ర కోటా అడ్మిషన్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కోటా కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కావడానికి మరో వారం రోజులు పట్టే అవకాశం ఉందని వర్సిటీ అధికారులు అంచనా వేస్తున్నారు.

**కౌన్సెలింగ్‌కు సన్నద్ధం**

'స్థానికత'అంశంపై రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 33పై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. కాళోజీ వర్సిటీ తొలి విడత కౌన్సెలింగ్ ఈ నెల 9వ తేదీ నుంచి నిర్వహించాలని భావించినప్పటికీ.. తీర్పు రాకపోవడంతో షెడ్యూల్‌ను ప్రకటించలేదు. కాగా, కాళోజీ వర్సిటీ 33 జీవోకు అనుగుణంగా 9, 10వ తరగతులతోపాటు ఇంటర్మీడియెట్ తెలంగాణలో చదివిన వారిని స్థానికులుగా పరిగణిస్తూ ఒక ర్యాంకర్ల జాబితా రూపొందించాలని నిర్ణయించింది. ఇంటర్మీడియెట్ ఇతర ప్రాంతాల్లో చదివిన విద్యార్థులను కూడా కలుపుకొని మరో ర్యాంకర్ల జాబితా రూపొందించాలని భావిస్తోంది.

**ఎంసీసీ కౌన్సెలింగ్ సైతం ఆలస్యమే!**

ఎంసీసీ ఆధ్వర్యంలో జరగాల్సిన ఆల్ ఇండియా కోటా (ఏఐక్యూ) మొదటి రౌండ్ కౌన్సెలింగ్‌లో చాయిస్ ఫిల్లింగ్, లాకింగ్ ప్రక్రియలో సాంకేతిక లోపాలు తలెత్తాయని తెలిసింది. వెబ్‌సైట్ స్తంభించడం, ఆప్షన్లను సబ్‌మిట్ చేసే సమయంలో లోపాలు రావడంతో ఇప్పటివరకు నాలుగుసార్లు షెడ్యూల్‌ను పొడిగించారు. జూలై 21 నుంచి 30 వరకు తొలి విడత కౌన్సెలింగ్ జరగాల్సి ఉండగా, పలు వాయిదాల తరువాత ఈ నెల 9వ తేదీ వరకు పొడిగించారు. కాగా, పీడబ్ల్యూడీ, ఎన్‌సీసీ కోటా విద్యార్థులకు బోనస్ మార్కులు కలిపే అంశంపై వర్సిటీ కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రం నుంచి 79 మంది పీడబ్ల్యూడీ కోటాలో ఉండగా, వీరికి నిమ్స్, సరోజినీ దేవి ఆస్పత్రుల్లో సోమ, మంగళవారాల్లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎన్‌సీసీ కేటగిరీలో 467 మంది ఉండగా, వీరికి సర్టిఫికేట్ల వెరిఫికేషన్, బోనస్ మార్కులు కేటాయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ర్యాంకర్ల జాబితా తుది రూపు దాల్చిన తర్వాతే వెబ్ ఆప్షన్లు, సీటు కేటాయింపు షెడ్యూల్ ప్రకటించనున్నట్లు వర్సిటీ తెలిపింది.

వార్త, హైదరాబాద్, బుధవారం, 13 ఆగస్టు 2025

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్పాట్ అడ్మిషన్ అవకాశం కల్పించాలి

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్పాట్ అడ్మిషన్ అవకాశం కల్పించాలని బీసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ చైర్మన్ బాలకృష్ణరెడ్డిని కలిసి 'డిగ్రీ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు..ఇంజనీరింగ్ ఫీజులు పెంచవద్దు..విద్యా హక్కు చట్టం అమలు చేయాలంటూ' వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలకు మాత్రమే స్పాట్ అడ్మిషన్ అవకాశం కల్పించారన్నారు. చాలామంది విద్యార్థులు తెలిసి తెలియక అవగాహన లోపంతో, టెక్నికల్ పొరపాట్ల ద్వారా ప్రభుత్వ కళాశాలలో సీట్లు పొందలేక పోయారన్నారు. పేద విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీట్లు రాక దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలలో ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ చైర్మన్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ ఫీజులు పెంచొద్దని, విద్యా హక్కు చట్టం అమలు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



**ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న వేముల రామకృష్ణ తదితరులు**

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ ● బుధవారం 13 ఆగస్టు 2025

# అధ్యాపక నియామకాల్లో 'ఎన్‌ఎఫ్‌ఎస్'పై కన్ను

## వర్సిటీల నిర్ణయాలపై పరిశీలన చేయనున్న యూజీసీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకాల విషయంలో వివాదాస్పద 'తగిన అభ్యర్థి దొరకలేదు(నాట్ ఫౌండ్ సూటిబుల్-ఎన్‌ఎఫ్‌ఎస్)' నిబంధనపై నియంత్రణను కఠినతరం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిపై యూజీసీ ఏర్పాటు చేసిన కమిటీ ఎన్‌ఎఫ్‌ఎస్ ప్రతి సందర్భాన్ని సమీక్ష కోసం కమిషన్‌కు అధికారికంగా నివేదించేలా సిఫారసు చేయనుందని భావిస్తున్నారు. దీని వల్ల పోస్టుల భర్తీ సమయంలో ఎప్పుడు సరైన అభ్యర్థి దొరకలేదనే నిబంధను ఉపయోగిస్తారో.. దాన్ని సమర్థించుకొనేలా వర్సిటీలు వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. తద్వారా ఆ కారణాలను యూజీసీ పరిశీలించి.. తగిన సూచనలు లేదా ప్రత్యామ్నాయ నియామక ఆప్షన్లను అందించే వీలుంటుంది. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు దక్కకుండా 'ఎన్‌ఎఫ్‌ఎస్' క్లాజ్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆందోళనల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ హయాంలో ఎన్‌ఎఫ్‌ఎస్ సాకుతో నియామకాలను తప్పుదోవ పట్టించారని బీజేపీ ఆరోపిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వంలోనే ఖాళీ పోస్టులు భారీగా పెరిగాయని విపక్షాలు అంటున్నాయి. ఈ సమస్యకు కారణాలు గుర్తించేందుకు యూజీసీ జూన్ 19న కమిటీని ఏర్పాటు చేసింది. రిజర్వేషన్ వర్గాల అసమాన ప్రాతినిధ్యానికి ఎన్‌ఎఫ్‌ఎస్ దోహదపడిందా? అనే దాన్ని నిర్ధారించేందుకు వర్సిటీలు, క్యాటగిరీల వారీ డేటాను సమగ్రంగా విశ్లేషించనుంది.

గురువారం ఆగస్టు 14, 2025

# 20 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: ఎంబీఏ, ఎంసీఏ సీట్ల భర్తీకి ఈ నెల 20 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో బుధవారం ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, ప్రవేశాల కమిటీ కన్వీనర్ ఎ.శ్రీదేవసేన, ఇతర సభ్యులు సమావేశమై రెండు విడతల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. సవివర నోటిఫికేషన్‌ను ఈ నెల 18న అందుబాటులోకి తెస్తారు. తొలి విడత కౌన్సెలింగ్ సెప్టెంబరు 5వ తేదీకి ముగుస్తుంది. చివరి విడత కౌన్సెలింగ్ సెప్టెంబరు 8న ప్రారంభమై..16తో ముగియనుంది.

## తొలి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్...

- ✦ స్లాట్ బుకింగ్: ఆగస్టు 20-28 వరకు
- ✦ ధ్రువపత్రాల పరిశీలన: 22-29 వరకు
- ✦ వెబ్ ఆప్షన్ల నమోదు: 25-30 వరకు
- ✦ సీట్ల కేటాయింపు: సెప్టెంబరు 2
- ✦ ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్: సెప్టెంబరు 2-5వ తేదీ వరకు

# TGICET-2025 admissions counselling schedule announced

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) has officially announced the counselling schedule for TGICET-2025 admissions following a meeting held today under the chairmanship of Prof. V. Balakista Reddy. The meeting was attended by key officials, including A. Sridevasena, Commissioner of Technical Education and Convenor of TGICET-2025 Admissions.

The first phase of counselling begins with online filing of basic information, payment of the processing fee, and slot booking from August 20 to August 28. Certificate verification for candidates who have booked slots will be conducted from August 22 to August 29, excluding August 27. Candidates can exercise their options from August 25 to August 30, with the final freezing of options scheduled for August 30. Provisional allotment of seats will be announced on or before September 2, followed by tuition fee payment and self-reporting through the web from September 2 to September 5.

The final phase of counselling is set to begin on September 8 for candidates who missed the first phase. Certificate verification will be held on September 9, and option entry will be open from September 9 to September 10. Freezing of options will take place on September 10, and seat allotment will be declared on or before September 13. Tuition fee payment and self-reporting will be conducted from September 13 to September 15, with reporting at allotted colleges scheduled for September 15 and 16.

Spot admission guidelines for MBA and MCA private unaided colleges will be published on the official website https://tgicet.nic.in by September 15. A detailed notification with candidate instructions will be available on the same portal from August 18.

THURSDAY 14 AUGUST 2025 | THE HANS INDIA | HYDERABAD

# JBIET, BEC hold Orientation Day ceremony

HANS NEWS SERVICE
HYDERABAD




THE Orientation Day 2025 ceremony for the newly admitted first-year B.Tech students of J.B. Institute of Engineering & Technology (JBIET) and Bhaskar Engineering College (BEC) was hosted at MNR Auditorium in the city on Wednesday. The event aimed to familiarize students with the institutions' academic culture, teaching and learning process, academic calendar, student activity center, student clubs, training and placement opportunities, marking the beginning of their professional journey. The program was graced by Prof. V. Balakista Reddy, Chairman, Telangana Council of Higher Education (TGCHE), as the Chief Guest, and HG Sonar Gauranga Das of ISKCON, Hyderabad, as the Guest of Honor.

J.V. Krishna Rao, Secretary, JBES, spoke about the extensive academic activities, the growth of JBES over the last 26 years, infrastructural development, the JB Institute of Inventors Association of India, student participation at the national level in sports and co-curricular facilities offered at JBES, and extended a warm welcome to the new students. In his keynote address, Prof. V. Balakista Reddy encouraged students to embrace curiosity, critical thinking, and innovation to meet global challenges. He informed students they should focus on digital technology; regular attendance is directly proportional to results. Students should follow the academic calendar meticulously in order to flourish in their careers. HG Sonar Gauranga Das of ISKCON, Hyderabad, inspired them with a message on ethics, values, and holistic growth.

Prof. Ch. Sanjay, Director, JBES, focused mainly on global attributes of engineers, saying engineering graduates need a strong combination of technical excellence, cross-cultural awareness, and industry readiness.



Dr. P.C. Krishnamachary, Principal, JBIET; Dr. Sumagna Patnaik, Principal, BEC; the Principal of Bhasker Engineering College; and Sri. Vijay Rao, Campus Administrator, JBGEI, also addressed the gathering. The event also featured informative sessions on anti-ragging measures by Dr. J. Kartigeyen, Dean of Student Affairs, JBIET; career readiness & placements by Dr. Md. Asif, TPO, JBIET; entrepreneurship opportunities through JBIIAI by Dr. Anoop Kumar Shukla; and examination guidelines by Dr. P. Srinivasa Rao, Controller of Examinations, JBIET. The program concluded with a vote of thanks by Dr. Md. Salauddin, Dean of Academics, JBIET. The day not only welcomed the new batch into the JBES family but also set the tone for their academic and personal growth in the years ahead.

మన తెలంగాణ
శుక్రవారం 15, ఆగస్టు 2025

# డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు

## దోస్త్‌ద్వారా ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలు.. త్వరలో నోటిఫికేషన్

**మనతెలంగాణ/హైదరాబాద్:** రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దోస్త్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ప్రభుత్వ, ప్రైవేట్, యూనివర్సిటీ కాలేజీల్లో మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్లు జరుపనున్నారు. అయితే స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. స్పాట్ అడ్మిషన్లకు త్వరలోనే షెడ్యూల్ విడుదల చేస్తామని వెల్లడించారు. కాగా, ఇంజినీరింగ్ చివరి విడత కౌన్సెలింగ్ పూర్తికాగా, ఫార్మసీ కౌన్సెలింగ్, నీట్ కౌన్సెలింగ్ జరగాల్సి ఉంది. ఎక్కువగా విద్యార్థులు చేరే ప్రవేశాలు దాదాపు ఇప్పటికే పూర్తయ్యాయి. కాగా, మిగతా కోర్సుల్లో సీటు లభించని వారు డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు అవకాశం కల్పించేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వమిహించారు. కాగా, 823 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మొత్తం 3,78,386 సీట్లు ఉండగా, మూడవ విడత ప్రవేశాలు ముగిసే నాటికి మొత్తం 1,17,236 మంది విద్యార్థులు కళాశాలల్లో ప్రవేశాలు పొందారు. దోస్త్ ప్రత్యేక విడత ద్వారా కలిపి కూడా ఈఏడాది డిగ్రీ ప్రవేశాలు 2 లక్షల లోపే జరిగాయి. ఈ విధానంలో దరఖాస్తు చేసుకున్నా, సరైన అవగాహన లేక తక్కువ కళాశాలలను ఎంపిక చేసుకోవడంతో కొన్ని కళాశాలల్లో మాత్రమే సీట్లు భర్తీ అవుతున్నాయి.

ఈనాడు శుక్రవారం ఆగస్టు 15, 2025

# ఎన్‌బీఏ పేరుతో బాదుడు

'సనత్‌నగర్‌కు చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి కుమారుడికి మేడ్చల్‌లోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో కన్వీనర్ కోటాలో సీటు లభించింది. ఫీజులు చెల్లించేందుకు బుధవారం కళాశాలకు వెళ్లగా.. నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) ఫీజు రూ.22వేలు చెల్లించాలన్నారు. నగదు మాత్రమే ఇవ్వాలని షరతు విధించారు. రసీదు మాత్రం రూ.5500లకు ఇచ్చారు. ఇదేంటని అడగ్గా... అడ్మిషన్ కావాలా? వద్దా? అంటూ ప్రశ్నించారు'.

'ఖైరతాబాద్‌లోని ఓ ప్రభుత్వ కార్యాలయం అధికారి కుమారుడికి గండిపేట్ సమీపంలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో సీటొచ్చింది. మంగళవారం ఫీజులు చెల్లించేందుకు వారు వెళ్లారు. అంతాఅయ్యాక ఎన్‌బీఏ ఫీజు రూ.20 వేలు ఇవ్వాలని సూచించారు. నిబంధనల ప్రకారం రూ.5500లే కదా అని ప్రశ్నించగా.. ఇందులో మీకు తెలీని అంశాలు చాలా ఉంటాయి. క్యాంపస్ ఇంటర్వ్యూలు, ఇతర వ్యవహారాలకు కావాలి కదా అన్నారు'.

- ఒక్కో విద్యార్థి నుంచి అదనంగా రూ.10 వేల నుంచి రూ.17వేలు వసూలు



గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో తాజా పరిస్థితి ఇది. తొలి ఏడాదిలో చేరుతున్న విద్యార్థుల నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ పేరుతో రెండు నుంచి నాలుగింతలు అదనంగా బాదుతున్నారు. మంచి బ్రాంచుల్లో సీటొచ్చింది కదా.. సర్లే ఇచ్చేద్దాం అనుకొని తల్లిదండ్రులు అదనంగా చెల్లిస్తున్నారు. ఇలా ఆయా ఇంజినీరింగ్ కళాశాలలు విద్యార్థుల నుంచి రూ.లక్షల్లో పిండుకుంటున్నారు. ఎన్‌బీఏ పేరుతో మేడ్చల్‌కు సమీపంలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాల రూ.75లక్షలు అదనంగా వసూలు చేసుకుంది. వీటిని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం.. అసలేమీ తెలియనట్లు వ్యవహరిస్తోంది.

**మా ఖర్చులు మాకుంటాయ్... ఇవ్వాల్సిందే...**

ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు ఇంజినీరింగ్ కోర్సులకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి అనుమతులిస్తుండగా.. జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్వతంత్ర సంస్థ నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ ఆయా ఇంజినీరింగ్ కళాశాలల్లో బ్రాంచులకు గుర్తింపు ఇస్తోంది. జేఎన్‌టీయూ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల పరిధిలోని ప్రైవేటు, అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ తదితర బ్రాంచులకు ఎన్‌బీఏ గుర్తింపు లభించాలంటే ఒక్కో విద్యార్థి తరఫున రూ.5500లు చెల్లించాలి. ఎన్‌బీఏ అధికారులు ఆయా కళాశాలలను సందర్శించి బోధనలో నాణ్యత, ఇతర వివరాలను పరిశీలించి ప్రమాణాలు లేకపోతే గుర్తింపును నిరాకరిస్తారు. గుర్తింపు కోసం ఒక్కో విద్యార్థి నుంచి కొన్ని కళాశాలలు రూ.15వేల నుంచి రూ.22వేల వరకూ వసూలు చేస్తున్నాయి. ఈ అంశంపై ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల సమాఖ్య ప్రతినిధి డాక్టర్ జి.నాగయ్యను వివరణ కోరగా.. వివరాలు తెలుసుకొని చర్యలు చేపడతామని సమాధానమిచ్చారు.

ఈనాడు, హైదరాబాద్

## సర్కారు డిగ్రీ కళాశాలల్లోనూ
# స్పాట్ ప్రవేశాలు

- దోస్త్ ద్వారా సీట్ల భర్తీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనూ స్పాట్ ప్రవేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు ప్రైవేట్ కళాశాలల్లో మాత్రమే స్పాట్ ప్రవేశాలకు అవకాశం ఇచ్చారు. దీనిపై పలు విద్యార్థి సంఘాలు అభ్యంతరం వ్యక్తంచేశాయి. ప్రభుత్వ కళాశాలల్లో కూడా స్పాట్ అడ్మిషన్లు జరపాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డికి, విద్యాశాఖ అధికారులకు వినతులు ఇచ్చాయి. ఒక వైపు బీటెక్ సీట్లకు సైతం ప్రభుత్వ, వర్సిటీ కళాశాలల్లో స్పాట్ ప్రవేశాలకు అవకాశం ఇస్తుండగా... డిగ్రీ సీట్లకు ఎందుకు ఇవ్వరన్న ప్రశ్నలు వివిధ వర్గాల నుంచి వచ్చాయి. ప్రైవేట్ కళాశాలల్లో భారీ ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని, అదే ప్రభుత్వ కళాశాలల్లో అవకాశం ఇస్తే తక్కువ ఫీజుతో పేద విద్యార్థులు లబ్ధి పొందుతారన్న అభిప్రాయం వ్యక్తమైంది. విద్యామండలి ఛైర్మన్ చొరవ తీసుకొని ఈ సమస్యను సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈక్రమంలో సచివాలయంలో గురువారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు సమావేశమై చర్చించారు. ప్రభుత్వ, ఎయిడెడ్, విశ్వవిద్యాలయ కళాశాలల్లో కూడా మిగిలిపోయిన సీట్లకు స్పాట్ ప్రవేశాలు జరపాలని నిర్ణయించారు. సామాజిక, స్థానిక రిజర్వేషన్లను అమలు చేస్తూ.. పారదర్శకంగా దోస్త్ పోర్టల్ ద్వారా సీట్లను భర్తీ చేయనున్నారు. ఈ స్పాట్ ప్రవేశాల ద్వారా చేరే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేందుకు అర్హత ఉండదు. త్వరలో స్పాట్ ప్రవేశాలకు షెడ్యూల్ జారీ చేస్తామని ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ తెలిపారు.

## ఎడ్‌సెట్ రిపోర్టింగ్ గడువు పెంపు

ఈనాడు, హైదరాబాద్: ఎడ్‌సెట్ తొలి విడతలో సీట్లు పొందిన వారు ఆయా కళాశాలల్లో స్వయంగా రిపోర్ట్ చేసే గడువును ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి గురువారం తెలిపారు. భారీ వర్షాలు, సెలవుల కారణంగా గడువును పెంచామన్నారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 15, ఆగస్టు 2025

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లు

## స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ ఉండదు!

### త్వరలో స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్

### దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతోపాటు ఎయిడెడ్, యూని వర్సిటీ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించను న్నారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, విశ్వవిద్యాలయ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్ల అవకాశం కల్పిస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవ సేన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడానికి, వారి ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడానికి, తెలం గాణ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్స రానికి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) పోర్టల్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, విశ్వవిద్యాలయ కళాశాలలలో అండర్ గ్రాడ్యుయేట్ (యుజి) కోర్సులకు స్పాట్ అడ్మి షన్లను అంది స్తొందన్నారు. విద్యార్థులకు యుజి కోర్సులలో ప్రవేశం పొందడానికి అదనపు అవకాశాన్ని అందిస్తుందన్నారు. స్పాట్ అడ్మిషన్లు రోస్టర్, స్థానిక రిజర్వేషన్లు మొదలైన అన్ని ప్రభుత్వ రిజర్వేషన్లకు అనుగుణంగా చేపట్టబడ తాయని, పారదర్శకతతో సీట్ల కేటాయింపు నిర్ధా రించ బడుతుందన్నారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు (ఆర్‌టిఎఫ్, ఎంటిఎఫ్) అర్హులు కారని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కోసం వివరణాత్మకమైన షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేయనున్నట్టు తెలిపారు.

# వారంలోగా ఇంజినీరింగ్ ఫీజుల నిర్ధారణ కమిటీ నివేదిక

## ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న కమిటీ

## నాలుగు సబ్‌కమిటీల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులను నిర్ణయించడానికి ప్రభుత్వం నియమించిన అధికా రుల కమిటీ తమ నివేదికను సమర్పించడానికి సిద్ధమైంది. మరో వారం రోజుల్లో కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్టు తెలిసింది. ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కాలేజిల్లో ఫీజ్‌ల నిర్ణయం కోసం వేసిన అధికారుల కమిటీ జులై 28న మొదటిసారి సమావేశం అయింది. తరువాత ఈ నెల 4న మరోసారి కమిటీ సమావేశం అయింది. కమిటీ సమావేశంలో నాలుగు సబ్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆ కమిటీల ద్వారా ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కమిటీ నిర్ణయించింది. సబ్ కమిటీల్లో భాగంగా అకాడమిక్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, లీగల్, ఫైనాన్స్ సబ్ కమిటీ లను ఏర్పాటు చేసింది. సమావేశంలో వారం రోజుల్లో నివేదికలను ఇవ్వాలని నిర్ణయించారు. రెండుసార్లు సమావేశం అయిన అధికారుల కమిటీ గురువారం సచివాలయంలో విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా దగ్గర సమావేశం అయింది. సమావేశంలో గత రెండు సమావేశాల్లో జరిగిన విషయాలను కార్యదర్శికి కమిటీ వివరించింది. ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్ట రెడ్డి ఛైర్మన్‌గా ప్రభుత్వం అధికారుల కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 2025-28 బ్లాక్ పిరియడ్‌కి సంబంధించి ప్రైవేటు ఇంజనీరింగ్‌తోపాటు ఎంబిఏ, ఎంసిఏ, బిఈడి, ఎంఈడి, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ తదితర వృత్తివిద్య కోర్సులను అందిస్తున్న కాలేజీల్లో ట్యూషన్ ఫీజును నిర్ధారణ చేయడం కోసం ప్రభుత్వం కమిటీని నియమించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బలకిష్టారెడ్డి ఛైర్‌పర్సన్‌గా, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మెంబర్ సెక్రటరీగా ఉన్నారు. సభ్యులుగా సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఎస్‌సిడిడి కమిషనర్ ఎస్ క్షితిజ, స్టేట్ ఆడిట్ శాఖ డైరక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డిటిసిపి డైరక్టర్ ఎస్ దేవేందర్ రెడ్డి, జెఎన్‌టియు హైదరాబాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వర రావు, ఓయూ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఇంజనీరింగ్ విభాగాపు డీన్ ప్రొఫెసర్ ఏ కృష్ణయ్య మరో ఇద్దరు సబ్జెక్టు నిపుణులను కమిటీ ఛైర్మన్ నియమించుకోనే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది.

శుక్రవారం | హైదరాబాద్
15.08.2025
www.v6velugu.com
వెలుగు

## సర్కారు డిగ్రీ కాలేజీల్లోనూ

# స్పాట్ అడ్మిషన్లు

- ఎట్టకేలకు విద్యా శాఖ నిర్ణయం
- త్వరలోనే షెడ్యూల్ రిలీజ్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు డిగ్రీ కాలేజీల్లో కూడా స్పాట్ అడ్మిషన్లకు సర్కారు పర్మిషన్ ఇచ్చింది. త్వరలోనే షెడ్యూల్ రిలీజ్ చేస్తామని దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటించారు. ఇదే అంశంపై గత నెల 30న 'సర్కారు డిగ్రీ కాలేజీల్లో నో స్పాట్ అడ్మిషన్స్' హెడ్డింగ్‌తో 'వెలుగు' లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారుల్లో చలనం మొదలైంది. మరోపక్క కొన్నేండ్లుగా కేవలం ప్రైవేటు కాలేజీలకు మాత్రమే స్పాట్ అడ్మిషన్లు ఇవ్వడంపై పలు డిగ్రీ లెక్చరర్ల సంఘాలు స్పందించాయి. సర్కారు కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని విన్నవించాయి. గురువారం సచివాలయంలో దోస్త్ స్పాట్ అడ్మిషన్లపై ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ప్రైవేటు కాలేజీలతో పాటు సర్కారు కాలేజీలు, యూనివర్సిటీ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించుకునేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ కు అర్హులు కాదని ప్రకటించారు. త్వరలోనే షెడ్యూల్ రిలీజ్ చేస్తామని తెలిపారు. అయితే, విద్యార్థులు అప్‌డేట్ కోసం దోస్త్ వెబ్ సైట్ https://dost.cgg.gov.in ను రెగ్యులర్‌గా



చూడాలని సూచించారు. సర్కారు తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని 119 ప్రభుత్వ, 37 అటానమస్, యూనివర్సిటీ కాలేజీల్లో చేరేందుకు అవకాశం లభించినట్లయింది. కాగా, ఈ నెల 13, 14వ తేదీల్లో ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఇచ్చారు. దీంతో మిగిలిపోయిన చాలా మంది అడ్మిషన్లు పొందారు. ప్రస్తుతం సర్కారు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు అనుమతి ఇచ్చినా.. పెద్దగా అడ్మిషన్లు రాకపోవచ్చని అధికారులు చెప్తున్నారు. కాకపోతే వచ్చే ఏడాది నుంచి దోస్త్ స్పాట్ తో ఉపయోగం ఉంటుందని పేర్కొంటున్నారు.

# కానిస్టేబుళ్లకు ఓపెన్ డిగ్రీ

- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఎంఓయూ
- డిపార్ట్‌మెంట్‌లో 35 వేల మంది కానిస్టేబుళ్లకు డిగ్రీ లేనట్టు గుర్తింపు



**హైదరాబాద్, వెలుగు:** పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ నుంచి అధికారి స్థాయి వరకు వృత్తిలో నైపుణ్యం అవసరమని డీజీపీ జితేందర్ అన్నారు. ప్రస్తుత సైబర్ క్రైమ్ సహా పోలీసింగ్‌లో అన్ని టెక్నికల్ స్కిల్స్ ఉండాలని సూచించారు. డిపార్ట్‌మెంట్‌లో 35 వేల మంది కానిస్టేబుల్స్‌కు గ్రాడ్యుయేషన్ లేదని తెలిపారు. దీంతో10 వ తరగతి, ఇంటర్ విద్యార్హతలతో పనిచేస్తున్న కానిస్టేబుల్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్(ఏఎస్ఐ) స్థాయి అధికారులకు డిగ్రీ పూర్తి చేసే అవకాశం కలిపిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో గురువారం ఎంఓయూ చేసుకున్నారు. డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ గంటా చక్రపాణితో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. కానిస్టేబుల్, ఏఎస్ఐలకు ఓపెన్ డిగ్రీ ద్వారా నైపుణ్యం పెంపొందిస్తామన్నారు. వారు విధులు నిర్వహిస్తూనే డిగ్రీ పూర్తి చేయవచ్చని చెప్పారు. మొదటి దశలో 40 ఏండ్ల లోపు వారికి అడ్మిషన్ కల్పిస్తామన్నారు. వీసీ చక్రపాణి మాట్లాడుతూ.. పోలీసుల ఓపెన్ డిగ్రీ కోసం ప్రత్యేక కోర్సులు తయారు చేసినట్టు తెలిపారు. దాదాపు 120 సబ్జెక్టులను పరిశీలించామని, అందులో ప్రజాసేవలో ఉండే పోలీసులకు అవసరమైన అంశాలతో కూడిన సబ్జెక్టులను రూపొందించామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు దగ్గర్నుంచి, ఆధారాల సేకరణ, ఫోరెన్సిక్ సైన్స్, పబ్లిక్ రిలేషన్, మీడియా, సోషల్ మీడియా సహా ప్రస్తుత కేసుల దర్యాప్తునకు అవసరమైన అంశాలతో కూడిన గ్రాడ్యుయేషన్ కోర్సులు అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీ(లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, తెలంగాణ టెక్నికల్ సర్వీసెస్ డీజీ వీవీ శ్రీనివాసరావు, సీఐడీ చీఫ్ చారుసిన్హా సహా పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ శనివారం 16 ఆగస్టు 2025

# దూరవిద్య, ఆన్‌లైన్‌లో ఆ కోర్సులపై నిషేదం

- విశ్వవిద్యాలయాలకు యూజీసీ ఆదేశం

న్యూఢిల్లీ : జాతీయ ఆరోగ్య సంరక్షణ, అనుబంధ వృత్తి నిపుణుల కమిటీ చట్టం - 2021 పరిధిలోకి వచ్చే కోర్సులను దూర విద్యా విధానంలో నిలిపివేయాలని విశ్వవిద్యాలయాల గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిర్ణయించింది. సైకాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రిషియన్ సైన్స్, బయో టెక్నాలజీ, క్లినికల్ న్యూట్రిషన్, డైటెటిక్స్ సహా ఆరోగ్య సంరక్షణ కోర్సులన్నింటిపై నిషేధం విధించినట్లు యుజిసి తెలిపింది. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఇక నుంచి ఓపెన్, డిజిటల్, డిస్టెన్స్ లెర్నింగ్ విధానాల్లో ఈ కోర్సులను బోధించడం నిలిపేయాలని, ఇందుకు సంబంధించిన ప్రవేశాలను చేపట్టవద్దని తాజాగా యూజీసీ ఆదేశాలు జారీ చేసింది. 2025 జులై-ఆగస్టు విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులపై నిషేధం వర్తిస్తుందని పేర్కొంది. 24వ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో వర్కింగ్ గ్రూప్ సిఫారసుల మేరకు జులై 23న జరిగిన యూజీసీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. తాజాగా దీనిపై ప్రకటన విడుదల చేశారు.



ఉన్నత విద్యా మండలిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ తదితరులు

SATURDAY 16 AUGUST 2025 | THE HANS INDIA | HYDERABAD

# 'TGCHE committed to advancing Telangana Rising–2047 vision'

HANS NEWS SERVICE
HYDERABAD



THE Telangana Council of Higher Education (TGCHE) celebrated the 79th Independence Day with patriotic fervor and a forward-looking message at its Masab Tank office in Hyderabad.

The event was marked by the ceremonial hoisting of the national flag by Chairman Prof. V. Balakista Reddy, in the presence of Vice-Chairman Prof. Etikaala Purushotham, Secretary Prof. Sriram Venkatesh, and enthusiastic participation from staff members of TGCHE and TAFRC.

In his address, Prof. Reddy paid tribute to India's freedom fighters and emphasized the importance of cherishing the hard-won independence.

He highlighted Telangana's potential as the youngest state in the country, asserting that transformative changes in higher education would be key to its emergence as a national leader.

Prof. Reddy reaffirmed the Council's commitment to advancing the state government's "Telangana Rising–2047" vision. He stressed the need to equip youth with the skills required to navigate a rapidly evolving global landscape, and called on educators and policymakers to contribute to building a "Viksit Bharat"—a developed India that leads in knowledge, economy, and global responsiveness.

Vice-Chairman Prof. Etikaala Purushotham echoed the sentiment, urging the younger generation to uphold values of social justice and gender equality within educational institutions.

He emphasized the Council's role in promoting technology-centric curricula and inclusive education that fosters unity and harmony. Secretary Prof. Sriram Venkatesh concluded the ceremony with a vote of thanks, acknowledging the collective efforts of the Council's staff and reaffirming their dedication to educational excellence.

శనివారం । 16 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ట్రెండ్‌కు తగ్గట్లు మారాలి

## ఇంజనీరింగ్ బోధన తీరుపై ఏఐసీటీఈ

- ఫ్యాకల్టీకి ఆన్‌లైన్ శిక్షణ అవసరం.. డేటాసైన్స్ బోధన డల్‌గా ఉంది
- సైబర్ సెక్యూరిటీ ట్రెండ్ గుర్తించాలి

## వర్సిటీలకు మార్గదర్శకాలు విడుదల

సాక్షి, హైదరాబాద్

ఇంజనీరింగ్ బోధన తీరులో మార్పు రావాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) అభిప్రాయపడింది. దేశంలోని అన్ని యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలకు ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఇటీవల విడుదల చేసింది. ఎక్కువమంది విద్యార్థులు చేరుతున్న కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ ఎమర్జింగ్ కోర్సులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంది. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా బోధన ఉండాలని తెలిపింది. ఫ్యాకల్టీ అప్‌గ్రేడ్ అవ్వాలని, కాలేజీలు, వర్సిటీలు ఈ దిశగా శిక్షణ కార్యక్రమాలకు పదును పెట్టాలని వివరించింది. ఇదే తీరుగా బోధన కొనసాగితే విద్యార్థుల్లో నాణ్యత ప్రమాణాలు దెబ్బతింటాయని, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతాయని తెలిపింది.




### మారుతున్న ట్రెండ్

దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు పెరిగాయి. 2020–21లో 12,86,725 ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉండగా, 7,28,443 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరారు. ఆ సమయంలో కంప్యూటర్ కోర్సుల్లో 42 శాతం మాత్రమే చేరారు. కోర్ గ్రూపుల్లో ఎక్కువ మంది సీట్లు పొందారు. 2024–25 నాటికి ఈ ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. ఇంజనీరింగ్‌లో 14,97,653 సీట్లు అందుబాటులో ఉంటే, 12,52,627 సీట్లు భర్తీ అయ్యాయి. ఈ సంవత్సరం కంప్యూటర్, ఇతర ఎమర్జింగ్ కోర్సుల్లో చేరిన వారు 71 శాతం ఉన్నారు. కోర్ గ్రూపుల్లో ప్రవేశాలు సగం పడిపోయాయి. దాదాపు 7 లక్షలకు పైగా విద్యార్థులు కంప్యూటర్

మిగతా 3వ పేజీలో

# ట్రెండ్‌కు తగ్గట్లు మారాలి

▶ మొదటి పేజీ తరువాయి

విభాగాల్లో ఏటా పట్టాలు పొందుతున్నారు. ఈ ఏడాది (2025–26) ఇంజనీరింగ్ సీట్ల సంఖ్య 15,98,245కు చేరింది. ఏడాది కాలంలోనే ఏకంగా లక్ష ఇంజనీరింగ్ సీట్ల లభ్యత పెరగ్గా, వీటిల్లో 90% కంప్యూటర్ కోర్సుల్లోనే ఉన్నాయి.

### క్రిప్టో కీలకం

విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్ బ్రాంచ్‌లకు ప్రాధాన్యమిస్తున్నారు. అయితే, ఈ కోర్సుల బోధన ఇప్పటికీ సాధారణంగానే ఉందని ఏఐసీటీఈ భావిస్తోంది. కొత్త కోర్సులు కావడం, ఫ్యాకల్టీలు వీటిపై మాస్టర్ డిగ్రీలు చేయకపోవడం ప్రధాన కారణాలుగా గుర్తించింది. సైబర్ సెక్యూరి టీ విధానాల్లో ప్రతిరోజూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. నెట్‌వర్క్ సెక్యూరిటీ సిస్టమ్‌ను కంపెనీలు మైక్రో చిప్‌లెవల్‌కు తీసుకెళుతున్నాయి.కోడింగ్ సమాచారం క్రిప్టోగ్రఫీ ద్వారా అందిస్తారు. ఈ విధానంలోనూ అత్యాధునిక మాడ్యూల్స్ ప్రవేశించాయి. బహుళజాతి సంస్థలు క్రిప్టోగ్రఫీని తరచూ మారుస్తున్నాయి. ఎథ్నికల్ హ్యాకింగ్‌లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వచ్చింది. హ్యాక్ విధానమే కాదు... ఫైర్‌వాల్ సెక్యూరిటీ తీరు ఏడాదికి ఇప్పటికీ పోలిక లేనంతగా మారింది. కొన్ని కోడ్స్ అర్థం చేసుకోలేనంతగా వస్తున్నాయి. డిజిటల్ ఫోరెన్సిక్‌పై ఇంజనీరింగ్ కాలేజీల్లో ఈనాటికీ సరైన అప్‌గ్రేడ్ లేదని ఏఐసీటీఈ నిపుణులు అంటున్నారు.

### దడ పుట్టించే డేటా

డేటాసైన్స్ బోధనలో కీలకమైన టెక్నిక్స్‌లో పరిపూర్ణత ఉండటం లేదని ఏఐసీటీఈ భావిస్తోంది. ఇంట ర్ మేథ్స్‌పై పట్టు లేకున్నా, ఇంజనీరింగ్‌లో డేటాసైన్స్ తీసుకుంటున్నారు. ఉద్యోగం తేలికగా వస్తుందనే విద్యార్థులు భావిస్తున్నారు. అయితే, బోధనలో సరైన మెళకువలు విద్యార్థులు నేర్చుకోవడం లేదు. బిగ్ డేటాసెంటర్స్‌లో లాంగ్వేజ్, లాంగ్వేజ్ మాడ్యూల్స్ అత్యాధునికంగా వినియోగిస్తున్నారు. ప్రోగ్రామింగ్‌లో పైథాన్ అండ్ ఆర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వచ్చింది. డేటా విజువలైజేషన్‌లో పవర్ బీఐ, డీ3 పాయింట్ జేఎస్ వంటి వేగవంతమైన టెక్నాలజీ వచ్చింది. డేటా టెక్నాలజీలు కూడా మారిపోయాయి. ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇలాంటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ బోధన జరగడం లేదు. దీంతో డేటాసైన్స్ పూర్తి చేసినా, కంపెనీలకు వారు సరిపోవడం లేదు.

### అప్‌గ్రేడ్ అవ్వాల్సిందే...

ఇంజనీరింగ్ సిలబస్ కేవలం బేసిక్స్ మాత్రమే నేర్పుతుంది. ప్రొఫెషనల్ స్కిల్స్‌పై బోధకులకు ఇంకా లోతైన పరిజ్ఞానం ఉండటం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఫ్యాకల్టీకి సరైన శిక్షణ ఇప్పించాల్సిన అవసరముందని ఏఐసీటీఈ సూచిస్తోంది. సాఫ్ట్‌వేర్ రంగంలోని ప్రొఫెషనల్స్‌తో ఓరియంటేషన్ తీసుకోవడం, ప్రపంచంలోని కొన్ని పరిశోధన సంస్థలు, బిగ్‌డేటా అందించే కంపెనీలతో ఆన్‌లైన్ శిక్షణ ఇప్పించాలని తెలిపింది. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వస్తున్న సాంకేతికతను తెలుసుకునే డిజిటల్ లేబొరేటరీలను కూడా సూచిస్తోంది. ఈ దిశగా కాలేజీ యాజమాన్యాలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కోరింది.

### నాణ్యత దిశగా అడుగులు



మార్పులకు అనుగుణంగా బోధన ప్రమాణాలు పెరగాల్సిన అవసరముంది. నాణ్యతకు ఇదే ప్రామాణికం అవుతుంది. ఈ దిశగా ప్రయత్నాలు వేగంగానే జరుగుతున్నాయి. అనేక మార్గాల్లో అధ్యాపకులను అప్‌గ్రేడ్ చేసే ప్రక్రియ మొదలైంది. ఇంజనీరింగ్ బోధన వేరు... ప్రొఫెషనల్ స్కిల్‌ను జోడించడం వేరు. ఈ రెండూ సమన్వయం చేయడానికి కృషి జరుగుతోంది.

– డాక్టర్ కె.విజయకుమార్‌రెడ్డి (జేఎన్‌టీయూహెచ్ రెక్టార్)

ఈనాడు శనివారం ఆగస్టు 16, 2025

# ఎస్సీ విద్యార్థులకు బోధన ఫీజుల కష్టాలు

ఈనాడు, హైదరాబాద్: నగరంలోని ఓ కళాశాలలో ఇంజినీరింగ్ రెండో ఏడాది చదువుతున్న ఎస్సీ విద్యార్థులను 2024-25, 2025-26 సంవత్సరాలకు బోధన ఫీజులు చెల్లించాలని యాజమాన్యం స్పష్టంచేసింది. ఎస్సీలకు ఈ రుసుములను ప్రభుత్వం నేరుగా విద్యార్థుల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాల్సి ఉంది. ఇంకా జమ కాలేదని విద్యార్థులు చెప్పినప్పటికీ, ఎలాగైనా ఫీజు చెల్లించాలని చెబుతోంది. దీంతో వారు ఎస్సీ సంక్షేమశాఖ ఉన్నతాధికారులను ఆశ్రయించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల ఖాతాల్లో జమ అయిన తరువాతే ఫీజులు అడగాలని, అప్పటివరకు అడగకూడదని ఎస్సీ సంక్షేమశాఖ నిబంధనలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు ఇంటర్, ఆపై కోర్సులు చదివేందుకు బోధన ఫీజులు, ఉపకారవేతనాలు కలిపి ఏటా రూ.450 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. గతంలో కేంద్ర వాటా 15% ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం మిగతా నిధులు చెల్లించేది. 2020-21 విద్యాసంవత్సరంలో కేంద్రం ఉపకారవేతనాలకు సంబంధించి సంస్కరణలు తెచ్చింది. ఇందులో భాగంగా ఆ విద్యా సంవత్సరం నుంచి 60% భరిస్తామని తెలిపింది. కొన్ని షరతులు పెట్టింది.



## ఏమిటీ కొత్త సంస్కరణ...?

2023-24 వరకు ఎస్సీల బోధన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా కళాశాలల ఖాతాల్లో జమ చేసేది. ఫీజు నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేయాలన్న కేంద్ర సంస్కరణకు తొలుత ప్రభుత్వం అంగీకరించలేదు. తదుపరి సంసిద్ధత తెలిపింది. అయితే కేంద్రం తన వాటాను రాష్ట్రానికి నేరుగా ఇవ్వదు. తొలుత రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులను రాష్ట్ర స్థాయి నోడల్ ఏజెన్సీ ఖాతాలో జమచేసిన తరువాత, కేంద్రం 60% చెల్లిస్తుంది. తర్వాత నోడల్ ఏజెన్సీ ఖాతా నుంచి విద్యార్థుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో ప్రత్యక్ష నగదు బదిలీ కింద జమవుతాయి.

ఇదీ సమస్య...: కౌన్సెలింగ్‌లో ఎస్సీ విద్యార్థుల బోధన ఫీజును 'సున్నా'గా చూపిస్తున్నారు. కళాశాలల్లో రిపోర్టు చేయడానికి వెళ్లినప్పుడు యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని కోరుతున్నాయి. గతంలో ప్రభుత్వం హామీగా ఉండటంతో కళాశాలలు విద్యార్థులను ఫీజుల కోసం అడగలేదు. 2024-25 విద్యాసంవత్సరం నుంచి విద్యార్థుల ఖాతాల్లో నేరుగా బోధన ఫీజులు జమ కానుండటంతో పరిస్థితి మారింది. మరోవైపు గతేడాది రుసుములు ఇప్పటివరకు విడుదల కాలేదు.

### కళాశాలల్ని నడిపించే పరిస్థితి లేదు

కళాశాలలపై రోజురోజుకీ ఆర్థిక భారం పెరిగిపోతోంది. వివిధ సంక్షేమ శాఖలకు సంబంధించి నాలుగేళ్ల బోధన ఫీజుల బకాయిలు రూ.7,500 కోట్లకు చేరాయి. 2025-26 విద్యాసంవత్సరాన్ని కూడా కలిపితే ఇంకో రూ.2,500 కోట్లు ఉంటుంది. ఈ బకాయిలతో కళాశాలల్ని నడిపించే పరిస్థితి లేదు. ప్రభుత్వం తక్షణ ఉపశమనం కింద ఇప్పటికే టోకెన్లు జారీ చేసిన రూ.1,250 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలి.

– రమేష్, ఛైర్మన్, తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సంఘాల సమాఖ్య

# విదేశీవిద్య ఉపకారానికి యువత ఎదురుచూపులు

ఈనాడు, హైదరాబాద్: విదేశాల్లో ఉన్నతవిద్య అభ్యసించాలని ఆశిస్తున్న ఎస్టీ, బీసీ, ఈబీసీ యువతకు పరిమిత ఉపకారవేతనాల సంఖ్య అడ్డుగా మారింది. వేల మంది దరఖాస్తు చేస్తున్నా... ఉపకార వేతనాలు తక్కువగా ఉండటంతో నిరాశతో ఆగిపోతున్నారు. డిమాండ్ మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉపకారవేతనాల సంఖ్య పెంచుతామని ప్రభుత్వం ప్రకటించినా ఏడాదిన్నరగా ఆ మేరకు అడుగులు పడలేదు. ఎస్సీ విద్యార్థులకు ఇచ్చే ఉపకారవేతనాల సంఖ్య ఇటీవల రెట్టింపు చేసినా.. బీసీ, ఎస్టీ, ఈబీసీ ఉపకారవేతనాల సంఖ్యపై నిర్ణయం తీసుకోలేదు. దీంతో ఆ సంక్షేమ శాఖల పరిధిలో విదేశీవిద్య ఫాల్‌సీజన్‌కు ఇంకా దరఖాస్తు ప్రక్రియ మొదలు కాలేదు.



## రూ.20 లక్షల ఉపకారవేతనం..

విదేశీ విద్య పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రెండు విడతల్లో(ఏడాదికి రూ.10లక్షల చొప్పున) రూ.20 లక్షల ఉపకార వేతనం, ఒకవైపు విమాన ఛార్జీలు, వీసా ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఏటా స్ప్రింగ్ సీజన్‌కు ఫిబ్రవరి-ఏప్రిల్‌లో, ఫాల్ సీజన్‌కు జులై-సెప్టెంబరులో సంక్షేమశాఖలు దరఖాస్తులు స్వీకరించి అభ్యర్థుల్ని ఎంపిక చేస్తాయి. ఉపకారవేతనం వస్తుందన్న ఆశతో కొందరు అప్పులుచేసి, వీసాలు పొంది విదేశీవిద్యకు వెళ్తున్నా చివరకు ఎంపిక కాకపోవడంతో ఆర్థిక కష్టాలు తప్పడం లేదు.

## ఎవరికెన్ని స్లాట్లు ఉన్నాయంటే..

- ✦ ఎస్సీ సంక్షేమశాఖ పరిధిలో ఏటా 210 మందికి చొప్పున, ప్రతి సీజన్‌కు 105 మందికి విదేశీవిద్య ఉపకారవేతనాలు అందేవి. ఇటీవల వీటి సంఖ్యను ప్రభుత్వం 500కి పెంచి ఫాల్ సీజన్‌కు దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈనెల 31తో గడువు ముగియనుంది. ఈ సీజన్‌కు 250 మంది ఎస్సీ విద్యార్థులకు లబ్ధిచేకూరనుంది.
- ✦ ఎస్టీ సంక్షేమశాఖలో ఏడాదికి కేవలం 100 ఉపకారవేతనాలున్నాయి. నాలుగేళ్లుగా దరఖాస్తుల సంఖ్య పెరగడంతో వీటి సంఖ్య 250కి పెంచాలని ప్రతిపాదించగా.. గిరిజన సలహా మండలి 500 చేయాలని కోరింది. ఈ ప్రతిపాదనలపై ప్రభుత్వ నిర్ణయం వెలువడలేదు.
- ✦ బీసీలకు ఏడాదికి 300 ఉపకారవేతనాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో పదిశాతం ఈబీసీలకు అందుతాయి. కానీ ఏటా 8వేల మంది వరకు దరఖాస్తు చేస్తున్నారు. ఏటా 800కు పెంచుతామని తెలిపినా ఇంకా నిర్ణయం వెలువడలేదు. దీంతో ఫాల్ సీజన్‌కు ఇంకా దరఖాస్తు ప్రక్రియ మొదలు కాలేదు.

# ఇంజినీరింగ్ బీ కేటగిరీ సీట్ల భర్తీకి మరోసారి గడువు పెంపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు బీ కేటగిరీ(యాజమాన్య కోటా) సీట్ల భర్తీ గడువును రాష్ట్ర ఉన్నత విద్యామండలి మరోసారి పొడిగించింది. తొలుత ఈ నెల 10వ తేదీ నాటికి సీట్ల భర్తీని పూర్తి చేయాల్సి ఉండగా 18వ తేదీ వరకు పెంచింది. తాజాగా వర్షాలు, సెలవుల కారణంగా ఆ గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించింది. ప్రవేశాలు పొందిన విద్యార్థుల జాబితాను ఆయా కళాశాలలు ఈ నెల 30వ తేదీ నాటికి ఉన్నత విద్యామండలికి అందజేయాలి.

ఆదివారం | హైదరాబాద్
17.08.2025
www.v6velugu.com
ప్రభాత వెలుగు

# త్వరలోనే న్యాక్ కొత్త గ్రేడింగ్ సిస్టమ్

- అందుకు అనుగుణంగా వర్సిటీలను రెడీ చేస్తున్న ప్రభుత్వం
- మూడు వర్సిటీలకే 'ఏ ప్లస్' గ్రేడ్
- రెండు వర్సిటీలకు అక్రెడిటేషన్ కరువు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) గ్రేడింగ్ పై సర్కారు ఫోకస్ పెట్టింది. మెజారిటీ విద్యా సంస్థలకు న్యాక్ గుర్తింపు లభించేలా చర్యలు ప్రారంభించింది. త్వరలోనే న్యాక్ కొత్త గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయబోతున్న నేపథ్యంలో, దానికి తెలంగాణ విద్యా సంస్థలనూ ప్రభుత్వం రెడీ చేస్తోంది. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో సర్కారు వర్సిటీల వీసీలతో ముఖ్యమంత్రి సలహాదారు కె.కేశవరావు, విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాక్ గుర్తింపు ప్రక్రియ, బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 11 యూనివర్సిటీల్లో ఉస్మానియా, జేఎన్టీయూ, కాకతీయ వర్సిటీలకు మాత్రమే ఏ ప్లస్ అక్రెడిటేషన్ ఉండగా, తెలంగాణ వర్సిటీ, శాతవాహన వర్సిటీలకు గుర్తింపు లేదు. ప్రస్తుతం ప్రాసెస్‌లో ఉందని అధికారులు చెప్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 'ఏ', మహాత్మా గాంధీ వర్సిటీ 'బీ' ప్లస్, పాలమూరు వర్సిటీ 'బీ', తెలుగు యూనివర్సిటీ, జేఎన్ఏ అండ్ ఎఫ్ఏయూ, ఆర్జీయూకేటీ వర్సిటీలు 'సీ' గ్రేడింగ్‌లో ఉన్నాయి. ఏ ప్లస్ వచ్చిన మూడు వర్సిటీలు మినహా మిగిలిన వాటన్నింటికీ కనీసం 'ఏ' గ్రేడ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సర్కారు సూచనలు చేసింది. దీనికి అనుగునంగా నిధులు ఇచ్చేందుకు రెడీగా ఉన్నట్టు తెలిపింది. ఈ క్రమంలోనే ఓపెన్ అండ్ డిస్టెన్స్ లర్నింగ్ ప్రోగ్రామ్‌లు, ఇతర వర్సిటీలతో ఎంఓయూలు, టీచింగ్ ఫ్యాకల్టీపై ఫోకస్ పెట్టారు. మరోపక్క ఇతర కాలేజీలకూ న్యాక్ గుర్తింపు కోసం అవసరమైన సహకారం అందించేలా హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చర్యలు ప్రారంభించింది. త్వరలోనే కాలేజీల ప్రిన్సిపల్స్, మేనేజ్‌మెంట్లతోనూ సమావేశం నిర్వహించి, గైడెలైన్స్ ఇవ్వనున్నారు.

వార్త, హైదరాబాద్, ఆదివారం 17, ఆగస్టు 2025

# ప్రభుత్వ కాలేజీల్లో చేరినా.. స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ రాదు!

## దోస్త్ స్పాట్ అడ్మిషన్లపై స్పష్టత ఇచ్చిన అధికారులు

## మొదటిసారిగా ప్రభుత్వ కాలేజీలకు స్పాట్‌లో అవకాశం... అయినా స్కాలర్‌షిప్ లేదు

## స్పాట్‌లో ప్రభుత్వ కాలేజీల్లో చేరేది 1,000 లోపే అంటున్న సంఘాలు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చేరినా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రాదు. అదేంటీ ప్రభుత్వ కాలేజీల్లో చేరితే స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రాకపోవడమేంటీ? అనుకుంటున్నారా? మీరు చదివింది కరెక్టే. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్లలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కాలెజీల్లో స్పాట్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌కు అర్హులు కాదని పేర్కొంటూ దోస్త్ కన్వీనర్ గురువారం ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు స్పాట్ అడ్మిషన్లను ప్రైవేటు కాలేజీలతోపాటు ప్రభుత్వ కాలేజీల్లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరడానికి అవకాశం కల్పించేవారు. స్పాట్‌లో అడ్మిషన్లు పొందిన వారు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌కి అర్హులు కారని ప్రకటించారు. 2016 నుంచి దోస్త్‌ను అమలు చేస్తున్నప్పటికీ గత రెండు, మూడేళ్లుగా స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పిస్తున్నారు. అయితే గత ఏడాది వరకు కూడా ప్రభుత్వ కాలేజీలకు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఇవ్వలేదు. కానీ ఈ ఏడాది నుంచి ప్రభుత్వ కాలేజీల్లో కూడా స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పిస్తూ దోస్త్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అందుకు కారణం.. పేరున్న నిజాం కాలేజీ, కోఠి ఉమెన్స్‌తోపాటు జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కాలేజీల్లో కాలేజీల్లో సీట్లు మిగులుతున్నాయని.. స్పాట్‌లో అవకాశం కల్పిస్తే మరికొన్ని సీట్లు భర్తీ అవుతాయని భావించిన అధికారులు స్పాట్‌కి అవకాశం కల్పించారు. అయితే స్పాట్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు పొందిన వారు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌కి అర్హులు కాదని ప్రకటించింది. వాస్తవానికి స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 1000 మందికి మించి చేరని అధ్యాపక సంఘాలతోపాటు, విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. 1000 మంది విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లలో చేరితే వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ కేవలం రూ. 3 కోట్లకు మించదు. కానీ ప్రభుత్వ కాలేజీల్లో చేరే విద్యార్థులందరూ కూడా పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు. ప్రైవేటులో ఫీజులు చెల్లించుకోలేని వారే ఉంటారు. కాబట్టి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్ల ద్వారా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు వేల కోట్లను ఖర్చు చేస్తుందని.. అటువంటి వాటిలో కేవలం రూ. 3 కోట్లు పెద్ద మొత్తం కాదని.. కాబట్టి స్పాట్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్ స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు కంటే ముందు వరకు 1,43,691 మంది డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందారు. వారిలో 119 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 17,448 మంది చేరగా.. 34 ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కాలేజీల్లో 23,284 మంది చేరారు.

ఈనాడు సోమవారం ఆగస్టు 18, 2025

# ఇంజినీరింగ్ కళాశాలల గుప్పిట్లో విద్యార్థుల సర్టిఫికెట్లు

- ఫీజు బకాయిలు రాబట్టుకునేందుకు పన్నాగం
- నిబంధనల ప్రకారం టీసీనే తీసుకోవాలి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం(2025-26) బీటెక్ ప్రథమ ఏడాదిలో చేరిన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లన్నీ ఇంజినీరింగ్ కళాశాలల గుప్పిట్లోకి చేరుకున్నాయి. విద్యార్థుల నుంచి ఒరిజినల్ టీసీ తప్ప... మిగిలిన ఏ ఒక్క అసలు ధ్రువపత్రం తీసుకోరాదు అన్న నిబంధనకు రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలు తూట్లు పొడిచాయి. చాలా కళాశాలలు టీసీ, పది, ఇంటర్ ఒరిజినల్ మార్కుల ధ్రువపత్రాలను తీసుకొన్నాయి. బోధన ఫీజులు సొంతగా చెల్లించాల్సి ఉన్నా... రాష్ట్ర సర్కారు నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నా... అవన్నీ వసూలయ్యే వరకు ధ్రువపత్రాలను ఆయుధంగా వినియోగించుకోవాలని చూస్తున్నాయి.

## సీటు కేటాయింపు లేఖలో శైలి మారిస్తేనే...

కన్వీనర్ కోటా కింద బీటెక్ సీట్లు పొందితే... సీట్ ఎలాట్‌మెంట్ లెటర్‌లో ఒరిజినల్ టీసీ మాత్రమే కళాశాలల్లో ఇవ్వాలని, మిగిలినవి జిరాక్స్ కాపీలు చాలని ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ పేరిట ముద్రిస్తున్నారు. కళాశాలలు ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, అప్పుడు అవి దొరికితే అనుమతులు రద్దు చేస్తామని ముద్రించడంలేదు. దాంతో తమ వద్ద ఉంటే పోతాయని విద్యార్థులే ఇచ్చారని చెప్పుకొనేందుకు కళాశాలల యాజమాన్యాలకు అవకాశం ఏర్పడిందని నిపుణులు చెబుతున్నారు. 'మా కుమారుడికి జీడిమెట్ల సమీపంలోని ఓ కళాశాలలో సీటు వచ్చింది. అక్కడ అందరూ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. మేము ఇవ్వకపోతే కుమారుడిని ఇబ్బందికి గురి చేస్తారేమోనని ఇవ్వక తప్పలేదు" అని ఓ విద్యార్థి తండ్రి తెలిపారు. ఈసారి కన్వీనర్ కోటా కింద 80 వేల మందికి సీట్లు దక్కగా... సుమారు 75 వేల మంది చేరారు. యాజమాన్య కోటా కింద ఇప్పటికే దాదాపు 20 వేల మంది వరకు ప్రవేశాలు పొందారు. చాలా మంది విద్యార్థుల అసలు ధ్రువపత్రాలు కళాశాలలకు చేరుకున్నాయి.

## తనిఖీలు చేయకపోవడంపై విమర్శలు

ఉద్యోగం వచ్చినా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఎంటెక్‌లో చేరదామన్నా సమస్య అయిందని గతంలో పలువురు విద్యార్థులు రాష్ట్ర ఉన్నత విద్యామండలి, సాంకేతిక విద్యాశాఖ, జేఎన్‌టీయూహెచ్, విద్యాశాఖ కార్యదర్శికి మొరపెట్టుకున్నారు. అలా వినతిపత్రాలు ఎవరైతే ఇచ్చారో వారి ధ్రువపత్రాలను ఇవ్వాలని ఆయా కళాశాలలకు అధికారులు లేఖలు రాస్తున్నారు తప్ప... నిబంధనలకు విరుద్ధంగా ఒరిజినల్ ధ్రువపత్రాలను ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించకపోవడం, తనిఖీలు చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఆరు నెలల క్రితం బాచుపల్లిలోని గోకరాజు ఇంజినీరింగ్ కళాశాలకు జేఎన్‌టీయూహెచ్ షోకాజ్ నోటీసు జారీ చేసిన తర్వాతే అక్కడి సిబ్బంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చారు.

మన తెలంగాణ
సోమవారం 18, ఆగస్టు 2025

# డిగ్రీలో అధిక శాతం ఇంగ్లీష్ మీడియమే

## ఆంగ్ల భాష బాట పట్టిన డిగ్రీ విద్యార్థులు

-మనతెలంగాణ/హైదరాబాద్ : డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పొందే విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం బాట పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 823 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మొత్తం 3,78,386 సీట్లు అందుబాటులో ఉండగా, మూడవ విడత ప్రవేశాలు ముగిసే నాటికి మొత్తం 1,17,236 మంది విద్యార్థులు కళాశాలల్లో ప్రవేశాలు పొందారు. వీరిలో దాదాపు 90 శాతానికిపైగా విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలోనే చేరారు. ఇంటర్మీడియేట్ వరకు తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా డిగ్రీలో ఇంగ్లీష్ మీడియంలో అడ్మిషన్ తీసుకుంటున్నారు. ఆంగ్లంపై పట్టు సాధిస్తూ ఇంగ్లీష్ మీడియంలో డిగ్రీ చేస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించారు. ప్రాంతీయ మాధ్యమాలలో డిగ్రీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు అంతగా ఉద్యోగావకాశాలు లభించకపోవడం, నిత్యం జీవితంలో ఇంగ్లీష్ వినియోగం పెరగడం వంటి కారణాలతో విద్యార్థులు స్వచ్ఛందంగా ఇంగ్లీష్ మీడియంకే మొగ్గచూపుతున్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాలంటే ఇంగ్లీష్ తప్పనిసరి. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఆంగ్లంలో మంచి ప్రావీణ్యం ఉన్నవారికే అత్యధిక ప్రాధాన్యత ఉంటోంది. ఇంగ్లీష్ రాని వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు కంపెనీలు ఆనాసక్తి కనబరుస్తున్నాయి.

## డిమాండ్‌కు అనుగుణంగా

ప్రస్తుత కాలంలో విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందుతున్నా..వారికి ఇంగ్లీష్ ప్రావీణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంతో అవకాశాలు అందిపుచ్చుకోవడం వెనుకబడిపోతున్నారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కోర్సుల్లో ఇంగ్లీష్ సబ్జెక్టులో మార్పులకు ఉన్నత విద్యామండలి శ్రీకారం చుట్టింది. మూస పద్ధతికి స్వస్తి చెప్పి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సాంకేతికను జోడించి విద్యార్థులు ఇంగ్లీష్‌లో నైపుణ్యం పొందేలా సిలబస్‌లో మార్పులు తీసుకువచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో విద్యార్థులు నైపుణ్యాలు పెందే విధంగా డిగ్రీలో సిలబస్‌ను రూపొందించారు. ఆచరణాత్మక విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పు చేర్పులు చేస్తూ ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా సిలబస్‌ను రూపొందించారు.

వార్త, హైదరాబాద్, సోమవారం 18, ఆగస్టు 2025

# నేడో, రేపో దోస్త్ స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్ జారీ!

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనూ స్పాట్‌కి అవకాశం

### నో స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 17:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) పేరుతో అడ్మిషన్లను చేపడుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటి మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేయగా.. కొద్ది రోజుల క్రితం స్పెషల్ ఫేజ్‌ను నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని దోస్త్ అధికారులు భావించారు. అయితే వాస్తవానికి స్పాట్ అడ్మిషన్లను ఈ నెల 13, 14 తేదిల్లో నిర్వహించాలని ముందుగా షెడ్యూల్ జారీ చేసినప్పటికీ.. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రభుత్వంతో చర్చించిన దోస్త్ అధికారులు.. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కూడా స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఇదే అంశాన్ని ఈ నెల 14న దోస్త్ -2025 కన్వీనరైన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి త్వరలోనే స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని వెల్లడించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతోపాటు ఎయిడెడ్,

>>2

# దోస్త్ స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్ జారీ!

>> యూనివర్సిటీ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించనున్నారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, విశ్వవిద్యాలయ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడానికి, వారి ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడానికి, తెలంగాణ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) పోర్టల్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, విశ్వవిద్యాలయ కళాశాలలలో అండర్ గ్రాడ్యుయేట్ (యుజి) కోర్సులకు స్పాట్ అడ్మిషన్లను అందిస్తోందన్నారు.

స్పాట్ అడ్మిషన్లు రోస్టర్, స్థానిక రిజర్వేషన్లు మొదలైన అన్ని ప్రభుత్వ రిజర్వేషన్లకు అనుగుణంగా చేపట్టబడతాయని, పారదర్శకతతో సీట్ల కేటాయింపు నిర్ధారించబడుతుందన్నారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు (ఆర్‌టిఎఫ్, ఎంటిఎఫ్) అర్హులు కారని ప్రకటించారు.

# నేడు, రేపు ఎప్‌సెట్‌లో ఇంటర్నల్ స్లైడింగ్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా ఇప్పటికే సీట్ల కేటాయింపు..కాలేజీల్లో చేరడం పూర్తయిన నేపథ్యంలో కాలేజీల్లో చేరిన విద్యార్థులకు ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. నేడు(సోమవారం), రేపు(మంగళవారం) విద్యార్థులు విథిన్ ది కాలేజీల్లో బ్రాంచ్‌లు మారడానికి ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించినట్లు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆదివారం ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకి బ్రాంచ్‌ల మార్పుకి 18, 19 తేదిల్లో అవకాశం కల్పించారు. ఇంటర్నల్ స్లైడింగ్ ఇచ్చిన వారికి ఈ నెల 22 లోపుగా సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీట్లు పొందిన వారు అదే కాలేజీలో కొత్త బ్రాంచ్‌లో చేరడానికి ఈ నెల 22, 23 తేదిల్లో అవకాశమిచ్చారు. ఇంటర్నల్ స్లైడింగ్‌లో బ్రాంచ్‌లు మారిన విద్యార్థులు ఫీజురీయింబర్స్‌మెంట్‌కి అర్హులేనని కమిషనర్ ప్రకటనలో స్పష్టం చేశారు.

# రెండు కౌన్సెలింగ్‌లూ ఒకేసారి..!

**• అటు 'నీట్'.. ఇటు ఎప్‌సెట్**

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు ఓవైపు 'నీట్' కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా.. మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల (టీజీ ఎప్‌సెట్) ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభమవుతోంది. రాష్ట్రంలో పలువురు విద్యార్థులు ఈ రెండింటికీ దరఖాస్తు చేసుకోవడంతో వ్యవసాయ సంబంధిత(అగ్రి) కోర్సుల సీట్లభర్తీ విషయమై గందరగోళం నెలకొంటోంది. అభ్యర్థులు తొలుత అగ్రి కోర్సుల్లో చేరి.. తర్వాత ఎంబీబీఎస్ లేదా బీడీఎస్ సీటువస్తే అగ్రి కోర్సుల ప్రవేశాన్ని రద్దు చేసుకుంటుండగా ఈ సీట్లన్నీ మిగిలిపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి.

✦ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బైపీసీ ఉత్తీర్ణత అర్హతతో చాలామంది విద్యార్థులు అటు నీట్, ఇటు టీజీ ఎప్‌సెట్ రాస్తున్నారు. ఒకదాని తర్వాత మరొకటి కౌన్సెలింగ్ నిర్వహిస్తే ఎలాంటి సమస్య ఉండేది కాదు. కానీ, ఒకే సమయంలో కౌన్సెలింగ్‌లు జరగడం ఇబ్బందికరంగా మారింది.

✦ తెలంగాణలో 'నీట్' ప్రక్రియ మొదలయినప్పటినుంచి అగ్రి, హార్టికల్చర్, వెటర్నరీ సీట్ల భర్తీలో ఇదే పరిస్థితి నెలకొంటోంది. ఆగస్టులో 'నీట్' కౌన్సెలింగ్ మొదలై తొలుత జాతీయస్థాయిలో, ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో వైద్యవిద్య కోర్సుల సీట్ల భర్తీ ప్రక్రియ సుదీర్ఘంగా సాగుతోంది. 'అగ్రి' కోర్సుల కౌన్సెలింగ్ కూడా ఆగస్టులోనే మొదలవుతోంది. రెండు ప్రవేశపరీక్షలు రాసినవారిలో నీట్ ర్యాంకర్లు తొలుత అగ్రి కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడం వల్ల అధికారులు వారికి ప్రధాన కళాశాలల్లో సీట్లు కేటాయిస్తున్నారు. వారి తర్వాత ఉన్నవారికి ఇతర కళాశాలల్లో సీట్లు వస్తున్నాయి. 'అగ్రి' కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిసేలోపు నీట్ ర్యాంకర్లు తమ సీట్లను రద్దుచేసుకొని వెళితేనే ఆ సీట్లు ఖాళీగా గుర్తించి కౌన్సెలింగ్‌లో భర్తీకి వీలవుతుండేది. కానీ 'అగ్రి' కౌన్సెలింగ్ ముగిసి.. తరగతులు ప్రారంభమైన తర్వాత నవంబరు, డిసెంబరు నెలల్లో నీట్ ద్వారా ప్రవేశాలు పొందినవారు వచ్చి ఇక్కడి సీట్లను రద్దు చేసుకుంటున్నారు. దీంతో ఆ సీట్లు భర్తీ కావడం లేదు. గత ఐదేళ్లలో ఇలా 400కి పైగా సీట్లు మిగిలిపోయాయి.

✦ ఈ ఏడాది అగ్రి వర్సిటీ కౌన్సెలింగ్‌ను వెనువెంటనే పూర్తిచేసి ఈ నెల 25 నుంచే తరగతులు నిర్వహించాలని భావిస్తోంది. కౌన్సెలింగ్ దరఖాస్తుల గడువు ముగిసేనాటికి 11 వేల మంది దరఖాస్తు చేసుకోగా.. ఇందులో 2,500 మంది నీట్‌కు కూడా దరఖాస్తు చేసుకున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో రెండింటికీ కౌన్సెలింగ్ ఒకేసారి కాకుండా ఒకదాని తర్వాత ఒకటి నిర్వహిస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై పలుదఫాలుగా కేంద్ర మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర మంత్రులకు వినతి పత్రాలు కూడా సమర్పించినట్లు చెబుతున్నారు.

## బీటెక్ తొలి ఏడాది తరగతులు

**సెప్టెంబరు 15 నాటికి**

**అకడమిక్ క్యాలెండర్‌ను సవరించిన ఏఐసీటీఈ**

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ప్రస్తుత విద్యాసంవత్సరం(2025-26)లో బీటెక్ ప్రథమ సంవత్సర తరగతులు ప్రారంభించుకునే తుది గడువును అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) నెల రోజులు పొడిగించింది. ఆగస్టు 14 వరకు ఉన్న ఆ గడువును సెప్టెంబరు 15వరకు పెంచింది.

★ రాష్ట్రంలో ఎప్‌సెట్ చివరి విడత కౌన్సెలింగ్ ముగిసిన క్రమంలో అనేక కళాశాలలు సోమవారం నుంచి, మరికొన్ని కళాశాలలు ఈ నెల 25వ తేదీ నుంచి ఓరియంటేషన్ కార్యక్రమాలను ప్రారంభించనున్నాయి.

**బయోటెక్నాలజీ విద్యార్థులకు తర్వాత..:** బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు చెరి సగం సీట్లు కేటాయిస్తారన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఎంపీసీ విద్యార్థులకు సీట్లు కేటాయించారు. బీఫార్మసీ కళాశాలలకు ఇప్పటివరకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ) అనుమతులు ఇవ్వలేదు. అవి వస్తే అటు బయోటెక్నాలజీ.. ఇటు బీఫార్మసీ సీట్లను భర్తీ చేయాలని భావిస్తున్నారు. దాంతో అనేక కళాశాలలు బయో టెక్నాలజీ విద్యార్థులకు తరగతుల ప్రారంభ తేదీని తర్వాత తెలియజేస్తామని ప్రకటిస్తున్నాయి.

**నేటి నుంచి బీటెక్ అంతర్గత స్లైడింగ్:** బీటెక్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు బ్రాంచీలు మారేందుకు ఈ నెల 18, 19వ తేదీల్లో అంతర్గత స్లైడింగ్, వెబ్ ఆప్షన్ల నమోదు జరగనుంది. బ్రాంచీలు మారిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. 22వ తేదీలోపు సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

## 21న ఓయూకు సీఎం రేవంత్‌రెడ్డి



సీఎంను ఆహ్వానిస్తున్న కుమార్ మొలుగరం, కాశీం. చిత్రంలో పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్ తదితరులు

ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ నెల 21న జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డిని ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీంలు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం మంత్రులు పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్‌లతో సీఎంను కలిసి వారు విజ్ఞప్తి చేశారు. 'ఓయూలో రూ.90 కోట్ల వ్యయంతో నిర్మించిన వసతి గృహాలు, డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూంలను ఆ రోజు సీఎం ప్రారంభిస్తారు. అనంతరం 'తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రణాళిక' అనే విషయంపై ఆయన ప్రసంగిస్తారు. 20 ఏళ్లలో ఓయూకు సీఎం హోదాలో వచ్చి ప్రసంగించనున్న తొలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. సీఎం రీసెర్చ్ ఫెలోషిప్‌తో పాటు విదేశీ పర్యటనకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని ఆ రోజు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నాం. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు' అని ఓయూ వీసీ తెలిపినట్లు సీఎంవో పేర్కొంది.

## కొత్త లా కళాశాలల ఏర్పాటుపై మూడేళ్ల నిషేధం

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా న్యాయ విద్య కోర్సుల్లో నాణ్యత పెంచేందుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే మూడేళ్లపాటు దేశంలో కొత్త లా కళాశాలల ఏర్పాటుపై నిషేధం విధిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి కొత్త కళాశాలలకు అనుమతి ఇవ్వరని, కళాశాలలతోపాటు కొత్త సెక్షన్లు, కోర్సులు కూడా ప్రవేశపెట్టేందుకు వీలుండదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని, చివరి అనుమతి రాకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు తాజా ఉత్తర్వులు వర్తించవని, అవి చట్ట ప్రకారం ప్రాసెస్ అవుతాయని బీసీఐ పేర్కొంది. దేశవ్యాప్తంగా 2 వేల లా కళాశాలలున్నాయి. వాటిల్లోని సీట్లు ప్రస్తుత అవసరాలకు సరిపోతాయని బీసీఐ తెలిపింది. కొత్త కళాశాలలు, అదనపు సీట్లు వచ్చే అవకాశం లేనందున దేశవ్యాప్తంగా యాజమాన్య కోటా సీట్లకు డిమాండ్ పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు.

నవతెలంగాణ మంగళవారం 19 ఆగస్టు 2025

# సీపీగెట్ ప్రాథమిక కీ విడుదల

- 21 వరకు అభ్యంతరాల స్వీకరణ
- ఒక్కో అభ్యంతరానికి రూ.200 చెల్లించాల్సిందే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2025-26 విద్యాసంవత్సరంలో వివిధ విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో పీజీ, ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) ప్రాథమిక కీ సోమవారం విడుదలైంది. ఈ మేరకు సీపీగెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల ఆరు నుంచి 11 వరకు ఆన్‌లైన్‌లో రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. 51,965 మంది దరఖాస్తు చేశారనీ, వారిలో 45,477 (87.51 శాతం) మంది పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. సీపీగెట్ ప్రాథమిక కీని https://cpget.tgche.ac.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని తెలిపారు. మంగళవారం నుంచి ఈనెల 21న ఉదయం 11 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. అయితే ఒక్కో అభ్యంతరానికి రూ.200 చెల్లించాలని తెలిపారు. ఒకవేళ అభ్యర్థులు లేవనెత్తిన అభ్యంతరాలు సరైనవే అయితే వారికి ఆ డబ్బును తిరిగి చెల్లిస్తామని వివరించారు.

శనివారం । 23 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఇంజనీరింగ్‌లో 13,453 సీట్లు మిగులు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కన్వీనర్ కోటాలో ఇంకా 13,453 సీట్లు మిగిలి పోయా యి. ఈ నెల 18, 19 తేదీల్లో ఇంటర్నల్ స్లైడింగ్ చేపట్టారు. ఒకే కాలే జీలో బ్రాంచి మార్చుకోవడానికి నిర్వహించిన స్లైడింగ్‌లో.. 9,419 మంది 26,122 ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 3,590 మందికి సీట్లు కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా 180 కాలేజీలు ఈ ఏడాది ఈఏపీసె ట్ కౌన్సెలింగ్‌లో పాల్గొన్నాయి. కన్వీనర్ కోటా కింద 90,246 సీట్లు అందుబాటులో ఉన్నా యి. వీటిల్లో 76,893 (85.1 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్ర సాంకేతిక విద్య కమిషనర్ ఎ.దే వసేన ఈ వివరాలను వెల్లడించారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 19 ఆగస్టు 2025

# సీపీగెట్ ప్రాథమిక 'కీ' విడుదల

హైదరాబాద్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ)/ఉస్మానియా యూనివర్సిటీ : పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన సీపీగెట్ ప్రాథమిక కీ విడుదలయ్యింది. మొత్తం 32 సబ్జెక్టులకు సంబంధించిన ప్రాథమిక కీలను https://cpget.tgche.ac.in. వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. అభ్యర్థులు మంగళవారం నుంచి ఈ నెల 21 వరకు అభ్యంతరాలు వ్యక్తంచేయవచ్చని సూచించారు. ఒక్కో ప్రశ్నకు రూ.200 చొప్పున రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో ఈ నెల 21వ తేదీ ఉదయం 11గంటల్లోపు తమ అభ్యంతరాలను వెల్లడించాలని సూచించారు. అభ్యంతరం సరైనది అయితే ఆ సొమ్మును తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు. 6 నుంచి 11 వరకు నిర్వహించిన ఈ పరీక్షలకు 45,477 మంది హాజరైనట్టు ఆయన వెల్లడించారు.

ఆంధ్రప్రభ మంగళవారం 19-8-2025

# సీపీగెట్ కీ.. నేటి నుంచి అభ్యంతరాలు స్వీకరణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పీజీ ప్రవేశాలకు నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఈపీపీసీఈ టీ-2025) పరీక్షలు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగాయి. రాష్ట్రంలోని ఓయూ, కాకతీయ, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా, జేఎన్‌టీయూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ భూవిజ్ఞాన విశ్వవిద్యాలయాలలోని పీజీ, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 51,965 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 45,477 (87.51శాతం) మంది పరీక్షలకు హాజరయ్యారు. 51 కోర్సులకు దరఖాస్తులు స్వీకరించగా, 44 పీజీ, నాలుగు ఇంటిగ్రేటెడ్ కోర్సులకు మాత్రమే పరీక్షలు జరిగాయి. అరబిక్, కన్నడ, మరాఠీ, ఫార్సీ, థియేటర్ ఆర్ట్స్, ఎంఎస్సీ ఎలక్ట్రానిక్స్, సెరికల్చర్ వంటి కోర్సులకు పరీక్షలు జరగలేదు. 32 సబ్జెక్టుల ప్రాథమిక కీలు ఇప్పటికే అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు కీని పరిశీలించి, ఎలాంటి అభ్యంతరా లున్నా ఆన్‌లైన్ దిద్దుబాటు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ 19వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 11గంటల వరకు ఉంటుంది. ప్రతి ప్రశ్నపై అభ్యంతరాలను నమోదు చేయడానికి రూ.200 ఫీజు చెల్లించాలి. అభ్యంతరం సరైనదైతే, చెల్లించిన మొత్తాన్ని అభ్యర్థికి రిఫండ్ అవుతోందని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • మంగళవారం 19 ఆగస్టు 2025

# నేటి నుంచి కేయూలో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్

కేయూ క్యాంపస్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సైన్స్‌ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయం(కేయూ) ఈసారి తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ నెల 19 నుంచి 21 వరకు ఈ సదస్సును నిర్వహిస్తున్నామని చెప్పారు. కేయూ, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంయుక్తంగా ఈ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహిస్తోందన్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 19 వరకు సంబురాలు జరుగుతాయని తెలిపారు. 'సాధికారత కోసం నూతన ఆవిష్కరణలు, యువతభారత్ కోసం శాస్త్ర సాంకేతికత' అనే థీమ్‌తో సదస్సు జరగనుంది. మూడు రోజుల పాటు జరిగే సైన్స్ కాంగ్రెస్‌లో 65 ముఖాముఖి కార్యక్రమాలతో పాటు ఐదుగురు సీనియర్ ప్రొఫెసర్లు, ల్యాబ్స్ డైరెక్టర్లు రెండు ప్లీనరీ సెషన్లలో కీలక ప్రసంగం చేస్తారు.

# ఆవిష్కరణలు దేశానికి ఆదర్శం

## యువతకు ఆలోచనలే కీలకం

- డీఆర్డీఓ మాజీ చైర్మన్, భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ సలహాదారు సతీష్‌రెడ్డి
- కేయూలో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం
- సావనీర్, రెండు పుస్తకాలు ఆవిష్కరణ



మాట్లాడుతున్న కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, పక్కన డాక్టర్ సతీష్‌రెడ్డి, బాలకిష్టారెడ్డి, మోహన్‌రావు తదితరులు


మాట్లాడుతున్న డాక్టర్ సతీష్‌రెడ్డి

కేయూ క్యాంపస్: విద్యార్థులు, యువత ఆవిష్కరణలు దేశానికి ఆదర్శమని డీఆర్డీఓ మాజీ చైర్మన్, కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ సలహాదారు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ స్వర్ణోత్సవం సందర్భంగా తెలంగాణ అకాడమీ సైన్సెస్, కాకతీయ యూనివర్సిటీ సంయుక్తంగా మూడు రోజులపాటు నిర్వహించే తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ మంగళవారం క్యాంపస్‌లోని ఆడిటోరియంలో ప్రారంభమైంది. తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌లో సావనీర్, రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సతీష్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇన్నోవేటివ్ స్కిల్స్ అండ్ ఎంపవర్‌మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్‌తో సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతీ రాష్ట్రంలో ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్, నిట్స్ సెంట్రల్ యూనివర్సిటీలు ఉండడం వల్ల అనేకమంది విద్యార్థులు ఆవిష్కరణలు, పరిశోధనాపత్రాల ప్రచురణలో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం 75శాతం విద్యార్థులు విదేశాలనుంచి తిరిగి వచ్చి మాతృభూమిలో ఆవిష్కరణలు చేస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ పూర్తిచేసిన 80శాతం మంది ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. తమ గ్రామం నుంచి తానొక్కడినే ఇంజనీరింగ్ పూర్తి చేసినట్లు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం 1.75మిలియన్ స్టార్టప్స్ వచ్చాయన్నారు. ఏ గ్రామం, ఏకుటుంబం నుంచి వచ్చామనేది ముఖ్యం కాదని, ఏ ఆలోచన దృక్పథంతో ముందుకెళ్తున్నామన్నదే ముఖ్యమన్నారు. యువత మైండ్‌సెట్ మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ సాంకేతికతతో పోటీ పడే మనస్తత్వం రావాలన్నారు.

### టీబీ నియంత్రణకు నూతన ఔషధాలు

టీబీ నియంత్రణకు నూతన ఔషధాల అభివృద్ధి తప్పనిసరి అని హైదరాబాద్ సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె.నందికూరి వెల్లడించారు. తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌లో 'టీబీ మెకానిస్టిక్ ఇన్‌సైట్స్ ఇన్ టూ హౌ ది పాజిటివ్ పాథోజెన్ సర్వైవ్స్ ఇన్ ది హోస్ట్' అనే అంశంపై ఆయన మాట్లాడారు. ట్యూబర్క్యులోసిస్‌కు కారణమైన మైక్రోబాక్టీరియం టూ బర్క్యులోసిస్ (ఎంటీబీ)లో ఔషధ నిరోధకత పెరుగుతుందన్నారు.

### ఆధునిక రక్షణ.. సాంకేతికతలు

దేశ అభివృద్ధిలో రక్షణ, సాంకేతికతల పాత్ర ఎంతో కీలకమని, రక్షణరంగ పరిశోధన, అభివృద్ధి ప్రభుత్వ పెట్టుబడులు శాస్త్ర సాంకేతిక పురోగతికి ఆధునిక రక్షణ అవసరాలను తీర్చడంలో ప్రధాన పాత్రపోషిస్తాయని బెంగళూరు డీఆర్డీఓ ఎల్ఆర్డీఈ డైరెక్టర్ విశ్వం అన్నారు. 'ఆర్అండ్‌డీ డిఫెన్స్ టెక్నాలజీస్ అపార్చునిటీస్ అండ్ చాలెంజెస్-ఎ 2047 పర్స్పెక్టివ్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

## సంక్షేమమే సేవ సైన్స్ లక్ష్యం

**కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి**

సంక్షేమమే సేవ సైన్స్ లక్ష్యం కావాలని కేయూ వీసీ కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. క్వాంటం ఫిజిక్స్, ఎన్విరాన్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో నూతన నూతనశాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకెళ్తున్నామన్నారు. స్వర్ణోత్సవంలోకి అడుగిడిన సందర్భంగా టాస్‌తో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహిస్తున్నామన్నారు. కేయూలో రూసా ప్రాజెక్టు కింద రూ.50కోట్లు మంజూరు కాగా, అందుకు సంబంధించిన పరిశోధనలు, ప్రాజెక్టులపై ఆచార్యులు దృష్టి సారించారన్నారు. అక్టోబర్‌లో కేయూ కె హబ్‌తో టీహబ్ ఎంఓయూ చేసుకుందని, దీనితో ఇన్నోవేషన్ ఇంక్యూబేషన్, స్టార్టప్‌లతో ముందుకెళ్లనున్నట్లు చెప్పారు. కేయూ టాస్ జనరల్ సెక్రటరీ, ఓయూ మాజీ వీసీ సత్యనారాయణ మాట్లాడుతూ యువత సైన్స్ అండ్ టెక్నాలజీతో నూతన ఆవిష్కరణల దిశగా ముందుకెళ్లాలని సూచించారు. రిజిస్ట్రార్ రామచంద్రం, తెలంగాణ సైన్స్‌కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్రామ్‌రెడ్డి, టాస్ ట్రెజరర్ ప్రొఫెసర్ ఎస్ఎంరెడ్డి మాట్లాడారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## సెరికల్చర్ విద్యార్థుల ప్రదర్శన


పట్టుపురుగుల ప్రదర్శనలో విద్యార్థులు

కేయూలోని ఆడిటోరియం వద్ద సెరికల్చర్ విద్యార్థుల పట్టుపురుగుల ప్రదర్శన ఆకట్టుకుంది. డాక్టర్ సుజాత విశిష్టతను వివరించారు. మల్బరీ నాన్‌మల్బరీ గూడిపట్టు కీటకాలపై బోధన, పెంపకం, పరిశోధనపై నిర్వహించే అంశాలపై వివరించారు. ఇదిలా ఉండగా.. సెనెట్‌హాల్‌లో విద్యార్థులు, సైంటిస్టులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, విజ్ఞానసిద్ద సాక్, రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్‌గా ఆచార్య జ్యోతి పాల్గొన్నారు.



### యువత నైపుణ్యాల ద్వారా సాధికారిత : ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

యువత నైపుణ్యాల ద్వారా సాధికారిత సాధిస్తారని, భారతీయ యువత విద్య, వైజ్ఞానిక పరంగా ప్రపంచానికి పోటీ ఇస్తున్నారని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. సైన్స్ అనేది ఒక క్రమబద్ధమైన అధ్యయనమని దేశ జనాభాలో 60శాతం యువత ఉండడం మన గర్వకారణమన్నారు. డిగ్రీతోనే ఉద్యోగాలు వచ్చే పరిస్థితులు లేవు. మల్టీ డిసిప్లినరీ కోర్సుల్లో స్కిల్స్ ఉండాల్సిందేనని అభిప్రాయ పడ్డారు.



### సామాజిక పరివర్తనానికి సైన్స్ సాధనం – టాస్ అధ్యక్షుడు మోహన్‌రావు

సామాజిక పరివర్తనకు సైన్స్ ఒక సాధనమని టాస్ అధ్యక్షుడు, సీసీఎంబీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ మోహన్‌రావు అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేలా అకాడమీ సైన్సెస్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. మన రక్షణ వ్యవస్థ బలమైందని ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి తెలిసిందని, కోవిడ్‌తో మన శాస్త్ర పరిజ్ఞానం ప్రపంచానికి తలమానికమైందన్నారు. తాను కేయూ పూర్వవిద్యార్థినని గుర్తు చేసుకున్నారు.







# కేయూలో ప్రారంభమైన మూడు రోజుల తెలంగాణ సైన్స్ కాంగ్రెస్

◆ డిఫెన్స్ సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ సతీష్ రెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ సతీష్‌రెడ్డి




తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

కేయూ క్యాంపస్, ఆగస్టు 19 (ఆంధ్రప్రభ) : కాకతీయ విశ్వవిద్యాలయంలో మూడు రోజులపాటు జరిగే తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ అట్టహాసంగా ప్రారంభమైంది. మంగళవారం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి, తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ చైర్మన్ ఆచార్య కె ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగింది. కాకతీయ విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు గుర్తుగా కాకతీయ విశ్వవిద్యాలయం, తెలంగాణా అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి ప్రతాప్ రెడ్డి వెల్లడించారు. "సంక్షేమమే, సేవ" సైన్సు లక్ష్యం కావాలి అన్నారు. యువత ఆ దిశగా అడుగువేయాలని తన అధ్యక్ష ఉపన్యాసం లో తెలిపారు. క్వాంటం ఫిజిక్స్, ఎన్విరాన్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ నూతన శాస్త్ర సాంకేతిక రంగాలలో అడుగిడుతున్నాం, వికసిత్ భారత్ 2047 దిశగా, తెలంగాణా రైజింగ్ దిశగా కదులుతున్నాం అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీ కలయిక అవసరమన్నారు. గౌరవ అతిథులు గా హాజరైన తెలంగాణా కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ యువత నైపుణ్యం ద్వారా సాధికరంగా సాధిస్తారని, మల్టీ డిసిప్లిన్ అప్రోచ్ అనేది నేటి ప్రత్యేకత అన్నారు. భారతీయ యువత విద్య, వైజ్ఞానిక పరంగా ప్రపంచానికి పోటీ ఇస్తుంది అన్నారు. సైన్సు అనేది ఒక క్రమబద్ధమైన అధ్యయనం. టెక్నాలజీ తో అప్లికేషను తద్వారా రూపొందరని అన్నారు. నాగరికత మొదటి నుంచి తరం తరం లో గొప్ప మార్పులు, వివిధ శతబ్దాలలో ఎన్నో రకాల మార్పులు వచ్చాయి అన్నారు. 17 వ, 18 వ, 19 వ శతాబ్దాల లో వచ్చిన మార్పులు 20 వ శతబ్దం లో డిజిటల్ విప్లవం లో ఉన్నాము అన్నారు. దేశ యువ జనభా 60 శాతం మన గర్వకారణం అన్నారు. తెలంగాణా అకాడమీ ఆఫ్ సైన్సు అధ్యక్షులు ఆచార్య -ఎ మోహనరావు మాట్లాడుతూ సామజిక పరివర్తనకు సైన్సు ఒక సాధనం అన్నారు. భారతదేశం సైన్సు కు కట్టుబడి ఉంది అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జీవన ప్రమాణం, అక్షరాస్యత పెరిగింది అన్నారు. విద్యార్థులు క్రిటికల్ థింకింగ్ నైపుణ్యం కలిగి ఉండాలి అన్నారు. మన రక్షణ వ్యవస్థ చాల బలియమైనది అని ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచానికి తెలిసింది అన్నారు. కోవిడ్ తో మన శాస్త్ర పరిజ్ఞానం ను ప్రపంచం ముందు ఉంచి ప్రపంచానికి తలమానికం అయ్యింది అన్నారు. తెలంగాణా అకాడమి ఆఫ్ సైన్సు ఆవిర్భావం, ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సు నుంచి వచ్చింది అని గొప్ప గొప్ప వ్యక్తులు దీని సారథ్యం వహించారు అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం 50 సంవత్సరాలలో ఎదిగిదితుంది అని చాల గొప్ప గొప్ప వ్యక్తులు ను ఈ యూనివర్సిటీ అందించింది. ఆర్థిక సంస్కరణల పితామహుడు పి.వి.నరసింహ రావు పూర్వ విద్యార్థి అని గుర్తు చేసారు. తాను కూడా ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అని గుర్తు చేసారు. ముఖ్య అతిథి డి.ఆర్.డి.ఓ పూర్వపు చైర్మన్, భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్సు సైంటిఫిక్ అడ్వైసర్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ "ఇన్నోవేటివ్ స్కిల్స్ ఫర్ ఎంపవర్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ట్రాన్స్ఫార్మింగ్ యంగ్ ఇండియా" థీమ్ తో సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం అభినందనీయం.

ఎక్కువ మంది విద్యార్థులు, యువత ఆవిష్కరణలు భారత్ దేశానికి ఆదర్శం. 4.34 కోట్ల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంఖ్య కొన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ అన్నారు. భారతీయ యువత ఎక్కువ మంది ప్రపంచం వ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు అన్నారు, వేల ఇంజనీరింగ్ విద్యాసంస్థలు రాష్ట్రంలో ఉన్నాయి. 1.5 మిలియన్ మంది దేశం నుండి ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారు. 90 శాతం మంది ఉద్యోగాలు పొందుతున్నారు, 2016 లో కేవలం 458 స్టార్ట్ అప్స్ ఉన్నాయి. ప్రస్తుతం 1.75 మిలియన్ స్టార్ట్ అప్స్ వచాయి. ఆవిష్కరణలు ప్రస్తుత స్థితిని మారుస్తున్నాయని ఇది విప్లవాత్మక మార్పు అన్నారు. గ్రామీణ నేపధ్యం, పట్టణ నేపధ్యం అనేది ముఖ్యం కాదు ఆలోచన సరళి ముఖ్యం అన్నారు, యువత మైండ్ సెట్ ప్రస్తుతం మారాల్సిన అవసరం ఉంది. నా ఆవిష్కరణ ఈ దేశానికి ఉపయోగపడేలా వుండాలి అనే మైండ్ సెట్ రావాలన్నారు. ప్రపంచ సాంకేతికతో పోటీ పడే మనస్తత్వం, ఆవిష్కరణలో కొత్తదనం, ఏ.ఐ. ఎం.ఎల్. సైబర్ సెక్యూరిటీ, క్వాంటం టెక్నాలజీ లాంటి ఏరియాలు అధ్యయనం, పరిశోధనకు యువతలో రావాలి అన్నారు. ప్రపంచానికి భారత్ అవసరం ఉంది అన్నారు. తెలంగాణా రాష్ట్రం లో కాకతీయుల పేరు తో ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయం గొప్ప గొప్ప వ్యక్తులను అందించింది అని, యూనివర్సిటీ కి రావటం చాల ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు, సహకరించిన సంస్థల కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణా సైన్సు కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య పి. వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేటివ్ స్కిల్స్ అండ్ ఎంపవర్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ఫార్మింగ్ యంగ్ ఇండియా పై నిర్వహించటం, దానికి తగ్గట్టుగా విశ్వవిద్యాలయం లో ఏర్పాట్లు చేసినట్లు, వివిధ సెమినార్ హాల్ లలో టెక్నికల్ సెషన్, ప్లీనరి సెషన్ లు, పాఠశాల విద్యార్థులతో శాస్త్రవేత్తలు ముఖాముఖి, పాఠశాల సైన్సు టీచర్ల తో సమావేశం, ఎగ్జిబిషన్ లు నిర్వహిస్తామన్నారు. తెలంగాణా అకాడమీ ఆఫ్ సైన్సెస్ జనరల్ సెక్రటరీ ఆచార్య ఎస్. సత్యనారాయణ, ట్రెజరర్ ఆచార్య ఎస్.ఎం. రెడ్డి వందన సమర్పణ గావించారు. అతిథులు చే తెలంగాణా సైన్సు కాంగ్రెస్ అబ్స్ట్రాక్ట్ ను విడుదల చేసారు. అదే విధంగా తెలంగాణా అకాడమీ ఆఫ్ సైన్సు సహకారం తో ఆల్ ఇండియా రేడియో విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ "భారతదేశం లో తొలి మహిళా వైద్యులు" పుస్తకాన్ని, కాకతీయ విశ్వవిద్యాలయ జియాలజీ విభాగ పూర్వపు విద్యార్థి ఎ.జె.ఎస్. రెడ్డి రచించిన ది రీసెర్చర్స్ కంపాస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ తో పాటు తెలంగాణా అకాడమి ఆఫ్ సైన్సు ఫెలో లు, పాలకమండలి సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఉన్నతవిద్యామండలిచైర్మన్ బాలకృష్ణారెడ్డి

సాక్షి
బుధవారం
20 । ఆగస్టు । 2025

# చేతుల్లో పట్టాలు.. కళ్లలో ఆనందబాష్పాలు

- పీహెచ్‌డీ విద్యార్థులకు డిగ్రీల ప్రదానం
- కళాశాలల ప్రాంగణంలో ఫొటోలకు ఫోజులు
- ఘనంగా ఓయూ 84వ స్నాతకోత్సవం



ఉస్మానియా యూనివర్సిటీ: క్యాంపస్ కళకళలాడింది.. విద్యార్థులు సందడి చేశారు.. సంతోషం వెల్లివిరిసింది.. చేతుల్లో పట్టాలు.. కళ్లల్లో ఆనందభాష్పాలు.. ఆలింగనాలతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది.. ఈ సన్నివేశాలు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో చోటు చేసుకున్నాయి. క్యాంపస్ అంతటా స్నాతకోత్సవ సందడే. ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్, వైస్ చాన్స్‌లర్ ప్రొ.కుమార్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాలు, బంగారు పతకాలను అందుకొని విద్యార్థులు మురిసిపోయారు. తాము యూనివర్సిటీ స్థాయిలో పీజీలు, పీహెచ్‌డీలు చేయకపోయినా తమ పిల్లలు డాక్టరేట్లు అందుకున్నారని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. వర్సిటీ స్థాయి అత్యున్నత పీహెచ్‌డీ పట్టాను అందుకోవాలనేది అనేక మంది విద్యార్థుల కల. డాక్టరేట్ అందుకున్నవారు ఆర్ట్స్ కాలేజీ, లా కాలేజీ, సైన్స్, ఇంజినీరింగ్ తదితర కళాశాలల ప్రాంగణాల్లో ఫొటోలకు ఫోజులిచ్చారు. ఇంతవరకు తమ ఊరిలో, తమ కుటుంబంలో తామే తొలి డాక్టరేట్ పట్టా అందుకున్నామని కొందరు విద్యార్థులు గర్వంగా చెప్పుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. కొందరు స్వీట్లు పంచిపెట్టి ఆలింగనాలు చేసుకున్నారు. స్నాతకోత్సవానికి సాధారణ తెల్లరంగు దుస్తులు ధరించడం డ్రస్ కోడ్ కాగా అనేక మంది విద్యార్థులు నల్ల గౌను, టోపీ ధరించి ఫొటోలకు ఫోజులిచ్చారు.

### ఏర్పాట్ల పై అసంతృప్తి

స్నాతకోత్సవ ఏర్పాట్లపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.2,200 ఫీజు వసూలు చేసి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల స్నాతకోత్సవాన్ని ఒకేసారి నిర్వహించడంతో అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. దీంతో ఠాగూర్ ఆడిటోరియం కిక్కిరిసిపోయింది. బయట టెంట్లు వేసి ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేశారు. కుర్చీలు సరిపడా లేకపోవడంతో అనేక మంది ఇబ్బంది పడ్డారు. తెప్పించిన తినుబండారాలను కూడా పంపిణీ చేయలేక పోయారు. సరైన ప్రణాళిక లేనందున ఏర్పాట్లు అధ్వానంగా ఉన్నాయని విద్యార్థులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈనాడు బుధవారం ఆగస్టు 20, 2025

# ఇంజినీరింగ్ ఫీజుల విధివిధానాలపై ఏం చేద్దాం?

## సీఎంతో విద్యాశాఖ అధికారుల చర్చ

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కళాశాలల ఫీజులను ఖరారు చేసేందుకు పరిగణనలోకి తీసుకోవాల్సిన కొలమానాలపై సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం అర్ధరాత్రి వరకు విద్యాశాఖ అధికారులు చర్చించారు. ముఖ్యమంత్రి నివాసంలో రాత్రి 9 గంటల ప్రాంతంలో మొదలైన చర్చ అర్ధరాత్రి 12 గంటల తర్వాత కూడా కొనసాగింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి ఛైర్మన్‌గా ఇటీవల విధివిధానాల రూపకల్పనపై కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో ఫీజులపై ఏదో ఒక నిర్ణయం తీసుకొని సమాచారం అందజేయాలి. ఆ గడువు ఈ నెల 22తో ముగుస్తున్న నేపథ్యంలో తుది కొలమానాలపై నిర్ణయానికి రావాల్సి ఉంది. ఇప్పటికే నాలుగు సబ్ కమిటీలను నియమించి చర్చించారు. నివేదిక దాదాపు సిద్ధమైంది. దాన్ని న్యాయస్థానానికి సమర్పించాల్సి ఉన్నందున సీఎంతో చర్చించి, ఆయన సూచనలు, సలహాలు తీసుకునే నిమిత్తం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆయనతో చర్చించారు. న్యాక్ గ్రేడ్, నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) గుర్తింపు, విద్యాపరంగా సాధించిన విజయాలు తదితర అంశాలను కూడా ఫీజుల ఖరారు కోసం పరిగణనలోకి తీసుకోవాలని ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

**నమస్తే తెలంగాణ**
హైదరాబాద్
బుధవారం 20 ఆగస్టు 2025
www.ntnews.com

# నేటి నుంచి ఐసెట్ వెబ్ కౌన్సెలింగ్

హైదరాబాద్, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ): ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించే వెబ్‌కౌన్సెలింగ్ బుధవారం నుంచి ప్రారంభంకానున్నది. ఈ నెల 28 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. 25 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్స్ ఎంచుకోవచ్చు.

నవతెలంగాణ బుధవారం 20 ఆగస్టు 2025

# 'సంక్షేమమే సేవ' సైన్స్ లక్ష్యం కావాలి

- యువత ఆ దిశగా అడుగులు వేయాలి : కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి
- యువత నైపుణ్యం ద్వారానే సాధికారత :బాలకిష్టారెడ్డి
- 1.75 మిలియన్ స్టార్టప్స్ రావడం విప్లవాత్మక మార్పు : సతీష్‌రెడ్డి
- కేయూలో తెలంగాణ 'సైన్స్ కాంగ్రెస్-2025' ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

'సంక్షేమమే సేవ' సైన్స్ లక్ష్యం కావాలని, యువత ఆ దిశగా అడుగులు వేయాలని కేయూ వీసీ, తెలంగాణ సైన్స్ కాంగ్రెస్-2025 చైర్మెన్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం(కేయూ) గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా కేయూ విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఈనెల 19 నుంచి 21 వరకు జరగనున్న 'తెలంగాణ సైన్స్ కాంగ్రెస్-2025' మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. క్వాంటం ఫిజిక్స్, ఎన్విరాన్‌మెంట్, ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, నూతన శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అడుగుపెడుతున్నామని చెప్పారు. ఈ క్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీల భాగస్వామ్యం అవసరం అన్నారు.తెలంగాణ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆచార్య బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. యువత నైపుణ్యం ద్వారానే సాధికారత సాధిస్తుందని చెప్పారు. దేశ యువత విద్య, వైజ్ఞానిక రంగాల్లో ప్రపంచానికి పోటీ ఇస్తోందని తెలిపారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అధ్యక్షులు ఆచార్య మోహనరావు మాట్లాడుతూ.. సామాజిక పరివర్తనకు సైన్సు ఒక సాధనం అన్నారు. విద్యార్థులు క్రిటికల్ థింకింగ్ నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. కోవిడ్‌తో మన శాస్త్ర పరిజ్ఞానం ప్రపంచానికి తెలిసిందన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం 50సంవత్సరంలోకి అడుగుపెట్టిందని, అనేకమంది గొప్ప వ్యక్తులను కేయూ అందించిందని చెప్పారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పివి.నరసింహారావు కూడా కేయూ పూర్వ విద్యార్థి అని గుర్తు చేశారు. తాను కూడా ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థినే అని చెప్పారు.డీఆర్‌డీఓ పూర్వపు చైర్మెన్, భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఇన్నోవేటివ్ స్కిల్స్ ఫర్ ఎంపవర్‌మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ యంగ్ ఇండియా" థీమ్‌తో సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు, యువత ఆవిష్కరణలు దేశానికి ఆదర్శం అన్నారు. 2016లో 458 స్టార్టప్స్ ఉంటే.. ప్రస్తుతం 1.75 మిలియన్ స్టార్టప్స్ వచ్చాయని, ఇది విప్లవాత్మక మార్పు అన్నారు. గ్రామీణ నేపథ్యం, కుటుంబ నేపథ్యం అనేది ముఖ్యం కాదు.. ఆలోచనా సరళి ముఖ్యం అన్నారు. ప్రపంచ సాంకేతికతో పోటీ పడే మనస్తత్వం, ఆవిష్కరణలో కొత్తదనం, ఏఐఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం టెక్నాలజీ లాంటి ఏరియాలు అధ్యయనం, పరిశోధన తత్వం యువతలో రావాలని సూచించారు. ప్రపంచానికి భారత్ అవసరం ఉంది అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ.. మూడ్రోజుల తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌కు సహకరించిన సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ.. ఈ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం గర్వకారణమని అన్నారు.

# నేటినుంచి ఐసెట్ కౌన్సెలింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ ఎ శ్రీదేవసేన మంగళవార ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం నుంచి ఈనెల 28 వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. అదేనెల 22 నుంచి 29 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. అదేనెల 25 నుంచి 30 వరకు వెబ్‌ఆప్షన్లు నమోదు చేసేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. వచ్చేనెల రెండున ఐసెట్ తొలివిడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. రెండు నుంచి ఐదో తేదీ వరకు ట్యూషన్ ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఇతర వివరాల కోసం https://tgicet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

ఈనాడు గురువారం ఆగస్టు 21, 2025

# ఫీజుల నిర్ధారణలో బోధన నాణ్యతకూ పెద్దపీట

- గ్రామీణ, నగర ప్రాంత ఇంజినీరింగ్ కళాశాలలకు వేర్వేరు కొలమానాలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద చర్చ
- విధివిధానాలపై నేడో రేపో జీవో జారీ!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజులపై నిర్ణయం తీసుకునే సమయంలో కేవలం ఆదాయ, వ్యయాలే కాకుండా, విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన నాణ్యమైన బోధన అందించేందుకు కళాశాలలు చేస్తున్న కృషిని పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర సర్కారు నిర్ణయానికి వచ్చింది. దాంతోపాటు ఆయా కళాశాలలు విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో చూపుతున్న శ్రద్ధనూ ప్రామాణికంగా తీసుకోవాలని భావిస్తోంది. ఫీజుల నిర్ధారణలో పరిగణనలోకి తీసుకోవాల్సిన కొలమానాలపై నిర్ణయం తీసుకొని ఆరు వారాల్లోపు నివేదిక అందించాలని గత నెల 11న హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నెల 22వ తేదీలోపు న్యాయస్థానానికి నివేదిక సమర్పించాల్సి ఉన్నందున ఫీజుల కొలమానాలపై నియమించిన ఆచార్య బాలకిష్టారెడ్డి కమిటీ సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించింది. కేవలం ఫీజులు పెంచడం, తగ్గించడం, డిగ్రీలు ఇచ్చి పంపే పద్ధతి మంచిది కాదని, విద్యలో నాణ్యత పెంచే ప్రయత్నం జరగాలని ఈ సందర్భంగా సీఎం సూచించినట్లు సమాచారం. ఉత్తమ బోధన ప్రమాణాలు అందించే కళాశాలలను ప్రోత్సహిస్తూనే.. మిగిలిన కళాశాలల్లో ఆ దిశగా పోటీ వాతావరణాన్ని తీసుకురావాలన్న అభిప్రాయమూ వ్యక్తమైనట్లు తెలిసింది. నగరాల్లోని విద్యా సంస్థలతో గ్రామీణ ప్రాంతాల్లోని కళాశాలలు పోటీపడలేవు కాబట్టి.. ఫీజులను నిర్ణయించే సమయంలో వివిధ కొలమానాలకు వెయిటేజీ ఒకేలా ఉండకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నట్లు సమాచారం.

## కనీస సబ్జెక్టులు పాసైతేనే ఫీజు రీయింబర్స్‌మెంట్?

వృత్తి విద్యలో విద్యార్థులకు కనీసం 75 శాతం హాజరు ఉండాలన్న నిబంధన ఉంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కూ ఈ నిబంధన వర్తిస్తుంది. అయితే అది అమలుకావడం లేదని, ఈ నిబంధనను పక్కాగా అమలుచేస్తే విద్యలో నాణ్యత పెరుగుతుందనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. దాంతోపాటు ప్రతి సంవత్సరం కనీస సబ్జెక్టులైనా పాసైతేనే ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందనే నిబంధన ఉంటే.. చదివే వారిని ప్రోత్సహించినట్లవుతుందనే ఆలోచనను కొందరు వ్యక్తంచేసినట్లు తెలిసింది. సుదీర్ఘంగా చర్చలు సాగిన నేపథ్యంలో ఫీజుల నిర్ధారణ కొలమానాలకు సంబంధించి నేడో.. రేపో ప్రభుత్వం జీవో వెలువరించే అవకాశం ఉంది. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) కొత్త ఫీజులను ఖరారు చేస్తుంది.

# 'ఫీజు రీయింబర్స్‌మెంట్'కు కోత?

- నిబంధనల మార్పు దిశగా సర్కారు అడుగులు
- 50% సబ్జెక్టులు పాసవ్వాలి.. 75% హాజరు ఉండాలి
- ప్రధాన సబ్జెక్టుల్లో 60% మార్కులు రావాలి
- అప్పుడు రీయింబర్స్‌మెంట్ మొత్తం ఎంతవుతుందో నివేదిక ఇవ్వాలన్న ప్రభుత్వం
- ప్రస్తుతం రీయింబర్స్‌మెంట్ కింద ఏటా రూ.2,350 కోట్లు చెల్లింపు
- 12.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి
- కొత్త నిబంధనలు వస్తే సగం మందికి కత్తెర?



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు షాక్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దాదాపు సగం మందిపై ప్రభావం చూపించేలా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి కఠినమైన మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు సూచించింది. మంగళవారం రాత్రి ఉన్నతాధికారులతో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఇంజనీరింగ్ ఫీజులతో పాటు, రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుపైనా చర్చించినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు దాదాపు రూ.8 కోట్ల మేర పేరుకుపోవడంతో.. పరీక్షల సమయంలో యాజమాన్యాలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ అంశాలను విద్యా, సంక్షేమ శాఖల అధికారులు సీఎం దృష్టికి తెచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు తీరును మార్చాలని, అర్హతల్లో మార్పులు చేయాలని ఆయన సూచించినట్టు సమాచారం. దీనివల్ల అర్హులైన విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సైతం దీన్ని కొనసాగించాయి. లక్షల మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేస్తూ ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. ఈ కారణంగానే ఏ ప్రభుత్వమూ ఇందులో ఏ చిన్న మార్పూ చేయడానికీ సాహసించలేదు. తాజాగా ఈ పథకం నిబంధనలు సవరిస్తే అన్ని వర్గాల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని అధికారులే అంటున్నారు.

## మార్పుల ప్రభావంపై నివేదిక కోరిన ప్రభుత్వం!

ఇంజనీరింగ్, డిగ్రీ మొదలుకొని అన్ని సాంకేతిక, సాధారణ కోర్సులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హతల్లో మార్పులు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం . ఒక సంవత్సరంలో 50 శాతం సబ్జెక్టులు పాసవ్వడంతో పాటు, 75 శాతం హాజరు ఉండాలనే కొత్త నిబంధన తీసుకురావాలని సీఎం సూచించినట్టు తెలిసింది. దీంతో పాటు ఇంజనీరింగ్ సబ్జెక్టుల్లో నిర్దిష్ట మార్కులను ప్రామాణికంగా తీసుకునే అంశంపైనా ఆయన అధికారులతో చర్చించినట్టు తెలిసింది. డిగ్రీ కోర్సుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ లోపిస్తున్నాయని, ఇలాంటి వారిని రీయింబర్స్‌మెంట్ నుంచి తప్పించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం ముఖ్యమంత్రి వ్యక్తం చేసినట్టు తెలిసింది. అదే సమయంలో సాంకేతిక విద్యకు సంబంధించి కొన్ని మార్పులపై ఈ సందర్భంగా చర్చించారు. కోర్సుకు సంబంధించిన ప్రధాన సబ్జెక్టులో విద్యార్థి కనీసం 60 శాతం మార్కులు తెచ్చుకోవాలని, వారికే రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలనే ప్రతిపాదన ముఖ్యమంత్రి తెచ్చినట్టు సమాచారం. ఉదాహరణకు సీఎస్‌ఈ ఎమర్జింగ్ కోర్సు తీసుకున్న విద్యార్థి డేటాసైన్స్ సబ్జెక్టులో 60 శాతం మార్కులు తెచ్చుకుని తీరాలి. ఆ విధంగా ఆయా కోర్సులకు సంబంధించిన ప్రధాన సబ్జెక్టుల్లో మంచి మార్కులు రావాల్సి ఉంటుంది. ఇలాంటి నిబంధనలు తీసుకొస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం ఎంతవరకూ ఉంటుందో నివేదిక ఇవ్వాలని సీఎం కోరినట్టు తెలిసింది.

## కొత్త నిబంధనలతో కష్టమే..!

రాష్ట్రంలో ప్రతి ఏటా 12.50 లక్షల మంది ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందుతున్నారు. ఇందులో 5 లక్షల మంది కొత్తవాళ్ళు ఉంటారు. అన్ని కోర్సులకు కలిపి ఏటా రూ.2,350 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు ఎంత ర్యాంకు వచ్చినా పూర్తి ఫీజు రీయింబర్స్ చేస్తున్నారు. బీసీలకు మాత్రం 10 వేల లోపు ర్యాంకు వస్తేనే ఇంజనీరింగ్‌లో మొత్తం చెల్లిస్తున్నారు. ఆపై ర్యాంకులకు రూ.35 వేలు మాత్రమే ఇస్తారు. ప్రస్తుతం మొదటి ఏడాదిలో 50 శాతం సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులు అవ్వని విద్యార్థులు దాదాపు 50 శాతం మంది ఉంటున్నారు. ఉన్నత విద్యలో కొత్తగా ప్రవేశించడం, భయం వల్ల వారికి తక్కువ మార్కులు వస్తున్నాయి. ఈ కారణంగానే తొలి ఏడాది పలు సబ్జెక్టులు మిగిలిపోతున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్‌లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. 75 శాతం హాజరు విషయంలోనూ భిన్నాభిప్రాయాలు విన్పిస్తున్నాయి. యూనివర్సిటీలు డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నాయి. దీంతో ఆన్‌లైన్ కోర్సుల వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. కాలేజీల్లో ఫ్యాకల్టీ లేకపోవడం, కాలేజీకి వచ్చినా పాఠాలు జరగకపోవడంతో విద్యార్థులు ఆన్‌లైన్ బాట పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో హాజరును కొలమానంగా తీసుకుంటే చాలామంది విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఇబ్బంది తప్పదని అధికారులే చెబుతున్నారు.

# నాణ్యతే కొలమానం

**ఇంజనీరింగ్ కాలేజీ ఫీజులపై కమిటీ స్పష్టత**

- పెద్ద కాలేజీల్లో ఫీజులు మరింత పెంపు
- డోలాయమానంలో చిన్న కాలేజీలు
- ప్రత్యేక కమిటీ నివేదిక సిద్ధం
- సీఎంతో కమిటీ సభ్యుల భేటీ

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై త్వరలో స్పష్టత రానుంది. ఈ అంశంపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ పలు అంశాలతో నివేదిక రూపొందించింది. కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బుధవారం సమావేశమై సమాలోచనలు జరిపారు. ఈ భేటీలో కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కొన్ని సూచనలు చేశారు. వాటన్నింటినీ క్రోడీకరించి నివేదికకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఆ నివేదికను ఒకటిరెండు రోజుల్లో సీఎంకు పంపే అవకాశం ఉంది. 2025–26 నుంచి 2028–29 బ్లాక్ పీరియడ్‌కు ఫీజులు ఖరారు చేయాల్సి ఉంది.

## పెద్ద కాలేజీలకే పండగ

రాష్ట్రంలోని 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలను కేటగిరీలుగా విభజించాలని నిర్ణయించారు. అత్యున్నత, మధ్యస్థ, అతి తక్కువ ప్రమాణాలుగా కేటగిరీలు చేస్తున్నారు. మొత్తం కాలేజీల్లో 115 హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్నాయి. జిల్లాల్లో ఉన్న 41, హైదరాబాద్ పరిసరాల్లోని కాలేజీల్లో 50 కలిపి మొత్తం 91 కాలేజీలు సాధారణ ప్రమాణాలతో ఉన్నాయని కమిటీ గుర్తించింది. వీటిల్లో 45 కాలేజీల్లో కనీస స్థాయి ప్రమాణాలు ఉన్నాయని భావిస్తున్నారు. జాతీయ ర్యాంకుల్లో ఇవి వెనుకబడి ఉన్నాయి. కాలేజీల ఆడిట్ నివేదికల ఆధారంగా వీటికి కూడా ఏటా ఫీజులు పెంచుతున్నారు. మొత్తంగా 5 నుంచి 7 శాతం మేర ప్రతి మూడేళ్లకు ఫీజులు పెరుగుతున్నాయి. ఈ విధానాన్ని ఎత్తివేయాలని కమిటీ సిఫార్సు చేసినట్టు తెలిసింది. న్యాక్, ఎన్ఐఆర్‌ఎఫ్‌తో పాటు ఇతర జాతీయ ర్యాంకులున్న కాలేజీలకు మాత్రమే ఫీజులు పెంచాలని, ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న కాలేజీలను ఫీజుల పెంపునకు అనుమతించాలని సిఫార్సు చేసినట్టు తెలిసింది. టాప్ కాలేజీలు మాత్రమే ఈ ప్రమాణాలు పాటిస్తున్నాయి. కమిటీ నివేదిక ప్రకారం టాప్ కాలేజీలకు మాత్రమే ఫీజులు పెరిగే వీలుంది. చిన్న కాలేజీలకు ఫీజుల కోత, లేదా సాదాసీదా పెంపు ఉండే అవకాశం కనిపిస్తోంది. కాగా, రాష్ట్రంలోని డీమ్డ్ యూనివర్సిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. వీటిని కట్టడి చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండదు. ఏఐసీటీఈ వీటికి అనుమతి ఇస్తుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం డీమ్డ్ వర్సిటీలకు నిరభ్యంతర పత్రాలు ఇస్తుంది. ఇలా ఎన్ఓసీ పొందిన వర్సిటీల పత్రాలను పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి అనుమతులు రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

గురువారం । 21 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • గురువారం 21 ఆగస్టు 2025

# ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు

## » దిగ్విజయ్‌సింగ్ కమిటీ సిఫారసు

న్యూఢిల్లీ, ఆగస్టు 20: ప్రైవేటు విద్యా సంస్థల్లో రిజర్వేషన్లను తప్పనిసరి చేయడానికి పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్ సింగ్ సారథ్యంలో విద్యపై ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బుధవారం స్పష్టం చేసింది. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటగిరీలకు చెందిన విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ పరంగా అనుమతించదగినదిగా పేర్కొంది. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో ఓబీసీలకు 27%, ఎస్సీలకు 15%, ఎస్టీలకు 7.5% రిజర్వేషన్లను కల్పించాలని కమిటీ సిఫారసు చేసింది. ఈ మేరకు పార్లమెంట్‌కు కమిటీ తన నివేదికను సమర్పించింది.

వార్త, హైదరాబాద్ గురువారం 21, ఆగస్టు 2025

# పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

**హయత్ నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:**
విద్యార్థులు వినూత్న ఆలోచనలతో విషయ పరిజ్ఞానం పెంపొం
దించుకుని విజయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ ఉన్నత
విద్య మండలి చైర్మన్ డా.వి.బాలకిష్టారెడ్డి, పల్లవి విద్యాసంస్థల
చైర్మన్ మల్క కొమరయ్య అన్నారు. కుంట్లూరు సమీపంలోని
పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఒరి
యంటేషన్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... రోజు రోజుకు
సాంకేతికత పెరుగుతోందని, ప్రపంచ దేశాలు భారత్ వైపు
చూస్తున్నాయన్నారు. విద్యార్థలు విద్యా నైపుణ్యాలను మెరుగు
పరచుకొని దేశాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. తమ
సంస్థలో చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ
మంచి సంస్థలలో ప్లేస్మెంట్స్ కల్పించేందుకు యత్నిస్తున్నట్లు
కొమరయ్య తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని
దానిని సాధించేందుకు పట్టుదల తో ముందుకు సాగాలన్నారు.
ఆర్ అండ్ డీ డైరెక్టర్ డా.పి.అశోక్ మాట్లాడుతూ... పరిశోధ
నాత్మ కమైన విద్యతో నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో విర్టుసా కంపెనీ క్యాంపస్ లీడ్ హెచ్ ఆర్ డి.
అభిషేక్, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మల్కా నవీన్,
కళాశాల డైరెక్టర్ డా. సి.రామ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డా.ఎం
బి రాజు, కార్యక్రమ కన్వీనర డాక్టర్ డి. రమ్య, డీన్ అడ్మిని
స్ట్రేషన్ అంబాలా శ్రీధర్ పాల్గొన్నారు.

# 50% సబ్జెక్టులు పాసైతేనే.. రీయింబర్స్‌మెంట్

- 75% హాజరు నిబంధన పక్కాగా..
- విద్యార్థులందరికీ ఎఫ్ఆర్ఎస్ హాజరు
- వీటితోనే ఫీజు రీయింబర్స్‌మెంట్
- ఫీజల భారం తప్పించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎత్తుగడ

హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ) : పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేందుకు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచేందుకు కాంగ్రెస్ సర్కారు సరికొత్త ప్రతిపాదన సిద్ధం చేసింది. ఫీజుల భారాన్ని తప్పించుకుని, విద్యార్థులపై మోపేందుకు కొత్త నిబంధనలను ముందుకు తెచ్చింది. ప్రొఫెషనల్ కోర్సుల్లోని విద్యార్థులు 50% సబ్జెక్టులు పాసైతేనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇవ్వనున్నది. 75% హాజరు నిబంధనను పక్కాగా అమలుచేయనున్నది. ఈ రెండు అర్హతలుంటేనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వనున్నది. లేదంటే రూపాయి కూడా ఇవ్వదు. ఆయా ఫీజులను విద్యార్థులే తమ జేబు నుంచి చెల్లించుకోవాలి. మధ్యలో కోర్సును వదిలేసినా ఆయా ఫీజులను విద్యార్థులే భరించాలి. ఈ దిశగా ప్రభుత్వం మార్గదర్శకాలు సిద్ధం చేసింది. ప్రొఫెషనల్ కోర్సుల్లోని విద్యార్థులందరికీ ఫేషియల్ రికగ్నిషన్ (ఎఫ్ఆర్ఎస్) హాజరును తప్పనిసరిగా అమలుచేస్తారు. ఈ హాజరును ఆన్‌లైన్ పోర్టల్‌తో లింకుచేస్తారు. 75% హాజరు ఉంటేనే రీయింబర్స్‌మెంట్ ఇస్తారు. ఇక సెమిస్టర్‌లో 50% సబ్జెక్టులు పాస్‌కాకపోతే రీయింబర్స్‌మెంట్ ఇవ్వరు. ఫీజుల ఖరారు విధివిధానాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం రాత్రి విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఫీజుల ఖరారు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుపై చర్చ జరిగింది. 'విద్యార్థులు చదువుకోవాలనే మనం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. చదువుకోనప్పుడు, హాజరుశాతం లేనప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకివ్వాలి?' అని సమావేశంలో చర్చ వచ్చినట్టు తెలిసింది. 'డిగ్రీలిచ్చి.. పట్టాలిచ్చి రోడ్డుమీదికి వదిలేస్తే ఉద్యోగాలొచ్చే పరిస్థితిలేదు. ఈ తరుణంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి మరికొందరు నిరుద్యోగులను తయారుచేయడం అవసరమా..?' అని వ్యాఖ్యానించినట్టు సమాచారం. ఒక్కో విద్యార్థిపై రూ.1.2 లక్షలు ఖర్చు చేస్తున్నాం. ఇంత మొత్తం వృథా అయితే ఏం ప్రయోజనం. సెమిస్టర్‌లో 6 సబ్జెక్టులుంటే కనీసం మూడు పాస్‌కాకపోతే ఏం లాభం. ఈదిశగా కొత్త మార్గదర్శకాలు సిద్ధం చేయాలన్న చర్చ నడిచినట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## 8వేల కోట్లకుపైగా బకాయిలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. ఇప్పటికే దాదాపు రూ. 8వేల కోట్ల బకాయిలున్నాయి. ఈ బకాయిలను చెల్లించలేక సర్కారు సతమతమవుతున్నది. 20 నెలల కాలంలో రూపాయి విడుదల చేయలేదు. టోకెన్లు విడుదలైన బకాయిలను కూడా పెండింగ్‌లో పెట్టింది. ఈ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పోరాటానికి సిద్ధమయ్యాయి. డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు కాలేజీలను బహిష్కరించాయి. ఇదిలా ఉండగా సర్కారుపై ఏటా రూ. 2,400కోట్ల భారం పడుతున్నది. ఇలా ఏటా పెరుగుతూ పోతున్నాయి. ఈ తరుణంలో ఫీజుల భారాన్ని తప్పించుకునేందుకు ఈ నిబంధనలను తెరపైకి తెచ్చిందన్న వాదనలున్నాయి.

## నేడో రేపో జీవో

ప్రొఫెషనల్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజుల ఖరారు విధివిధానాల రూపకల్పనకు నియమించిన అధికారుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ ప్రభుత్వానికి పలు సిఫారసులు చేసింది. ప్రస్తుతం ఆడిటర్లు ఆమోదించిన ఆర్థిక నివేదికల ఆధారంగా ఫీజులు ఖరారుచేస్తున్నారు. ఇకపై ఆడిటర్లు ఆమోదించిన నివేదికలతో ఫీజులు ఖరారుచేయడానికి చెల్లుచీటి పడనున్నది. మరికొన్ని అంశాలను సైతం పరిగణనలోకి తీసుకుంటారు.

## కమిటీ సిఫారసు చేసిన ముఖ్యాంశాలు

- అకాడమిక్ అంశాలను సైతం ఫీజుల ఖరారుకు పరిగణనలోకి తీసుకుంటారు. నాణ్యతనే ప్రమాణికంగా తీసుకుంటారు. నాణ్యత గల కాలేజీలకే ఫీజులు పెంచుతారు.
- కాలేజీలు సమర్పించిన ఆర్థిక నివేదికలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. ఎవరైనా ఒకే ఒక్క క్లిక్‌తో తెలుసుకునే వీలు కల్పించాలి. ఎవరైనా అభ్యంతరం వ్యక్తంచేస్తే వారికి వివరణ ఇచ్చేలా అవకాశమివ్వాలి.
- న్యాక్, ఎన్‌బీఏ, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు, గ్రేడ్లను కూడా ఫీజుల ఖరారుకు లెక్కలోకి తీసుకుంటారు.
- కాలేజీలను ఏ+, ఏ, బీ, సీ, డీ గ్రేడ్లుగా విభజిస్తారు. కాలేజీల్లో వసతులు, ప్లేస్‌మెంట్స్, ఫ్యాకల్టీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 22, ఆగస్టు 2025

# ఇంజనీరింగ్, వృత్తి విద్య ఫీజుల నిర్ధారణలో ఏఎఫ్ఆర్‌సికి పూర్తి స్వేచ్ఛ

## కాలేజీలు సమర్పించే ఆడిట్ రిపోర్టులు తప్పనిసరిగా నోటరీ అఫిడవిట్ దాఖలు చేయాలి

## ఫీజుల నిర్ధారణ కోసం జీవో 33ను జారీ చేసిన సర్కార్

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 21:** తెలంగాణ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ ఇతర వృత్తివిద్య కోర్సులకు సంబంధించిన ఫీజులను నిర్ధారించడంలో తెలంగాణ అడ్మిషన్, ఫీజు నియంత్రణ కమిటీ(టిఏఎఫ్ఆర్‌సి)కి పూర్తి స్వేచ్ఛను కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఒకసారి ఏఎఫ్ఆర్‌సి ఫీజులను నిర్ణయిస్తే దానినే కొనసాగించేలా నిబంధనలు ఉండగా.. దానిని కాస్త సవరించి కాలేజీ యాజమాన్యాలతో చర్చించి ఫీజులు ప్రతిపాదన చేసిన తరువాత కూడా ఆ ఫీజులపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఇకపై ఏఎఫ్ఆర్‌సికి లభించనుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఫీజుల నిర్ధారణ కోసం కొలమానాలను నిర్ణయించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నేపథ్యంలో కమిటీ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నిర్ధారణలో కొలమానాలపై జీవో ఎంఎస్ నంబర్ 33ను విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా జారీ చేశారు. ఇంజనీరింగ్‌తోపాటు ఇతర వృత్తివిద్య కాలేజీల్లో విద్యార్థుల హాజరుకు ఫేస్ రికగ్నేషన్‌ను అమలు చేయాలి, అలాగే ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు ఉండేలా కాలేజీలు చర్యలు తీసుకోవాలి. వాటితోపాటు విద్యార్థులను పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారా? లేదా? అనేది కూడా పరిశీలించనున్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా సంస్థల (ప్రవేశాల నియంత్రణ, క్యాపిటేషన్ ఫీజు నిషేధం) చట్టం, 1983 (1983 చట్టం నం.5) లోని సెక్షన్ 15, సెక్షన్ 3, 7 తో కలిపి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, తెలంగాణ అడ్మిషన్ మరియు ఫీజు నియంత్రణ కమిటీ (ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ప్రొఫెషనల్ సంస్థలలో అందించే ప్రొఫెషనల్ కోర్సుల కోసం) నియమాలు, 2006కు సవరణను చేశారు. ఫీజుల నిర్ణయం కోసం ముందుగానే ఏఎఫ్ఆర్‌సి ప్రతి సంస్థ నుండి దాని ప్రతిపాదిత ఫీజు నిర్మాణాన్ని, అన్ని సంబంధిత పత్రాలు, అకౌంట్ పుస్తకాలను పరిశీలన కోసం కోరాలి. ప్రొఫెషనల్ కళాశాలల యాజమాన్యాలు ఫీజు స్థిరీకరణ ప్రయోజనం కోసం ఏఎఫ్ఆర్‌సికి సమర్పించిన వాస్తవాలు, గణాంకాల ఖచ్చితత్వం, వాస్తవికతను ధృవీకరిస్తూ నోటరీ చేయబడిన అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. సమర్పించిన వాస్తవాలు, గణాంకాల్లో ఏదైనా వక్రీకరణ ఉన్నట్టయితే సంబంధిత చట్టాలు, నియమాల ప్రకారం శిక్షార్హమైన చర్యకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. సంస్థ పేర్కొన్న అంశాలకు వెయిటేజీని ఇస్తూ, సంస్థ వసూలు చేసే ప్రతి కోర్సుకు ప్రతిపాదిత రుసుమును ఆమోదించడానికి లేదా మార్చడానికి ఏఎఫ్ఆర్‌సికి స్వేచ్ఛ ఉంటుంది. ఏదైనా రుసుము లేదా రుసుమును నిర్ణయించే ముందు సంస్థకు తన వాదన వినిపించుకునే అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. ఫీజును సూచించేటప్పుడు హేతుబద్ధీకరించేటప్పుడు ఏఎఫ్ఆర్‌సి పలు అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. బలమైన అంతర్గత నాణ్యత హామీ వ్యవస్థతో విద్య నాణ్యత ఉండాలి. విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు ఉండాలి.. అలాగే ఆధార్ ప్రామాణీకరించిన చెల్లింపుల వ్యవస్థను కొనసాగించాలి. వాటితోపాటు) పరిశోధన, ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ, స్టార్టప్‌లు, పరిశోధన ప్రచురణలు, అవార్డులు మొదలైన వాటిని పరిగణనలోకి తీసుకుంటారు. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లను పరిగణలోకి తీసుకొని ఫీజులను నిర్ణయిస్తారు. 2025-28 బ్లాక్ పిరియడ్‌కి సంబంధించి ప్రైవేటు ఇంజనీరింగ్‌తోపాటు ఎంబిఏ, ఎంసిఏ, బిఈడి, ఎంఈడి, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ తదితర వృత్తివిద్య కోర్సులను అందిస్తున్న కాలేజీల్లో ట్యూషన్ ఫీజును నిర్ధారణ చేయడం కోసం ప్రభుత్వం కమిటీని నియమించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బలకిష్టారెడ్డి ఛైర్‌పర్సన్‌గా, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మెంబర్ సెక్రటరీగా ఉన్నారు. సభ్యులుగా సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఎస్‌సిడిడి కమిషనర్ ఎస్ క్షితిజ, స్టేట్ ఆడిట్ శాఖ డైరక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డిటిసిపి డైరక్టర్ ఎస్ దేవేందర్ రెడ్డి, జెఎన్‌టియు హైదరాబాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వరరావు, ఓయూ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఇంజనీరింగ్ విభాగాపు డీన్ ప్రొఫెసర్ ఏ కృష్ణయ్య సభ్యులుగా ఉన్నారు.

నవతెలంగాణ
శుక్రవారం 22 ఆగస్టు 2025

# ఇంజినీరింగ్ ఫీజుల పెంపునకు పచ్చజెండా

## టీఏఎఫ్ఆర్సీ నిబంధనలకు సవరణ

అరు అంశాల ప్రాతిపదికన ఖరారు చేయాలి

విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ అమలు

ఉత్తర్వులు విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సుల ఫీజుల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఫీజుల నిర్ధారణకు సంబంధించి 2006లో తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) రూపొందించిన నిబంధనలను సవరించాలని నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా గురువారం జీవో 33ను విడుదల చేశారు. ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సుల ఫీజులకు సంబంధించి విధివిధానాల రూపకల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి చైర్మెన్‌గా అధికారుల కమిటీని నియమించిన విషయం తెలిసిందే. ఆ కమిటీ పలుమార్లు సమావేశమై 2025-28 బ్లాక్ పీరియెడ్ ఫీజులకు సంబంధించి అనేక అంశాలపై చర్చించింది. బుధవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, అధికారుల కమిటీ ...15లో

## ఇంజినీరింగ్ ఫీజుల పెంపునకు పచ్చజెండా

(మొదటిపేజీ తరువాయి)

చైర్‌పర్సన్ వి బాలకిష్టారెడ్డి నివేదికను సమర్పించారు. అనంతరం ఉత్తర్వులను విడుదల చేశారు. ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సుల ఫీజుల ఖరారుకు ఆరు అంశాలను ప్రాతిపదికగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. కాలేజీల్లో అంతర్గతంగా అందుకు సంబంధించి హామీ ఇచ్చేలా విధానం ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు మద్దతుగా ఉండాలనీ, వారి హాజరు, విద్యాపరమైన ప్రగతి, ప్లేస్‌మెంట్లను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానం (ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేయాలని సూచించారు. ఆధార్‌తో అనుసంధానమైన విధానంతో నగదు చెల్లింపులుండాలనీ, అకౌంట్లు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాలని కాలేజీ యాజమాన్యాలను కోరారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు చేయడం, అవార్డులు పొందడం, పరిశోధన పత్రాలను సమర్పించడంతో పాటు స్టార్టప్‌లు ప్రారంభించిన వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విద్యాసంస్థలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంకేతిక విద్య పురోగతికి దోహదపడేలా ప్రణాళికను రూపొందించాలని వివరించారు. ఈ అంశాల ఆధారంగా ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సుల ఫీజులు పెంచాలని సూచించారు.

### ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఫీజులపై ప్రశ్నార్థకం

రాష్ట్రంలో ప్రస్తుత విద్యాసంవత్సరం (2025-26)లో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజులకు సంబంధించి ప్రశ్నార్థకంగా మారింది. పాత ఫీజులు వర్తిస్తాయా? లేదంటే పెరుగుతాయా? అనే దానిపై స్పష్టత లేదు. పాత ఫీజులనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దాన్ని సవాల్ చేస్తూ కొన్ని కాలేజీ యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) ఖరారు చేసిన ఫీజులను నిర్ణయించాలని కోరాయి. ఆ ఫీజులను వసూలు చేసుకోవడానికి రెండు కాలేజీలకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. మరికొన్ని కాలేజీల పిటిషన్లను కొట్టేసింది. రెండు కాలేజీలకు ఫీజులను పెంచాలంటూ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ టీఏఎఫ్ఆర్సీ, సాంకేతిక విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి కౌంటర్ దాఖలు చేశాయి. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉన్నది. హైకోర్టు తీర్పు ఆధారంగా ఇంజినీరింగ్ ఫీజులు ఖరారు అయ్యే అవకాశమున్నది.

మన తెలంగాణ
శుక్రవారం 22, ఆగస్టు 2025




# విద్యా ప్రమాణాల మేరకే ఫీజుల పెంపు

- నాణ్యమైన ఇంజినీరింగ్ కాలేజీలకే పెంచుకునే అవకాశం
- ఇంజినీరింగ్, వృత్తివిద్యా కాలేజీల ఫీజుల నిబంధనలను ప్రకటించిన ప్రభుత్వం

**మన తెలంగాణ** / హైదరాబాద్ : ఇంజినీరింగ్, వృత్తివిద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీజులు నిర్ధారించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాల్ని పరిగణలోకి తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నాయి? అనే అంశాలపైనా తరువాయి 12లో

## ఫీజుల పెంపు

(మొదటిపేజీ తరువాయి)

దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధారించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు నిబంధనలకు సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బోధనా ప్రమాణాలు, నిబంధనలు అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అనుమతి ఇచ్చింది. నాణ్యమైన బోధన, ప్లేస్‌మెంట్లు, విద్యార్థుల హాజరు, పరిశోధనలకు ప్రోత్సాహం ఆధారంగా ఫీజుల పెంపునకు పచ్చ జెండా ఊపింది. ఆధార్ ఆధారిత చెల్లింపులు, నిబంధనల అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అవకాశం కల్పించింది. అయితే ఈ ఏడాది పాత ఫీజులనే కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫీజులు పెంచాలని కొన్ని కళాశాలలు హైకోర్టును ఆశ్రయించగా కాలేజీల ఫీజుల నిర్ధారణ కోసం సమర్పించిన ప్రతిపాదనలపై ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని టీఏఎఫ్ఆర్సీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, మెంబర్ సెక్రటరీగా ఆచార్య శ్రీరాం వెంకటేష్‌తో పాటు మరో ఆరుగురిని సభ్యులుగా ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో విధానాలను పరిశీలించి సిఫారసులు చేసింది. వీటి ఆధారంగా ఫీజు నిబంధనలకు సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్‌తో పాటు అన్ని ఉన్నత విద్యా కోర్సులకు గతంలో ఉన్న ఫీజులే అమలు కానున్నాయి. ఎప్‌సెట్ సహా లాసెట్, ఎడ్‌సెట్, పీజీఈసెట్, ఐసెట్, పీఈసెట్‌ల కౌన్సెలింగ్ గత ఏడాది ఫీజులతోనే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనిని బట్టి బీటెక్, బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, బీఈడీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, బీపీఎడ్, డీపీఎడ్ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు పాత ఫీజులే వర్తించనున్నాయని సమాచారం.

శుక్రవారం । 22 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఇంజనీరింగ్ ఫీజులు.. మళ్లీ మొదటికి

## కాలేజీలతో మరోసారి కసరత్తు చేయాలని ఎఫ్ఆర్సీకి ప్రభుత్వం సూచన

**ఆడిట్ నివేదికలు.. కాలేజీ డాక్యుమెంట్లు పునఃపరిశీలించాలని ఉత్తర్వులు**

**నాణ్యతా ప్రమాణాల్లో పురోగతి ఆధారంగా ఫీజుల పెంపు**

**ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో తాజా షెడ్యూల్ విడుదల చేసిన ఎఫ్ఆర్సీ**

ఇంజనీరింగ్ ఫీజుల వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. ఫీజులపై మరోసారి కసరత్తు చేయాలని రాష్ట్ర ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ (టీజీఎఫ్ఆర్సీ)కి ప్రభుత్వం సూచించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ సిఫార్సులను ఉత్తర్వులో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 160 కాలేజీలతో ఎఫ్ఆర్సీ తిరిగి సంప్రదింపులు జరపాలని ప్రభుత్వం సూచించింది. కాలేజీలు గతంలో సమర్పించిన పత్రాలు, ఖాతా పుస్తకాలను మళ్లీ పరిశీలించాలని పేర్కొంది. ఎఫ్ఆర్సీకి సమర్పించే వివరాలన్నీ నిజమైనవేనని కాలేజీల నుంచి నోటరీ అఫిడవిట్ తీసుకోవాలని.. ఒకవేళ ఏ విషయమైనా నిజం కాదని తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జీవోలో ఆదేశించింది. ఫీజుల నిర్ధారణలో ఎఫ్ఆర్సీకి పూర్తి స్వేచ్ఛ ఉందని.. కాలేజీ నాణ్యతను నిర్ణయించి ఫీజులు ఖరారు చేసే అధికారం ఇస్తున్నట్లు జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ దిశగా కొన్ని మార్గదర్శకాలను పొందుపరిచింది. కాగా, ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడగానే టీజీఎఫ్ఆర్సీ సమావేశమై 2025–2028 బ్లాక్ పీరియడ్‌కు ఫీజుల ఖరారు మార్గదర్శకాలపై చర్చించింది. అనంతరం కాలేజీలతో సంప్రదింపులు, పత్రాల పరిశీలనకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ప్రక్రియ ఈ నెల 25 నుంచి మొదలై సెప్టెంబర్ 3తో ముగియనుంది.

సాక్షి, హైదరాబాద్

### ఫీజుల పెంపునకు ఇవే ప్రామాణికం

- ఫీజుల నిర్ధారణకు ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి నేతృత్వంలోని కమిటీ కొన్ని సూచనలు చేసింది. వాటిని పరిగణలోనికి తీసుకున్న ప్రభుత్వం ప్రధానంగా ఆరు మార్గదర్శకాలను సూచించింది.
- కాలేజీలో నాణ్యతాపరమైన విద్యను ఫీజు పెంపునకు కొలమానంగా తీసుకోవాలి. నాణ్యత కల్పించే భరోసా కాలేజీలో ఏ మేరకు ఉందో గుర్తించాలి. ఫ్యాకల్టీ, సరికొత్త మార్పులు, విద్యార్థి విజ్ఞానాన్ని పెంచేందుకు తీసుకొనే చర్యలను ప్రామాణికంగా తీసుకోవాలి.
- కాలేజీలో చదివే విద్యార్థుల పురోగతి ఎలా ఉంది? విద్యార్థులకు ఏ స్థాయిలో ప్రేరణ కల్పిస్తున్నారు? వారి హాజరు శాతం ఏ విధంగా ఉంది? ప్రతి విద్యాసంవత్సరంలో విద్యార్థుల పురోగతిలో మార్పు, ఎంత మందికి ఉద్యోగాలు వస్తున్నాయి? ఏ స్థాయి ఉద్యోగాలు వస్తున్నాయనే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.




- ముఖ ఆధారిత గుర్తింపు హాజరు విధానం, ఆధార్ అనుసంధాన చెల్లింపు పద్ధతుల్లాంటి ఆధునిక విధానాలను ఫీజుల పెంపునకు ప్రామాణికంగా తీసుకోవాలి. జమా ఖర్చులు సహా అన్ని విషయాల్లో పారదర్శకత, జవాబుదారీతనంలో కాలేజీ తీరును ఫీజు పెంపునకు ఒక అర్హతగా నిర్ణయించారు.
- నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్), నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) వంటి జాతీయ సంస్థలతోపాటు అంతర్జాతీయ సంస్థల నుంచి ర్యాంకులు పొందిన సంస్థలను ఫీజుల పెంపునకు కొలమానంగా తీసుకోవాలి.
- ప్రభుత్వం అందించే సాంకేతిక విద్యను ఏ మేరకు అనుసరిస్తున్నారు? దీన్ని ఆధారంగా చేసుకొని ఉన్నత ప్రమాణాలతో బోధన అందించే విధానాలను పరిశీలించాలి.

### ఈ ఏడాది పెంపు లేనట్టే!

ఇంజనీరింగ్ సీట్ల భర్తీ ఇప్పటికే పూర్తవగా అంతర్గత స్లైడింగ్, అన్ని కాలేజీల్లో ఓరియంటేషన్ సైతం ముగిసింది. క్లాసులు కూడా పూర్తిస్థాయిలో మొదలవనున్నాయి. 2025–26 విద్యాసంవత్సరంలో చేరిన విద్యార్థులు పాత బ్లాక్ పీరియడ్‌లో ఉన్న ఫీజులే చెల్లించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎఫ్ఆర్సీ 160 కాలేజీల డాక్యుమెంట్లు, ఆడిట్ నివేదికలను పునఃపరిశీలించాలి. ఆ తర్వాత ఫీజులపై ఓ నిర్ణయానికి వచ్చి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలి. అయితే ఆ నివేదికను ఆమోదిస్తూ ప్రభుత్వం ఫీజులు పెంచినా ఈ ఏడాదికి మాత్రం అవి అమలయ్యే అవకాశం కనిపించడంలేదు. ఫీజులపై ఆరు వారాల్లో తేల్చాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలోనే ఫీజులపై పునఃపరిశీలన చేపడుతున్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.

శుక్రవారం ఆగస్టు 22, 2025

ఈనాడు

# ఇక ప్రాంగణ నియామకాలూ ప్రామాణికమే!

- ఫీజుల పెంపునకు కొత్తగా 5 కొలమానాలు
- ఇంజినీరింగ్ సహా అన్ని వృత్తివిద్యా కళాశాలలకు అమలు

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ తదితర అన్నిరకాల వృత్తివిద్యా కళాశాలలకు ఫీజులు ఖరారు చేసేందుకు విద్యానాణ్యతకు సంబంధించి 5 కొత్త కొలమానాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. వీటిలో ఎంతమంది ప్రాంగణ నియామకాలకు ఎంపికయ్యారన్నది కూడా ఓ ప్రామాణికం కానుంది. ఈ మేరకు ఆచార్య వి.బాలకిష్టారెడ్డి ఛైర్మన్‌గా ఏర్పాటైన కమిటీ సిఫార్సులను ఆమోదించిన ప్రభుత్వం తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ)- 2006 నిబంధనలను సవరిస్తూ గురువారం జీఓ33 జారీచేసింది. కొత్త కొలమానాలను చేర్చింది. అంటే ఇక ఫీజులు పెరగాలంటే.. ప్రభుత్వం నిర్దేశించిన వాటిని కూడా టీఏఎఫ్ఆర్‌సీ పరిశీలిస్తుంది. ఫీజుల ఖరారుకు విధివిధానాల రూపకల్పన కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించిన బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ తాజాగా చేరిన కొలమానాలతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇంతవరకు కళాశాలలకు ఫీజులు నిర్ధరించే సమయంలో ప్రధానంగా ఆదాయ వ్యయాలనే పరిగణనలోకి తీసుకుంటున్నారని, కొత్త కొలమానాల వల్ల కళాశాలలు తప్పనిసరిగా నాణ్యమైన విద్య అందించేందుకు పోటీపడాల్సి ఉంటుందన్నారు. పరిశోధనలు, స్టార్టప్‌లు వంటివాటికి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని, ప్రాంగణ నియామకాలను కూడా పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, అందుకు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచక తప్పదన్నారు. ఆయా అంశాలపై తప్పుడు లెక్కలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని కూడా ప్రభుత్వం జీఓలో స్పష్టంచేసినట్లు తెలిపారు.

## 25 నుంచి విచారణ సమావేశాలు..

జీఓ జారీఅయిన నేపథ్యంలో టీఏఎఫ్ఆర్‌సీ ప్రస్తుత విద్యాసంవత్సరానికి(2025-26) ఆయా కళాశాలలకు ఫీజులు ఖరారు చేసేందుకు ఈ నెల 25 నుంచి సెప్టెంబరు 3 వరకు విచారణ సమావేశాలు(పర్సనల్ హియరింగ్స్) నిర్వహించనుంది. 160 కళాశాలల ప్రతినిధులతో విచారణ నిర్వహిస్తారు. 'ఆయా కొలమానాలను పరిగణనలోకి తీసుకొని మీ కళాశాల ఫీజును నిర్ణయించాం. దానికి మీరు అంగీకరిస్తారా.. లేదా' అని టీఏఎఫ్ఆర్‌సీ కమిటీ ప్రశ్నిస్తుంది. కళాశాలల ప్రతినిధులు అందుకు అంగీకరిస్తే సంతకం తీసుకుంటారు. అభ్యంతరాలు చెప్పుకొంటే వాటిని పరిశీలిస్తారు. మొత్తం ప్రక్రియ పూర్తయిన తర్వాత కళాశాలలవారీగా ఫీజుల జాబితాను ప్రభుత్వానికి పంపిస్తారు. విద్యాశాఖ కార్యదర్శి జీఓ జారీచేస్తారు.

## కొత్త కొలమానాలివే...

- విద్యా నాణ్యత కోసం ఆయా కళాశాలల్లో అంతర్గత నాణ్యత పెంపు విధానం.
- ప్రాంగణ నియామకాలు; విద్యార్థుల ప్రతిభ, హాజరు.. వారు నేర్చుకునేందుకు యాజమాన్యాలు ఇచ్చే మద్దతు.
- విద్యార్థులకు, సిబ్బందికి ముఖగుర్తింపు హాజరు, పారదర్శకత, జవాబుదారీతనం కోసం వేతనాలు తదితర వాటి చెల్లింపునకు ఆధార్ అధీకృత విధానం అమలు వంటి ఉత్తమ విధానాలు.
- పరిశోధనలు, నవకల్పనలకు అనుకూల వాతావరణం, స్టార్టప్‌లు, పరిశోధన పత్రాలు, పురస్కారాలు వంటివి.
- జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్.

ఈ కొలమానాలతోపాటు సాంకేతికవిద్యకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ దృక్కోణ ప్రణాళికకు అనుగుణమైన అంశాలను కూడా ఫీజుల ఖరారులో పరిగణనలోకి తీసుకుంటారు.

THE NEW INDIAN EXPRESS
HYDERABAD
TELANGANA
FRIDAY 22.08.2025

# Regulation panel to fix fees for pvt colleges

**MEGHNA NATH** @ Hyderabad

THE state government on Thursday authorised the Telangana Admission and Fee Regulation Committee (TAFRC) to fix fees for private unaided professional colleges. The committee has also introduced new parameters, including scrutiny of colleges' fee structures, rankings, quality of education and internal quality assurance systems.

The amendment follows the constitution of a 10-member expert committee headed by TGCHE chairman Prof V Balakista Reddy. The committee was tasked with revising parameters for fee fixation after the state's fee regulatory body flagged that the current proposals for the 2025–28 block period deviated from legal guidelines. The committee was asked to submit a detailed report within six weeks.

To ensure accuracy and depth, four subcommittees — Legal and Best Practices, Infrastructure, Academic, and Accounts & Audit — were formed. After review, a comprehensive report was submitted to the government, paving the way for fee fixation from the next academic year.



Prof Balakista said the earlier model was focused mainly on income and expenditure, but the revised framework includes factors such as college ranking, placements and academic performance. "We have discussed with subcommittees, analysed the details and submitted our report. Based on this, the government issued GO MS No. 33," he said.

A senior official said the TAFRC will call for proposed fee structures from each institution in advance, along with supporting documents and accounts. College managements will also have to submit a notarised affidavit affirming the accuracy of the data provided. Any distortion of facts will invite penal action.

The TAFRC will be free to approve or modify proposed fees, giving weightage to factors such as quality of education, student progression (attendance, academic performance, placements), adoption of best practices (facial-recognition attendance, Aadhaar-authenticated payments), promotion of research and innovation, start-ups, publications, awards, national and international rankings, and alignment with the state's perspective plan for technical education.

**HEARINGS FROM AUG 25**

Around 160 colleges will be covered in personal hearings on BE/BTech fee structure in private unaided colleges from August 25 to September 3, with sessions at 11 am and 2.30 pm daily.




## ఆరు అంశాల ఆధారంగా

# ఫీజులు

**ప్రైవేటు ఇంజనీరింగ్, వృత్తివిద్యా కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు కొత్త నిబంధనలు**

**బోధనలో నాణ్యత, ప్రాంగణ నియామకాలు, ఫీజుల్లో పారదర్శకత**

**పరిశోధనలకు ప్రోత్సాహం**

**జాతీయ, అంతర్జాతీయ ర్యాంకుల్లో సత్తా**

**రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల అమలు**

**ఫీజులను సవరించే అధికారం ఎఫ్ఆర్‌సీకి**

**25 నుంచి ఫీజుల పెంపు దరఖాస్తులు**

హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): "ఇంజనీరింగ్ కాలేజీలంటే నాలుగేళ్ల బోధించి, పట్టాలు ఇవ్వడానికే పరిమితం కాకూడదు. కొలువులు దక్కేలా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలి"... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించే ప్రతి సమీక్షలో చెప్పే మాటలివి. విద్యా శాఖ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్న సీఎం సూచనల మేరకు.. అధికారులు మూడు నెలలుగా కసరత్తులు చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల ఖరారుకు కొత్త మార్గదర్శకాలను సిద్ధం చేశారు. మూడేళ్లకో సారి ప్రైవేటు ఇంజనీరింగ్, వృత్తివిద్య కాలేజీల్లో ఫీజులను ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఈ ఏడాది

మిగతా 13వ పేజీలో...



# 6 అంశాల ఆధారంగా ఫీజులు

(మొదటిపేజీ తరువాయి)

పెంచాల్సి ఉండగా.. వచ్చే ఏడాదికి వాయిదా వేసిన సర్కారు, ఫీజుల నిర్ధారణలో కొత్త విధానం అమల్లోకి తెచ్చింది. దీనిపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. దీని ఆధారంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా గురువారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేశారు. ఫీజు నియంత్రణ కమిషన్ (ఎఫ్ఆర్‌సీ) పరిగణనలోకి తీసుకునే అంశాలను సమూలంగా మార్చివేశారు. ఇప్పటివరకు కాలేజీలు సమర్పించిన నిర్వహణ వ్యయం, ఆడిట్ నివేదికల ఆధారంగా ఫీజులను ఖరారు చేస్తుండగా.. ఇకపై ఆరు అంశాల ఆధారంగా ఖరారు చేయనున్నారు. కొత్త నిబంధనల ప్రకారం కాలేజీలు కోరిన ఫీజుల్లో మార్పులు చేసే అధికారం ఎఫ్ఆర్‌సీకి ఉంటుంది.

- ఇంజనీరింగ్ విద్య బోధనలో నాణ్యతను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఇప్పటివరకూ అర్హులైన బోధనా సిబ్బంది నియామకంపై దృష్టిపెట్టిన ఎఫ్ఆర్‌సీ.. ఇకపై విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్యనూ బేరీజు వేయనుంది. విద్యార్థుల హాజరు, సామర్థ్యం, ప్రాంగణ నియామకాలు, కొలువులను పరిగణనలోకి తీసుకోనుంది.
- విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్), ఫీజుల స్వీకరణ, చెల్లింపుల్లో పారదర్శకత పాటించేందుకు ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానం లాంటివి అమలు చేయాలి.
- పరిశోధనలను ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ ప్రచురణల్లో వ్యాసాలు ప్రచురితమవడం, అవార్డులు, వినూత్న ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించాలి.
- జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగుల్లో సత్తా చాటాలి.
- రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంకేతిక విద్యాశాఖ కోరిన ప్రణాళికలు అమలు చేయాలి.

**25 నుంచి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ..**

ఫీజుల పెంపుపై ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకురావడంతో ఫీజుల అంశం మళ్లీ మొదటి నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 160 ఇంజనీరింగ్ కాలేజీలు కొత్త నిబంధనల ప్రకారం.. తమ ఎదుట హాజరై వివరాలు సమర్పించాలని ఎఫ్ఆర్‌సీ అన్ని కాలేజీలకు పంపిన లేఖల్లో కోరింది. ఈ నెల 25 నుంచి సెప్టెంబరు 3 వరకు కాలేజీల నుంచి ఎఫ్ఆర్‌సీ దరఖాస్తులు స్వీకరించనుంది. దీనిపై గురువారం ఎఫ్ఆర్‌సీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఎఫ్ఆర్‌సీ చైర్మన్ జస్టిస్ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఖరారు చేసే ఫీజులు వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడేళ్లు అమల్లో ఉంటాయి.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శుక్రవారం 22 ఆగస్టు 2025

# పాత పద్ధతిలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్

## ■ రాష్ట్ర ఉన్నత విద్యామండలి స్పష్టం

హైదరాబాద్, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): పాత పద్ధతిలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు స్పష్టంచేశారు. 50 శాతం సబ్జెక్టులు పాసైన వారికే వర్తింపు అని ఈ నెల 21న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనంలో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. ఆధారాలు లేకుండా వార్తలు ప్రచురించడం కరెక్ట్ కాదని, తప్పుడు సమాచారంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# నేటి నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

## ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 21 : రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం శుక్రవారం నుంచి టీజీ ఐసెట్ -2025 కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం సర్టిఫికెట్ వెరిఫికేషన్ శుక్రవారం నుంచి వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ హెల్ప్‌లైన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. ఫేజ్ షెడ్యూల్-1 ఆన్‌లైన్ ఫైలింగ్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు అండ్ స్లాట్ బుకింగ్ 20 నుంచి 28 వరకు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈనెల 22 నుంచి 29 వరకు (27న మినహాయించి), ఆప్షన్ ఎంట్రీ ఈనెల 25 నుంచి 30 వరకు, ఆప్షన్ ఫ్రీజింగ్ ఈనెల 30న, సీట్ల ప్రొవిజనల్ అలాట్‌మెంట్ సెప్టెంబర్ 2వ తేదీలోపు, ట్యూషన్ ఫీజు చెల్లింపు, రిపోర్టింగ్ వచ్చే నెల 2 నుంచి 5వ తేదీ వరకు ఉంటుందని పేర్కొన్నారు. తుది విడత షెడ్యూల్ ఆన్‌లైన్ ఫైలింగ్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు అండ్ స్లాట్ బుకింగ్ వచ్చే నెల 8 నుంచి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ 9వ తేదీ నుంచి, ఆప్షన్ ఎంట్రీ 9, 10వ తేదీల్లో, ఆప్షన్ ఫ్రీజింగ్ 10న, సీట్ల ప్రొవిజనల్ అలాట్‌మెంట్ 13లోపు, ట్యూషన్ ఫీజు చెల్లింపు, స్వీయ రిపోర్టింగ్ 13 నుంచి 15వ తేదీ వరకు, అలాట్ అయిన కాలేజీల్లో రిపోర్టింగ్ 15, 16వ తేదీల వరకు, స్పాట్ అడ్మిషన్స్ (ఎంటీఏ, ఎంసీఏ, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కాలేజీల్లో) 15వ తేదీ నుంచి ఉంటుందని తెలిపారు. టీజీఐసెట్ గైడ్‌లైన్స్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

ఆంధ్రప్రభ

శుక్రవారం 22-8-2025




# చదువును బట్టి ఫీజులు

## ఇష్టారాజ్యంగా ఇంజనీరింగ్ ఫీజులకు కళ్లెం

**కొత్త మార్గదర్శకాలు విడుదల**

**బోధనా ప్రమాణాలు, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, పరిశోధన వంటి అంశాల ఆధారంగా ఫీజుల నిర్ణయం**

**ఈ ఏడాదికి పాత ఫీజులే.. నిబంధనలు అమలు చేసిన కళాశాలలకే వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, లాతోపాటు ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో ఫీజుల నిర్ధారణకు తెలంగాణ ప్రభుత్వం నూతన విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇక నుంచి ప్రయివేటు వృత్తి విద్యా కళాశాల యాజమాన్యాలు ఇచ్చే నివేదికలతో సంబంధం లేకుండా కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత, ఉపాధి అవకాశాలు, జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకింగ్, బోధనా, బోధనేతర సిబ్బంది నియామకం, యాజమాన్యాలు కల్పిస్తున్న మౌలిక వసతి సౌకర్యాలు, విద్యా ప్రమాణాలను పరిగణనలోనికి తీసుకుని ఫీజులను నిర్ధారించాలని తెలంగాణ విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రయివేటు వృత్తి విద్యా కళాశాలల ఫీజులను మూడేళ్లకోసారి పెంచేందుకు గతంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్గదర్శకాలను పూర్తిగా పక్కన పెట్టింది. ఇబ్బడిముబ్బడిగా ఫీజులను పెంచి ప్రభుత్వ ఖజానాపై భారం వేయకుండా ఉండేందుకు గతంలో అమలు చేసిన ఉత్తర్వులకు ⇨ 7వ పేజీలో...

# చదువును బట్టి ఫీజులు

(మొదటిపేజీ తరువాయి)

సవరణలు చేపడుతూ తాజాగా కొత్త నిబంధనలను అమలులోకి తీసుకొచ్చింది. కళాశాల యాజమాన్యాలు అందించే జమా ఖర్చులతోపాటు ఆయా కళాశాలలు అమలు చేస్తున్న బోధన, విద్యా ప్రమాణాలు, ఇతరత్రా కీలక అంశాలను పరిగణనలోనికి తీసుకుని ఫీజులను ఖరారు చేయాలని నిర్ణయిస్తూ ఫీజుల పెంపునకు సంబంధించిన ఉత్తర్వుల నిబంధనల్లో మార్పులు చేస్తూ సవరణలు తీసుకువచ్చింది. ఇంజనీరింగ్‌తోపాటు ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు ఫేసియల్ రికగ్నైజేషన్ అమలు, పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారా..?, డిగ్రీలు చేతబట్టుకుని నిరుద్యోగులుగా వెళ్లకుండా వారికి యాజమాన్యాలు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలుగా ప్లేస్‌మెంట్ విభాగాలను అమలు చేస్తున్నారా..?, పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారా..? అనే అంశాలను పరిగణనలోనికి తీసుకుని వాటి ఆధారంగా కళాశాలల్లో ఫీజులను నిర్ధారించాలని ప్రతిపాదించింది. యాజమాన్యాలు తాము నిర్వహిస్తున్న కళాశాలల్లో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నాయా..?, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు సాధిస్తున్నారా..?, కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం ఎలా ఉంది..?, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, ఏఐసీటీయూ, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ), జాతీయ విద్యాబోధనా మండలి (ఎన్‌సీటీఈ) నిబంధనలకు అనుగుణంగా కళాశాలలు నిర్వహిస్తున్నారా?, బోధనా సిబ్బంది నియామకంలో అర్హతలు ఎలా ఉన్నాయి..?, తరగతులు రెగ్యులర్‌గా నిర్వహిస్తున్నారా..? లేదా అన్న విషయాన్ని కూడా పరిగణనలోనికి తీసుకుని ఫీజులను ఖరారు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజులను నిర్ధారించే సమయంలో కేవలం కళాశాల యాజమాన్యాలు ఇచ్చే ఆదాయ వ్యయాలు మాత్రమే పరిగణనలోనికి తీసుకోకుండా విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన నైపుణ్యతతో కూడిన విద్య, బోధన అందించేందుకు కళాశాల యాజమాన్యాలు చేస్తున్న కృషి తదితర అంశాలను పరిగణనలోనికి తీసుకోవాలని ప్రభుత్వం కోరింది. ఫీజుల నిర్ధారణలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుని ఆరు వారాల్లోగా నివేదిక అందజేయాలని, జులై 11న హైకోర్టు ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. శుక్రవారం హైకోర్టుకు నివేదిక అందజేయాల్సి ఉన్నందున ఫీజుల నిర్ధారణకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం నియమించిన కమిటీ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసిన అధికారుల బృందం ఫీజుల నిర్ధారణకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు, తాజాగా తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. ఫీజులను పెంచడం, తగ్గించడం, డిగ్రీలు ఇచ్చి విద్యార్థులను కళాశాల నుంచి బయటకు పంపి నిరుద్యోగులుగా మార్చకుండా విద్యలో నాణ్యతను పెంచి తద్వారా వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎం రేవంత్ సూచించినట్టు సమాచారం. అత్యుత్తమ బోధనా ప్రమాణాలు అందించే కళాశాలలను మాత్రమే ప్రోత్సహించాలని, మిగిలిన కళాశాలల్లో ఆ దిశగా పోటీ వాతావరణాన్ని తీసుకురావాలన్న అభిప్రాయాన్ని సీఎం రేవంత్ వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌తోపాటు కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లో ఉన్న విద్యా సంస్థలతో గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాలలు పోటీ పడలేవని, ఈ విషయాన్ని గమనంలో పెట్టుకుని ఫీజులను నిర్ధారించే సమయంలో వివిధ కొలమానాలను పరిగణనలోనికి తీసుకోవాలని ఆయన సూచించారు. నగరంలోని విద్యాసంస్థలకు గ్రామీణ ప్రాంతంలోని కళాశాలలకు వేర్వేరుగా వెయిటేజీ ఉండేలా నిబంధనలను రూపొందించాలని సీఎం సూచించారు. ఈ మేరకు ప్రభుత్వం సవరణలతో కూడిన ఉత్తర్వులను వెలువరించింది.

కాగా.. ఇంజనీరింగ్ ఫీజుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం జూన్ 30న కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ విద్యా సంవత్సరానికి పెంచిన ఫీజులను పక్కనపెట్టి గతేడాది వరకు అమలులో ఉన్న ఫీజులనే కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంజనీరింగ్‌తోపాటు ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, లా, పీజీ ఇంజనీరింగ్ కోర్సులకు కూడా పాత ఫీజులనే అమలు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని పాత ఫీజులను అమలు చేయాలని చూస్తోందని, గతంలో నిర్ణయించిన ప్రకారం ప్రతీ మూడేళ్లకోసారి ఫీజులను పెంచాల్సి ఉందని, 2005-06 విద్యా సంవత్సరం నుంచి మూడేళ్లపాటు ఫీజులను పెంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరింది. కళాశాల యాజమాన్యం దాఖలు చేసిన పిటీషన్‌పై విచారించిన హైకోర్టు కాలేజీల ఫీజుల నిర్ధారణకు యాజమాన్యాలు అందజేసిన ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకుని ఆరువారాల్లో ప్రభుత్వ వైఖరి చెప్పాలని కోరింది. విద్యాశాఖను నిర్వహిస్తున్న సీఎం రేవంత్ వృత్తి విద్యా కళాశాలల ఫీజులను ఖరారు చేసేందుకు పరిగణనలోనికి తీసుకోవాల్సిన కొలమానాలపై సుదీర్ఘంగా చర్చించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఆరువారాల్లోగా ఫీజులపై నిర్ణయం తీసుకుని సమాచారం అందజేయాల్సి ఉందని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. న్యాక్ గ్రేడ్, ఎన్‌బీఏ గుర్తింపు, విద్యాపరంగా సాధించిన విజయాలు తదితర అంశాలు ఫీజుల ఖరారు కోసం పరిగణనలోనికి తీసుకోవాలని సీఎం సూచించినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం ఫీజుల నిర్ధారణ కోసం తీసుకువచ్చిన సవరణ ఉత్తర్వులను శుక్రవారం ఉన్నత విద్యాశాఖ హైకోర్టుకు సమర్పించనుంది.

THE HINDU
Hyderabad
Saturday, August 23, 2025
HYDERABAD




# TGCHE, T-CHIP to strengthen semiconductor research

Telangana State Council of Higher Education (TGCHE) is ready to partner with The Technology - Chip Innovation Programme (T-CHIP) to strengthen semiconductor research and talent development in the State. TGCHE Chairman V. Balakista Reddy emphasised that such collaborations represent mutually beneficial opportunities and are poised to elevate Telangana's research and innovation landscape. He was participating in a virtual meeting organised as part of T-CHIP founder Sundeep Kumar Makthala's three-day visit to Taiwan to form strategic engagements at National Yang Ming Chiao Tung University (NYCU) and the Taiwan Semiconductor Research Institute (TSRI).

నవతెలంగాణ శనివారం 23 ఆగస్టు 2025

# కొత్తగూడెంలో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ

## 300 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం : మాస్టర్ ప్లాన్‌పై తుమ్మల సమీక్ష



**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

కొత్తగూడెంలోని మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ దేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అని, ఇది రాష్ట్రానికే కాకుండా, దేశానికే తలమానికం కాబోతున్నదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో ప్రముఖ ఆర్కిటెక్ట్ ఉష రూపొందించిన యూనివర్సిటీ నిర్మాణ ప్లాన్‌ను వైస్ ఛాన్సలర్ యోగితారాణా, ఇతర అధికారులతో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అన్ని మౌలిక సదుపాయాలతో యూనివర్సిటీని నిర్మించేలా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా నాణ్యతాప్రమాణాలతో పకడ్బందీగా ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. విద్యార్థులు, లెక్చరర్లకు అసౌకర్యం లేకుండా విశాలమైన తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలను నిర్మించాలని సూచించారు. ఆర్కిటెక్ తయారు చేసిన డిజైన్లను త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌కు చూపించి, ఆయన ఆదేశాలకు అనుగుణంగా డిజైన్లకు ఆమోదం తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ప్రారంభోత్సవ వేడుక నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ఈ విషయమై భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌తో మాస్టర్ ప్లాన్‌పై ఆయన మాట్లాడారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శనివారం 23 ఆగస్టు 2025

## 25 నుంచి టీఏఎఫ్ఆర్సీ పునర్విచారణ

హైదరాబాద్, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ప్రొఫెషనల్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులపై ఈ నెల 25 నుంచి పునర్విచారణ ప్రారంభంకానున్నది. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) విచారణ షెడ్యూల్ విడుదల చేసింది. 25న 20 కాలేజీలను విచారణకు ఆహ్వానించారు. మొత్తం 160 కాలేజీలను విచారించనుండగా, సెప్టెంబర్ 3 వరకు పునర్విచారించనున్నారు.

## 25నుంచి ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలు

హైదరాబాద్, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ) : ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల సీట్ల భర్తీ షెడ్యూల్ విడుదలయ్యింది. ఈ నెల 25 నుంచి సీట్ల భర్తీ కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని సీపీగెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు. ఈ నెల 25, 26న రిజిస్ట్రేషన్, 28న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 28, 29న వెబ్ ఆప్షన్స్, 30న వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్, సెప్టెంబర్ 1న సీట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ | శనివారం 23 ఆగస్టు 2025
SATURDAY, AUGUST 23, 2025

## సీపీజీఈటీ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల షెడ్యూల్ ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే సీపీజీఈటీ-2025లో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల మొదటి దశ ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్‌ఆప్షన్ల ఎంపికకు షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అభ్యర్థులు ఈ నెల 25 నుంచి 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 28న వెరిఫికేషన్ వివరాలను వెల్లడిస్తామన్నారు. 28నుంచి 29 వరకు వెబ్‌ఆప్షన్లను ఎంపిక చేసుకోవాలని, 30న ఎడిట్ చేసుకోవచ్చన్నారు. ప్రాథమిక సీట్ల కేటాయింపు జాబితాను వచ్చే నెల 1న విడుదల చేస్తామని, అభ్యర్థులు తమకు కేటాయించిన కళాశాలలో 3వ తేదీలోగా రిపోర్టు చేయాల్సి ఉంటుందని వివరించారు. 5 నుంచి రెండవ దశ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

శనివారం । 23 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఇంజనీరింగ్‌లో 13,453 సీట్లు మిగులు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కన్వీనర్ కోటాలో ఇంకా 13,453 సీట్లు మిగిలిపోయా యి. ఈ నెల 18, 19 తేదీల్లో ఇంటర్నల్ స్లైడింగ్ చేపట్టారు. ఒకే కాలేజీలో బ్రాంచి మార్చుకోవడానికి నిర్వహించిన స్లైడింగ్‌లో.. 9,419 మంది 26,122 ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 3,590 మందికి సీట్లు కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా 180 కాలేజీలు ఈ ఏడాది ఈఏపీసె ట్ కౌన్సెలింగ్‌లో పాల్గొన్నాయి. కన్వీనర్ కోటా కింద 90,246 సీట్లు అందుబాటులో ఉన్నా యి. వీటిల్లో 76,893 (85.1 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్ర సాంకేతిక విద్య కమిషనర్ ఎ.దేవసేన ఈ వివరాలను వెల్లడించారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, ఆదివారం 24 ఆగస్టు 2025

# దోస్త్ ఇంట్రా కాలేజ్ ఫేజ్-2 షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ ఫస్టియర్‌లో అడ్మిషన్లు కల్పించే దోస్త్ ఇంట్రా కాలేజీ ఫేజ్-2 షెడ్యూల్ విడుదలయ్యింది. దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన షెడ్యూల్ విడుదల చేశారు. ఆసక్తి గల వారు ఈనెల 24,25న వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. 26న సీట్లు కేటాయిస్తారు. ఈ విధానంలో ఒక కాలేజీలో సీటు వచ్చిన విద్యార్థి, అదే కాలేజీలో మరో బ్రాంచిలో సీటు ఖాళీగా ఉంటే ఆ సీటును ఎంపికచేసుకోవచ్చు. అదే కాలేజీలో ఉంటే మాత్రమే అవకాశముంటుంది. మరో కాలేజీలో అవకాశముండదు.

వార్త, హైదరాబాద్, ఆదివారం 24, ఆగస్టు 2025

# 24, 25 తేదీల్లో దోస్త్ ఇంట్రా కాలేజ్ ఫేజ్-2

## 26న సీట్ల కేటాయింపు,దోస్త్ కన్వీనర్ చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 23:**తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ఇంట్రా కాలేజ్ ఫేజ్-2కి అవకాశం కల్పించారు. ఈ నెల 24, 25 తేదీల్లో విద్యార్థులకి ఇంట్రా కాలేజ్ ఫేజ్-2 ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించినట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జులై 9, 10తేదిల్లో ఇంట్రా కాలేజ్ ఫేజ్-1కి అవకాశం కల్పించగా.. జులై 11న సీట్ల కేటాయింపు చేశారు. ఇప్పుడు దోస్త్ స్పెషల్ ఫేజ్ ముగిసిన తరువాత ఇప్పుడు ఇంట్రా కాలేజ్ ఫేజ్-2కి అవకాశం కల్పించారు. ఇప్పటివరకు మొదటి, రెండు, మూడు విడతలతో పాటు స్పెషల్ ఫేజ్‌లోనూ కాలేజీల్లో చేరిన విద్యార్థులు ఇంట్రా కాలేజ్ ఫేజ్-2లో ఆప్షన్లు ఇవ్వడానికి అర్హులని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • ఆదివారం 24 ఆగస్టు 2025

# సొంత భవనాలున్న కాలేజీలకే సై

## ఇంజనీరింగ్ కోర్సుల చేరికలో విద్యార్థుల మొగ్గు

## నాలుగు కళాశాలల్లో మొత్తం సీట్ల భర్తీ.. నాలుగింటిలో నిల్

## మిగిలిపోయిన 978 సీట్లు.. 26నుంచి స్పాట్ అడ్మిషన్లు



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరాలనుకున్న అభ్యర్థులు సొంత భవనాలున్న ప్రభుత్వ కాలేజీల వైపే మొగ్గు చూపారు. అద్దె భవనాల్లో అరకొర వసతులతో కొనసాగుతున్న కాలేజీల్లో చేరేందుకు విముఖత వ్యక్తం చేశారు. ప్రఖ్యాత జేఎన్‌టీయూ పరిధిలో మొత్తం 8 అనుబంధ (ప్రభుత్వ) కాలేజీలు ఉండగా, వీటిలో సొంత భవనాలున్న 4 కాలేజీల్లో సీట్లు హౌస్‌ఫుల్ కావడం, అద్దెభవనాల్లో కొనసాగుతున్న కాలేజీల్లో మాత్రం అధికంగా సీట్లు మిగిలిపోవడమే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. మూడు విడతల కౌన్సెలింగ్ ప్రక్రియ అనంతరం ఎప్‌సెట్ అధికారులు విడుదల చేసిన మిగిలిపోయిన సీట్ల జాబితాలను పరిశీలిస్తే.. హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ క్యాంపస్ కాలేజీతో పాటు సొంత భవనాలు, మౌలిక వసతులున్న సుల్తాన్‌పూర్, జగిత్యాల, మంథని జేఎన్‌టీయూ కాలేజీల్లో దాదాపుగా సీట్లన్నీ భర్తీ అయ్యాయి. అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాలేరు, సిరిసిల్ల, వనపర్తి, మహబూబాబాద్ జేఎన్‌టీయూ కాలేజీల్లో మొత్తం సీట్లలో 20శాతానికి లోపే భర్తీ కావడం జేఎన్‌టీయూ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది. మొత్తంగా జేఎన్‌టీయూ అనుబంధ కాలేజీల్లో 978సీట్లు మిగిలిపోగా, వాటి భర్తీకి ఈ నెల 26నుంచి 29వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించేందుకు వర్సిటీ ఉన్నతాధికారులు సన్నద్ధమయ్యారు.

### చేరింది 20 శాతానికి లోపే..

2021లో ప్రారంభమైన సిరిసిల్ల జేఎన్‌టీయూ కాలేజీలో నాలుగేళ్ల బీటెక్ పూర్తి చేసుకొని ఒకబ్యాచ్ బయటకు వచ్చినప్పటికీ వసతుల లేమి, ఆచార్యుల కొరత కొట్టొచ్చినట్లు కనబడుతోంది. మాజీ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలోని జేఎన్‌టీయూ కళాశాల దుర్భర దుస్థితిలో ఉండడం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా ఉంటోంది. మరోవైపు వనపర్తి జేఎన్‌టీయూ కాలేజీకి కొంత భూమిని అప్పటి ప్రభుత్వం కేటాయించినప్పటికీ సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు దానిలో చేరేందుకు ఆసక్తి చూపడం లేదు. 2023లో ఏర్పాటైన మహబూబాబాద్, పాలేరు జేఎన్‌టీయూ కాలేజీలకు కూడా భవనాలు లేకపోవడంతో అద్దెభవనాల్లోనే

మిగతా 6వ పేజీలో..

# సొంత భవనాలున్న కాలేజీలకే సై

(5వ పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారు. రెగ్యులర్ ఆచార్యులు లేక, మౌలిక వసతులు చాలక ఇప్పటికే రెండు బ్యాచ్‌ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు చూసి ఈ ఏడాది ఆ కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు మొగ్గుచూపలేదు. కంప్యూటర్ సైన్స్ మినహా మిగిలిన కోర్సులలో చేరిన విద్యార్థుల సంఖ్య సింగిల్ డిజిట్‌ను మించలేదు. ఇప్పటికే చేరిన విద్యార్థులకు బీటెక్ సెకండియర్‌లో ల్యాబ్ ప్రయోగాల కోసం, 10కిలోమీటర్ల దూరంలోని ప్రైవేటు కాలేజీలకు వెళ్లాల్సి రావడం విద్యార్థులను, తల్లిదండ్రులను ఆవేదనకు గురిచేస్తోంది. సిరిసిల్ల, వనపర్తి, మహబూబాబాద్, పాలేరు జేఎన్‌టీయూ కాలేజీల్లో మౌలిక వసతులు, ఆచార్యుల నియామకంపై ప్రభుత్వం దృష్టి సారించాలని, సాధ్యంకాని పక్షంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆయా కాలేజీలను సమీపంలోని జేఎన్‌టీయూ కాలేజీలోకి విలీనం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### జేఎన్‌టీయూ అనుబంధ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్ల లెక్క ఇదీ..

| జేఎన్‌టీయూ కాలేజీ | మిగిలిన సీట్లు |
|---|---|
| (సొంత భవనాలున్నవి) | |
| జగిత్యాల | 0(ఒక్క సీటూ మిగల్లేదు) |
| సుల్తాన్‌పూర్ | 15(సివిల్ 3, సీఎస్ఈఎస్ఎఫ్ 4, మెకానికల్ 8) |
| హైదరాబాద్ | 23 (బయోటెక్నాలజీ 3, జియో ఇన్ఫర్మాటిక్స్ 6, మెటలర్జీ 13, మెకానికల్ 1) |
| మంథని | 34(ఈఈఈ 1, మెకానికల్ 27, మైనింగ్ 6) |
| (సొంతభవనాలు లేనివి) | |
| సిరిసిల్ల | 223(సీఎస్ఈ 0, సివిల్ 48, ఈసీఈ 10, ఈఈఈ 45, మెకానికల్ 60, ఫుడ్ టెక్నాలజీ 60) |
| వనపర్తి | 223(సీఎస్ఈ 25, సివిల్ 55, ఏఐఎంఎల్ 34, ఈసీఈ 51, మెకానికల్ 58) |
| మహబూబాబాద్ | 227(సీఎస్ఈ 28, డేటాసైన్స్ 35, ఈసీఈ 47, ఈఈఈ 58, మెకానికల్ 59) |
| పాలేరు | 233(సీఎస్ఈ 29, డేటాసైన్స్ 39, మెకానికల్ 60, ఈఈఈ 53, ఈసీఈ 52, ) |

# ఎర్త్ సైన్సెస్ వర్సిటీలో 67 శాతం సీట్లు ఖాళీ!

» మొత్తం120లో 40 సీట్లు మాత్రమే భర్తీ

» 28న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్న వర్సిటీ

హైదరాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ భూవిజ్ఞాన శాస్త్ర (ఎర్త్ సైన్సెస్) విశ్వవిద్యాలయం విద్యార్థుల కోసం ఎదురుచూస్తోంది. ఉపాధికి విస్తృత అవకాశాలున్న కోర్సులు అందిస్తున్నప్పటికీ విద్యార్థులకు అవగాహన లేక, కోర్సుల విశిష్టతల గురించి ప్రచారం చేయకపోవడంతో తొలి విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు మూడో వంతు సీట్లే భర్తీ అయ్యాయి. ఇటీవలే ప్రారంభించిన ఈ వర్సిటీలో బీఎస్సీ జియాలజీలో 60, బీఎస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో 60 సీట్లున్నాయి. విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా ఉచిత హాస్టల్ వసతి ఉంది. అయితే దోస్త్ చివరి విడత ప్రవేశాల సమయంలో వర్సిటీ ప్రారంభంకావడంతో ప్రత్యేక కోర్సుల గురించి విద్యార్థులకు తెలియలేదు. గత వారం ప్రవేశాలు ముగిసేనాటికి బీఎస్సీ జియాలజీలో 11 సీట్లు, బీఎస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో 29 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. మొత్తం 120 సీట్లలో 40 సీట్లే భర్తీ కాగా 80 సీట్లు (67 శాతం) మిగిలిపోయాయి. ఈ సీట్ల భర్తీకి దరఖాస్తు గడువును ఈ నెల 26 వరకు పొడిగించారు. అప్పటికీ భర్తీ కాకపోతే ఈనెల 28న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని వర్సిటీ నిర్ణయించింది. మూడేళ్ల బీఎస్సీ జియాలజీలో ప్రవేశాలకు ఇంటర్‌లో ఎంపీసీ, ఎంబీపీసీ, తత్సమానమైన బ్రిడ్జి కోర్సు చేసినవారు, బీఎస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోసం ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంబీపీసీ, తత్సమాన బ్రిడ్జి కోర్సులు చేసిన వారు అర్హులని ప్రిన్సిపాల్ .జగన్మోహన్ రాజు తెలిపారు.

ఈనాడు ఆదివారం ఆగస్టు 24, 2025

# జేఎన్‌టీయూలో మిగిలిన సీట్ల భర్తీకి 26 నుంచి స్పాట్ ప్రవేశాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ హెచ్ అనుబంధ కళాశాలల్లో మిగిలిపోయిన ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి ఈ నెల 26 నుంచి స్పాట్ ప్రవేశాలు నిర్వహించేందుకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. వర్సిటీ క్యాంపస్‌తో సహా మొత్తం 8 కళాశాలల్లో 978 సీట్లు మిగిలిపోయాయని వర్సిటీ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డా.బి.బాలునాయక్ తెలిపారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో 23 సీట్లు ఖాళీ ఉండగా.. మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో అత్యధికంగా 13 సీట్లు మిగిలిపోయాయి. 26న జేఎన్‌టీయూ క్యాంపస్, సుల్తాన్‌పూర్.. 28న జగిత్యాల, మంథని.. 29న వనపర్తి, రాజన్న సిరిసిల్ల, పాలేరు, మహబూబాబాద్ కళాశాలల్లో ప్రవేశాలకు వర్సిటీ ప్రవేశాల విభాగంలో కౌన్సెలింగ్ జరుగుతుందని, ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

## ఫీజుల పెంపా? కుదింపా?



ఇంజనీరింగ్ ఫీజుల పెంపు అంశాన్ని రాష్ట్ర ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ సోమవారం నుంచి తిరిగి పరిశీలించనుంది. అన్ని డాక్యుమెంట్లతో హాజరవ్వాలని ఇప్పటికే 180 కాలేజీలకు నోటీసులు పంపింది. తొలిరోజు 20 కాలేజీలతో చర్చించనున్నారు.

- వివరాలు 16లో▶



# ఫీజుల పెంపా? కుదింపా?



**ఇంజనీరింగ్ ఫీజులపై నేటి నుంచి కసరత్తు**

**ఎఫ్ఆర్సీ ముందుకు ప్రైవేటు కాలేజీలు**

**కొత్త మార్గదర్శకాల ప్రకారం పరిశీలన**

**జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులపై దృష్టి**

**ఎఫ్ఆర్సీ ఆడిటర్లను మార్చే యోచన**

**మరోవైపు ప్రైవేటు కాలేజీల అంతర్మథనం**

**వచ్చేవారం సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చ!**

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ ఫీజుల పెంపు అంశాన్ని రాష్ట్ర ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ (ఎఫ్ఆర్సీ) సోమవారం నుంచి తిరిగి పరిశీలించనుంది. అన్ని డాక్యుమెంట్లతో హాజరవ్వాలని ఇప్పటికే 180 కాలేజీలకు నోటీసులు పంపింది. తొలి రోజు 20 కాలేజీలతో చర్చించేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ ప్రక్రియ వచ్చే నెల 3వ తేదీ వరకు కొనసాగుతుంది. 2025–28 బ్లాక్ పీరియడ్‌కు ఇంజనీరింగ్ కాలేజీల్లో వివిధ కోర్సులకు ఫీజులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఆరు నెలల క్రితమే మొదలైంది. కాలేజీల డాక్యుమెంట్లు, ఆడిట్ రిపోర్టులను కమిటీ పరిశీలించింది. కాలేజీలతో చర్చించి ప్రతిపాదిత ఫీజులతో నివేదికను ప్రభుత్వానికి పంపింది. ప్రభుత్వం అందుకు అంగీకరించకుండా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని వేసింది. ఈ కమిటీ సూచనల మేరకు కాలేజీల ఫీజుల వ్యవహారాన్ని మరోసారి ఎఫ్ఆర్సీ విచారిస్తోంది.

## ప్రైవేటు కాలేజీలకు టెన్షన్

కాలేజీల్లో నాణ్యత ప్రమాణాలను కొత్తగా మార్గదర్శకాలుగా తీసుకుంటున్నారు. ఇందుకు జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు ఉన్న కాలేజీలను గుర్తించాల్సి ఉంటుంది. దీనిపై కాలేజీ యాజమాన్యాల్లో గుబులు మొదలైంది. కొన్ని కాలేజీలకు జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు ఉన్నా గతంలో ఎప్పుడూ ఫీజుల పెంపునకు వీటిని కొలమానంగా తీసుకోలేదు. ఈ ర్యాంకులు లేకున్నా, తక్కువ స్థాయిలో ఉన్నా నిర్ణీత ఫీజుకు కత్తెర కూడా వేసే అవకాశం ఉందని యాజమాన్యాలు భయపడుతున్నాయి. కొన్ని కాలేజీలు న్యాక్ ర్యాంకు కోసం కూడా ప్రయత్నించలేదు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు టాప్ కాలేజీలకు మాత్రమే వస్తున్నాయని యాజమాన్యాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలో పెద్ద కాలేజీలకే న్యాయం జరుగుతుందని, చిన్న కాలేజీలు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

## ఆడిట్ లెక్కలపై సందేహాలు

గత మూడేళ్ల జమా ఖర్చులను కాలేజీలు ఎఫ్ఆర్సీకి ఇప్పటికే సమర్పించాయి. వీటిని ఆడిట్ విభాగాలు పరిశీలించాయి. అయితే, కాలేజీల్లో ఆడిట్ చేసినవారితో ఎఫ్ఆర్సీ ఆడిటర్లకు సంబంధాలున్నాయని, ఇప్పుడు వారిని మార్చే అవకాశం ఉందని చెబుతున్నారు. మౌలిక వసతులకు చేసిన ఖర్చు, ఫ్యాకల్టీకి చెల్లించిన వేతనాలు డిజిటల్ విధానంలో చూపించాలని ఎఫ్ఆర్సీ కోరే అవకాశం ఉంది. అయితే దాదాపు 85 కాలేజీల వద్ద ఇలాంటి ఆధారాలు లేవని సమాచారం. దీంతో ఈ కాలేజీల ఫీజుల్లో కోత పడుతుందా? అనే సందేహాలు యాజమాన్యాల్లో కలుగుతున్నాయి. లేబొరేటరీలు, ప్లేస్‌మెంట్లను కూడా ఫీజుల పెంపునకు కొలమానంగా తీసుకోబోతున్నారని తెలిసింది. అయితే, కొన్నేళ్లుగా కంపెనీలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడం లేదు. ఆఫ్ క్యాంపస్ నియామకాలే జరుగుతున్నాయి. పెద్ద కాలేజీల్లో విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాలకు ప్రయత్నించడం లేదు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని ఎంతవరకు పరిగణనలోనికి తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

## భవిష్యత్ కార్యాచరణపై కాలేజీల కసరత్తు

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎఫ్ఆర్సీ ముందు హాజరైనా.. భవిష్యత్ కార్యాచరణపై ఉమ్మడిగా ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు భావిస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారం మొదటి వారం రోజులు ఎఫ్ఆర్సీ ముందు హాజరయ్యే వాటిల్లో ఒక మోస్తరు కాలేజీలున్నాయి. వీటి పట్ల కమిటీ ఎలా వ్యవహరిస్తుంది? ఏయే అంశాలను పరిగణనలోనికి తీసుకుంటుంది? ఫీజులు పెంచుతారా? తగ్గిస్తారా? అనే అంశాలను పరిశీలించాలని నిర్ణయించాయి. దీని ఆధారంగా వచ్చేవారం సమావేశమై చర్చించాలని నిర్ణయించినట్టు ఓ కాలేజీ ప్రతినిధి తెలిపారు. అవసరమైతే న్యాయ పోరాటం చేయడమా? ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమా? ఏదీ కాకపోతే సమ్మెకు వెళ్లడమా? అనే అంశాలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

సోమవారం | హైదరాబాద్
25.08.2025
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# వర్సిటీల్లో పోస్టుల భర్తీపై జాప్యం!

- గైడ్‌లైన్స్ రిలీజ్ చేసి 4 నెలలైనా ముందుకు కదలని రిక్రూట్‌మెంట్
- రాష్ట్రవ్యాప్తంగా వర్సిటీల్లో 2,125 పోస్టులు ఖాళీ



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పోస్టులపై భర్తీపై జాప్యం జరుగుతోంది. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కోసం ప్రభుత్వం గైడ్‌లైన్స్ రిలీజ్ చేసి 4 నెలలు కావొస్తున్నా, ఇప్పటికీ భర్తీ ప్రక్రియ ప్రారంభం కాలేదు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో రిక్రూట్‌మెంట్ కోసం కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేస్తూ గత బీఆర్ఎస్ సర్కారు నిర్ణయం తీసుకుంది. దీనిపై అప్పటి గవర్నర్ నిర్ణయం తీసుకోకుండా.. రాష్ట్రపతికి పంపించారు. దీంతో అది అక్కడే పెండింగ్‌లో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మళ్లీ పాత విధానంలో రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. దీనికి అనుగుణంగా ఉత్తర్వులిచ్చింది. ఈ క్రమంలో ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి, కొత్త గైడ్ లైన్స్ రూపొందించింది. అయితే, ఈ కమిటీ రిపోర్ట్‌ను ఏప్రిల్‌లోనే ఇచ్చినా, ఇప్పటికీ వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సమావేశాలు పూర్తికాకపోవడం గమనార్హం. రాష్ట్రంలో గతేడాది డిసెంబర్ 31 నాటికి మంజూరైన పోస్టులు 2,878 ఉండగా, వీటిలో 753 మంది మాత్రమే పనిచేస్తున్నారు. మరో 2,125 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా పోస్టుల మంజూరు కోసం వర్సిటీ ఈసీల్లో ఆమోదం తీసుకోవాల్సి ఉంటుంది. కేవలం నాలుగైదు యూనివర్సిటీలు మాత్రమే ఈసీలు నిర్వహించాయి. రోస్టర్ పాయింట్ల తయారీపై జాప్యం జరుగుతూనే ఉంది. సరిగ్గా ఏడాది క్రితం సీఎం రేవంత్ రెడ్డి.. వీసీలను నియమిస్తామని, ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇందులో రెండు, మూడు వర్సిటీలు మినహా మిగిలిన వర్సిటీలకు కొత్తగా రెగ్యులర్ వీసీలు వచ్చినా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ మాత్రం నత్తనడకన సాగుతోంది. ప్రభుత్వం రిలీజ్ చేసిన జీవో ప్రకారం కేవలం అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను మాత్రమే భర్తీ చేయనున్నది. అయితే, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి కమిటీ ఇచ్చిన రిపోర్టుపై వర్సిటీల్లో పనిచేసే కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళనలు చేశారు. దీంతో ప్రభుత్వం వారిని డిస్టర్బ్ చేయకుండా, మిగిలిన ఖాళీలను భర్తీ చేసుకోవాలని సూచించింది. వర్సిటీల వారిగా రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని అనుమతి ఇచ్చాక కూడా.. వర్సిటీలు ముందుకు రాకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా వర్సిటీల్లో రిక్రూట్‌మెంట్‌పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టాలని విద్యార్థి సంఘాలు, లెక్చరర్ల సంఘాలు కోరుతున్నాయి.

Epratibha
టీజీపీఎస్సీ
పరీక్షల ప్రత్యేకం
• ఈబుక్స్ • ప్రాక్టీస్ టెస్ట్స్ • కరెంట్ అఫైర్స్
8008001640
www.epratibha.net
Scan Here

ఈనాడు
హైదరాబాద్ 26-8-2025 మంగళవారం సిటీ సంపుటి 52 . సంచిక 17
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warang

# త్వరలో 40 వేల ఉద్యోగాలు

## 'ఉస్మానియా'ను ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల్లా మారుద్దాం

- భారాస మళ్లీ అధికారంలోకి వస్తే.. వర్సిటీని లేఅవుట్లుగా చేసి అమ్మేస్తుంది
- విద్యార్థులూ.. గంజాయి, డ్రగ్స్ మత్తులో మునగకండి
- 15 రోజుల్లో కోదండరాంను ఎమ్మెల్సీని చేస్తాం.. ఎవరడ్డుకుంటారు?
- ఉస్మానియా విశ్వవిద్యాలయం వసతి గృహాల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



అధికారం చేపట్టిన పందరోజుల్లో 55 వేల ఉద్యోగాలిచ్చాం. 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. అన్ని వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. సహాయ, సహ ఆచార్యుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాం.

\- సీఎం రేవంత్

ఈనాడు - హైదరాబాద్

త్వరలో ప్రభుత్వంలోని ఖాళీలను గుర్తించి 40 వేల పోస్టులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రూ.80 కోట్లతో నిర్మించిన విద్యార్థుల వసతి గృహాలను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులు, ఆచార్యులనుద్దేశించి మాట్లాడారు. "ఉస్మానియా విశ్వవిద్యా

ప్రత్యేక రాష్ట్ర మలిదశ ఉద్యమంలో రాజకీయ నాయకులు, పార్టీలు కాడి కింద పడేసినప్పుడు ఓయూ ప్రాంగణం ఊపిరిపోసింది. ప్రొఫెసర్ కోదండరాం రాజకీయ జేఏసీ పోరాటం, తెలంగాణ బిడ్డలు శ్రీకాంతాచారి, యాదయ్యల ఆత్మబలిదానంతో ఉద్యమం తారస్థాయికి వెళ్లింది. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పీవీ నరసింహారావు, ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్‌రెడ్డి, ఉద్యమస్ఫూర్తిని రగిలించిన జార్జి రెడ్డి, గద్దర్‌లు ఈ యూనివర్సిటీ బిడ్డలే.

లేదు. నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఓయూ అభివృద్ధికి వేగంగా చర్యలు తీసుకున్నాం. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల్లా మారుద్దాం. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన 'కూలేశ్వరం' పాపాలే భరిస్తున్నాం.. ఓయూ అభివృద్ధికి రూ.3 వేల కోట్లు ఇవ్వలేమా. ఓయూకు వచ్చేందుకు పోలీసులు ఆంక్షలు విధించారంటూ విమర్శించారు. విద్యార్థులతో మాట్లాడేందుకు వచ్చా. డిసెంబరులో మళ్లీ వస్తా. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో

---

మహాత్మాగాంధీ వర్సిటీలో

## బీఫార్మసీ, లా, బీఈడీ కళాశాలలు!

### ప్రభుత్వానికి ప్రతిపాదన

ఈనాడు, హైదరాబాద్: నల్గొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ, లా, ఎడ్యుకేషన్ కళాశాలలను నెలకొల్పనున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి తాజాగా ప్రతిపాదనలు అందజేసినట్లు సమాచారం. ఆ వర్సిటీ పరిధిలో బీఫార్మసీ, లా, బీఈడీ కళాశాలలు ఉండటం.. వాటిని పర్యవేక్షించేందుకు ఎంజీయూలో అందుకు సంబంధించిన కళాశాలలు లేకపోవడంతో నిపుణుల కోసం ఇతర వర్సిటీలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సైతం విద్యాశాఖ అధికారులతో సమావేశమై ఆ మూడు కళాశాలలను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో సంబంధిత ప్రతిపాదనలు వర్సిటీ నుంచి అందాయి. వాటిలో కొన్ని మార్పులు చేర్పులు చేసి రాష్ట్ర ఉన్నత విద్యామండలి తుది ప్రతిపాదనలను విద్యాశాఖ కార్యదర్శికి అందజేసింది. వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుంచి ఈ కళాశాలలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. అయితే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ), ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ), జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ)లకు డిసెంబరులోనే దరఖాస్తు చేయాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. తాజాగా దేశంలో వచ్చే మూడేళ్లపాటు న్యాయ విద్య కళాశాలల ఏర్పాటుపై బీసీఐ నిషేధం విధించిన నేపథ్యంలో అది వర్సిటీలకు కూడా వర్తిస్తుందా? లేక ప్రైవేట్ కళాశాలలకేనా? అన్న దానిపై అయోమయం నెలకొంది.

# నేటి నుంచి పిఇసెట్ ఫేజ్-2 కౌన్సెలింగ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిపిఇడి, డిపిఇడి కాలేజీల్లో
చేరడానికి నిర్వహించి ఫిజికల్ ఎడ్యుకేషన్(పిఈ) కామన్ ఎంట్రన్స్ టెస్ట్-
2025 కౌన్సెలింగ్‌లో భాగంగా నేటి(మంగళవారం) నుంచి ఫేజ్-2 కౌన్సె
లింగ్‌ను ప్రారంభిం చనున్నారు. ఈ నెల 26 నుంచి 29 వరకు దం˘ఖాస్తు
చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ
పాండురంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులతోపాటు
సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా ఈ నెల 29 వరకు నిర్వహించనున్నారు. ఈ
నెల 30న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటిస్తారు. ఈ నెల 30, 31
తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. సెప్టెం బర్ 1న వెబ్‌ఆప్షన్ల ఎడిట్
సౌకర్యం కల్పించారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 3న సీట్లు
కేటాయించనున్నారు. సీటు
పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 4
నుంచి 8 వరకు కాలేజీల్లో చేరాలని
కన్వీనర్ పాండురంగారెడ్డి
తెలిపారు.

నవతెలంగాణ మంగళవారం 26 ఆగస్టు 2025

# గౌతమి, సుల్తాన్-ఉల్-ఉలూమ్ కాలేజీలకు హెచ్‌ఆర్‌సీ సమన్లు

## విద్యార్థుల సర్టిఫికెట్ల నిలిపివేతపై ఆగ్రహం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

గౌతమి డిగ్రీ కాలేజీ, సుల్తాన్-ఉల్-ఉలూమ్ ఫార్మసీ కాలేజీలకు తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (టీజీహెచ్‌ఆర్‌సీ) నోటీసులు జారీ చేసింది. ఫీజు రియంబర్స్‌మెంట్ అందలేదనే కారణంతో ఆయా కాలేజీల్లో చదువుకున్న కొంతమంది విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఆపడం పట్ల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇలాంటి చర్యలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం విద్యా హక్కును ఉల్లంఘించడం అవుతుందని కమిషన్ పేర్కొంది. ఈనెల 28న రెండు కాలేజీల చైర్మెన్లు, ప్రిన్సిపాళ్లు కమిషన్ ముందు హాజరు కావాలని ఆదేశించింది. నోటీసుల ప్రతులు మేడ్చల్ కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి కూడా పంపినట్టు హెచ్‌ఆర్సీ అధికారులు తెలిపారు. ఇది హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని నోటీసుల్లో గత ఆదేశాలను కమిషన్ గుర్తు చేసింది. భవిష్యత్‌లో ఇలాంటి కేసులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# TG PECET-2025 final admission phase announced

## KEY DATES AND GUIDELINES RELEASED

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana State Council of Higher Education has released the schedule for the second and final phase of admissions for the Telangana Physical Education Common Entrance Test (TG PECET) 2025. Prof. J. Panduranga Reddy, Convener of TG CETs (Other) Admissions, on Monday, said that the final phase begins with online registration and certificate verification from August 26 to August 29, allowing candidates to upload necessary documents and complete payment procedures. A list of eligible candidates will be displayed on August 30, with an opportunity for corrections via email.

Web option entries for Phase-II are scheduled between August 30 and September 1, followed by a one-day window for editing choices. The list of provisionally selected candidates, categorized college-wise, will be published on September 3. Selected candidates must report to their respective colleges between September 4 and September 8 for original certificate verification and tuition fee payment.

# కొలిక్కిరాని ధ్రువపత్రాల పరిశీలన

## ● పీజీఈసెట్ అభ్యర్థులకు కౌన్సెలింగ్ కష్టాలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పోస్ట్ గ్రాడ్యుయేటెడ్ ఇంజనీరింగ్ ప్రవేశపరీక్ష (పీజీఈసెట్)లో ర్యాంకులు సాధించిన అభ్యర్థులను కౌన్సెలింగ్ కష్టాలు వెంటాడుతున్నాయి. ధ్రువపత్రాల పరిశీలన కొలిక్కి రాలేదు. గత నెల 26న పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కౌన్సెలింగ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నోటిఫికేషన్ జారీచేయగా, ఈ నెల 18తో రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల అప్‌లోడింగ్ ప్రక్రియ ముగిసింది. అయితే, నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం మంగళవారం నుంచి వెబ్ ఆప్షన్లను ఎంచుకోవవడానికి అభ్యర్థులు సిద్ధమవగా, అధికారులు ఆ అవకాశం కల్పించకపోవడంతో అవాక్కయ్యారు. ధ్రువపత్రాలను సమర్పించిన కొందరు అభ్యర్థులకు వెరిఫైడ్ బట్ నాట్ అప్రూవ్‌డ్ అని స్టేటస్ కనిపిస్తుండడంతో ఆందోళనకు గురయ్యారు. మరికొందరు అభ్యర్థులు తాము ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేసినప్పటికీ 'వెరిఫైడ్ అండ్ అప్రూవ్డ్' అని స్టేటస్‌లో కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పీజీఈసెట్ అడ్మిషన్స్ కౌన్సెలింగ్ కన్వీనర్ పాండురంగారెడ్డిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, వెబ్ కౌన్సెలింగ్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని, ఆప్షన్ల ఎక్సర్‌సైజ్‌కు తగినంత సమయం ఇస్తామన్నారు.

నమస్తే తెలంగాణ | శుక్రవారం 29 ఆగస్టు 2025
FRIDAY, AUGUST 29, 2025

# సమక్క సారక్క వర్సిటీకి మాస్టర్ ప్లాన్

- సీపీడబ్ల్యూడీతో టోపోగ్రాఫిక్ సర్వే
- గిరిజన వర్సిటీ వీసీ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ) : సమక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ(గిరిజన యూనివర్సిటీ) అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్టు వర్సిటీ మొదటి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ వైఎల్ శ్రీనివాస్ తెలిపారు. వర్సిటీ నిర్మాణానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. తొలి వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. జీరో వేస్ట్, సెల్ఫ్ సస్టేనింగ్ గ్రీన్ క్యాంపస్‌గా కొత్త క్యాంపస్‌ను తీర్చిదిద్దనున్నామని, పూర్తి పర్యావరణహితంగా క్యాంపస్‌ను అభివృద్ధిచేస్తామని చెప్పారు. వర్సిటీకి కేటాయించిన 50 ఎకరాల అటవీ స్థలానికి బయోఫెన్సింగ్, 287 ఎకరాల స్థలానికి ప్రహరీ నిర్మిస్తున్నామని తెలిపారు. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో టోపోగ్రాఫిక్ సర్వేను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రస్తుతం వర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌లో నడుస్తున్నదని, రెండు విడతల్లో (ఫేజ్‌ల్లో) కొత్త క్యాంపస్ నిర్మాణం జరుగుతున్నదని పేర్కొన్నారు. త్వరలోనే ప్రధాని మోదీ చేతులు మీదుగా శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అక్టోబర్‌లో నిర్మాణాలు ప్రారంభమయ్యే అవకాశమున్నదని వెల్లడించారు.

**కొత్తగా ఆరు కోర్సులు..**

2023లో వర్సిటీని ఏర్పాటు చేయగా, ప్రస్తుతం రెండు కొత్త కోర్సులు నిర్వహిస్తున్నామని, మరో 6 కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరంలో అందుబాటులోకి రానున్నాయని, ఇవన్నీ జాబ్ ఓరియంటెడ్ కోర్సులేనని పేర్కొన్నారు. బీఈ(ఇంజినీరింగ్), ఎంఏ ఎడ్యుకేషన్, ఎమ్మెస్సీ అప్లయిడ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ మెడ్‌టెక్, ఎంఏ డెవలప్‌మెంటల్ స్టడీస్ (ఎకనామిక్స్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్స్, పొలిటికల్‌సైన్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్, గణితం, స్టాటిస్టిక్స్), ఎంఏ డిజిటల్ హ్యూమానిటీస్ అండ్ లిబరల్ ఆర్ట్స్, ఎంబీఏ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ స్టడీస్ వంటి కోర్సులను వర్సిటీలో ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. కోర్సుల డిజైన్ సహా వాటి నిర్వహణకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ఐఐటీహెచ్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఐఐసీటీ, ఆస్కీ, ఎన్ఐటీ వరంగల్, ఐఎస్‌బీ వంటి సంస్థల సహకారాన్ని కూడా తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# తక్షణమే సర్టిఫికెట్లు ఇవ్వాలి

## ఫార్మసీ కళాశాలలకు మానవ హక్కుల కమిషన్ ఆదేశం

సుల్తాన్‌బజార్,ఆగస్టు 28: విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలుపుకోవడమంటే మానవ హక్కులను ఉల్లంఘించడమేనని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తీవ్ర స్థాయిలో ఆగ్రహించింది. నల్లగొండ, హైదరాబాద్‌లలోని వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విద్యా సంస్థలోని 9 మంది ఫార్మసీ విద్యార్థులు దాఖలు చేసిన ఫిర్యాదును స్వీకరించిన కమిషన్.. జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేసిన కళాశాలకు కీలక ఆదేశాలను జారీ చేసింది. కళాశాల చైర్మన్, ప్రిన్సిపాళ్లు తక్షణమే విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వడమే కాకుండా ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లను జారీ చేయాలని సిఫార్సు చేసింది. 2న కళాశాల చైర్మన్, ప్రిన్సిపాళ్లు కమిషన్ ముందు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేస్తూ, ఈ ఉత్తర్వుల ప్రతులను నల్లగొండ కలెక్టర్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి పంపించినట్లు కమిషన్ పేర్కొంది.



# స్టూడెంట్లు, ఫ్యాకల్టీ అందరికీ ఫేషియల్ అటెండెన్స్



## స్కూల్ నుంచి యూనివర్సిటీ వరకూ అమలు చేయాల్సిందే: సీఎం రేవంత్

- విద్యాశాఖ పరిధిలో నిర్మాణాలన్నీ టీడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలోనే జరగాలి
- కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి
- సర్కారు బడుల్లో అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో పీఈటీలు
- గ్రీన్ ఛానెల్ ద్వారా మిడ్ డే మీల్స్ బిల్లుల చెల్లింపు
- బాలికల గురుకులాల్లో మహిళా కౌన్సెలర్లను నియమించాలని ఆదేశాలు
- విద్యాశాఖపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, వెలుగు :** స్కూల్స్ నుంచి యూనివర్సిటీల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ స్కూల్స్, కాలేజీలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలలు, యూనిర్సిటీల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ ద్వారా అటెండెన్స్ విధానం తప్పనిసరి అమలు చేయాలని ఆదేశించారు. దీంతో అటెండెన్స్ పెరగడంతోపాటు ప్రొఫెషనల్ కాలేజీల్లో లోపాలను అరికట్టవచ్చని తెలిపారు. స్టూడెంట్ల అటెండెన్స్ నుంచి స్కూల్ బిల్డింగుల నిర్మాణం వరకూ ప్రతి అంశంలోనూ క్వాలిటీ పెంచాలని అన్నారు.

మిగతా 3లో

# స్టూడెంట్లు, ఫ్యాకల్టీ అందరికీ

# ఫేషియల్ అటెండెన్స్

(మొదటి పేజీ తరువాయి)



శుక్రవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో విద్యాశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి రివ్యూ చేశారు. సెప్టెంబర్ 5న జరిగే టీచర్స్ డే సెలబ్రేషన్స్, విద్యాసంస్థల్లో వివిధ నిర్మాణాలు, బకాయిలు, ఫేషియల్ అటెండెన్స్, ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజులు, సర్కారు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు, తదితర అంశాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యారంగంలో చేయాల్సిన మార్పులపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఎడ్యుకేషన్‌పై పెట్టే ఖర్చును ప్రభుత్వం పెట్టుబడిగా భావిస్తున్నదని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసి.. విద్యారంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కోరినట్లు చెప్పారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థుల్లో 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, దీనిపై ఒక నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఒకేశాఖ కింద నిర్మాణాలు..**

విద్యాశాఖ పరిధిలో క్లాస్ రూమ్‌లు, కిచెన్ షెడ్లు, టాయ్‌లెట్లు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. దీంతో క్వాలిటీ లోపిస్తుందని అన్నారు. ఇకపై ఈ నిర్మాణాలన్నీ విద్య, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (టీడబ్ల్యూఐడీసీ) కిందనే జరగాలని ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్ సిబ్బందిని ఇతర విభాగాల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు.

**మధ్యాహ్న భోజన బిల్లులకు 'గ్రీన్ చానెల్'**

మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని, వాటిని గ్రీన్ చానెల్ ద్వారా వెంటనే చెల్లించాలని సీఎం ఆదేశించారు. ఉమెన్స్ కాలేజీలు, గర్ల్స్ స్కూళ్లలో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. కంటైనర్ కిచెన్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని, వాటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి, కరెంట్‌ను వినియోగించుకోవచ్చని చెప్పారు.

**స్కూళ్లలో కాంట్రాక్ట్ పీఈటీలు..**

ప్రతి విద్యాసంస్థలో స్పోర్ట్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిలో పీఈటీలను నియమించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పారిశుధ్య పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. గురుకుల పాఠశాలల్లోని బాలికలకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు..

సర్కారు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సీఎం అనుమతించారు. దీనికి సంబంధించి వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పాట్ అడ్మిషన్లలో నాన్ లోకల్ స్టూడెంట్లకు అవకాశం ఇస్తే ఏమైనా న్యాయపరమైన చిక్కులు వస్తాయా? లేదా? అనే అంశంపై హైకోర్టు అడ్వకేట్ జనరల్ సలహా తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం సుమారు 2 లక్షల వరకూ సీట్లు మిగలడంతో ఇబ్బందులేమీ లేవని అధికారులు తెలిపారు. లోకల్ వారికే ప్రయారిటీ ఇవ్వాలని, వాళ్లు లేకపోతేనే నాన్ లోకల్ అభ్యర్థులకు చాన్స్ ఇవ్వాలని సూచించారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# విద్యా బోధనలో నాణ్యత పెంచాలి

- సిబ్బందికి, విద్యార్థులకు ముఖ గుర్తింపు తప్పనిసరి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- విద్యాశాఖపై సమీక్ష



**మన తెలంగాణ**/హైదరాబాద్: పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నిజేషన్ హాజరు తప్పనిసరి చేయాలని సిఎం తెలిపారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చని అన్నారు. విద్యాశాఖపై ఐసిసిసిలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సిఎం అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (ఇడబ్ల్యుఐడిసి) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని ఆదేశించారు. సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు.

## గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు

మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్లో చేపట్టాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# విద్య, ఉపాధి అవకాశాలు సమానంగా ఉండాలి

## • గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఈనాడు, హైదరాబాద్: ఉన్నత విద్య పూర్తిచేసిన విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు సమానంగా ఉండాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. వచ్చే ఇరవై రెండేళ్లలో అద్భుతాలు సృష్టిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఎడ్యుకేషన్ ప్రమోషన్ సొసైటీ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో 'ఇండియా -2047.. ఉన్నత విద్య పాత్ర' అంశంపై శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అత్యాధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పించాలని, వ్యవసాయ రంగంలో ఆవిష్కరణలపై పరిశోధనలు కొనసాగాలన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో విద్యా విధానంలో సమూల మార్పులొస్తేనే విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు.2047నాటికి రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు.ఎడ్యుకేషన్ ప్రమోషన్ సొసైటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ డాక్టర్ జయరాం, ఎంఎస్ఆర్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు ఎం.ఎస్.రాజు, ఉపకులపతి డాక్టర్ ఆర్వీఆర్ కృష్ణాచలం, ట్రస్టీ రవివర్మ మంతెన, ఈఎస్‌పీఐ ఉపాధ్యక్షుడు డాక్టర్ శేఖర్ విశ్వనాథన్ పాల్గొన్నారు.

Date : 30/08/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

THE HINDU
Hyderabad
Saturday, August 30, 2025
HYDERABAD

# 'NEP vision transformative, higher education will play central role in developed India dream'

**The Hindu Bureau**
HYDERABAD

Higher education institutions (HEIs) must prepare to meet the emerging challenges in the education sector and make the younger generations ready to seize opportunities, Governor Jishnu Dev Varma said on Friday.

Addressing the conference on the role of higher education in making India a developed nation by 2047, organised by the Education Protection Society for India (EPSI), New Delhi-based not-for-profit agency and hosted by MNR University here, he said HEIs will play a central role in realising Government of India's dream of a developed country.

"India already has one of the world's largest higher education systems with more than 1,100 universities and nearly 35 million students. We should ensure quality, innovation, inclusivity and global competitiveness," Mr. Jishnu Dev Varma said.



Governor Jishnu Dev Varma being felicitated by MNR University Chancellor Ravi Verma Mantena (right) along with EPSI president M.R. Jayaram and chairman of Malla Reddy Viswavidyapeeth Malla Reddy, in Hyderabad on Friday. NAGARA GOPAL

He stressed that the National Education Policy 2020 is a tool of transformative vision and the need for multidisciplinary learning, research, innovation, skill development, digital education and internationalisation of curricula.

He observed that Hyderabad, to emerge as global hub of knowledge and growth, set a 'shining example' in leveraging education, technology and innovation.

According to Telangana Council of Higher Education chairman V. Balakista Reddy, the coming two decades would be critical for India's transformation.

In his address, he urged academic leaders to understand the law, the Constitution and World Trade Organisation provisions to stay globally competitive. He stressed that affordability, quality and innovation must be the necessary guiding principles for universities.

MNR University Chancellor Manthena Ravi Varma remarked that universities, 'the hubs of nation building', must integrate the topics of tomorrow into the curriculum of today, with focus on access and equity, and equal opportunities for marginalised communities and women.

Chairman of Malla Reddy Vishwavidyapeeth Ch. Malla Reddy opined that the country could convert the world's pressing challenges into advantages by focusing on youth, technology and skills.

# Universities must rethink quality of education: Gov.

DC CORRESPONDENT
HYDERABAD, AUG. 29

To make India a developed nation by 2047, universities must rethink their approach to education, said Telangana Governor Sri Jishnu Dev Varma on Friday. He was speaking at a national conference hosted by MNR University and organised by the Education Promotion Society for India (EPSI).

Calling higher education the backbone of "Viksit Bharat," the Governor said India already has over 1,100 universities and nearly 35 million students, but scale alone won't suffice. "We need innovation, global competitiveness and value-based education," he said, stressing five focus areas: skills, equity, research, values and internationalisation.



Sri Jishnu Dev Varma

TSCHE chairman Prof. V. Balakista Reddy said the next two decades would define India's global position. "Universities must focus on affordability, quality and innovation," he said.

EPSI president Dr M. R. Jayaram said the society had submitted a White Paper to the Union government on higher education reforms. MNR chancellor Manthena Ravi Varma urged institutions to prioritise access for women and marginalised communities.

. The conference featured sessions on global competitiveness and institutional empowerment, with participation from vice-chancellors and academic leaders across India.

THE NEW INDIAN EXPRESS
HYDERABAD
TELANGANA
SATURDAY 30.08.2025

# Universities hold key to India's 2047 vision: Guv

EXPRESS NEWS SERVICE
@ Hyderabad

HIGHER education institutions (HEIs) must gear up to meet the emerging challenges in the education sector and make the younger generations ready to seize future opportunities, Governor Jishnu Dev Verma said on Friday.

Addressing the national conference on India@2047: Role of Higher Education in Making India a Developed Nation organised by the Education Protection Society for India (EPSI) and hosted by MNR University, the Governor said that "HEIs will play an important role in realising the Union government's dream of a developed country."

> Higher education institutions will play an important role in realising the Union government's dream of a developed country
>
> Jishnu Dev Verma, Governor

He added that, "India already has one of the world's largest higher education systems with more than 1,100 universities and nearly 35 million students. We should ensure quality, innovation, inclusiveness, and global competitiveness."

Highlighting the transformative vision of the National Education Policy (NEP) 2020, the Governor stressed the need for multidisciplinary learning, research, innovation, skill development, digital education, and internationalisation of curricula. He also underlined five focus areas for universities: global competitiveness, skill development and employability, equity and inclusiveness, research and innovation, and value-based education.

Delivering the keynote address during the Conference, V Balakista Reddy, Chairman, Telangana State Council of Higher Education (TGCHE), urged academic leaders to understand the the Constitution, and WTO provisions to stay competitive.

SATURDAY 30 AUGUST 2025 | THE HANS INDIA | HYDERABAD

# TGCHE presents Major Dhyan Chand Excellence Awards to sports educators

HANS NEWS SERVICE
HYDERABAD




IN tribute to the legendary Indian hockey player Major Dhyan Chand, the Telangana Higher Education Council, in association with the Telangana Citizens Council State Branch, hosted a commemorative event at Masab Tank to mark National Sports Day. The occasion saw the presentation of the prestigious Major Dhyan Chand Excellency Award 2025 to distinguished professors and majors who have made significant contributions to sports education and youth development.

Professor Itikala Purushottam, Vice Chairman of the Telangana Higher Education Council, addressed the gathering and emphasized the importance of sports in shaping a progressive and healthy society. He encouraged young athletes and students to work diligently to elevate Telangana's status in the national sports landscape, envisioning Hyderabad as a global hub for athletic excellence. He also highlighted the role of sports in reducing mental stress and promoting overall well-being. Lion Dr. Komatireddy Gopal Reddy, Advisor to the National Environment Conservation Council and a renowned environmentalist, graced the event as the guest of honour. He paid homage to Major Dhyan Chand's legacy, describing him as a sporting icon who mesmerized the world with his hockey prowess and brought glory to India.

Etta Udayashree, Secretary of the Telangana Citizens Council, shared insights into the organization's four-decade-long journey in promoting sports and narrated the inspiring life story of Major Dhyan Chand, underscoring his discipline, dedication, and impact on Indian sports.

The Major Dhyan Chand Excellency Award 2025 was conferred upon several eminent figures in the field of physical education, including Professor K. Deepala, Professor M. Sridevi, Major K. A. Sivaprasad, Dr. Syed Farooq Kamal, Dr. G. Kondal Reddy, and Major Dr. Syed Siddiq Hasan. Each recipient was honoured with a shawl, garland, memento, and a certificate of appreciation by Professor Purushottam.

In a message Dr. Rajnarayana Mudiraj, President of the Telangana Citizens Council State Branch, praised the government's initiatives to support athletes and urged youth to seize opportunities in the sports sector, including employment schemes offered by both central and state governments.

The event coordinators G. Venugopal, B. Surya, Mohammed Akhter Sharif, and Chintaparthi Swathi, reiterated the importance of nurturing sports culture among students and youth.

నమస్తే తెలంగాణ | శనివారం 30 ఆగస్టు 2025
SATURDAY, AUGUST 30, 2025

# పరిశోధనలపై వర్సిటీలు దృష్టి పెట్టాలి



దేశంలోని ఉన్నత విద్యా సంస్థలు విద్యారంగంలోని సవాళ్లను ఎదుర్కొంటూనే, విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయస్థాయి అవకాశాలు అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. పరిశోధనలు, నూతన ఆవిష్కరణలపై విశ్వవిద్యాలయాలు ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎంఎస్ఆర్ విద్యా సంస్థలు .. 'భారతదేశ అభివృద్ధి–ఉన్నత విద్య పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో గవర్నర్ మాట్లాడారు.

– సంగారెడ్డి, ఆగస్టు 29(నమస్తే తెలంగాణ)

మన తెలంగాణ
శనివారం 30, ఆగస్టు 2025

# విద్యా బోధనలో నాణ్యత పెంచాలి

- సిబ్బందికి, విద్యార్థులకు ముఖ గుర్తింపు తప్పనిసరి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- విద్యాశాఖపై సమీక్ష



మన తెలంగాణ/హైదరాబాద్: పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు తప్పనిసరి చేయాలని సిఎం తెలిపారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చని అన్నారు. విద్యాశాఖపై ఐసిసిసిలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సిఎం అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (ఇడబ్ల్యూఐడిసి) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని ఆదేశించారు. సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు.

## గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు

మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్లో చేపట్టాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, సిఎం ఒఎస్‌డి వేములు శ్రీనివాసులు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ పాల్గొన్నారు.

వార్త, హైదరాబాద్, శనివారం 30, ఆగస్టు 2025

# మరింత మెరుగైన విద్య

### స్కూలు నుంచి వర్సిటీదాకా నాణ్యమైన ప్రమాణాలు

### విద్యార్థులు, టీచర్లకు ఫేసియల్ రికగ్నిషన్

### గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లులు

### విద్యాశాఖ సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



శుక్రవారం ఐసిసిసిలో విద్యాశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 29:** రాష్ట్రంలోని పాఠశాలల నుంచి యూనివర్సిటీ వరకు మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సుల కాలేజీల్లోని విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సిఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. శుక్రవారం ఉదయం విద్యా శాఖపై ఐసిసిసిలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, సిఎంఓఎస్డీ వేముల శ్రీనివా >>2


# మరింత మెరుగైన విద్య


>> సులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ పాల్గొన్నారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహారీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సిఎం అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికిగానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (ఈడబ్ల్యూఐడిసి) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సిఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహారీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సిఎం ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సిఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సిఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టుబడిగా చూస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా

## లా సెట్‌లో 6,218 మందికి సీట్ల కేటాయింపు

### 4 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2025లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడతలో 6218 సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 4లోపుగా కాలేజీల్లో చేరాలని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లాసెట్-2025లో భాగంగా మొదటి విడతలో భాగంగా కన్వీనర్ కోటాలో 7540 సీట్లు అందుబాటులో ఉండగా .. అందుకోసం 14,201 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 6218 మందికి సీట్లను కేటాయించారు. సీటు పొందిన వారు నేటి(శనివారం) నుంచి సెప్టెంబర్ 4 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. 3 సంవత్సరాల కోర్సులో 5218 కన్వీనర్ కోటా సీట్లు ఉండగా.. 11,870 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. అందులో 4685 మందికి సీట్ల కేటాయింపు చేశారు. 5 సంవత్సరాల కోర్సులో 2259 సీట్లు కన్వీనర్ కోటాలో ఉండగా.. వాటి కోసం 2331 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు.. వారిలో 1533 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం 7540 సీట్లకి 14,201 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. మొదటి విడతలో 6218 మందికి సీట్ల కేటాయింపు చేశారు.

ఈనాడు శనివారం ఆగస్టు 30, 2025

# అన్ని విద్యాసంస్థల్లో ముఖ గుర్తింపు హాజరు

**బోధనా సిబ్బంది, విద్యార్థులకు తప్పనిసరి..**

- గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు
- ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉండాలి
- సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



ఈనాడు, హైదరాబాద్: పాఠశాలల నుంచి వర్సిటీల వరకు రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచాలని, అందుకు అనుగుణంగా బోధనా సిబ్బందితోపాటు విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు(ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్-ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని తప్పనిసరి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరుశాతం మెరుగుపడుతుందని, వివిధ లోటుపాట్లనూ అరికట్టవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. శుక్రవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై సీఎం మూడు గంటలపాటు సమీక్ష నిర్వహించారు. విద్యారంగంపై చేస్తున్న ఖర్చును వ్యయంగా కాకుండా... పెట్టుబడిగా చూస్తున్నామని ఈ సందర్భంగా సీఎం స్పష్టంచేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతోపాటు విద్యారంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని తెలిపారు.

...మిగతా 5లో

## 6,218 మందికి ఎల్ఎల్‌బీ సీట్లు

ఈనాడు, హైదరాబాద్: లాసెట్ తొలివిడత కౌన్సెలింగ్‌లో 6,218 మందికి సీట్లు లభించాయి. కన్వీనర్ కోటాలో 7,540 ఎల్ఎల్‌బీ(మూడేళ్లు, ఐదేళ్లు కలిపి) సీట్లు అందుబాటులో ఉండగా.. 14,201 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్నారు. వారిలో 4,685 మంది మూడేళ్ల ఎల్ఎల్‌బీ, 1533 మంది ఐదేళ్ల ఎల్ఎల్‌బీ సీట్లు పొందారని ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి తెలిపారు. వీరు ఈ నెల 30 నుంచి సెప్టెంబరు 4వ తేదీలోపు ఫీజు చెల్లించి కళాశాలల్లో రిపోర్టు చేయాలని ఆయన సూచించారు.


# అన్ని విద్యాసంస్థల్లో ముఖ గుర్తింపు హాజరు


(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికిపైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం ఆదేశాలు...నిర్ణయాలు ఇవీ...

◆ విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదు. నిర్మాణాల నాణ్యత ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం అన్నీ ఒకే విభాగం కింద ఉండాలి. సమీకృత గురుకులాల నిర్మాణాలను పర్యవేక్షిస్తున్న తెలంగాణ విద్యా సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ(టీజీఈడబ్ల్యూఐడీసీ) నేతృత్వంలోనే ఇకపై నిర్మాణ పనులు కొనసాగాలి. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి డిప్యూటేషన్‌పై సమకూర్చాలి.

◆ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీకోసం కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి. కంటైనర్లపైన సౌర పలకలు ఏర్పాటుచేసి, అవసరమైన విద్యుత్తు వినియోగించుకోవచ్చు.

◆ మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు గ్రీన్ ఛానల్‌లో జరగాలి. బిల్లుల సమర్పణ కూడా ఆన్‌లైన్‌లోనే సాగాలి. ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దు.

◆ అమ్మ ఆదర్శ పాఠశాలల కింద బడుల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు, 'మన ఊరు-మన బడి' బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

◆ రాష్ట్రంలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.

◆ ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి. అవసరమైతే కాంట్రాక్టు విధానంలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలి.

# ఫేషియల్ రికగ్నిషన్ హాజరు..

- విద్యా సంస్థల్లో ఈ విధానాన్ని తప్పనిసరి చేయాలి..
- వృత్తి విద్యా కాలేజీలకు ఇది మరీ అవసరం
- విద్యార్థులతోపాటు అధ్యాపకులకూ ఇదే రూలు
- ఒకే విభాగం కిందికి విద్యా సంస్థల్లోని నిర్మాణ పనులు
- గ్రీన్ చానల్ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు
- విద్యా సంస్థలో క్రీడలకు ప్రాధాన్యమివ్వండి
- విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**విద్యాశాఖపై సమీక్షలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి**

సాక్షి, హైదరాబాద్: విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని తప్పనిసరి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వృత్తి విద్యా కోర్సులు బోధించే కాలేజీల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఇది అవసరమని తెలిపారు. హైదరాబాద్‌లోని ఐసీసీసీలో విద్యాశాఖపై సీఎం శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు మెరుగైన బోధన సాగాలని సూచించారు. ఫేషియల్ రికగ్నిషన్ హాజరు వల్ల విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడుతుందని అన్నారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణ పనులను వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని.. నిర్మాణాల నాణ్యత, పర్యవేక్షణ, నిధుల మంజూరు ఒకే విభాగం కింద ఉంటే జవాబుదారీతనం పెరుగుతుందని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్య, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ పరిధిలో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజనీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యుటేషన్‌పై తీసుకోవాలని సూచించారు.

### మధ్యాహ్న భోజన బిల్లులకు గ్రీన్ చానల్

మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ చానల్ ద్వారా చేపట్టాలని సీఎం సూచించారు. ఈ విషయంలో అలసత్వం చూపొద్దని స్పష్టంచేశారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. వాటిపై సోలార్ ప్యానెళ్లు అమర్చి అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. గురుకులాల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సూచించారు.

### విద్యపై ఖర్చు పెట్టుబడే

విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును పెట్టుబడిగా చూస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలు ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలతో నివేదిక రూపొందించాలని ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో సంస్కరణలకు ప్రత్యేక కమిటీ!

- మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వం?



సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలో విద్యా రంగ సంస్కరణలపై ప్రత్యేక కమిటీ వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయమై త్వరలో స్పష్టత రానుంది. ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణ, పాఠశాల విద్యలో నాణ్యత పెంపు, ఒత్తిడి తగ్గించే బోధన విధానాలను ఈ కమిటీ అధ్యయనం చేసే వీలుంది. విద్యాశాఖపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం అధికారులతో సమీక్షించారు. ఉన్నత విద్యపై సమీక్ష ముగిసిన తర్వాత బాలకిష్టారెడ్డి బయటకు వెళ్తుండగా.. 'అన్ని స్థాయిల విద్యా సమీక్షలోనూ మీరు ఉండాలి'అని సీఎం చెప్పినట్టు తెలిసింది. పాఠశాల ఫీజులపై నిపుణుల కమిటీని వేస్తామని సీఎం అన్నట్టు సమాచారం. ఇతర రాష్ట్రాల్లో ఫీజుల కట్టడికి అనుసరిస్తున్న పద్ధతులపై అధ్యయనానికి బాలకిష్టారెడ్డి నేతృత్వంలో కమిటీ వేయాలన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • శనివారం 30 ఆగస్టు 2025



# బడుల్లో ముఖ గుర్తింపు హాజరు!

**కళాశాలల్లోనూ తప్పనిసరి చేయండి**

**మధ్యాహ్న భోజనం బిల్లులు ఆగొద్దు**

**ఆటలకు కాంట్రాక్టు ఉపాధ్యాయులు**

**విద్యారంగంలో మౌలిక వసతుల కోసం రుణాలకు నిర్మలమ్మను అనుమతి అడిగాం**

**ప్రభుత్వ బడుల్లో 90 శాతం విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే**

**పదేళ్ల గణాంకాలతో నివేదిక ఇవ్వండి**

**విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు అందించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు తప్పనిసరి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ విధానంతో హాజరు శాతం మెరుగుపడి, సాంకేతిక విద్యా కళాశాలల్లో లోటుపాట్లను సరిదిద్దడానికి అవకాశం దొరుకుతుందని చెప్పారు. విద్యారంగంపై పెడుతున్న ఖర్చును తాము పెట్టుబడిగా చూస్తున్నామన్నారు. శుక్రవారం విద్యాశాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. పాఠశాలలు మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు

మిగతా 12వ పేజీలో...

# బడుల్లో ముఖ గుర్తింపు హాజరు!

(మొదటిపేజీ తరువాయి)

విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు బాగా పెంచాలని పిలుపునిచ్చారు. అదనపు గదులు, వంట గదులు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని, నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి వీలుగా ఒకే విభాగం కిందకు తేవాలని ఆదేశించారు. 'యంగ్ ఇండియా' సమగ్ర గురుకుల పాఠశాలల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ(ఈడబ్ల్యుఐడీసీ) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపుల్లో జాప్యానికి తావు లేకుండా గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని, చెల్లింపుల్లో ఎలాంటి అలసత్వం చూపొద్దని కోరారు. మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం వంటకాల కోసం కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని, వాటిపైన సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు ద్వారా అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్ట్ ప్రాతిపదికన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనుల బిల్లులు



తక్షణమే విడుదల చేయాలన్నారు. బాలికల గురుకుల పాఠశాలల్లో మహిళా కౌన్సెలర్లను నియమించాలని సూచించారు. యంగ్ ఇండియా పాఠశాలలతో పాటు విద్యారంగం అభివృద్ధికి తీసుకునే రుణాలు ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారని సీఎం వెల్లడించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలేనని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలతో నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



# స్టూడెంట్లు, ఫ్యాకల్టీ అందరికీ
# ఫేషియల్ అటెండెన్స్



## స్కూల్ నుంచి యూనివర్సిటీ వరకూ అమలు చేయాల్సిందే: సీఎం రేవంత్

- విద్యాశాఖ పరిధిలో నిర్మాణాలన్నీ టీడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలోనే జరగాలి
- కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి
- సర్కారు బడుల్లో అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో పీఈటీలు
- గ్రీన్ ఛానెల్ ద్వారా మిడ్ డే మీల్స్ బిల్లుల చెల్లింపు
- బాలికల గురుకులాల్లో మహిళా కౌన్సెలర్లను నియమించాలని ఆదేశాలు
- విద్యాశాఖపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, వెలుగు:**

స్కూల్స్ నుంచి యూనివర్సిటీల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ స్కూల్స్, కాలేజీలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలలు, యూనిర్సిటీల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ ద్వారా అటెండెన్స్ విధానం తప్పనిసరి అమలు చేయాలని ఆదేశించారు. దీంతో అటెండెన్స్ పెరగడంతోపాటు ప్రొఫెషనల్ కాలేజీల్లో లోపాలను అరికట్టవచ్చని తెలిపారు. స్టూడెంట్ల అటెండెన్స్ నుంచి స్కూల్ బిల్డింగుల నిర్మాణం వరకూ ప్రతి అంశంలోనూ క్వాలిటీ పెంచాలని అన్నారు.

మిగతా 3లో

శనివారం | హైదరాబాద్
30.08.2025
www.v6velugu.com
ప్రభాత వెలుగు

# స్టూడెంట్లు, ఫ్యాకల్టీ అందరికీ ఫేషియల్ అటెండెన్స్

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో విద్యాశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి రివ్యూ చేశారు. సెప్టెంబర్ 5న జరిగే టీచర్స్ డే సెలబ్రేషన్స్, విద్యాసంస్థల్లో వివిధ నిర్మాణాలు, బకాయిలు, ఫేషియల్ అటెండెన్స్, ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజులు, సర్కారు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు, తదితర అంశాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యారంగంలో చేయాల్సిన మార్పులపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఎడ్యుకేషన్‌పై పెట్టే ఖర్చును ప్రభుత్వం పెట్టుబడిగా భావిస్తున్నదని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి.. విద్యారంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కోరినట్లు చెప్పారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థుల్లో 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, దీనిపై ఒక నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఒకే శాఖ కింద నిర్మాణాలు..**

విద్యాశాఖ పరిధిలో క్లాస్ రూమ్‌లు, కిచెన్ షెడ్లు, టాయ్‌లెట్లు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. దీంతో క్వాలిటీ లోపిస్తుందని అన్నారు. ఇకపై ఈ నిర్మాణాలన్నీ విద్య, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (టీడబ్ల్యూఐడీసీ) కిందనే జరగాలని ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్ సిబ్బందిని ఇతర విభాగాల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు.

**మధ్యాహ్న భోజన బిల్లులకు 'గ్రీన్ చానెల్'**

మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని, వాటిని గ్రీన్ చానెల్ ద్వారా వెంటనే చెల్లించాలని సీఎం ఆదేశించారు. ఉమెన్స్ కాలేజీలు, గర్ల్స్ స్కూళ్లలో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. కంటైనర్ కిచెన్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని, వాటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి, కరెంట్‌ను వినియోగించుకోవచ్చని చెప్పారు.

**స్కూళ్లలో కాంట్రాక్ట్ పీఈటీలు..**

ప్రతి విద్యాసంస్థలో స్పోర్ట్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిలో పీఈటీలను నియమించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పారిశుధ్య పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. గురుకుల పాఠశాలల్లోని బాలికలకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్, తదితరులు పాల్గొన్నారు.



**సర్కారు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు..**

సర్కారు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సీఎం అనుమతించారు. దీనికి సంబంధించి వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పాట్ అడ్మిషన్లలో నాన్ లోకల్ స్టూడెంట్లకు అవకాశం ఇస్తే ఏమైనా న్యాయపరమైన చిక్కులు వస్తాయా? లేదా? అనే అంశంపై హైకోర్టు అడ్వకేట్ జనరల్ సలహా తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం సుమారు 2 లక్షల వరకూ సీట్లు మిగలడంతో ఇబ్బందులేమీ లేవని అధికారులు తెలిపారు. లోకల్ వారికే ప్రయారిటీ ఇవ్వాలని, వాళ్లు లేకపోతేనే నాన్ లోకల్ అభ్యర్థులకు చాన్స్ ఇవ్వాలని సూచించారు.

# విద్యాసంస్థల్లో ముఖం చూపాల్సిందే

విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నైజేషన్ అమలు

స్కూళ్లు, కాలేజీలు, వృత్తి విద్యా కళాశాలలకూ వర్తింపు

**ఒకే విభాగం పరిధిలోకి విద్యాశాఖ నిర్మాణాలు**

**గ్రీన్‌చానల్ ద్వారా మధ్యాహ్న భోజనం బిల్లులు**

**ప్రతి విద్యాసంస్థలో క్రీడలకు ప్రాధాన్యం**

**బోధనలో నాణ్యతా ప్రమాణాలను పెంచాలి: విద్యాశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు ప్రతి విద్యాసంస్థలోనూ మెరుగైన బోధన సాగాలనీ, విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, వృత్తి విద్యా కోర్సులు బోధించే కాలేజీల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ (ఎఫ్ఆర్ఎస్) తప్పనిసరి చేయాలన్నారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతోపాటు వృత్తి విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చుని అన్నారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, వాటి పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదా రీతనానికిగానూ ఒకే విభాగం కింద ఉండాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (టీజీఈడబ్ల్యూఐడీసీ) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలూ కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని 15లో

14న మిలాదుల్ నబీ ప్రదర్శనలకు

**అనుమతించాలి**

**సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వినతి** 15లో



# విద్యాసంస్థల్లో ముఖం చూపాల్సిందే



(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్‌చానల్ ద్వారా చేపట్టాలనీ, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు.

**కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి**

రాష్ట్రంలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్‌ను వినియోగించుకోవచ్చుని కోరారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం కోరారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సిలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సిలర్లను నియమించాలని సూచించారు. విద్యారంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నామని చెప్పారు.

**ప్రభుత్వ విద్యాసంస్థల్లో 90 శాతం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులే**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లతోపాటు విద్యారంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం వివరించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికిపైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నారని చెప్పారు. ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేండ్లలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి అజిత్‌రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

శనివారం 30 ఆగస్టు 2025

ఆదివారం । 31 । ఆగస్టు । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# సీపీజీఈటీ-25లో స్పోర్ట్స్ కోటా అమలు చేయాలి

## టీజీసీహెచ్ఈకి ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ వినతి

సాక్షి, హైదరాబాద్: సీపీజీఈటీ-2025 ప్రవేశాల్లో స్పోర్ట్స్ కోటా అమలు చేయాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్(పీఎస్‌యూ) కోరింది. ఈమేరకు శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సెక్రటరీ శ్రీరాం వెంకటేశ్‌ను పీఎస్‌యూ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందించారు. ఉస్మానియా యూనివర్సిటీ, కేయూ, టీయూ, పాలమూరు వర్సిటీ, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) నాన్ ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించే అడ్మిషన్ ప్రక్రియలో స్పోర్ట్స్ క్రీడాకారులకు ప్రత్యేక కోటా అమలు చేయకపోవడంతో ఆయా కేటగిరీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, వెంటనే స్పోర్ట్స్ కోటా అమలు చేయాలని పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్, ఓయూ నాయకులు శ్రీధర్ యాదవ్, సంతోష్ కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుట్రపూరితంగా ప్రొఫెషనల్ కోర్సులకు మాత్రమే స్పోర్ట్స్ కోటా అమలు చేసే విధంగా జీవో రూపొందించారని, నాన్ ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు.